Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

భైరవమూర్తి, మల్లంపల్లి

స్త్రీజనకల్పవల్లి

మచిలీబందరు, 1922

Record no. 503

Bhairavamūrti, Mallampalli

Strījanakalpavalli

Macilībandaru, 1922

Record no. 503

SUNDARAYYA VIGNANA KENDRAM

1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

భైరవమూర్తి, మల్లంపల్లి.

స్త్రీజనకల్పవల్లి / ఇది మల్లంపల్లి భైరవమూర్తి పంతులుగారిచే రచింపఁబడినది.- 2. కూర్పు.- మచిలీబందరు : శ్రీభైరవ ముద్రాక్షరశాల, 1922.

ii, 6, 215, xxxii p. :ill. ;16 cm.

Record no. 503

Bhairavamūrti, Mallampalli.

Strījanakalpavalli / idi Mallampalli Bhairavamūrti pantulugāricē racimpam̐baḍinadi.- 2. kūrpu.- Macilībandaru : Śrībhairava Mudrākṣaraśāla, 1922.

ii, 6, 215, xxxii p. :ill. ;16 cm.

Record no. 503

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB Date filming began:

సారస్వత నికేతనము

వేటపాలెం

పుస్తకము పేరు స్త్రీజన కల్పవల్లి

గ్రంధకర్త M. [illegible]

పుస్తకము సంఖ్య 18618 వర్గ సంఖ్య

ప్ర
618
స్త్రీ యమ్ - స్త్రీ
18618

సారస్వతనికేతనము, వేట

గ్రంధ సంఖ్య 18618 తరగతి సం

యీ గ్రంధమును యిందు క్రింద కడప

లోపల వాపసు యివ్వవలెను.

19-6-85	

18618

శ్రీమత్పరదేవతాయైనమః

స్త్రీజనకల్పవల్లి.

18618

ఇది

స్త్రీలకును, బాలకులకును అత్యంతోప
యుక్తమగునటుల ఆంగ్లభాషనుండి సుఖరో
గచికిత్సలు, సుఖసంజీవిని, ఔషధిరత్నాకరము,
ఇత్యాది ఆయుర్వేద వైద్యగ్రంథకర్తలును,
బందరు నివాసులును అగు మహారాజశ్రీ
మల్లంపల్లి భైరవమూర్తి పంతులుగారిచే
రచింపఁబడి

స్వకీయమగు
శ్రీభైరవ ముద్రాక్షరశాలయందు,
ముద్రింపఁబడి ప్రకటింపఁబడినది.

రెండవకూర్పు 1100 కాపీలు.

మచిలీబందరు.

1922.

All Rights Reserved.] [రు. 2-8-0

వలయువారు:—

శ్రీభైరవముద్రాక్షరశాల,

మచిలీబందరు, కృష్ణాజిల్లా

అని వ్రాసి తెప్పించుకొనవచ్చును

శ్రీధన్వంతరయే కాశీశాయనమః

కృతిసమర్పణం.

మ॥ శ్రీమంతంబు సుధాబ్ధి, అయ్యెడల నా-
సింబొల్చునే ద్వీపము
ద్ధామంబందునఁ గల్పవృక్షవనమ-
ధ్యంబందుఁ జింతామణి
స్తోమాకారపుఁ బీఠమందెపుడు నా-
తోషంబు మై నుండు నా
కామాక్షిఁ గరకంజముల్మోగిచి వే-
డ్కం గొల్తు నిష్టాప్తికై

ఉ॥ ఏయదికర్ణ భూషణము-
లిందునవుల్ సకలౌషధీసమా-
హ్వాయన మేరపేందుల సు-
హాఃపరిపాటి దనర్చు దేనిచే
నాయువుఁ బుష్టియుం గలుగు-
నయ్యది వైద్యము, దానికి న్మహా
మాయకృపావిశేషము న-
మస్త శుభంబుల నీయఁగావలెన్

చ॥ సిరియును నాయుష్యువాదిగల-

సిద్ధుళక్తి నవరాత్రి దీక్ష నే

వరమకృపాసిద్ధిం గాలిచి-

భక్తు లరక్తు లరోగులై కలా

గరిమను స్నాలనాలనములు-

గాంభుమిం బొల్తురో యూపెకృతిక్

స్థిరకృపఁగోరి యాంకితము-

జేసితి స్త్రీజనకల్పవల్లికన్.

గ్రంథకర్త.

PREFACE

In publishing the second edition of this little volume, I have much pleasure to acknowledge with thanks the very warm reception, which the enlightened Andhra Public have given to my publications. The great demand for this book throughout the Andhra Country, and the dire necessity of enabling the educated Andhra ladies to understand the most instructive and interesting points, relating to their family life, have induced me to publish this second edition promptly, inspite of my inability to do the same on account of my ill-health. My readers are, therefore, requested to excuse me for the errors of omission and commission, due to the rapid printing of the book, and to my inability to attend to the work myself.

THE AUTHOR.

ఉపోద్ఘాతము.

ఈ చిన్నిపొత్తమును రెండవపర్యాయము ప్రచురించుటలో, విద్యావంతులగు ఆంధ్రదేశీయులు నాగ్రంథములపయిన గనబఱచిన గౌరవవిశేషమునకు వారికి నేను కృతజ్ఞతాపూర్వక వందనముల నర్పించుట కెంతయు సంతసించుచున్నాను. ఆంధ్రదేశమునందంతట నీగ్రంథమునకై గలకోరిక, విద్యాభ్యాసము గావించిన ఆంధ్రయువతులకు వారి కుటుంబజీవిత నిర్వహణమునకు ముఖ్యముగ దెలిసికొనవలసిన ఆనందజనక విషయాద్బోధనావశ్యకత, నేను దీర్ఘకాలము నారోగ్యావస్థయం దుండుటచే గ్రంథముద్రణమును గావించుట కశక్తుడనై యున్నను ద్వితీయప్రచురణమునకు నన్ను పురికొల్పినవి. గాన నీగ్రంథము నతిత్వరితముగ ముద్రింపించుటవలనను, అట్లొనర్చుటలో నేను జోక్యము గలిగించుకొనజాలమి వలనను, కలిగిన ముద్రాప్రమాదాది దోషముల సాదరదృష్టితో వీక్షింప విజ్ఞులగు పాఠకవరులు ప్రార్థింపబడుచున్నారు.

గ్రంథకర్త.

PREFACE TO THE FIRST EDITION.

Although many a treatise on Ayurvedic and English systems of Medicine have now been published, there are only a limited number of books among them which contain important *Physiological Notes.* And even among them, a very few can we find in which the special diseases of females are diagnosed and treatment given, together with a minute physiological description of the female Generative Organs, &c., thus creating a peculiar interest in the study of Sexual Physiology, which is of utmost importance for understanding the abstract portions of Midwifery. With a view to supply this want, I consulted several English books on Medicine and Midwifery as well as such admirably typical books on Ayurveda as *Cheraka and Susruta &c.*, of primeval importance. And after systematising the various theories.—English as well as Ayurvedic— and prescriptions in this present volume in connection with the period of Nubility, I take the liberty of humbly introducing it to the enlightened public, with the full confidence that it will be a *Vadcmecum* of house hold remedies in every family.

This book consists of two parts, with an appendix in the end, containing analytical notes on calxes &c. In the first part, Hindu and English Medical views and theories on many interesting points such as *Menses, growth of the Faetus, Parturition, etc,* are elucidated as clearly as possible with the aid of many books and learned friends. In the second part, are given several prescriptions for the treatment of the diseases of females and children. The prescriptions given are simple and practicable and are such as can be prepared with the drugs available in the local market. In short, this compendium will serve the purpose of a Doctor, in every family, ready to be consulted with at any moment.

I feel highly grateful to my esteemed friend M. R. Ry. Parcha Sitaramayya Pantulu Garu, a well known Land-lord of Karepalli for the liberal support he has offered me in bringing out this publication.

M. B.

మొదటి కూర్పునకు ఉపోద్ఘాతము.

—:0:—

పూర్వాచార్యవైద్యగ్రంథములనేకములు, ఇంతకాలమున నాంధ్రభాషయందు ముద్రింపబడినను, శారీరశాస్త్ర సంప్రదాయములతో తెలుపబడినవి అందు కొన్నిమాత్రము కలవు. ఆగ్రంథములందుసహితము స్త్రీలకు ప్రత్యేకముగా సంభవించు వ్యాధులకు నిదాన చికిత్సలం దెలియజేయుచు, ప్రసూతికశాస్త్ర (Mid-wifery) విషయముల బాగుగా గుర్తెరుగుటకు సాధకమగు స్త్రీశారీరశాస్త్ర విషయముల స్పష్టపరచుచు ప్రచురించిన వైద్యగ్రంథములు తెలుగున బహుతక్కువగా యుండియున్నవి. ఇట్టి కొరతను సాధ్యమైనంతవఱకు దీర్పనెంచి పూర్వవైద్యగ్రంథాదుల బరికించి, చిరకాలముక్రిందటనే దిక్తటములందెల్ల నప్రతిమానశ్లాఘ్యత నందిన చరక సుశ్రుతాది ఆయుర్వేద గ్రంథరాజములందలి యున్నట్టి సూక్ష్మవిషయముల గ్రోడీకరించి, ఈగ్రంథమును రచించి, ప్రతికుటుంబమునందున వారిశిశువులకు కావలసిన ఔషధాదుల జూచి చేసికొనుటకు చేదోడుగ నుండగలదను సంపూర్ణమగు నమ్మకముతో విజ్ఞులగు మాచదువరులకు వినయపూర్వకముగ దీనిని సమర్పించుకొనుచున్నాడను.

ఈగ్రంథమున రెండుభాగములును, చివరను శాస్త్రా

దులు గల అనుబంధము గలదు. ప్రథమభాగమున ఆర్తవము, పిండవృద్ధి మొదలగు అనేకాంశముల గూర్చి పాశ్చాత్య హైందవ శారీరశాస్త్రవేత్తల సిద్ధాంతములు వ్రాయబడినవి. రెండవభాగమున స్త్రీరోగములకును, బాలరోగములకును, నిదానచికిత్సలు వివరింపబడినవి. ఇందలి యోగములను అనుభవము చేసినవారు పటుత్వము, బజారులో సులభముగ దొరకు వస్తువులతోను సామాన్యమగు ఓషధులతోను, తయారుచేసుకొనవచ్చును. వేయేల, ఈగ్రంథము ప్రతికుటుంబమునకును వైద్యుని లోపమును నివారింపజేయును.

మఱియు నీగ్రంథముద్రణమునకు తోడ్పడిన దాతృశాగరిమను జూపిన ఉదారులును, గొప్పకీర్తివంతులును నాప్రియమిత్రులును, నైజాం గవర్నమెంటు యిలాకా ఇల్లెందుపాడు తాలూకా కారేపల్లి గ్రామవాస్తవ్యులును అగు మహారాజశ్రీ పరశా సీతారామయ్యపంతులు గారియెడల మిక్కిలి కృతజ్ఞతగలవాడనై యుందును.

మ॥ భై॥

స్త్రీజనకల్పవల్లి మొదటికూర్పునుగూర్చి ఇవ్వబడిన కొన్ని అభిప్రాయములు.

దేశాభ్యుదయమునకై పాటుపడుచున్న సాధుపుంగవులు హిందీ, మరాటీ బంగాళీ మున్నగు దేశభాషలలో ప్రసవిక వైద్యశాస్త్రవిషయమై యనేక యుద్గ్రంథముల రచించి ఆయా దేశీయుల కృతజ్ఞతకు పాత్రులైరి. ధన్వన్తరీ గ్రంథకర్తలగు శ్రీయుత మల్లంపల్లి భైరవమూర్తిగారు ఆంధ్రదేశములో గూడ యీలోపమును నివారింపనెంచి "స్త్రీజనకల్పవల్లి" యను గ్రంథమును ప్రచురించిరి. గ్రంథము రెండు భాగములుగ విభజింపబడి అందు ప్రథమమున హిందూ వివాహములు, స్త్రీజననావయవములు, ఆర్తవము, గర్భధారణము పిండవృద్ధి, ఆరోగ్యనియమములు, ప్రసవకాలము బాలింతతనము, శిశుసంరక్షణ, మున్నగు విషయములను చరక సుశ్రుతాది ఆయుర్వేద గ్రంథముల ననుసరించియు పాశ్చాత్యులలోని ప్రసవవైద్య సంబంధమగు యుద్గ్రంథముల ననుసరించియు, కడుశ్రద్ధతో చర్చింపబడెను. పాశ్చాత్యులలోని ప్రసవవైద్యప్రముఖులయొక్క యభిప్రాయములను సందర్భవశముగ విశదీకరించుచు, చదువరుల మనంబుల నాకర్షించునటుల గర్భకోశము మొదలగు స్త్రీజననావయవములయొక్క చిత్తరువులుకూడ ప్రకటింపబడెను.

రెండవభాగమున స్త్రీలకు బాలురకు సంభవించు ప్రత్యేక వ్యాధులయొక్క నిదానములను, చికిత్సలను

పురాణహైందవ సాంప్రదాయానుసారముగ విశదీకరించిరి. జీర్ణములగు ప్రాచీన తాళపత్ర గ్రంథములలోని యనేక ఆయుర్వేద చికిత్సా ప్రకరణముల నిందుతో బొందుపరచుటచే దేశీయవైద్యులెల్లగకును మహోపకారము నొనర్చిరని తెలియజేయుట కెంతయు సంతసించుచుంటిని. స్త్రీలకును, బాలురకును విశదముగ బోధపడునటుల నత్యంత మనోహరమగు శైలిలో యీగ్రంథము రచింపబడినది కనుక దేశీయులెల్లరును యీగ్రంథమును ఆమూలాగ్రముగ జదివి యందలి చికిత్సావిధానముల ననుసరించిన యెడల దేశమభ్యున్నతి గాంచగలదని ధృఢముగ జెప్పగలను. ఇంకను యిటువంటి గ్రంథరాజముల బ్రచురించి దేశాభివృద్ధికి తోడ్పడగల గ్రంథకర్తలు చిరకాలాభివృద్ధిని గాంచగలందులకు కరుణామయుడగు భగవంతుని ప్రార్థించుచున్నాడను.

అగ్నిహోత్రం వెంకటప్పలాచార్యులు. 30-9-1914

మ. రా. శ్రీ. పుల్లంపల్లి భైరవమూర్తి పంతులు గారి సముఖమునకు చేబ్రోలు వెంకటరత్నం వ్రాసుకును విన్నపము.

తమచే సృష్టింపబడిన ఆయుర్వేదాది గ్రంథస్థ నిదాన చికిత్సాదుల నవలోకించగా నాకు చాలా తృప్తికరమైనది. యిదివరలో పూర్వగ్రంథములం దచ్చటచ్చట మాతాశిశువుల సంరక్షణ నిదాన చికిత్సాదులు సూచింపబడియున్నవే గాని కేవలము ఒక గ్రంథముగా నేర్పరచబడియుండలేదు. చికిత్సారత్నము ఒకటియేర్పడియున్నది. అందలి సామాన్యచికిత్సలు సామాన్య నిదానములైయున్నవి. తమచే సృష్టింపబడిన ఆయుర్వేదాదిగ్రంథసాంప్రదాయ స్వానుభవ సహితమయినటువంటి "స్త్రీజనకల్పవల్లి" యనెడు తమ గ్రంథమందు మన గ్రంథసాంప్రదాయమును, పురాణశాస్త్రజ్ఞులగు గొప్పడాక్టర్ల అభిప్రాయములను జతపరచుచును లోకమందుగల మాతాశిశువుల సంరక్షణ నిమిత్తమయి తాముచేసిన పరిశ్రమకు చాలా ఆనందించితిని. చరకము, శారీరము, సంహిత మొదలగు అనేక గొప్పగొప్ప గ్రంథములను పరిశీలించి యింతవివరముగా నెవరును యీలాటిగ్రంథమును నిర్మించియుండలేదు. గనుక యీగ్రంథమును సమస్త దేశములయందు వెల్లడిచేసి మాతా శిశువులను సంరక్షణ చేయగలరని నమ్ముచున్నాడను.... ... ...

... ...

ఇట్లు,

చేబ్రోలు వెంకటరత్నం,

నేటివుడాక్టరు.

యింకా కొంతమంది వైద్యశ్రేష్టులు మంచి అభిప్రాయముల నిచ్చియున్నారు.

The book entitled "*Sthrijanakalpavalli*" contains various interesting subjects the most important of which is midwifery. It enables the reader to undestand the subject, as dealt with in western scientific books. It places within the reach of everybody information of utmost importance. The value of this book is enhanced when we take into consideration the most crude and harmful notions and practices in this line which are current in the majority of our homes to-day. It also contains a large collection of valuable Ayurvedic prescriptions.

K. AHOBALA RAO,
M. B. Ch. B,. (*Edin*) D. T. M. (L. Pool).,

Masulipatam,
9th Sep. 1914,

To

MR MALLAMPALLI BHYRAVAMURTHI;
AUTHOR OF
Sthrijanakalpavalli.

Dear Sir,

Having gone through your "*Sthrijanakalpavalli*", I am glad to offer the following opinion of my own.

Works of this sort are of much use for the whole female world, and every lady must learn something about the management of pregnancy, labour and puerperal period, the knowledge of the last of which is of greater moment than of the first two. Also, as regards "Infant feeding" their knowledge is of still more importance; for not infrequently the infants owe their unhealthiness, if not death, to their mothers' ignorance of feeding.

Again, by mismanagement of labours and puerperal period, many a female becomes subjected to various disorders of internal genital organs, both functional and anatomical and also perhaps organic, which could have been saved by at least a rudimentary knowledge of pregnancy, and its subsequent management. Really a treatise in vernaculars on this subject will no doubt supply for the long-felt desideratum of a book. To this end your "*Sthrijanakalpavalli*" will largely contribute.

Lastly, the Ayurvedic recipes at the end of the book will not fail a native physician to be able to administer those drugs and manage, aided for diagnosis etc. by an occidental system and

arrangement of a midwifery as laid down in the previous pages of this book.

Further the book contains nice diagrms which will be of immense help for a student in understanding the subject.

With best wishes

Tanuku, Yours truly,

16-12-1914. S. RANGANADHA RAO,

Medical Practitioner.

స్త్రీజనకల్పవల్లి.

ప్రథమభాగము.

విషయములు.

1 వ ప్రకరణము—హిందూవివాహములు.

వివాహములు, భేదముల వివరము, సగోత్ర సపిండ సమాన ప్రవరాన్వితులు మొదలగువారిలో అన్యోన్య వివాహ నిషేధము, దీనిని సమర్థించిన పురాణాభిప్రాయములు. వధూవరుల లక్షణములు, వివాహకాలప్రమాణము, గర్భాదానార్హకాలము, మాతాపితరులకొక విజ్ఞప్తి. పే. 1-32

2 వ ప్రకరణము—స్త్రీజననావయవములు.

కామాన్యున్నత ప్రదేశము, పెద్దపెదవులు, చిరుపెదవులు, భగలింగము, మూత్రద్వారము, మూత్రాశయము, మూత్రవాహిక, భగము, అండవాహికలు, గర్భకోశము, అదలి సంధిబంధనము, అండాశయములు, స్త్రీబీజము, మొదలగునవి పే. 33-44

3 వ ప్రకరణము—ఆర్తవము.

యౌవన చిహ్నములు, ఋతుమతీ లక్షణములు, ఋతురక్తస్రావము, పురాణహైందవాభిప్రాయములు, ఋతురక్తము బయలువెడలకుండుటకు కారణములు, ఋతుమతులు గమనించవలసిన విషయములు లోనగునవి. పే. 45-57

4 వ ప్రకరణము—గర్భధారణము.

గర్భగ్రహణకాలము, రజస్వలానంతరము పదునా

రు దినములలో గర్భోత్పత్తి అయినయెడల కల్గు సంతానముయొక్క యోగ్యతాయోగ్యతలు, పరిశుద్ధశుక్లమును గూర్చి హూణ హైందవాభిప్రాయములు. సంసర్గనియమములు, సంతానముయొక్క పోలికలు, గర్భధారణమును గూర్చియు, కవలలు మొదలగువారు కలుగుట కారణములగూర్చియు ఆంగ్లేయ హిందూ అభిప్రాయములు, గర్భము నిలవకుండుటకు హేతువులు. పే 68—89 పే

5 వ ప్రకరణము—గర్భిణీచిహ్నములు, పిండ వృద్ధి మొదలగునవి.

గర్భిణీచిహ్నములు (మాసానుక్రమణికగ), హూణహైందవాభిప్రాయములు, మిథ్యాగర్భ (రక్తగుల్మ) లక్షణములు, స్త్రీపురుష గర్భచిహ్నములు, హూణహైందవాభిప్రాయములు, పిండాశయములు (మావి-బొడ్డుతాడు మొదలగునవి) పిండవృద్ధినిగూర్చియు పిండాశయోత్పత్తినిగూర్చియు, హూణ హైందవాభిప్రాయములు, పిండవైచిత్ర్యములు. పే. 90—126 పే.

6 వ ప్రకరణము—ఆరోగ్యనియమములు.

గర్భధారణకాలమున తల్లి గమనించవలసిన ఆరోగ్య నియమములు, అట్లు చేయుటవలన పిండమునకు కలుగులాభములు, గాలి ఆహారము, వస్త్రధారణము, శరీరపరిశ్రమ, స్నానము, సంభోగనిషేధము, మనస్సోత్సాహము, లోనగువానివలన కలుగు లాభములు.

పే. 127—140 పే.

స్త్రీజనకల్పవల్లి.

ప్రథమభాగము.

పదార్థవిశేషములు, శిశువు కలిగినతోడనే తీసికొనవలసిన జాగ్రత్త, వారికావశ్యకమగు వస్తువులు, తల్లిపథ్యము దాది, దానిలక్షణములు, పోతపాలు, ఆవు మేక, గాడిదె వీనిపాల లక్షణములు, శిశుసంరక్షణోపాయములు, ఆహారము, వస్త్రములు మొదలగునవి. పే. 194-210

10 వ ప్రకరణము—బాలబాలికాపోషణ.

5 మొదలు 12 ఏండ్లవరకు బాలబాలికలకు ఆచరించవలసిన విషయములు, మితభోజనము, మంచిగాలి, నిద్ర, విద్య, వీనివలన బాలురకు బాలికలకు కలుగు లాభములు. పే. 211-216

శుద్ధాశుద్ధపత్రిక.

—:o:—

ప్రథమభాగము.

పేజి.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
6	17	ని వ	వివా
7	17	Infi	Infl
,,	22	c'	of
67	13	ధరించి	ధరించు
75	8	పసుపు	కుంకుమపువ్వ
77	9	అనుష్టియ	అనుష్టేయ
,,	,,	హిరణ్వ	హిరణ్య
80	4	దీనిపదట్టి	దీనిబట్టి
83	19	కృష్ణ	గౌర
8[illegible]	4	కృష్ణ	గౌర
92	13	చిహ్నమున	చిహ్నముల
97	5	వంటల	వంటలు
,,	14	తటస్దించు	తటస్థించు
10[illegible]	2	గుడ్రు	గ్రుడ్డు
,,	6	సంభోగించిని	సంభోగించిన
102	7	సఖ్య	సంఖ్య
108	14	క్రమణ	క్రమణిక
104	7	గాగ	గాక
,,	11	ఎనుక	ఎరుక
10[illegible]	4	చచ్చిన	చచ్చినట్లుకనబడు

పేజి.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
113	12	పిండమునకు	గర్భిణికి
113	16	అత్త	అత్మ
115	8	స్థూల	స్థూల
,,	9	మృదువు	మృదువు
117	8	తలి	తల్లి
125	9	orgnas	organs
127	7	కరిత	గరిత
128	4	కల్పించు	కల్పించు
129	10	బిడ్డలు	బిడ్డల
130	11	corqonic	corbonic
132	3	ic	lic
136	6	పైగెగిరి	పైకెగిరి
152	8	పయింటగా	పయింటగా
155	19	శిరస్సు	శిగస్సు
157	6	Womd	Womb
160	8	బయులు	బయలు
169	6	బిడ్ధ	బిడ్డ
,,	18	రాన	రాని
181	4	వరిగప్టి	వరిగడ్డి
182	8	30	80
,,	16	హ్రానమున	హ్రామున

రెండవ భాగము.

పేజి.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
24	14	భాధలు	బాధలు
51	23	తప్పను	తప్పను
74	14	మూడడవ	మూడవ
75	2	కషాయ	కషాయము
79	14	మర్దించి	మర్గించి
88	7	శగర్రాశ	శగర్రార
91	2	కూర్చుండు	కూర్చుండుట
92	2	ప్రత్తిగిజలు	ప్రత్తిగింజలు
95-112	1	సుఖప్రసవము	గర్భజ రోగములు
113-127	1	సూతికారోగము	డిటో
118	23	చుట్టూగప్ప	చుట్టూగప్పి
119	23	చితమూలము	చిత్రమూలము
120	3	పస్థ	ప్రస్థ
125	15	రముసు	రసము
126	14	రగములు	రోగములు
,,	19	(గఅనగా) వరహాయెత్తు	(గఅనగావరహాయెత్తు)
127	3	చికిత్సలమాని	చికిత్సలమాని
128	6	విదధి	విద్రధి
,,	7	వండి	పండి
129	14	స్త్రీశువు	స్త్రీశిశువు
133	23	సాధారణ	సాధారణవు

పేజి,	పంక్తి	తప్పు	ఒప్పు.
140	24	దం పలు	దంపలు
	6	అగ్రోచకము	అగ్రోచకము
	23	శ్వాశ	శ్వాస
	7	సర్వాంగ	సర్వాంగ
		గగగర	గగగర
		తాకనీయకుంతునో	తాకనీయకుండునో
	8	పాగిములు	పాదములు
	24	తెనె	తేనె
	6	వణము	వ్రణము
	14	ప్రస్థము	ప్రస్థము
,,	15	అందుకు	అంటుకు
158	11	శాలలచిక్కిన	శాలురకిచ్చిన
159	9	స తిసారములు	సర్వాతిసారములు
,,	14	అవలేహ్యము	అవలేహ్యము
161	19	విత్తులు	విత్తులు
16?	10	చిగుళ్ల	చిగుళ్ల
,,	28	కుంకుమకల్పి	కుంకుమ కలిపి
171	20	మర్ధన	మర్దన
175	18	తేనెచి	తేనెవైచి
,,	31	సొంఠి	శొంఠి
,,	7	పటికిబెల్ల	పటికిబెల్లం
178	19	నవాస్గారము	నవాసాగరము
188	18	తిపతీగ	తిప్పతీగె
191	5	అట్టు	అడ్డు

శ్రీమత్పరదేవతాయైనమః.

స్త్రీజనకల్పవల్లి.

1 వ ప్రకరణము.

హిందూ వివాహములు.

శా॥ ఆయుశ్శ్రీ బలపుష్టులొప్పెడు య-
పత్యంబిచ్చి సౌభాగ్య వి
ద్యాయుక్తి న్గరుణించి భర్తృగురు దై-
వారాధనాసక్తి వ్రే
వై యొప్పారగఁజేసి గేహినుల నా-
ర్యాదేవి నిత్యంబు నా
త్మీయప్రాభవమెల్ల నిచ్చుచును నె-
మ్మిన్ గ్రమ్మి రక్షించుతన్.

ఈ ప్రపంచమున మనుజుని జీవితకాలమున కత్యావశ్యకము లనుకొనదగిన ప్రయత్నములలో, వివాహ మనునది మిక్కిలి ప్రయోజనకారిగా నున్నది, వివాహమాడుటవలన ననేక సుఖములు

కలిగినను సత్పుత్రుల బడయుట ముఖ్యఫలమనిమన వేదశాస్త్రాదికములు చెప్పుచుండుటచేత ప్రాజ్ఞులందరు ఏకవాక్యతగా దానిని అంగీకరించుచున్నారు.

కొంచెము యోజించినచో దాని యాథార్థ్యము స్పష్టపడగలదు. సత్పుత్రులు తమ తండ్రుల జీవితకాలమున జేయజాలక అసంపూర్ణముగ విడిచిన ధర్మకార్యముల నెరవేర్చి వారినితరింప జేయుదురు. అతిథి అభ్యాగతులకు అర్ఘ్యపాద్యములనిచ్చి, భోజనాదికములచే పరితృప్తిగావించి, పశ్వాదులయెడ కనికరించి, గ్రాసములు లోనగువాని నొసగి భూతతృప్తి కలిగించి, వంశమును అసమాన ప్రతిష్ఠనందింప జేయుచున్నారు.

అట్టి అనంత సుఖావహమగు వివాహమునకు మంచి చెడుగుల గూర్చి యొకరితో నొకరు ముచ్చటించుకొనుచు, కష్టముల బారద్రోలుటకును సుఖముల నందుటకును మార్గముల యోజించుకొనుచు, ఒకరియెడల నొకరికిగల ప్రేమానుబంధము

ను మృదుమధుర ఫణితిని వెల్లడించుకొనుచు, ఒకరు లేకున్న మఱియొకరు మహాక్లేశముల పాలగుచు, ఒకరిజీవితమునకు వేఱొకరు తమ ప్రాణములనైన బలిసీయ నుంకించుచు, మెలంగు అనుకూలదాంపత్యముకన్న మిన్నయగు భాగ్యాతిశయ మెందుకలదు? ఇట్టి దాంపత్యభూషణములచే వెలుగొందు సత్యహరిశ్చంద్ర చంద్రమతులు, నలదమయంతులు, సావిత్రీసత్యవంతులు లోనగు మహామహుల చరిత్రముల జదివినపుడు మనస్సునకు గొలుపు ఆనంద పారవశ్యములు ఇంతింతని చెప్పగలుగుదుమా?

వివాహములు 8 విధములు.

1. బ్రాహ్మవివాహము:— సుప్రసిద్ధమగు ఆచారములు గలకన్నెను వస్త్రములో గప్పి (వరునకు) పూజచేసి దానమిచ్చుట.

2. దైవవివాహము:—ఋత్విజుడుయాజ్ఞికము సేయుచుండగా నాకాలమందు కుమార్తెనలంకరించి దానమిచ్చుట.

3. ఆర్ష వివాహము:—వరునినుండి ఒకటి రెండుజతల ఆవులదీసికొని కన్యనొసగుట. ఈవివాహమున కన్యకకుబదులుగ నావుల స్వీకరించుటచేత నిందనీయమైనది కాని శ్లాఘ్యముకాదందురు.

4. ప్రాజాపత్యవివాహము:— మీరిద్దరు నుకలిసి ధర్మముతో వర్తింపుడని చెప్పి కన్యాదానము సేయుట.

5. ఆసుర వివాహము:— జ్ఞాతులకొఱకు గాని వారిశక్తికొలది కన్యకకుగాని ద్రవ్యమిప్పించి యిష్టానుసారముగ కన్యను ఇచ్చుట.

6. గాంధర్వ వివాహము:—వరునియొక్కయు, కన్యయొక్కయు, కామముచే బుట్టినట్టియు, ఇచ్ఛానుసారమయినట్టియు, కలియిక.

7. రాక్షసవివాహము:—కన్యయొక్క పోషకులనుచంపిగాని, పొడిచిగాని, చీల్చిగాని, ఏడ్చుచున్న కన్యను ఇంటనుండి అపహరించుకొని తెచ్చుట.

8. పైశాచకవివాహము:—నిద్రించుచున్న దా

నితోగాని, మదించియున్న దానితోగాని, కైపులోనున్న దానితోగాని, రహస్యముగా గవయుట.

పైన వివరింపబడిన బ్రాహ్మ్య, దైవ, ఆర్ష, ప్రాజాపత్య వివాహములలో ఆర్షవివాహముదక్క మిగిలిన మూడును కడపటినుండి ఒకదానికంటె యొకటి యుత్తమమయినదని చెప్పబడినవి. రాక్షస, పైశాచవివాహములు దయారహితముగను, అత్యంత అధర్మముగను ఉన్నవిగాన వీనిని ఆచరించుట మిక్కిలి అధర్మము.

బ్రాహ్మ్య, దైవ, ఆర్ష, ప్రాజాపత్యవివాహములు బ్రాహ్మణులకు శ్రేష్ఠమనియు, రాక్షసవివాహము క్షత్రియులకుమాత్రము దగినదనియు, ఆసురవివాహము వైశ్య శూద్రు లంగీకరింపవచ్చుననియు, *నారదవచన ప్రమాణముకలదు. ఆనుపూర్వకము

---

* శ్లో॥ చతురో బ్రాహ్మణస్యాద్యాన్ ప్రశస్తాన్ కవయో విదుః। రాక్షసం క్షత్రియస్యైకా మాసురం వైశ్య శూద్రయోః॥ — నారదవచనం.

గా ఆరవది మొదలుకొని ఒకటివరకునుండు ఆరువిధములగు వివాహములు (గాంధర్వమునుండి బ్రాహ్మ్యమువరకు) బ్రాహ్మణులకును క్షత్రియ వైశ్య శూద్రులకు గాంధర్వము మొదలు నాలుగును ప్రశస్తములనియు, రాక్షస పైశాచవివాహములు ఎవరికినితగవనియు *మనుస్మృతియందు వ్రాయబడియున్నది. దీనినిబట్టి బ్రాహ్మణులును గాంధర్వవివాహమును చేసికొనవచ్చునని తేలుచున్నది. కాని అట్లుచేసికొనినపుడు వివాహముచేసికొనబడినకన్యకకు వివాహానంతరము భర్తయొక్కగోత్రము రానేరదనియు ఆమె యేకర్మకును అర్హురాలుగనుండదనియు, అది కేవల కామహేతుకమై మంత్రక్రియారహితమయినందున బ్రాహ్మణులకు ప్రశస్తమయినదికాదనియు, కొన్ని ప్రమాణములు కలవు. రాక్షసపైశాచవివాహములు అత్యంతనింద్యములుగ నుండినను శాస్త్రి

* "శ్లో॥ షడానుపూర్వా విప్రస్య క్షత్రస్య చతురోవరాన్। విట్శూద్రయోస్తు తానేవ విద్యాద్ధర్మ్యానరాక్షసాన్ ,,—మనుస్మృతి.

ములంగీకరించుట ఆశ్చర్యముగనున్నది. బలవంతముగగొనిపోబడినస్త్రీ, హర్తకే భార్యగానుండవలసినదని మన శాస్త్రములు వ్రాయుట మిక్కిలి అధర్మముగ గన్పట్టుచున్నను, వంశపారిశుద్ధ్యము చెడకుండుటకు అట్లు వ్రాసిరని తోచుచున్నది.* ఈయభిప్రాయమును పశ్చిమదేశప్రకృతి తత్వవివేచన శాస్త్రజ్ఞులిటీవల కనిపెట్టినారు.

Herbert Spencer's opinion regarding a Physiological aspect of marriage is.—"That during gestation, traits of constitution inherited from the father produce effects on the constitution of the mother; and that these communicated effects are transmitted by her to subsequent offspring." Professor Austin Flint in his Text Book of Human Physiology writes as follows;—"A peculiar and it seems to be, an inexplicable fact is that previous pregnancies have an influence upon offspring. This is well known to breeders of animals. If pure blooded mares or bitches have been once covered by an inferior male, in subsequent fecundations the young are likely to partake of the character of the first male. even if they be afterwards bred with males of unimpeachable pedigree.

What the mechanism of the influence of the first conception is, it is impossible to say; but the fact is incontestable. The same influence is observed in the

పైనచెప్పబడిన వివాహములో పాశ్చాత్త్యు లవలంబించు వివాహము మనగాంధర్వ వివాహమును బోలియున్నది.

---

human subject. A white woman who has had children by a negro may subsequently bear children to a white man, these children presenting unmistakable peculiarities of the negro race. Mr. Spencer thinks that the influence of a previous pregnancy on subsequent offspring must be taken as a demonstrated fact,

ఒక స్త్రీ యొకపురుషునితో కలసి తద్వారా బీజము నిలచి గర్భము ధరించినపుడు, ఆస్త్రీ తరువాత ఇతర పురుషులతో కలసినట్లయిన రెండవవానికి పుట్టినవారును మొదట గలిసినవానినే బోలుచున్నారు. ఈ ధర్మము పశువులలోను వ్యాపించియుండునట్లు అనేక దృష్టాంతములను ఇచ్చినారు. శ్రేష్ఠమైన యాడుగుఱ్ఱములను, కుక్కలను మొదటితూరి తక్కువతరగతి మగగుఱ్ఱములతోను, కుక్కలతోను కలిపి తరువాత, మిక్కిలి శ్రేష్ఠమైన గుఱ్ఱములతోను కుక్కలతోను కలిపినపుడు రెండవతూరి గలిపినవానికి పుట్టినవి మొదటివానినే బోలుచున్నవని యనేకదృష్టాంతములతో ఆస్టిన్ అను శాస్త్రజ్ఞుడు విశదపరచి, మనుష్యులలో నయితము ఈధర్మమే వర్తించుచున్నదని తెలియజేయుటకు నీదిగువ వివరించియుండు నుదాహరణ మిచ్చినాడు. ఒక తెల్లని స్త్రీ

ఐరోపా అమెరికా వాస్తవ్యులలో సాధారణముగా స్త్రీపురుషులు ఇరువురు వయస్సువచ్చిన పిదప పరస్పర ఇచ్ఛానుసారముగ వివాహమాడుచున్నారు. స్త్రీ తాను వివాహమాడుపురుషునినిర్ణయింపకమునుపు అనేక యౌవనపురుషులు ఆస్త్రీచేత వరింపబడుటకు ప్రయత్నింతురు. ఆస్త్రీయునువరించుటకువచ్చిన వేరువేరుపురుషులను అనేకపర్యాయములు యేకాంతముగ సరససల్లాపములాడుట సంభవించును. అప్పుడు ఇరువురును కామమునకు జిక్కకుండుట కడుదుర్లభము.

కామవికారముల పాలుగాక నిర్మలహృదయులై యుండుట అసాధ్యముకాదని సులువుగ గొందరుఅభిప్రాయపడినను, విచారించిచూడ సర్వసామాన్యముగ నీలోకమున నొకప్పుడయిన చిత్తచాంచల్యము కలుగక కాలముబుచ్చువారు నూటి

అనగా ఐరోపాస్త్రీ నల్లటివానితో అనగా సిద్దీతో కలసి పిల్లలు కనినతరువాత తన దేశీయుడైన తెల్లనివానితో కలసి కనిన పిల్లలు సిద్దీనే పోలుచున్నారని జెప్పియున్నాడు.

శోకకరమైన కలరాయను సందియము మనస్సునకలుగక మానదు. మఱియు,

"శ్లో॥ విశ్వామిత్ర పరాశర ప్రభృతయో
వాతాంబుపర్ణాశనా।స్తేపి స్త్రీముఖపంకజం సులలితం
దృష్ట్వైవ మోహాంగతాః। శాల్యన్నం సఘృతం ప
యోదధియుతం యేభుంజతేమానవాస్తే షామింద్రి
యనిగ్రహో యదిభవే ద్వింధ్యః ప్లవేత్సాగరే"

గాలి, నీరు, ఆకులు. వీనినిఆహారముగగల్గిన ఇంద్రియనిగ్రహపరులగు మునిశ్రేష్ఠులు సహితము సుందరాంగుల జూచినతోడనే మోహమునచిక్కియుండగా శ్రేష్ఠమగు నెయ్యి, పాలు, పెరుగుతోగూడిన శాల్యన్నమును భుజించెడి సామాన్యమానవులకు ఇంద్రియనిగ్రహము కలిగెనేని వింధ్యపర్వతము సముద్రమున దేలియాడదాయని భర్తృహరి వ్రాయుచున్నాడు. శాకాహారములుగైకొనువారికేయిటుండ మాంసాద్యాహారముల భుజించువారి విషయమై చెప్పనలవికాదు. ఈవివాహములనే మనదేశపువారి

లో *యూరోపా దేశీయులపద్ధతులననుసరించి వివాహమాడినవారును, ఆదేశపువారిలో ఈవిషయమును

"ఇంగ్లీషువారిపద్ధతి మనుజునిమిగుల చిక్కుబెట్టునదిగానున్నది. కామోద్రేకమును మాన్పుటకు స్వాధీనముకానేరదనువిషయముగూర్చి కొంచమైనను సందియములేదు. అందుకుమనుష్యుడు లోబడుచున్నాడని చెప్పుట ఆశ్చర్యము కాదు. అందుచేమనోనిగ్రహములేనివారి పద్ధతినవలంబించుటసరికాదు. ఇదిదుర్నీతిగానుండుటవలన ప్రతిమనుష్యుడవలంబించుటకు తగినదికాదు. హిందువులలోనీపద్ధతి నాచరింపజేసినట్టయిన దేశమంతయు పాపిష్టులచేనిండియుండునట్లుచేయును. ఇంతియెగాక నీదేశస్థితికి ఈ పద్ధతిఅను

Revelation of Curiosities Page 7. "Now English Engagements, as you know, are only calculatêd to tempt a man to commit himself. The heat of love is doubtless, intractable and it is no wonder that a man will yield to it. Hence my advice to repuidate the custom as directed to the weak ones. I have already pointed out that it cannot be recommended to every one as its luster would soon be dimmed by immorality. India would turn out one great academy of vice if this system were enforced among her children. The system is not even suitable to the nature of the soil of this country and therefore it should be avoided and depreciated."

గూర్చి పరిశీలనచేసినవారును * నిషేధించిరి. కనుక నీ వివాహపద్ధతులు మనదేశపువారికి సరిపడనట్లు స్పష్టమగుచున్నది.

కూలించదు. కాబట్టి ఇచ్చట తిరస్కరింప తగినది, అని బంగాళాదేశమునందు క్రీస్తుమతములో చేరిన యొక గొప్ప విద్వాంసుడు తానొక గొప్పయింటి ఇంగ్లీషుస్త్రీని వివాహము చేసికొనుటకు వారిపద్ధతుల నవలంబించుటవల నగల్గిన స్వానుభవమును గురించి తనువ్రాసిన "రివిలేషన్ ఆఫ్ మ్యారీయానిటీస్" అనుగ్రంధములో ఇంగ్లీషువారివివాహపద్ధతిని గురించి యీవిధమున వ్రాసెను.

* Says Willam Sanger M. D. in the history of prostitution.— "The effect of undue familiarity, and too unrestrained intercourse between the sexes cannot be exaggerated as paving the way for the last lapse from virtue. It is precisely these familiarities which in illregulated minds, excite the first impulses of desire & even where such a result does not immidiately follow from too free an intercourse. It breaks down that modesty and reserve which so much enhance the beauty of woman, and constitute her safeguard."

ప్రపంచములోనుండు వేర్వేరు దేశములలో వ్యభిచరించుటకు కారణములు తెలిసికొనుటకుగాను నియమింప

ఇక మనవివాహపద్ధతుల గూర్చి యోజింతము. "అసగోత్రామసపిండామసమాన ప్రవరాంకన్యాంవరయేత్" అనగా సగోత్రమును, సపిండమును, సమానప్రవరయుగానియట్టి కన్యనువరించవలయును.

అసగోత్రము:— వరుడును కన్యయునొకటే వంశమునకు జేరకుండుట. వివాహామునకన్యతండ్రియొక్కయు, వరునియొక్కయు మూలపురుషుడు ఒకఋషియైయుండరాదు. ఈనిబంధనము ననుసరించి బ్రాహ్మణులువారివారిగోత్రములబట్టియు తదితరులు గోత్రసంబంధమగు సంకేతనామముల బట్టియు ఏకవంశస్థులలో వివాహమాడుచుండుటలేదు.

అసపిండులు:— దేహసంబంధమువలన ఏకపిండము ఎవరికికలదో వారుసపిండులు. అట్లుకానివా

బడిన అమెరికాదేశపు శాస్త్రజ్ఞుడైన డాక్టరువిలియమ్ శేంజరు (Doctor William Sanger) అనునతడు వ్రాసిన రంతుల చరిత్రమను గ్రంధములో (History of Prostitution) యింగ్లీషువారి దేశమందు వ్యభిచారము జరుగుటకు పెక్కుకారణములలో యీక్రింద వివరించియుండు కారణము ముఖ్యముగా చెప్పియున్నాడు. స్త్రీపురుషులు పరస్పరము విశేషము చనువుగానుండు

రులసపిండులు. తల్లియొక్కతండ్రి దేహసంబంధము వలన తల్లిఅక్కచెల్లెండ్రును, మేనమామలును, తండ్రియొక్క దేహసంబంధము వలన తండ్రిఅక్కచెల్లెండ్రు మొదలగువారును సపిండులని గ్రహింపనగును. ఇందుచేత మేనత్తవంశమునందును, మేనమామలవంశమునందును, తల్లిఅక్కచెల్లెండ్ర వంశములందును, తనఅక్కచెల్లెండ్ర వంశములందును, పెండ్లిజేసికొనకూడదని తెలుచున్నది. దానినిబట్టియే గోదావరికిఉత్తరమునుండి హిమవత్పర్వతమువఱకు మేనమామ మేనత్తకుమార్తెలను వివాహమాడుటను నిషేధించిరి. నర్మదానదికి ఉత్తరమునుండి సహితము మేనత్త మేనమామ కుమార్తెలనుబొత్తిగా వివా

టయొక్కయు, మిక్కిలికలసి మెలసి యుండుట యొక్కఫలము సన్మార్గమునుండి వదలుటకు దారియేర్పరచుటయని చెప్పటయుత్ప్రేక్ష కాదు. స్త్రీపురుషులకు గలుగు నిట్టిచనువేమున స్థైర్యము లేని వారియందు కామోద్రేకము గలుగజేయుచున్నది. విశేష చనువువలన కామోద్రేకపు ఫలము వెంటనే చూపకపోయినను స్త్రీలకు రక్షణభూతముగానుండు సిగ్గును గాంభీర్యమును తొలగజేయుచున్నది,”

హము జేసికొనుచుండుటలేదు. దక్షిణ దేశమునకూడవిశిష్టాద్వైతులగు శ్రీవైష్ణవులలో చాలవఱకు ఈనిబంధనమునసుసరించి వర్తించుచున్నారు. ఇతరులలోవివాహమాడుచున్నారు. మఱియు మేనత్తమేనమామకుమార్తెల వివాహములగూర్చి తాత్పర్యభేదముండుటబట్టి అంగీకరించినను అంగీకరించవచ్చునుగాని తోబుట్టువుకూతును బొత్తిగావివాహమాడుట తగదు. †సమీపబంధువుల వివాహమాడ

† Leviticus—"None of you shall approach in marriage to any that is of kin to him."

మీలోయెవరుగాని సమీపబంధువుల చేరువకు సహితము వివాహమునిమిత్తము పోకుడు అనిబైబిలులో వ్రాయబడియున్నది.

Says Dr. S. M. Bemiss in his report read before the National Medical Association at Washington—"That over ten per cent of the blind, and nearly fifteen per cent of the idiotic in the different State institutions were the offspring of kindred parents."

వేరు వేరు రాజకీయ పాఠశాలలోగ్రుడ్డివారిలో 100కి 10 కంటె నెక్కువ సంఖ్యయు, ఉన్మాదులలో 100కి 15 కంటె నెక్కువమందియు సమీప బంధువులలో వివాహ

రాదనువిషయమునుగూర్చి ఐరోపా అమెరికావాస్త

ము చేసికొనిన వారికి కలిగిన వారని తెలియుచున్నదిఅని డాక్టర్ ఆర్ బిమిస్ అనునాతడు 1858వ సంవత్సరము వాషింగ్టన్ పట్టణములో "న్యాషనల్ మెడికల్ అసోసియేషన్" అను సభయెదుట చదివిన రిపోర్టునందు ఇట్లు చెప్పుచున్నాడు.

Wedlock or The Right relations of the Sexes by S. R. Wells. Page 35—Experience taken from the lessons imparted by nature, has taught us the value of the blood and the importance of change in regard to marriage, and we cannot understand why these principles are not in practice applied to the human race. In agricultural operations every experienced farmer knows that corn or wheat, if grown for successive seasons on the same ground, will deteriorate in quality; and therefore he not only changes the ground occasionally, but also the seed so as to determine and keep up the standard quality of his grain.

స్వభావధర్మమునుపరిశీలించుటచేత కలిగినఅనుభవము రక్తముయొక్కయు, వివాహమునదాని మార్పుదలయొక్కయు. ప్రాముఖ్యతనుగురించి తెలుపుచుండినను ఈ విషయముల మనుష్యులు యెందుకుఆచరించరో తెలి

వ్యులు దృఢపర్చుచున్నారు.

అసమానప్రవర.—ప్రవర అనగా గోత్రమునుద్ధరించిన ఋషులసమూహము. ఈవిషయము ద్విజులకు సంబంధించినది. భృగువులు అంగీరసులుఅనేకులు కలరుగాన ఈనిబంధన భృగ్వాంగీరసులకుమాత్రము అన్వయించదని చెప్పుదురు.

పైనచెప్పబడిన సగోత్ర సపిండ సమానప్రవర వంశములోనేగాక ఎంతభాగ్యవంతులయినను,

---

యాడు. వ్యవసాయమునందు మిక్కిలి అనుభవముగల సేద్యకాడు గోధుమలను, లేక మఱియేయితర ధాన్యములగాని ఒకపొలమునందే వరుసగా కొన్ని సంవత్సరములు, విత్తిపండించినటులయిన, ఆధాన్యముయొక్క బలముతగ్గునని గ్రహించి బలముచెడకుండుటకై అప్పుడప్పుడు భూమినివిత్తనములను మార్చుచున్నాడు అని అమెరికా దేశపు శాస్త్రజ్ఞుడగు యస్. ఆర్. వెల్సు అనునాతడు వ్రాయుచున్నాడు,

Mr, Drawin's theory is (Variation, Vol. 2, chap. 17) "Thus Lord Oxford crossed his famous grayhound, which failed in courage, with a bull-dog which had an excess of ferocity. The consequence was, that at the sixth or the seventh generation of descendants there was not a vestige left of the form

ఎన్నిగోవులున్నను, ఎంతధనము సమృద్ధిగానున్నను,
యాగాదికర్మలు అధ్యయనము సేయనివారియొక్క
యు, పురుషసంతతిప్రాప్తిగాలేనివారియొక్కయు
తమకుఋత్విక్కులుగనుండువారియొక్కయు, మను
ష్యప్రమాణముమీఱిఅతిపొడవువారికిపుట్టినట్టియు,
మిక్కిలిపొట్టివారికి జన్మించినట్టియు, అతితెల్లగాగా
ని, అతినల్లగాగానియుండినట్టియు, తెల్లకుష్ఠువుమొ
దలగువ్యాధులనుకల్గినట్టియు, అతివికారరూపములు
గలిగినట్టియు, దొంగలయొక్కయు, ద్రోహులయొ
క్కయు, నపుంసకులయొక్కయు, నాస్తికులయొక్క
యు, నిషేధకృత్యములచే జీవించువారియొక్కయు,
రాజద్రోహులయొక్కయు, లోనగువారివంశములు

---

of the bull.dog, but his indomitable courage remained.,

అక్సుఫర్డుఅను నాతడు జాతిగాధైర్యములేని తనవేట కుక్కను మిక్కిలిరౌద్రముగల బుల్ జాతికుక్కతో కలుపగా కలిపినకుక్కలయొక్క ఆరవలేక ఏడవత రమునకుబుల్ జాతి సంబంధమగు ఆకారచిహ్నమేమా త్రము లేక ధైర్యమునిలచినదని మాత్రము డార్విన్ అనునతడు వ్రాయుచున్నాడు.

వివాహార్హములు కావనియు, మహనీయుల యొ
క్కయు, అట్టివారితో సంబంధముచేసినవారియొక్క
యు, ఎల్లప్పుడు తృప్తినొందువారియొక్కయు, శాం
తులయొక్కయు, సత్కాలక్షేపము జేయువారియొక్క
యు, దీర్ఘకాలము జీవించువారియొక్కయు, వంశ
ములు వివాహార్హములనియు, అనేకధర్మశాస్త్రము
లుచెప్పుచున్నవి.

"విద్యాచార బంధుశీల లక్షణసంపన్నాం
దద్యాత్" అనగావిద్యయు, సదాచారము, సద్బాం
ధవ్యమును, సుశీలమును, సలక్షణమును గలవరున
కు కన్యకనీయవలయునని గౌతమ సూత్రముసం
దు చెప్పబడియున్నది. వరుని నిశ్చయించుటలో
నాతనిస్థితి కన్యస్థితికితగినట్లుండుట గనిపెట్టవల
యును. కన్యయొక్క కులము వంశములకనుగుణ్యము
గవరుని కులవంగసముల విచారింపవలయును. వరుని
సౌందర్యమునే పాటింపకవానిప్రయోజకత్వము, వ
ర్తనము, సాహసస్థైర్యాదిగుణములు, కీర్తిచారిత్రము
లు, మొదలగువానినిగూర్చి పరికింపవలయును. అప్ర

యోజకుడగు వరుడు అందకాడయిన నేమిఫలము !

కన్యావరులకు దయాహృదయము, సత్యసంధత, సుశీలము, విద్య, వివేకము, ధర్మబుద్ధి, దైవభక్తిలోనగు సద్గుణములుండవలయును. కాఠిన్యము, క్రూరత్వము, ముక్కోపము, అసత్యప్రవర్తనము, కుటిలత్వము, దుశ్శీలము, అతిగర్వము, అధికానుమానము, తనమేలునేకోరుకొను స్వభావము, సోమరితనము, పోకిరితనము మొదలగుదుర్గుణములు కానుపించినయెడల సంబంధము జేయుట యుక్తముకాదు.

కన్యకల నిశ్చయించునపుడు వారు, మంచినడత, తల్లిదండ్రులయెడ భయభక్త్యనురాగములు, తోబుట్టువులపైప్రేమ, ఉచితమగు లజ్జావినయములు, నెమ్మది, జాగ్రత్త, పరిశుభ్రత, పనిపాటులయందాసక్తి, యీమొదలగు లక్షణములగలవారుగనుండవలయును. గృహకృత్యములయందు తల్లికిచేదోడుగనుండు కన్య మగనికి హస్తభూషణముగనుండి సుఖమునుకలిగించును. ఈసందర్భమున మనువు, వాచ్యాయనులు, కొక్కోకులు, సనత్కుమార ఘోణికాపుత్రులులోనగు మహామహులువ్రాసిన విషయము

లలోగొన్నిటిని నీక్రింద వివరించుచున్నాము.

§ ఎప్పుడును తలవాకిటనిలుచుట, ఏడ్చుట, అబద్ధమాడుట, మిక్కిలినిద్రించుట, ఎన్నిపిలచినను పలుకకుండుట, యిట్టిలక్షణములుగలకన్యకలను,$ కపిలవర్ణముగల చిన్నదానిని, (భర్త) కంటెపొడవుగనుండుదానిని, రోగముకలదానిని, రోమములులేనిదానిని, మిక్కిలిరోమములుకలదానిని, ఎక్కువమాటలాడుదానిని, పింగళవర్ణముగలదానిని, దుష్టస్వభావముకలదానిని, దుష్టవాక్యముల నుడువుదానిని, తల్లిదండ్రులపోలిక లేనిదానిని, ముఖమునరోమములు

---

§ క॥ వాకిటనిలచిన యేడ్చిన । గాకాడిన నిదురచాలగలిగిన బలుకుల్ । సైగొనక నావలించిన । నాకన్నియ వర్జనీయమనిరి మునీంద్రుల్.—కొక్కోకము.

$ శ్లో॥ “నోద్వహేత్కపిలాం కన్యాంనాధికాంగీంనరోగిణీం, నాలోమికాంనాతి లోమాం నవాచాలాం నపింగళాం.”

శ్లో॥ “నదుష్టాందుష్టవాక్యాంవా వ్యంగినీం పితృమాతృతః, నశ్మశ్రువ్యంజనవతీం నచైవపురుషాకృతిం.”

కలదానిని, పురుషాకారముకలదానిని, స్వాభావిక ముగ మిక్కిలి పొడవైనదానిని, మిక్కిలి పొట్టి దానిని, పెండ్లాడతగదు.

§ నటవిదూషకులకు ప్రీతినిగూర్చుకన్నెను, నడుచునపుడుపుడమిపై నెక్కువచప్పుడుచేయు కన్నెను, కాలిపెద్దవ్రేలున్ను, దానిదగ్గరవ్రేలున్ను పొడవుగనుండి నడిమివ్రేలు సన్నముగనుండి, తరువాత రెండువ్రేళ్లున్ను నడుచునపుడు నేలనంటునో అట్టికన్నెను, నవ్వునపుడు సుక్కినచెక్కులు, నుడియున్న నుదురు, గుండ్రనిముక్కు, వీనినిగలకన్నెను వివాహమాడతగదు.

---

§ క౦॥ "ఏకన్నెనటవిదూషక। లోకమునకు ప్రీతిజేయు లోలుపమతియై। యేకన్నెనడువనధిక। [illegible]కంపము నొందుదాని మానగవలయున్.

"క॥ కాలిపెనువ్రేలుచేరువ। వ్రేలధికంబైననడిమివ్రేలుకృశంబై। వ్రాలిన నవ్వలివ్రేళ్ళను। వ్రాలకనిలమోపకున్నవనితేమిటికిన్"—కొక్కోకము.

క॥ "చెక్కులునవ్వనవేళల। గ్రుక్కుచునురువైననుదుటఘుటి యున్నదై। వెక్కసమైననుటట్రువ। మక్కైననుకన్నెమీద మోహంబేలా"—కొక్కోకము

స్త్రీ ఎనిమిదివత్సరముల వయస్సునందు గౌరియనియు, తొమ్మిదేండ్లవుడు రోహిణియనియు, పదిసంవత్సరముల ప్రాయమునందు కన్యయనియు పిలువబడును. సంవర్తకారుడుకూడ యీయభిప్రాయమునే సమర్థించెను. మఱియు గౌరిదానము జేసిన స్వర్గలోకమును, రోహిణీదానము జేసిన వైకుంఠమును, కన్యాదానమిచ్చిన బ్రహ్మలోకమును, క్రమముగ ప్రాప్తములగునని, మరీచిమహాముని వచనము కలదు. వీనినిబట్టి స్త్రీలకువివాహాపేక్ష యంకురింపకముందే అనగా 8 మొదలు 10 సంవత్సరములకు వివాహకాలము నిర్ణయింపబడినది. అందులో 10 సంవత్సరములకు వివాహముచేయుట సర్వోత్కృష్టము. ఇందుచేత స్త్రీలకు వివాహవిషయిక స్వాతంత్ర్యమేమాత్రము మనవారిచ్చినట్లు కనుపించదు.

శ్లో॥ "గర్భాష్టమేషు బ్రాహ్మణ ఉపనయీత।గర్భైకాదశేషు రాజన్యం।గర్భద్వాదశేషు వైశ్యం'

అనగా బ్రాహ్మణులకు 8వ సంవత్సరమందును, క్షత్రియులకు 11వ సంవత్సరమందును, వైశ్యులకు 12వ సంవత్సరమందును, ఉపనయనము సేయవలయునని చెప్పియున్నది. ఉపనయనమయినతరువాత 12 సంవత్సరములు వేదశాస్త్రములనభ్యసించినపిదప వివాహమునకు బ్రయత్నము సేయవచ్చునని విధింపబడినది. అందువలన బ్రహ్మ, క్షత్రియ, వైశ్యులకు, గ్రమముగా ఇరువది, ఇరువదిమూఁడు, ఇరువదినాల్గవఏఁడువివాహమునకు యుక్తకాలము అనిస్పష్టము. శూద్రులకు 25వ వత్సరము వివాహమునకు తగిన కాలము. మఱియు, పురుషులకు వివాహము ఇచ్ఛాధీనమేకాని నిర్బంధముగ జేసికొనవలయునని విధించియుండలేదు. కాబట్టి బాల్యదశలో పురుషులకు వివాహముల సేయుటశాస్త్రసమ్మతముకాదు. మన దేశమునందు దారపుత్రాదులబోషింపగలిగిన శక్తి రాకముందే, చిన్నచిన్న బాలకులకు భార్యలనంటకట్టుటచేత, ప్రవర్తనముస్థిరపఱచుకొని, సుగుణసంపదగణించి, విద్యాబుద్ధులవృద్ధినందించుకొని, సాహసస్థై

ర్యాదిగుణములనేర్చికొని, స్వాతంత్ర్యమునలవఱచుకొన్న ప్రపంచమున వర్తించవలసిన కౌమారదశయందు, సంసారబంధమునచిక్కుబడుట తటస్థమగుచున్నది. స్వాతంత్ర్యము అననేమో తెలియకుండుటవలన సంతసము, ఉత్సాహమువీనికి దూరమగుచున్నారు. కాబట్టి దయామయులగు తల్లిదండ్రులు తమగారాబుకొమరులకు బొమ్మలపెండ్లిండ్ల విధమున వివాహములజేసికండ్లారజూచితనియుదమను తలంపునువదలి వారికివిద్యాబుద్ధుల గఱపించుటకు ముబ్బడిగప్రయత్నించి కన్నకానుపునకు సార్థక్యమగు రీతి నివర్తించినయెడల వారిజన్మములు ఎంతఆహ్లాదకరములగను, ఎట్టిసుఖములతో నిండినవిగను, ఉండును? బాల్యదశ వివాహమునకెట్లుతగదో అదేవిధముగ వార్థక్యముకూడ పనికిరాదు.

ముప్పదిసంవత్సరముల ఈడుగలవాడుపండ్రెండు వత్సరములకన్నను, ఇరువదినాలుగేండ్లవాడు ఎనిమిదేండ్లపిల్లను వివాహము జేసికొనవచ్చును. ఆవయస్సునకు మీఱినవారు ఆప్రాయమునుండిన

కన్యనువివాహము జేసికొన్నట్లయిన ధర్మమునుండి తొలగినవారగుదురు. అందుచేత ముప్పదిసంవత్సరములకుమీఱినవారు పండ్రెండుసంవత్సరములవయస్సుకు లోపలనుండుకన్నెను పెండ్లాడుట శాస్త్రసమ్మతముకాదు అని స్పష్టమగుచున్నది.

మఱియు, ముప్పదియేండ్లవాడు పదిసంవత్సరములకన్నెను, ఇరువదియొక్కసంవత్సరమువాడు ఏడు ఏండ్లపిల్లనుపెండ్లియాడవచ్చునని $ బృహస్పతివచించెను. కన్యవయసుకంటె వరునివయసు మూడంతలుండవచ్చునని * విష్ణుపురాణమునందు వ్రాయబడియెను. కాబట్టివధువువయస్సుకంటె మూడంతలు మీఱిన వయసుగలవరుడు అట్టికన్యను వివాహము జేసికొకూడదని నిశ్చయమగుచున్నదనుటకు సంశయములేదు. ముప్పది, ఇరువదినాలుగు, ఇరువదొకటి సంవత్సరములకంటె తక్కువవయసు గలవారు పది, ఎనిమిది, ఏడుసంవత్సరములకన్నెను వివాహముజేసికొనినను దోషములేదనియు, ఆవయసునకు మీఱినవారే అట్టికన్యలను పెండ్లిజేసికొనరాదని స్పష్టపడుచున్నది.

వివాహమునందు కన్యావరుల వయోవ్యత్యయములు పైవిధమున మన శాస్త్రకారులు వ్రాసినను, అప్పటికిని ఇప్పటికిని దేశకాలపాత్రములయందు భేదముకలదుగాన వధువుకన్న వరుడు రెట్టింపు వయస్సుకంటె మించినవాడుగ నుండతగదనునది సర్వజనసమ్మతముని భావింపనగును.

మనివృత్తినవలంబించ వలసినవార్ధక్యమున మనుజునకు శరీరపాటవముచెడుట సహజధర్మము. అట్టివార్ధక్యమున నుండు పురుషులకును, వయఃకాలముననుండుయువతులకును పరస్పరాకర్షణ, అన్యోన్యమైత్రియుండుటఅసంభవముగానపురుషుడు వార్ధ

$ శ్లో॥ త్రింశద్వర్షోవహేత్కన్యాం హృద్యాం ద్వాదశ వార్షికీమ్। త్ర్యష్టవర్షోష్టవర్షాంవా ధర్మే సీదతి సత్వర,

$ "శ్లో॥ త్రింశద్వర్షోదశాబ్దాంతు భార్యాం విందేత నగ్నికాం ఏకవింశతివర్షోవాసప్తవర్షామవాప్నుయాత్,॥—బృహస్పతి.

* శ్లో॥ "వర్షైరేకగుణాం భార్యాముద్వహేత్త్రిగుణస్వయమ్"॥—విష్ణుపురాణము.

క్యమున వివాహమాడతగదు. వివాహమాడినను అనేకదోసగులు సంభవించును. కన్నెనిచ్చినవారిని, గైకొనినవారిని, దూరుదురు.

* స్త్రీలకు 16 సంవత్సరములకే ఎల్లపుడుఋతుకాలము ప్రాప్తించునని గార్గిమొదలగు ఋషిసత్తములు వ్రాసిరి. గనుక ఆకాలముననే గర్భాధానమాచరింపవలయును ఒకవేళ పైనచెప్పబడిన వయఃకాలమురాకముందే అనగాకన్యకకు 11, 12 సంవత్సరములువచ్చునప్పటికేభార్యాభర్తలు ఇరువురును ఏకగృహముననేయుండి పలుమారు సంభాషించుటచేత అనురాగమతిశయించి రజస్వలఅగుటసంభవమగును. అట్టితరుణమున గర్భాధానమునుచేసిన యెడల కన్యకలెట్టికష్టములపాలగుదురో చెప్పనలవికాదు. సరియైన ఈడురాకుండుటచే స్త్రీజననావయవములువికసింపజాలవు. అందువలన నపుడాస్త్రీ

* శ్లో॥ "ఋతుకాలమితిప్రోక్తం గార్గ్యాది మునిసత్తమైః।
స్త్రీచిహ్నం యౌవనంప్రాప్య షోడశేవత్సరేసదా"—
కాలనిర్ణయచంద్రదీపిక

గర్భమునుధరించినయెడల గర్భకోశము బాగుగా నెదుగకుండుటచే పిండమెదుగుటకు వ్యవస్థయుండదు. ఇంతియగాక, అట్టివారికి శరీరపాటవముండకుండుటచే కొన్నివేళలందు కొందరికి గర్భపాతమును, కొన్నితరుణములయందు కొందరికి ప్రసవకష్టమునకు సహింపజాలకుండుటచే మృతియును, మఱికొన్నివేళల మఱికొందరికి ప్రసవించినను దుర్బలులును వ్యాధిగ్రస్తులును అగుసంతానముకల్గుటయు సంభవించుచున్నవి. ఇట్టిసంతానముకల్గుటకన్న మాతకుసంతాపము మరియొకటి కలదా? అకటా! ఇట్టికానుపును గనిన తల్లులు తమధనమును గోల్పోవుటయే గాక దేహ మనోబలములు తమ బిడ్డలకొరకు ధారవోయ వలసివచ్చుచున్నది. గాననే వీనినన్నిటినివిచారించి మనపూర్వులుయుక్తమగు వయఃకాలము అనగా 16 సంవత్సరములలోపుగా రజస్వలఅయిన స్త్రీకివివాహాదిదో

శ్లో॥ ఊనషోడశ వర్షాయ మప్రాప్తఃపంచవింశతిం। య
ద్యాధత్తేపుమాన్ గర్భంకుక్షిస్థస్సవిపద్యతే। జాతోవా

షములచే నటులజరిగినదనియెంచి, పదునారవవత్సరమువచ్చినపిదప గర్భాధానము చేయవలయునని నియమించిరి.

పయిన నుదాహరింపబడిన ఈవరోనియామతము, మహాపవిత్రములును, ఉభయలోకోద్ధారకము లగునట్టియు, సద్గతికి దారిజూపునట్టివియును, కేవల కామహేతువులు గాకుండునవియు, అగు బ్రాహ్మ్య, దైవ, ఆర్ష, ప్రాజాపత్య వివాహములకు మాత్రము అన్వయించుచున్నవి గాని, ఆశాసుయుక్తమును కేవల కామహేతుకమును, దయాశూన్యమును, అధర్మపూరకమును అగు ఆసుర గంధర్వ రాక్షసపైశాచవివాహములకు అన్వయించదు. కాబట్టి స్త్రీలకు 8 మొదలు 10 సంవత్సరముల

నాచిరంజీవేజ్జీవే ద్వాదుర్బలేంద్రియః। తస్మాదత్యంత బాలాయాం గర్భాధానం నకారయేత్॥—చరకము.
శ్లో॥ ప్రవృత్తిర్షోడశాదూర్ధ్వం పౌషధస్య నిషేవణాత్।
ఏకాదశే ద్వాదశే వా ఋతుకాలం వదంతిహి। అను రాగం ద్వాదశాబ్దే త్రయోదశ్యాంతు కేచన। చతుర్దశే పంచదశే స్త్రీచిహ్నానిభవిష్యతి— కాలనిర్ణయదీపిక

వరకువివాహముసేయవచ్చుననియు, అందు 10సంవత్సరములకు పెండ్లిచేయుట కడు శ్రేష్టమనియు, 16 వత్సరములకే, (ఈలోపుగా రజస్వల అయినను వాతాదిదోషములుగా నెంచి,) గర్భాధానము సేయవలయుననియు, వివాహముచేసికొనుటలో కన్యకకు స్వాతంత్ర్యమీయక ఆపె బాధ్యతనువహించు తల్లిదండ్రులకుగాని పోషకులకుగాని స్వాతంత్ర్యమిచ్చినట్లు నుపైవిషయములబట్టి తేలుచున్నది.

మఱియు వధూవరుల అనుకూల ప్రతికూల దాంపత్యముల జ్యోతిశ్శాస్త్రము వలన నెఱుగుచున్నారు. అట్లు తెలిసికొనుటలో పొంతనములు, కూటములు, గ్రహమైత్రి మొదలగువానిని సహాయముగతీసికొనుచున్నారు. అవిజ్యోతిశ్శాస్త్రసంప్రదాయములగుటచే నిట నుదాహరించుట అనావశ్యకము.

కాబట్టి పైవిషయముల గమనించిన మొదల పతులు ఏకభార్యావ్రతులును, భార్యలు పతివ్రతలును అగుదురు. మఱియు, సత్సంతానమును బడయుట పతివ్రతాధీనమని సూచింపబడియెను.

ఆపాతివ్రత్యమనునది పూర్వపుణ్యాలభ్యమని కొందఱు చెప్పినను. దానికిబాహ్యకారణమనుకూల వధూవరసంఘటనమని అనుకొనక తప్పదు. అట్టి సంఘటనమే ఉత్తమవివాహము. ఆయుత్తమవివాహమే సంసారమహావృక్షమునకనుకూలబీజము. ఇది దిర్దుష్టమయినంగాని, యీవృక్షము చిరకాలస్థాయియై శాఖలచేతను బూవులచేతను కాయలచేతను బెంపారనేరదు కావున నీవిషయమున తల్లిదండ్రులు కనుజాగరూకతతో నుండదగుననునది యీప్రకరణమునకు ప్రధానాంశము.

శ్రీమత్పరదేవతాయైనమః.

స్త్రీజనకల్పవల్లి.

2వ ప్రకరణము.

స్త్రీజనావయవములు.

క॥ జననావయవ మర్మములఁ
గనుశక్తియు, యుక్తినిచ్చి - కాంతలనెపుడున్
మనఁజేయుత! జగదీశ్వరి
యనయమ్ముసుఖప్రసూతి - నందుటకొఱకున్.

యోన్యున్నతప్రదేశము (Mons Veneris), పెనుపెదవులు (Labia Majora) చిరుపెదవులు (Labia Minora) భగలింగము (Clitoris) భగద్వారము (Orifice of vagina) ఇవి అన్నియుచేరియుండినయోని, భగము (The Vagina), అండవాహికలు (Fellopean Tubes), అండాశయములు (Ovaries) వీనిని స్త్రీజనానావయవములని పిలుతురు. వానినిగూర్చి సంక్షిప్తముగ నీక్రింద వ్రాయుచున్నాము.

Fig 1

[33 వ పుట.]

స్త్రీపొత్తికడుపులోని అవయవములు.

1. భగము, 2 మూత్రాశయము 3 పురీషనాళాంతరము, 4 గర్భకోశము (a) గర్భనిశాలాగ్రము (b) గర్భకంఠము (c. c.) గర్భముఖము (d) వెనుకభాగము (e) ముందుభాగము 5 పురీషనాళము, ఇది ఒకసంకోచనముగు మృదులత్వచతో గప్పబడినది. 6,6,6 త్రికాస్థి, 7 తోకఎముక, 8 చిరుపెదవులు, 9 పెనుపెదవులు, 10 మూత్రనాళిక, 12 భగలింగము, 13 యోనిద్వారచ్ఛత్రరేఖము, 15 మృదులత్వచావిభజనము, 16 చిట్టిబడక పద్ధిత్రాణ, 17 విశాలసంధిబంధనములు, 18 అండాశయము.

Fig 2.

[43 వ పుట.]

కన్యక యొక్క అండాశయోపరిభాగము.

యోన్యున్నతప్రదేశము (Mons Veneris):—
ఇది యోనికి అగ్రభాగమందున్నది. వయఃకాలమున స్త్రీలకు ఇచ్చట కేశములు మొలచును. ఆచర్మముక్రింద క్రొవ్వుపదార్థము కూడియుండును.

పెనుపెదవులు (Labia Majora):—ఇవి నిడివైనచర్మపుముడతలు. అవియోన్యున్నతప్రదేశము నుండియోన్యధః ప్రదేశమువరకునువ్యాపించి, మూత్ర,భగ,ద్వారముల చుట్టుకొనియుండును. అవి వెలువల వెంట్రుకలుగలచర్మపు పొరతోడను, లోపల అమత్వచ (Mucous Membrane) తోడను, ఏర్పడినవి. అవి ఎగువ దిగువ భాగములందు కలియుచున్నవి. ఎగువకలియు ప్రదేశమును ఊర్ధ్వసంధి (Anterior Commissure) అనియు, దిగువ కలియు ప్రదేశమును అధోసంధి (Posterior Commissure) అనియు పిలుతురు. ఈ అధోసంధికిని గుదము (Anus) నకును మధ్యప్రదేశము గుదయోనిమధ్యప్రదేశము (Perineum) అనబడును. ఈఅధోసంధిలోపల ఒకఅడ్డముగనుండుచర్మపుముడత (Fourchette) కలదు. అది సాధారణముగ మొదటి కానుపున

చిట్లును. ఈపెదవులు పురుషులఅండకోశమునుబోలియుండును.

చిరుపెదవులు (Labia Minora or Nymphae).—
పెనుపెదవుల లోపల నుండు రెండు అమత్వగ్వళులు. ఇవి భగలింగము (Clitoris) నుండి క్రిందకును వెలపలకును, భగద్వారము (Orifice of Vagina) నకు ఇరుప్రక్కల సుమారు 1⅓ అంగుళమువఱకును, వ్యాపించి దానిప్రక్కలందు అవి కనుపడకుండును. అందుజిగటపదార్థముగల అరలు(Mucous Crypts)అనేకము లమర్పబడినవి. అవి విశేషముగా క్రొవ్వుపదార్థమును దాచుచున్నవి.

భగలింగము (Clitoris):—ఇది పురుషులకుండు లింగమునుబోలి నిక్కియుండును. సంభోగసుఖమునకు స్త్రీలకు ఇది ప్రధానాంగము. కావుననే ఇందనేక నాడులు కలవు. ఇది ఊర్ధ్వసంధిక్రింద మూత్రద్వారము(Meatus Urinarius)నకుకొంచెము వెనుకతట్టుననుండి చిరుపెదవులపైకొనలమధ్యకొంతవఱకు దాగియున్నది. అది కురచగానుండి పెదవులమధ్యగా నున్నది. విడిగానుండు దాని కొన

(Glans Clitoridis) యొకచిన్న గుండ్రని గ్రంథివ లెనుండి, ఉన్నతిని ఘటించుమెత్తని పదార్థముతో చేయబడి, అతిసునితముగానుండును. పురుషలింగము నందువలెనే యిందు రెండు చిన్నకండరములు కలవు. భగలింగమునకును భగద్వారమునకును మధ్య నుండి యిరుప్రక్కలను చిరుపెదవులచే చుట్టబడియుం డిన ఒకనున్నని త్రికోణాకృతి (Vestibule) కలదు.

మూత్రద్వారము (The Meatus Urinarius):— ఇది పైనచెప్పబడిన త్రికోణాకృతికి దిగువభాగమున భగలింగమునకు ఒక అంగుళము క్రిందను భగ ద్వారపు అంచునకు చేరువనుండి, మూత్రము బయ టికి వచ్చుకాలములందు దక్క ఇతరసమయములం దు ముడుచుకొనియుండును.

పలచనిచర్మపుముడత (Hymen):—భగద్వార ముక్రింది భాగమున అడ్డముగా వ్యాపించియున్న ది. ఇది వ్యాధివలన తరుచుగ చెడి, అప్పుడప్పుడు లేకుండును. అది ఉండినంత మాత్రమున కన్యాత్వ మును లేకుండుటనుబట్టి వ్యభిచారమును సూచిం పవు.

మూత్రాశయము (Bladder):— వస్తి కము (Pelvis) యొక్కముందరిభాగమందున్నది. ఇది పురుషులకంటె స్త్రీలకు పెద్దదిగానుండును. దాని అడ్డకొలత ఎక్కువ వెడల్పుగనుండును.

మూత్రవాహిక (Urethra):— మూత్ర కోశము చివరనుండి మూత్రద్వారమువఱకును వ్యా పించిన సుమారు $1\frac{1}{4}$ అంగుళముల పొడవుగల ఒక సన్నని నాళము. అది, విరివిజెందనపుడు $\frac{1}{4}$ అం గుళము మధ్యకొలతకల్గి యుండి, కండర, ఔన్నత్యో త్పాదక, ఆమ, త్వచలతో ఏర్పడినది.

భగము (Vigina) :—వస్తికము(Pelvis)మ ధ్యయోనినుండి గర్భకోశము వఱకును వ్యాపించిన ఒకనాళము. అది, వంకరగను, ముందుకును, క్రిందకు ను, పోవుచున్నది. దానిముందు ఆవరణ పొడవునను కొలిచిననది సుమారు 4 అంగుళములు పొడవును వెనుకఆవరణపొడవునను కొలచినసుమారు 5,6 అం గుళములును ఉండును. దాని మొదటను సన్న గనుముడుచుకొని ఉండి, గర్భకోశమునకు చేరువవై పుననుండుకొనను విరివిజెందుచున్నది. గర్భకోశము

ఖమునకు కొంచముపైగా దానికంఠము (Cervix)న కుభగద్వారముకలుపబడినది. గనుక గర్భకోశముఖముభగనాళములోనికికొంతదూరమువరకు పొడుచుకొనివచ్చుచున్నది. అది గర్భకోశమునకు ముఖ్యముగాతోడ్పడువానిలోనొకటి. అందువలననే అది దుర్బలముగనుండిపిరివిచెందుట, గర్భకోశము ముడుచుకొనుటకును, అండలిపిండము స్థానము తప్పియుండుటకును, ముఖ్యమగుకారణములలోనొకటిగా నెంచనగును. అది, బాహ్యకండరత్వచ(External Muscular coat)ఔన్నత్యోత్పాదకత్వచ(Layerof Erectile Tissue)అభ్యంతరఆమత్వచ(Internal Mucous Coat)వీనితోనేర్పడినది. దానివెనుకప్రదేశముపురీషనాళము (Rectum) యొక్కముందుభాగముతోకలిసియున్నది. భగము యొక్క ఆమ త్వచ, పైన, గర్భకోశముయొక్క లోదోలుతోడను, దిగువను, పెనుపెదవుల గప్పుచర్మపుపొరతోడను, కలిసి వ్యాపించుచున్నది. ముందువెనుకఆవరణల పొడవునను దానిలోదోలున ఒక పొడవగుఅంచు (Longitudinal Ridge) కలదు. అడ్డముగనుండు చర్మపు

ముడతలుఅనేకముప్రతివైపుననుండు అంచునుండి బైటకు వ్యాపించుచున్నవి. ఈముడుతలు భగద్వారమునకుచేరువనుముఖ్యముగా ప్రసవించుటకుముందు ఎక్కువగాకనుపడి, ప్రసవతరుణమున నాభాగము త్వరగావిరివిచెందు నట్లుచేయును.

గర్భకోశపులోదోలు, శిఖరాకృతిగల పీచువంటి కండకముల (Conical and filiform papillae) చేగప్పబడి, జిగటగల మాంసగ్రంథుల ననేకములుండునట్లుగా నమర్పబడినది. ఈగ్రంథులు దాని పైభాగమునందును, గర్భకోశముయొక్క దిగువభాగము చుట్టును, మిక్కిలిఎక్కువగానుండును.

గర్భకోశము (Uterus):—ఇదిగర్భధారణావయవము. తనయందుచేరినసంయుక్తబీజములుపిండముగ నేర్పడుకాలమున, ఈఅవయవము వానినివృద్ధిపొందింపజేయును. ఇది, మొదటముంతమామిడిపండువలెనుండిమూత్రాశయ పురీషనాళముల మధ్యనుండువస్తికగహ్వరమున రెండున్నర మూడుఅంగుళముల పొడవును, రెండుఅంగుళముల వెడల్పును, సుమారుఒకటిమొదలురెండున్నరఔన్సులబరువును,

కలిగియున్నది. దానిపై భాగము గర్భవిశాలాగ్రము (Fundus) అనియు, గుండ్రమై ముడుచుకొనియుండినదాని క్రిందిభాగము గర్భకంఠము (Cervix) అనియు, పిలువబడును. ఈఅవయవాంగము గర్భవిశాలాగ్రమునుండి గర్భకంఠమువఱకు క్రమక్రమముగా తగ్గుచువచ్చినది. భగమువైపుననుండుదాని కొనను అడ్డముగనుండు ఒక రంధ్రముకలదు. దీనిని గర్భముఖము (Os Uteri) అని అందురు.

ఈగర్భముఖము, దళమగు ముందుపెదవి (Anterior lip) తోడను, పొడవుగను సన్నగను ఉండు వెనుకపెదవి (Posterior lip)తోడను, చుట్టబడియున్నది. గర్భకోశమునకు ఆరుసంధిబంధనములుకలవు. అవిఅన్నియు, ఒకవిధమగు మృదులమగు చర్మము (Peritoneum) తో ఏర్పడినవి.

రెండు ముందుండు సంధిబంధనములు (Vesico-Uterine Ligaments):— ఇవి గర్భకంఠమునకును మూత్రాశయముయొక్క వెనుకప్రదేశమునకును మధ్య వ్యాపించిన అర్ధచంద్రాకృతి గల చర్మపు ముడతలు.

రెండువెనుకనుండు సంధిబంధనములు (Recto-Uterine Ligaments):—ఇవి గర్భకోశముయొక్క ప్రక్కలకును, పురీషనాళమునకును, మధ్యనుండును.

రెండుప్రక్కలనుండు సంధిబంధనములు (Two Lateral or broad ligaments):—ఇవి వస్తికగహ్వరమును రెండు భాగములుగ విభజించుచున్నవి. ముందుభాగమున మూత్రాశయము, మూత్రనాళము, భగము, కలవు. వెనుకభాగమున పురీషనాళము కలదు.

గర్భకోశగహ్వరము, ఇతరావయములతో బోల్చినపుడు, మిక్కిలి చిన్నదిగానుండును. దానిపైభాగము, అవయవాంగమునకు దగినట్లుగా, త్రికోణాకృతిగానుండి,చిన్నకొన (Inferior Extremity)యందు ఒకరంధ్రముగల్గియున్నది.అదియే అంతశ్ఛిద్రము (Ostium Internum) అనబడును. ఇది గర్భకంఠములోనికిపోవును. గర్భనాళముయొక్క ప్రతి ఆవరణమునందును ఒక పొడవగు అంచు (Longitudinal Column)కలదు. అచటినుండి, వృక్షశాఖలకొంతవరకుననుకరించి, వంకరగనుండు చర్మపుముడతలు

వ్యాపించుచున్నవి. ప్రసవానంతరమున ఇవి స్పష్టముగ కనుపడకుండును. ఈ అవయవావరణమున మూడు త్వచలు కలవు. ఇందు కండరత్వచమిక్కిలి దట్టముగ, గట్టిగనుండుట బట్టి, గర్భధారణతరుణమున గర్భకోశము ఎక్కువగ విరివి జెందగలిగి యుండును.

గర్భకోశపు లోదోలు అండ వాహికలో నుండు మృదులమగు చర్మపుపొరతోడను గర్భముఖములోనుండి భగము లోదోలుతోడను కలసియున్నది. గర్భకోశముయొక్క పరిశుద్ధరక్తనాళములు (Arteries) మిక్కిలి వంకరగ, అల్లిబిల్లిగ, వ్యాపించి అనేక చోటులందుగలియుచున్నవి. అపరిశుద్ధరక్తనాడులు (Veins) మిక్కిలి పెద్దవిగనుండి, పరిశుద్ధ రక్తనాళములతో బాటుగా వ్యాపించుచున్నవి.

ఋతుకాలమున గర్భకోశము పెద్దదయి,అందురక్తమువిశేషముగా బారుచుండును.గర్భధారణతరుణమునఅది రెండు,మూడుపౌనులబరువుకు హెచ్చును. ప్రసవానంతరము గర్భకోశము ఎప్పటిఆకృతికివచ్చుట

యేగాక 2, 3 ఔన్సుల బరువు మాత్రము కలిగియుండును. అండవాహికలు, అండాశయములు వాని సంధిబంధనములు, యివి గర్భకోశము నంటియుండి, రెండు మృదుత్వగ్వళులమధ్య చుట్టబడియున్నవి. ఇవియే విశాలసంధిబంధములు.(Broad Ligaments)

అండవాహికలు (Fellopean Tubes):—ఇవి, ఒక్కొక్కటినాలుగు అంగుళముల పొడవుగలిగిగర్భకోశము యొక్క ప్రతిపెద్దకోణము (Superior angle) నుండి అండాశయములవఱకు వ్యాపించుచు, వానియందలి స్త్రీబీజములను గర్భకోశమునకుజేర్చుచుండును. ప్రతివాహిక, మృదుల, కండర, ఆమత్వచలను. మిక్కిలి సన్నగనుండు నాళమును, కల్గియుండుటయేగాక అండాశయమునకు చేరువవైపునవెడల్పగుచున్నది. గర్భకోశములోనికిబోవు వాహికారంధ్రము మిక్కిలిముడుచుకొనియుండును. అండాశయమునకు చేరువనుండుదానిచుట్టును చిన్నచిన్న అంచులు వ్రేలాడుచు అందొకటి అండాశయముతో గలియుచున్నది.

అండాశయములు (Ovaries):—ఇవి బాదం

కాయలవలెనుండును. ప్రతిఅండాశయమునుమారు 1¼ అం.పొడవును, ¾ అం. వెడల్పును, ⅛ అం.మందమునుకలిగి, ⅓నుంచి ¼ అవున్సు బరువు కలిగి, దాని ముందుకొనవిశాలసంధిబంధముతోడను, లోపలికొనయునుగర్భకోశమునుఅండాశయ సంధిబంధముతోడను, వెలుపలికొనయును అండవాహికయొక్క వ్రేలుకొనయును, స్నాయువువలనను, కలియుచున్నవి. ఇవి మెత్తనిపీచుపదార్థముతో నేర్పడి రక్తవాహికలతో చుట్టబడినచిన్న చిన్నస్త్రీబీజములగల్గియున్నవి. వానిలో కొన్నిఎదిగినవియు, కొన్నిఎదుగుచున్నవియు,మఱికొన్ని ఎదుగనివియుకలవు. ఇవిప్రారంభమున అండాశయపదార్థమునలోతుగనుండి పయికివచ్చినకొలదిపెద్దవగుచు, పక్వమగునపుడుఅండాశయమునకు వెలుపలనున్న మృదులమగుచర్మము(Peritoneum) క్రింద కొంచముఎత్తుఎత్తుగ కానుపించును.

స్త్రీబీజము(Ovum):—ఇదిబహుసూక్ష్మమై వెలుపల స్వచ్ఛమగుచర్మపుపొరను, లోపల సొన మధ్య బీజమునుతాల్చు ఒకచిన్నతిత్తిని,ఒకవచ్చని చుక్కను, కలిగియుండును.

శ్రీమత్పరదేవతాయైనమః

స్త్రీజనకల్పవల్లి.

3 వ ప్రకరణము.

ఆర్తవము.

క॥ ఋతుదోషంబులఁ దొలచుచు
సతతారోగ్యం బొసంగి-శాంకరి కన్యా
తతి రక్షించుత! నిరతం
బతులిత సౌభాగ్యగరిమ - లనుపొందంగన్.

స్త్రీమొట్టమొదట ఋతుమతియగుట సమర్తయని యందురు. సమర్తాడినది మొదలు ముట్లుడుగువరకు నుండు కాలము ఆర్తవకాలము. ఇదియే బిడ్డలగనుకాలము. మానవదేహమును పోషించు సప్తధాతువులు— రసము(Lymph-Chyle), రక్తము (Blood), మాంసము (Flesh), మేదస్సు(Fat) అస్థి(Boue), మజ్జ(Marrow), శుక్రము(Semen) — స్త్రీదేహమున వృద్ధి బొందిన కొలది, ఆర్తవము

(Menses, Catamenia, Flowers &c.) పండ్రెండవవత్సరము మొదలు ప్రవృత్తమై వృద్ధినంది, ప్రతిమాసమునందును బయలు వెడలు చుండును. మఱియు ముదిమివలన సప్తధాతువులు క్షీణించిన కొలది స్త్రీలకు ఏబదివత్సరములు గడచినపిదప రజస్సుతగ్గిపోవును. స్త్రీలు రజస్వల అగుటయే యౌవనమునకారంభము. యౌవనారంభమున మర్మావయవములకు పుష్కలముగ రక్తమును పుష్టియు బాఱి అవి శీఘ్రముగ వృద్ధిజెందును. స్తనము లెదుగును. మర్మస్థానమున కేశోత్పత్తియగును. దేహకాంతి హెచ్చుటయేగాక ముఖమున కాంతిచిగుర్చును. మొటిమలు పుట్టును. బుద్ధివికసించును. పిదప రజస్వల అగును. అత్యుష్ణప్రదేశములందు బాలికలు 10 వత్సరములకును అతిశీతల ప్రదేశములయందు స్త్రీలు ఇరువది సంవత్సరములకును ఋతుమతులగుదురు.

మఱియు, ముఖము ప్రసన్నముగ గనుపించుట, శరీరము ముఖము దంతములు మిగుల చల్లనై యుండుట, పురుషసంబంధములగు మాటలయం మ ఇచ్ఛగలిగియుండుట, కడుపు నేత్రములు ఇవి

జారియుండుట, భుజములు స్థనములు నడుముక్రింది తొడలమీదిభాగము, నాభి, తొడలు, కటిపురోభ భాగములు, పిరుదులు ఇవి అదురుచుండుట, ఈలక్షణములు గలస్త్రీ ఋతుమతి యని తెలియనగును.

ఋతురక్తము బయలు వెడలుటనుగూర్చి పాశ్చాత్యుల అభిప్రాయమును సంగ్రహముగ వివరించెదము.

స్త్రీదేహమున బొడ్డున కిరువైపులను వెన్నుముకవైపు గోడనంటి రెండు అండాశయములు (Ovaries) కలవు. అందుఅనేక స్త్రీబీజములున్నవి. ప్రతిస్త్రీబీజము ఒక చిన్న అణువునుపోలియుండును. రజోదర్శన మారంభించినపిదప, స్త్రీబీజములనుండి 28 దినములకొకపర్యాయము ఒక్కొక్క చిన్నగ్రుడ్డు అండకోశమునందుపక్వమై వెలువెడ మొదలిడును. అపుడు గర్భగోశమునుండి రజోరక్తము స్రవించుచుండును. సమర్తాడినది మొదలు ముట్లుడుగువఱకు ప్రతిమాసమున ఒక్కొక్కగ్రుడ్డు పక్వమగును. అట్టిసమయమున ఋతురక్తము స్రవించుచుండును. స్త్రీ చూలాలయినపుడును ప్రసవమయినతరువాత

కొంతకాలము పర్యంతమును పైనచెప్పబడిన ప్రకారము గ్రుడ్డు పక్వమగుటయు, రజస్సు స్రవించుటయు, సాధారణముగ ఆగును. అండాశయములనుండి గ్రుడ్డు పక్వమయి బయలు వెడలు సమయమున స్త్రీల మర్మావయమునందును సామాన్యముగ శరీరమందును కొన్ని మార్పులుకలుగును. శరీరమునందు కొంచెము అసౌఖ్యతయు, బద్ధకమును తోచును. పొత్తికడుపు భారముగనుండును. స్తనములుబ్బును. అండాశయములయందు రక్తము నిండి గ్రుడ్డు త్వరత్వరగా పక్వమగును. గర్భకోశమున నధికముగ రక్తముప్రవహించుటచేత దాని లోదోలు ఉబ్బి పలచబాఱి యుండును. గ్రుడ్డుపక్వమై బీజముల నుండి వెలువడువేళ ఈలోదోలున నిండియున్న రక్తము స్రవింప నారంభమగును. ఇట్లు రెండుమూడు దినములు రజస్సు స్రవించి పిమ్మట తగ్గి తుదకు బొత్తిగా నాగును.

పరిశుద్ధార్తవమును గూర్చి మనవారి అభిప్రాయము:—పరిశుద్ధమగు ఆర్తవము కుందేటి రక్తముతో సమానమై, లేక లక్కవలె ఎఱ్ఱనై, వస్త్రము

పైనబడినదాని నుతికిన స్వచ్ఛముగ నుండవలయును. మఱియు ఋతురక్తము బయలువెడలునపుడు పిచ్ఛిలత్వము, దాహము, చురుకు ఇవి లేక మిక్కిలి అధికముగగాని, తక్కువగగాని, యుండకుండవలయును. అయిదుదినములు అనువర్తించవలయును. ఇట్టిదానియందే బిడ్డలగనుశక్తియుండును.

పాశ్చాత్యాభిప్రాయము:—రజస్సు ఎఱుపుగానుండును. అది కేవల రక్తముకాదు. గర్భకోశము లోదోలునుండియు, భగమార్గము లోదోలు నుండియు సామాన్యముగా ఊరుచుండు శ్వేతద్రవబిందువులు అధికముగ నేర్పడి రజోరక్తముతోడ జేరుచున్నవి. కాబట్టి ఆరోగ్యావస్థయందుండు ఆర్తవము రక్తమువలెగడ్డకట్టదు.

రజస్రావము సామాన్యముగ 3-4 దినములవఱకును, కొందరికి, 1,2 దినములవఱకును ఉండును. కొందరికి 7-8దినముల పర్యంతము నిలుపుచెందదు. శరీరముస్వస్థముగా నుండునపుడు స్రవించురక్తము 2,3ఔన్సులకు మించియుండదు. మిక్కిలి ఎక్కువగాగాని క్రమముతప్పి మఱికొన్ని దినములవఱకు

గాని స్రవించుచుండును. ఆరోగ్యవతికి ముట్లు అగునపుడు ఎంతమాత్ర మయినను నొప్పియుండదు. ఋతురక్తము స్రవింపక కట్టుబడుటచేత గర్భము కాకుండుటయే గాక అనేకరోగములు కలుగును. వెట్టగా గాలివీచుట, అత్యుష్ణముగ నుండుట, మిక్కిలి మేలుకొనుట, యీమొదలగు బాహ్యకారణములచేత సెలకొకమారు స్రవించుఋతురక్తము శరీరమునందే ఇమిడిపోవును. ఒకవేళ స్రవించినను మిగులసూక్ష్మముగా కనుబడును. అతిశైత్యముచేత ఋతురక్తము ముద్దకట్టుటయేగాక స్రవించుమార్గములుకూడ మూతబడును.

గర్భాశయమునకుసంబంధించిన నాళములు కురచలగుటవలనగాని, వాని బెజ్జములు సన్ననగుటవలనగాని, ప్రేగులుసడలి గర్భాశయముఖద్వారము నయినను క్షతమునైనను కప్పుకొని యుండుటచేతగాని, గర్భాశయమున నుష్ణమధికమై స్రవించవలసిన కల్మషమును దహించుటచేతగాని, అందు శైత్య మతిశయించి దానిస్వభావగుణమును చెడగొట్టుటచేతగాని, అందు వ్రణములు లోనగునవి

లేచుటచేతగాని, దాని ముఖద్వారమున దుర్మాంసము పెరుగుట వలనగాని, ఈమొదలగు అభ్యంతరకారణములచేతను, రక్తవిరేచనములు, రక్తమూలము, లోనగువ్యాధులు దేహమున జనించుటచేతను, రక్తమునకు పుష్టి తగ్గుటచేతను, యీమొదలగు హేతువులవలన ఋతురక్తము వెలికి జారక ఆగిపోవును.

కొందరు బాలికలకు, దేహదార్ఢ్యము బాగుండకుండుటచేతను, పుష్టికరద్రవ్యముల భుజింపకుండుటచేతను, యుక్త వయస్సున ఋతుమతులగుట సంభవింపదు. అపుడు ఆబాలికలకు యుక్తమగుపుష్టికర ద్రవ్యములనిచ్చి, తగుమాత్రము దేహపరిశ్రమ లోనగునవి చేయించి అన్నివిధముల బ్రయత్నించిన పిమ్మట ఋతుమతులగుటకు మందుల నీయవలయును.

బహిష్టయినపుడు సంభోగమును ముఖ్యముగావర్జింపవలయును. అట్లు విడువనియెడల *అనేక

---

* శ్లో॥ తత్ర ప్రథమే దివసే ఋతుమత్యాం మైథునగమన మనాయుష్యంపుంసాంభవతి యశ్చతత్రాధీయతే గర్భ

కీడులుసంభవించును. చెడుగాలియందు తిరుగరాదు. శైత్యప్రకోపములగు వస్తువుల భుజించుట యుక్తముకాదు. ఋతుమతులయినపుడు స్త్రీలు, ఆచరించవలసిన నియమములను$ గూర్చియు, విడువవల

సప్రసూయమానోవిముచ్యతే । ద్వితీయేఽప్యేవం సూతికాగృహేవా । తృతీయేఽప్యేవ మసమ్పూర్ణాఙ్గోఽల్పాయుర్వాభవతి — సుశ్రుతము. ఋతువైనస్త్రీతో ప్రథమదినమునందు సంభోగము సేయు పురుషునియొక్క యాయుష్షు క్షీణించుటయేకాక యాదినమున ధరించినగర్భముకూడ ప్రసవమగునపుడే మృతిజెందును. రెండవదినమందు ధరించినగర్భము ప్రసవమైన తోడనే కాని, పదిదినములలో కాని, మృతిజెందును. మూడవ దినమునందు ధరించినగర్భము, ప్రసవమైనతోడనే చనిపోవును, లేక అసంపూర్ణమైన అవయవములు గలదిగనైననగునని సుశ్రుతమునందు వ్రాయబడియెను.

$ సూ॥దర్భసంస్తరశాయినీంకరతలశరావపర్ణాన్యతమభోజినీంహవిష్యంత్ర్యహంచభర్తుస్సంరక్షేత్॥-సుశ్రుతము. ఋతుమతియగు స్త్రీ దర్భశయ్యనుండుట, దొన్నెలలోగాని, మూకుడులోగాని, ఆకులోగాని, శాల్యన్నమును, లేక యవాన్నాదికముల నునిచికొని ఘృ

సిన విషయములగూర్చియు $ మనపూర్వులు విశే

తక్షీరాదులలో దేనినైన జేర్చి భుజించుట, ఋతువైనమూడుదినములు భర్తనుదర్శింపకుండుట, అనునీనియమముల నాచరింపవలయునని సుశ్రుతమునందు వ్రాయబడియెను.

$ శ్రు॥ అభ్యక్తేతస్యైదుశ్చర్మా, యాప్రలిఖతేతస్యైఖలతిరపమారీయాఙ్క్తేతస్యైకాణో, యాదతోధావతేతస్యైశ్యావదన్యానఖానినికృంతతేతస్యైకునఖీయాకృణత్తితస్యైక్లీబోయారజ్జుగ్ంసృజతితస్యా ఉద్బంధుకోయాపర్ణేనపిబతితస్యైఉన్మాదుకస్తిస్రోరాత్రీర్వ్రతం చరేదంజలినావాపిబేదఖర్వేణవాపాత్రేణప్రజాయైగోపీథాయ ఈశ్రుతియొక్క అర్థమునేస్వరశాస్త్రము, సుశ్రుతాది వైద్య గ్రంథములు సమర్థించుచున్నవి.

శ్లో॥ దివాస్వాప స్వాపశీలోహ్యంజనాదంధకో భవేత్ రోదనాద్వికృతదృక్ స్నానాద్దుఃఖ్యనులేపనాత్। తైలాభ్యంగాత్తుకుష్ఠరోగీ కునఖీ నఖకర్తనాత్। ప్రధావనాచ్చంచలస్స్యాద్ధసనాచ్ఛ్యావదంతోష్ఠతాలుజిహ్వః ప్రలాపీబహుభాషణాత్ । శ్రవణాదతిశబ్దస్య బధిరోహ్యవలేఖనాత్ । ఖలతిర్మారుతాయాససేవనాదున్మదీభవేత్ । తస్మాద్రజస్వలైతానిత్రిదినేషువివర్జయేత్ —స్వరశాస్త్రము.

షించి వ్రాసి, సత్సంతాన ప్రాప్తికి అట్లు ఆచరించు

సూ॥ ఏవముదుష్టశుక్ర శుద్ధార్తవా ఋతౌ ప్రథమదివ సాత్ప్రభృతి బ్రహ్మచారిణీ దివాస్వప్నాఞ్జనాశ్రుపాత స్నానా నులేపనాభ్యఙ్గనఖచ్ఛేదన ప్రధావనహసనక థనాదిశబ్ద శ్రవణావలేఖనానిలాయాసాన్పరిహరేత్ కింకారణమ్। దివాస్వపన్త్యా స్స్వాపశీలో ఽఞ్జనాద న్ధో రోదనాద్వికృత దృష్టిః స్నానాను లేపనాద్దుఃఖశీ లస్తైలాభ్యఙ్గాత్కుష్ఠీ నఖాపకర్తనాత్కునఖీ ప్రధావ నాచ్చఞ్చలో హసనాచ్ఛ్యావదన్తౌష్ఠతాలుజిహ్వః ప్రలాపీ చాతికథ నాదతిశబ్దశ్రవణాద్బధిరో ఽవలేఖనాత్ఖలతి ర్మారుతాయాసనేవ నాదున్మత్తో గర్భో భవతీత్యేవమే తాన్పరిహరేత్॥—సుశ్రుతము.

వీనిముఖ్యాభిప్రాయమును ఈక్రింద వ్రాయుచున్నాము.

స్త్రీఋతువయిన మూడుదినములు పగలునిద్రించుట, కండ్లకు కాటుక బెట్టుకొనుట, ఏడ్చుట, స్నానమాడుట, గంధము మొదలగువానినిబూసికొనుట, తలనంటుకొనుట, గోళ్లనుచిక్కుకొనుట, పరుగులిడుట, దుముకుట, నవ్వుట, మిక్కిలిగ మాటలాడుట, అధికశబ్దశ్రవణము చేయుట, చిత్తరువులు మొదలగువానిని వ్రాయుట, మిక్కుటముగు ఆయాసకరములగు పనులజేయుట, వీనిని వర్జింపవలయును. పగటియందునిద్రిం

ట బహుముఖ్యమని నుడివిరి. కాని పాశ్చాత్యులు వానిని *రిక్తాభిప్రాయములుగ భావించిరి.

చుటవలన సదానిద్రించుస్వభావము, అంజనమువలన అంధత్వము, రోదనమువలన వికారమైనదృష్టి, స్నానానులేపనములవలన సదాదుఃఖించుస్వభావము, అభ్యంజనమువలన కుష్ఠురోగము, నఖచ్ఛేదనమువలన పుప్పిగోళ్లు, పరుగులిడుట, (దుముకుట) వీనివలన చంచలస్వభావము, నవ్వుటవలన దంతములు, పెదవులు, దౌడలు, నాలుక, వీనియందు శ్యామవర్ణము, అతిసంభాషణమువలన వదరుస్వభావము, అధికశబ్దశ్రవణమువలన చెవిటితనము, చిత్తరువులు వ్రాయుటవలన దుష్టచర్మము, వాతసేవనము, ఆయాసకరమైన పనులుచేయుట, వీనివలన ఉన్మాదము ఇవిగలశిశువు జనించును.

Says Dr. R. T. Trall, in his Sexual Physiology, "The ancients regarded it (the menstrualflow) as an excretion or purifying process, and many absurd and superstitious notions and practices resulted from this erroneous theory. A woman was regarded as "unclean" during menstruation; and among other absurd vagaries of those who adopted this view of the process, a woman was regarded as a dangerous

స్త్రీలకు రజస్సు క్రమముగా వెడలువర్యంతము సంతానమును పొందుదురు. రజస్సు బాగుగా

---

character during her "monthly periods". It was even said that if, at this time, she should sit under an apple tree, all the fruit would be blasted! etc. etc. We need not wonder at the exclusion of woman from "good society" on occasions, and the degradation which necessarily attached to the sex, because of this mistaken opinion of the nature of the process of menstruation.

పూర్వులు బహిష్టగుటను స్త్రీదేహమునందలి కలుషములు వెలికిజార్చునదిగ భావించిరి. ఈపొరపాటుగ నెంచిన సిద్ధాంతమునుండి అనేక అసంగతములును, వెఱ్ఱివియు,నగు అభిప్రాయములు వెలువడినవి. బహిష్టయినపుడు స్త్రీయాలిన్యముగలదిగ నెంచబడెను. ఈసిద్ధాంతకర్తల అసంగతాభిప్రాయములతో బాటు, బహిష్టయినపుడు స్త్రీహానికర స్వభావముగలదిగ నెంచబడెను. ఆపెరేగివృక్షము క్రింద కూర్చుండినయెడల ఆచెట్టుయొక్క ఫలములుఎండిపోవునని ....చెప్పబడియెను. బహిర్గత రక్తమునుగూర్చిపొరపాటుగ నభిప్రాయపడిరి గాన స్త్రీఋతువైనపుడు,సంఘమున కలసిమెలసి తిరుగకుండుట, అట్టితరుణమున స్త్రీజాతికిదోషారోపణము జేయుట, వీనినిగూర్చి మనము ఆశ్చర్యపడుట అనవసరమని డాక్టరు ట్రాలుదొరవారువ్రాయుచున్నారు.

స్రవించనిచో గర్భము కలుగదు. కల్గినను నిలువదు. నిలిచినను దుర్బలులు వ్యాధిగ్రస్తులు పుట్టుదురు. కాబట్టి రజస్సు నిర్ణీతకాలమున వెడలకుండినను, గర్భధారణము లేక రజస్సు నిలచిపోయినను, ముట్టు అయినపుడు కడుపునొప్పి కలిగినను, రజస్సు మిక్కిలి ఎక్కువగాగాని మిక్కిలి తక్కువగాగాని వెడలినను, యీమొదలగునవి సంభవించినయెడల వానిని అనారోగ్య సూచకములుగ భావించి, రెండవభాగమునందు చెప్పబడిన చికిత్సల నుపయోగ పరుప బ్రార్థితులు.

శ్రీమత్సరదేవతాయైనమః

స్త్రీజనకల్పవల్లి.

4 వ ప్రకరణము.

గర్భధారణము.

కం॥ యువిదలకు గర్భధారణ
మవలీలగ నొసగి వారి - నాదరమొప్పన్
నవమాసమ్ములు సాకుచు
భువనేశి, యపత్యమిచ్చి - ప్రోచుత! నెపుడున్

రజస్వలయినది మొదలు పదునారు దినములు స్త్రీలకు గర్భగ్రహణకాలము. అందు మొదటి *నాలుగు దినములను పర్వదినములను పంచ షష్ఠి వ్యతీపాత శ్రాద్ధాది దినములను విడనాడి, మిగిలిన దినములలో స్వస్త్రీని పొందవలయును. మఱియు,

* శ్లో॥ ప్రథమేహ్నిరుతౌ ప్రాప్తేనిషేకంయః కరిష్యతి। శీఘ్రం సమృత్యుమాప్నోతి ద్వితీయేస్త్రీమరిష్యతి। తృతీయేహ్ని నిషిక్తస్య గర్భస్యమరణం భవేత్ ॥

సీదినములలో పుత్రాపేక్షగలవారు రజస్వల అయినదిమొదలు సరిదినములందును, పుత్రికాపేక్షగలవారు బేసిదినములయందును, కూడవలయును. ఇక నాలుగవదినము మొదలు పదియారవ దినమువరకును పొందు సంతానమును గూర్చిన యోగ్యతాయోగ్యతల సంగ్రహముగ వివరించెదము.

4 వ నాటిరాత్రి స్త్రీగర్భిణి యైనయెడల, అల్పాయుష్మంతుడు, దరిద్రుడు, అగుపుత్రుడును 5వ దినమున గర్భవతియైనచో అట్టిపుత్రికయును; 6,7 దినములయందు చూలాలయ్యెనేని మధ్యస్థమగు కుమారుడును, కుమార్తెయును; 8, 9 వ దినములయందు గర్భమును ధరించెనేని శ్రీమంతుడగు పుత్రుడును, పతివ్రతయగు పుత్రికయును; 10వ దినమున గర్భవతియైనయెడల శ్రేష్ఠుడగు పుత్రుడును;

అనగా రజస్వలయైన మొదటిదినమున స్త్రీనిపొందువాడు త్వరలోచచ్చును. రెండవదినమున కలియుటచే స్త్రీమృతిజెందును. మూడవదినమున గవయుటచే గర్భము మృతినొందునుగాన నీమూడుదినములు సంగమమునకు బొత్తిగాతగవు.

11 వ దినమునందు చూలాలయినయెడ అధర్మవతి యగు కన్యకయు; 12 వ దినమున గర్భమును ధరించినయెడల అత్యుత్తముడగు కొమరుడును; 13వ దినమున గర్భిణిఅయినయెడల మిక్కిలి వ్యభిచారిణి యగుకూతురును; 14వ దినమున చూలలయ్యేనేని సద్గుణవంతుడై రాజుతో సమానుడగు పుత్రుడును; 15వ దినమున గర్భిణియైనచో రాజభార్యయై మహాభోగముల ననుభవించునట్టిగాని, బహుసత్పుత్రులగలిగి మహాపతివ్రితయై రాజవంశమును పొందునట్టిగాని పుత్రికయు; 16 వ దినమున గర్భవతియైనచో సర్వలక్షణసమన్వితుడును, సత్యవాక్య తత్పరుడును, ఇంద్రియనిగ్రహముగల ధీరుడును, సకలభూతములకు ఆశ్రయుడును అగు సత్పుత్రుడును, పొందునని మన గ్రంథములయందు వ్రాయబడియున్నది.

ఇంతియగాక స్త్రీఋతుమతియైన కొన్నిదినములు తప్ప మిగిలినదినములలో దినమునకొక్కొక్క కళ హెచ్చుచు, పూర్ణచంద్రునివిధమున పదునారవదినమున షోడశకళాపూర్తినిజెందుచున్నది గాననే .5, 16 దినములలో భార్యతో గవయుట అత్యుత్త

మము. అదేవిధముగ సర్వానర్థహేతుకములగు 4. 11, 13 దినములయందును, ముందువ్రాయబోయెడి నిషేధదినములందును, సంగమము నాచరింపజనదు. కాబట్టి ఎనిమిదవదినమునుండి పదునారవదినముపర్యంతము, 11, 13 దినములయందు తప్ప మిగిలిన దినములలో స్త్రీగర్భమును ధరించినయెడల మంచి సంతానముకలుగునని తెలుచున్నది. ఇప్పుడు పశ్చిమదేశీయులుకూడ 11 వ 13 వ దినములను నిషేధించుచున్నను, 8 వ దినమునుండి 16 వ దినముపర్యంతము గర్భధారణమునకు యుక్తమగుకాలమని చెప్పుచున్నారు. గాన మనశాస్త్రకారులు వ్రాసిన విశేషాంశములు ఆదరణీయములని నిశ్చయింపనగును.

---

§ Says Dr Lewis A. M. M. D. "There remain therefore, eight days in the month from the fourth to the twelth, after the cessation of the flow, during which the sexnal relations are liable to be fruitful."

రజస్స్రవించుట నిలచినపిదప మాసములో 4 వ దినమునుండి పండ్రెండవదినమువరకు 8 దినములయందును సంపర్కము ఫలప్రదము అని డాక్టరు లూయీ దొరవారు అభిప్రాయపడిరి.

వర్షాదిఋతువులుభూమి,ఉదకము,బీజములు ఒకటిగ జేరుటవలన మొలకలెత్తువిధమున, ఋతుకాలము, గర్భాశయము, జఠరాగ్నిచేత పక్వమయిన అన్నరసము వీని సంయోగముచేత పిండోత్పత్తి కలుగును. గర్భధారణమునకు ఆధారభూతమగు శుక్లమున పృథివి, జలము, తేజస్సు, వాయుతత్వములు ఉపయోగకరములయిన భాగములు (Efficient Proportions)గనున్నవి. ఈశుక్లము మనుజుడుపైకొను భోజ్యపానీయములషడ్రసములనుండి పుట్టుచున్నవి. స్ఫటికముతో సమానమగు కాంతికలిగి, చిక్కనై ద్రవము కలిగి, మధురముగనుండి తేనెవాసనగలిగిన శుక్లము నిర్దోషమై గర్భధారణకు యోగ్యమయినదని కొందరు ఆయుర్వేదవేత్తలును, తైలము, తేనె వీనితో సమానముగ నుండునది కూడ సంతానము నందజాలునని మఱికొందరు ఆయుర్వేద వేత్తలును *అభిప్రాయపడిరి. మఱి

* శ్లో॥స్ఫటికాభం ద్రవం స్నిగ్ధం మధురం మధుగన్ధిచ । శుక్రమిచ్ఛన్తి కేచిత్తు తైలక్షౌద్రనిభం తథా॥—శుశ్రుతము.
శూ॥ వాతపిత్తశ్లేష్మశుణపగ్రన్థిపూతిపూయక్షీణమూత్ర

యు, వాతపిత్తశ్లేష్మదోషములుగల రేతస్సు, శవగంధము గల రేతస్సు, దుర్గంధము గలిగి చీముతోసమానమగుఇంద్రియము, మూత్రపురీష గంధము గల శుక్రము, వీనినిగల పురుషులు సంతానమునందజాలరు. ఈసందర్భమున పరిశుద్ధ శుక్రమును గూర్చి పాశ్చాత్యులఅభిప్రాయమును సంగ్రహముగ వివరించెదము.

పరిశుద్ధ శుక్రమును మైక్రాసుకోపుయంత్ర సహాయమువలన పరీక్షించినచో నీక్రింద వివరింపబడినవి కానుపించును.

(1) సూక్ష్మ పురుషబీజములు (Spermatozoa) ఇవి స్త్రీబీజములకంటె చిన్నవి. ఇవిఅతిచురుకుగా కనుబడును. వీనియందు రెండు భాగములు కలవు. (a) కొంచెము లావుగనుండు తల (b) అతిసూక్ష్మమగుతోక. ఇదిఎల్లపుడు మిక్కిలివేగముతో నాడుచుండును. దీనిసహాయముచే పురుషబీజములు అతిచురుకుగ నీదుకొని పోవుచుండును. ప్రతి పురుషబీజము $\frac{1}{600}$ అంగుళము పొడవుగనుండును.

పురీష రేతసః ప్రజోత్పాదనే న సమర్థా భవన్తి॥— శుశ్రు

(2)శుక్ర రేణువులు(Seminal Grauules)

(3)శుక్ర ద్రవము(Liquor Seminis)

మొదటి రెండువస్తువులును, స్వచ్ఛమైన సమాన స్వభావముగల ద్రవపదార్థమున నిలచియుండుటచే పరిశుద్ధశుక్రమున, మిక్కిలిగ కదలుచున్న సూక్ష్మ పురుషబీజములును, కొద్ది శుక్రద్రవముచే నావరింప బడినశుక్ర రేణువులునుయున్నట్లు గాభావింపనగును.

మఱియు కుందేటిరక్తమువలెగాని, లక్క వలెగాని యుండి వస్త్రముపైనబడినదాని నుదికిన స్వచ్ఛముగనుండునట్టి $ ఆర్తవము నిర్దోషమైనదని యు ప్రజోత్పాదనమునకు సమర్థమయినదనియు పెద్దలుచెప్పెదురు. వాతపిత్తశ్లేష్మరక్తదోషములచే ప్రత్యేకముగగాని, ద్వంద్వముగగాని, సర్వదోష ములచేగాని, దుష్టమైనయార్తవము ‡ గర్భధారణ మున కసమర్థముగనుండును.

$ శ్లో॥ శశాసృక్ప్రతిమంయత్తు యద్వాలాక్షారసోపమమ్ తదార్తవంప్రశంసంతియద్వాసోనవిరఞ్జయేత్॥—శుశ్రు

‡ సూ॥ ఆర్తవమపిత్రిభిర్దోషైశ్శోణితచతుర్థైఃపృథగ్ద్వన్ద్వై స్సమస్తైశ్చోపసృష్ట మబీజంభవతి॥—శుశ్రుతము.

కొన్నిసమయములయందు శుక్ల శోణితము లందు దోషములుండుట మొదలగు హేతువు లవలన గర్భధారణము కాకుండుట సంభవించుచు న్నది. ఇట్టిలోపముల నివారించుటకు తొల్లివాచ్యా యనులు కామసూత్రములవ్రాసిరి. మఱియుభా వమిశ్రులు మొదలగు ఆయుర్వేద వేత్తలుమంచి దార్ఢ్యముగల సంతానమునుబడయుటకై సంగమ మునుగూర్చికొన్నికట్టుబాటులనియమించిరి. అం' ముఖ్యముగుగొన్నిటిని ఈక్రిందవివరించుచునా. లోథ

వయ

రజోదర్శనమయిన మొదటి నాల్గుదిన రాలిని శుక్ల బహుళపక్షములయందలి సప్తమి, ము కల పూర్ణిమ, అమావాస్య, తల్లిదండ్రుల ఆ సంధ్యా అంతకు వెనుకటిదినములు, వీనియందు మునస్థలమం తములు, వైధృతులు, సంక్రాంతి, పగల దును, ఆకా గ్రహణతరుణము, వీనియందును; సంగమ కలిగినపు వలయునని గృహ్యసూత్రములు మొ ను, దప్పి యందు వ్రాయబడియెను. $ అపరరాత్రము సమ మమాచరించిన శుభములుగునని జ్యోతిషమందు

$ "అపరరాత్రే సంవేశనం శుభం."

పూర్వరాత్రమున సంవేశము తగదని §బోధాయన సూత్రమునందును వ్రాయబడియెను. మఱియు, సూర్యోదయాత్పూర్వమున సంభోగించి అందుచే బీజము నిలిచినచో, క్రూరుడు పుట్టును. పగటి పూట గవయుటవలన పుణ్యము నశించును. నిషేధ దినములందు సంగమమునాచరించిన నరకము సంభవించును గనుక నాయాకాలములయందు రతిసుఖ

వలెగ ము విడువవలెనని *శాండిల్యసూత్రమున చెప్ప

స్వచ్ఛవ బడెను.

యు ప మఱియు, పగలు నిద్రామైథునముల నాచరింపవలదనియు, ఆచరించినయెడల ఆయుష్యము,

పద్దలు చెప్ప నశించుననియు, ‡గౌతమసూత్రమునందు

ప్రత్యేకము

ములచేగాని, చెప్పబడెను.

మున కసమ

---

§ "శ్లో॥ శశ త్రే నసంవేశయేత్"—బోధాయన సూ.

* "తదా హ్యరుణోదయే క్రూరగర్భః, దివా పుణ్యనాశః, ప్రతిషిద్ధే నరకః, తతస్తాన్ పరివర్జయేత్"—శాండిల్య సూ.

‡ "దివాస్వాపం మైథునంచ నకుర్యాత్ । కుర్యాచ్చేత్తర్హి ఆయుః పుణ్యయోర్హానిః"—గౌతమ సూత్రమ్.

ఇంతియగాక హేమంత శిశిరర్తువులయందువారమునకొక మారును వసంత శరదృతువుల యందు మూడు దినముల కొకపరియును, వర్ష గ్రీష్మ ఋతువులయందు పక్షమున కొకతూరియును, స్త్రీసాంగత్యమును ఆచరింపవలయును.

సగోత్రస్త్రీని, గురుభార్యను, సన్యసించిన దానిని, రజస్వలయినదానిని, కామము లేనిదానిని, మలినముగనున్న దానిని, ఇష్టము లేని దానిని, తనకంటె మితిమీఱిన వయస్సుకలదానిని, వ్యాధి పీడితురాలిని, అగ్నివర్ణము కలదానిని, అవయవలోపము కలదానిని, గర్భిణిని, ద్వేషురాలిని వేషములధరించి దూతికను, యోనిదోషము కల దానిని, చేరదగదు. పర్వదినములందును, సంధ్యా మధ్యాహ్న కాలములందును, లజ్జగలిగెడుస్థలమందును, పరిశుభ్రముగనుండని స్థలమునందును, ఆకొన్న వేళయందును, రోగముచలచిత్తము కలిగినపుడును, వాతవిణ్మూత్రము సంభవించినపుడును, దప్పి గలిగినపుడును, మిగులదౌర్బల్యముగనుండు సమయమందును. సంభోగించుటయుక్తముకాదు. రజ

స్వలకానికన్యలతోడను, రోగగ్రస్తలతోడను, పశ్వా
దులతోడను, ఎంతబలముకలవాడయ్యును గవయు
టయుక్తముకాదు. విశేషముగ రేతస్సును వదలు
టయు, వెల్లకిలపరుండి వీర్యమును విడుచుటయు,
ఈమొదలగు వానిని జీవేచ్ఛగలవాడెన్నటికిని జేయ
దగదు. మనుజుడు, నియమమును వదలి రజస్వ
అయినస్త్రీతో కలసినయెడల, చూపు, ఆయుష్యము,
తేజస్సు, తగ్గుటయేగాక తానుచేసిన సుకృతము
నశించును. వేషములదాల్పు దూతికను, గురుభా
ర్యను, సగోత్రస్త్రీని, పొందుటవలనను, పర్వము
లయందు సంగమమాచరించుటచేతను, తనకంటె
పెద్దదానితో గవయుటవలనను, సంధ్యాకాలమున
రతిసల్పుటచేతను, ఆయుష్యము క్షీణించును. గర్భిణి
నిగవయుటచే గర్భపీడసంభవించును. వ్యాధిగ్రస్త
రాలిని పొందుటచే బలము తగ్గును. అంగహీను
రాలిని, మలినముగలదానిని, ద్వేషురాలిని, వం
ధ్యనుచేరుటచేతను, ఆవరణలేనట్టియు, పరిశుద్ధము
గనుండనట్టియు స్థలములయందు సంభోగించుటచే
తను, రేతస్సునకుపుష్టి తగ్గుటయేగాక మనోబలము

క్షీణించును. ఆకొన్నప్పుడును, దప్పిగల్గినపుడును,
చలచిత్తముగ నుండునపుడును, మధ్యాహ్నమం
దును, సంగమమునాచరించిన యెడల దప్పిగలిగి, బల
హీనతజెంది, శుక్లహానినంది, వాతప్రకోపముగలవా
డగును. ప్రాతఃకాలము నందును, అర్ధరాత్రియం
దును సంభోగించినయెడల వాతపిత్తశ్లేష్మములు ప్ర
కోపించును. రజస్వలకానివారితోడను, రోగయు
క్తులతోడనుగలసిన ఉపదంశరోగమును వాతప్రకో
పమును సంభవించుటయేగాక రేతస్సుక్షీణించును.
మిక్కిలిగ శుక్లమూత్రములవిడుచుటయు, ఇంద్రి
యమును అడ్డగించుటయు, వెల్లకిలపరుండి శుక్లము
నువిడుచుటయు, వీనివలన శుక్లము రాతివలె గట్టి
బారును. వ్యాధిచే బాధనందునపుడు సంభోగించిన
ప్లీహ మూర్ఛారోగములు సంఘటిల్లుటయేగాక
మరణముకూడ ప్రాప్తించును.

కాబట్టి, యుక్తాయుక్తములనెఱిగి, శరీరపాట
వమునుగుర్తించి, దేశకాలములవిచారించి, పుణ్య
పాపములనారసిమితముగస్వస్త్రీతో సంగమమాచ
రింపనగును. అందువలననిహపరలోకసుఖముల జెం

దనగును. *పశ్చిమ దేశీయులుకూడమితముగ సంభోగించుటయే కడు(శ్రేష్ఠమని అభిప్రాయపడిరి.

ఇక అతిసంభోగము వలని నష్టములయోజింతము. ఒకరాత్రియందు ఒకమారుమాత్రమే స్త్రీసాంగత్యము చేయవలయునుగాని రెండు మూడువర్యాయములుపొందతగదు అని $గృహ్యసూత్రము

---

* Says Dr. Trall "Few should exceed the limit of once a week ; while many cannot safely indulge oftener than once a month. But as temperance is always the safer rule of conduct, if there must be any deviation from the strictest law of physiology, let the error be on that side."

"వారమున కొక మారుకంటె ఎక్కువగా సంగమమునాచరించవజనదు. అనేకులు నెల కొకతూరికంటె హెచ్చుగా సంభోగింపతగదు. మితసంభోగము ఎప్పటికిని శ్రేయోదాయకముగాన, ఒకవేళ నీనియమముల నతిక్రమించినయెడల, నతిక్రమించినవారు తత్ఫలము ననుభవింతురు గాక అని డాక్టరు ట్రాలుదొరవారు వ్రాయుచున్నారు.

$ "ఏకస్యాం రాత్రౌ ఏకదైవ స్త్రియంగచ్ఛేన్నద్విస్త్రిర్వా"—గృహ్యసూత్రమ్.

నందును స్త్రీనిఒకరాత్రియందు ఒకమారు మాత్రిముపొందుటయేగాక ప్రతిదినము నందును పొందదగదని *విజ్ఞానేశ్వరమందునువ్రాయబడియెను. రేతస్సుసకలేంద్రియముల తేజస్సును ధరించి యుండును. అట్టి అమూల్య వస్తువును దుర్వినియోగపఱచుట ఎంతమాత్రము యుక్తముకాదు. అట్లుపయోగపఱచిన పురుషుని తేజస్సు తగ్గిపోవును. రేతస్సు అనగా వీర్యము. వీర్యము అన బలము. మిక్కిలిగ స్త్రీల గవయుటవలన విశేషించి రేతస్సు తగ్గును. అందువలననే తేజస్సుప్రబలముగ క్షీణించును. అట్లగుటయే మృత్యువునకు దారిజూపుట. కాననే మిక్కిలి స్త్రీసాంగత్యము చేయుటవలన ఎక్కువగవీర్యముతగ్గును. రోగమభివృద్ధిగాంచును. సంపత్తుతొలగును. సత్కర్మనాశమందును. భాగ్యమువిడనాడును. కీర్తికిహానికల్గునని $విజ్ఞానేశ్వరమందు వ్రాయబడియె.

---

* "శ్లో॥ నకృదేవ స్త్రియంగచ్ఛే దుకస్యాం నిశిసర్వదా"—విజ్ఞానేశ్వరం.

$ శ్లో॥ధాతుక్షయారోగవృద్ధిర(శీన్నత్కర్మవిప్లవః। సౌభాగ్యాయుర్యశో నాశః పుంసాంస్త్రీప్రసక్తినంగినామ్॥-విజ్ఞా

మఱియు అతిసంగమమువలన, దేహము విశేషించి పులకరించి, చేష్టలు మారును. ఈవికారములు నాడులను క్రమము తప్పునట్లుచేయును. అట్లగునపుడు వాయువులుకూడ క్రమము తప్పుట సహజము. అందువలన మర్మావయవములయందలి శూల, అత్యుష్ణము, పిత్తము, జ్వరము, దాహము, భగంధరము, లోనగుఅనేకవ్యాధులు సంభవించును * పశ్చిమదేశీయులుకూడ ఈవిషయమైమనతోనేకీభావము నొందుచున్నారు.

---

* Says Lewis:—Some of the most commoneffects of sexual excess are backache, lassitude, giddiness, dimness of sight, noises in the ears numbness of the fingers and paralysis

"అతిస్త్రీసంగమముచే సర్వసాధారణముగ, వీపునొప్పి, నిస్త్రాణ, శిరఃకంపము, దృష్టిమాంద్యము, చెవియందలిహోరు, వ్రేళ్లయందలితిమ్మిర్లు, పక్షవాతము లోనగువ్యాధులు సంభవించునని డాక్టరు లూయీ దొరగారు వ్రాయుచున్నారు.

* Says E. P. Miller M. D. in his book "Vital Force How Preserved and How Wasted" "That the material called semen which goes to generate, a new being, is so refined, so

భార్య, పడకగదియందు దీపమును వెలిగించి, పాన్పును శుభ్రపఱచి, కలుగుసంతానము

---

intensified in its vitalizing power, that one ounce of it is equal to forty ounces of dlood in any other part of the body"

"క్రొత్తగా జీవిని ఉత్పత్తిచేయు వీర్యమను వస్తువు రక్తముకంటె నలుబదంతలు పరిశుద్ధముగాను నలుబదంతలు జీవాధారశక్తి అతిశయింప జేయునదిగా నుండునని, డాక్టరు ఇ. పి. మిల్లరు అను దొరగారు వ్రాయుచున్నారు.

Says Dr. Sylvester Graham, Author of Lectures on the Science of Human Life. "That the genital secretion or the semen, may be called the essential oil of animal liquors, the rectined spirit, the most subtle and spirituous part of the animal frame, which contributes to the support of the nerves; that the greatest part of this refined fluid is, in a healthy state and conduct of the system, reabsorbed and mixed with the blood, of which it constitutes the most rarefied and volatile part, and imparts to the body peculiar sprightliness. vivacity, muscular strength and general vigor and energy to the animal machine; that it causes the beard, hair, and nails

దుర్మార్గులు కాకుండుటకు నల్లనివస్త్రముల ధరింప
క పరిశుద్ధవస్త్రములతాల్చి, వీలుకొలది దేహమున
కు ముఖ్యముగా నాసికకుఆభరణములధరించి, నేత్ర
ములకు కాటుక బెట్టుకొని, మోమున సిందూరము
నిడి, తాంబూలమును వేసికొనవలయును. భార్యా
భర్తలు ఇరువురునువిసనైనగుండక సంతోషముతో
నుండవలయును. భార్య, భర్త దేహమునకుసుగంధా
దులనలది గదియందు ఊదువత్తుల వెలిగించి పంచ
దార,ఏలకులు,పసుపు బాదముపప్పు, కస్తూరి, వీని

---

to grow gives depth of tone, and masculine scope and power to the voice, and manliness and dignity to the countenance and person, and energy, and ardour, and noble daring to the mind; and therefore that the semen enfeebles the body more than the loss of twenty times the same quantity of blood, more than violent cathartics and emetics; and hence the frequent and excessive loss of it cannot fail to produce the most extreme debility and disorder and wretchedness, of both body and mind"

నాడులకు బలము నిచ్చుటకు ముఖ్యకారణంబైన రేత
స్సు జీవదాయకంబులగు ద్రవములతో ముఖ్యమైనది
గాను పరిశుద్ధమైనదిగా నుండుటే గాక జీవముధరించి
యుండుదేహములో సూక్ష్మమైనట్టియు, సారమైనట్టి
యు, ముఖ్యభాగము గానున్నది. క్రమముగా పాలిం
పబడు ఆరోగ్యదేహమందు, ఈపరిశుద్ధమైన ద్రావకము
లో నధికభాగము రక్తముతో మరలపీల్చబడి మిళితమై
శరీరములో మిగుల సూక్ష్మమైనట్టిఆవిరిరూపమై దేహ
మునకు విలక్షణమైన జాగరూకతయు, ఉల్లాసమును
పటుత్వమును సర్వాంగములకుదార్ఢ్యమును, పాటవము
ను యిచ్చుచున్నది. ఇంతియగాక ముఖముమీద, నెత్తి
మీద వెంట్రుకలును, గోళ్ళును, పెరుగునట్లు చేయుచు,
ధ్వనికిగాంభీర్యమును, వ్యాపకత్వమును మనస్సు
కుత్సాహమును, దారుఢ్యమును ధైర్యమును ఆకా
రమునకు సుఘటత్వమును ఘనతయు కలుగజేయు
చున్నది కాబట్టి రేతస్సును పోనాడుట రక్తమును
నశింపజేయుటకంటె నిరువదంతలును, వాంతి భేద
లచే కలుగు దుర్బలముకంటె మిగుల విశేషముగను
బలహీనత కలుగజేయుచున్నది. కనుక అతిశయము
గాగాని, పలుమారుగాని, దీనిని వ్యయము చేయుట
దేహమునకును మనస్సునకును అత్యంత నిస్త్రాణయు
వికలమును, ఆపదయు పొందించుచున్నది" అని
డాక్టరు శిల్ వస్టరు గ్రేహామ్ అను వారగారు
వ్రాసిరి.

తోవండబడిన పాల నాతనికిఁద్రాగుటకునిచ్చి భుక్త
శేషమును తానారగించి భర్తకు తాంబూలమునొ
సగి మిక్కిలిగ నాతని మన్నించి, తనవంశమున వ
న్నె జెందినవానినిగాని ఋషిపుంగవునిగాని, పరాక్ర
మశాలినిగాని లేక మహాత్మునిగాని తనస్మరణకు దె
చ్చుకొనవలయును. భర్త, దైవమునుతలచి తనకు
సత్సంతానము నొసగుటకు ఆదయామయుని బ్రా
ర్థించి తనభార్య కుడిముక్కునుండియు తన ఎడమ
ముక్కునుండియు శ్వాసములు వెడలుటగని సంగ
మమునాచరింపవలయును. సంగమానంతరముస్నా
నము చేయుట శ్రేయోదాయకము. అట్లుచేయని
యెడల కాళ్లను, చేతులను, యితరావయవములను
*ముఖ్యముగాప్రక్షాళనముజేసి పాలనుగాని, మాం
సపుసార్వాను (Soup) గాని త్రాగి, మధురపదార్థ
ము భుజించి కిటికీలు తెరచి నిదురించవలయును

* మిథునీభూయాశౌచం ప్రతివిశేష్యేత । మిథునీభూ
తయా సహా న శయీత,,—గృహ్యసూత్రమ్
మిథునీభూయ న తయా సహ సర్వాం రాత్రిం సంవి
శేత్,,—గౌతమసూత్రమ్.

భార్యదీపమునార్పి మఱియొక పాన్పుపై పరుండవల
యును. ఉత్తరపుదిశను తలనుంచి నిద్రింపరాదు.
తలకడవైపుదక్షిణాభిముఖమున నుంచుకొనుటవలన
నాయుష్య మభివృద్ధియగుననియు, పశ్చిమమున తల
నుంచిన కలలువచ్చుననియు, తూర్పువైపున తల
నుంచి పరుండుట సంపత్కరమనియు, అగస్తి, మా
ధవ, ముచకుందకపిలాస్తికులదలంచిన బాగుగనిదుర
పట్టుననియు ఈమొదలగు పడకగది రహస్యములు
అనుష్ఠేయములని హిరణ్యకేశి నుడివెను.

మఱియు, స్త్రీపురుషుల కెట్టిసంతానమునం
దిచ్ఛకల్గునో అట్టిస్వభావములుకల వానినే వారుసంగ
మకాలమునదలంచుకొనవలయును. సరససల్లాపము
లచేవరితృప్తిలందిసుఖముగ బవ్వళింపవలయును. దార
తనమగనియందే మనసునిలిపిఅంగముల క్రమముగ
నునిచికొని వెల్లకిల బరుండవలయును. అందువలన
దేహమున వాయువులు క్రమముఃవిడువక చక్కగా
నుండును. ఇష్టమువచ్చినట్లు సంభోగమనుభవించిన
రోగములు కలుగుటయేగాక సంతానమునకు వ్యా
ధు లబ్బునుకాబట్టికామాతురతచే సంగమకాలము

నఉపరతిమొదలగు బంధములనాచరింప జనదు. *రతి సమయమున పురుషుడు స్త్రీవలెను, స్త్రీ పురుషుని వలెనుపరుండి సంగమమాచరించిన స్త్రీచేష్టారూపములుగలకొడుకైనను, పురుషచేష్టలుగల కూతురైనను కలుగును. కాబట్టిసత్సంతానముబడయుటకు పై నియమముల గమనింపవలయును.

స్త్రీలు ఋతుస్నాతలు అయినపుడుగాని గర్భమును ధరించునపుడుగాని, సంతోషముతో నుండవలయును. సంభోగతరుణమున దంపతుల హృదయము, సంకల్పము నిర్మలముగ నుండవలయును, అను నీమొదలగు విషయములు వయిన వ్రాయబడినవి. మఱియు స్త్రీలు బహిష్టయి స్నానము నుచేసినవెంటనే నమదృష్టి దేనిపై బ్రసవింతురో ఆవిధముగ పిండమేర్పడును. కనుకనే మన దేశమున సామాన్యముగ స్త్రీలు ఋతుస్నానమును చేసిన

*శ్లో॥ రాధాధార్వ్య యాన్యృతౌ పుంసా మహిషాంగనేవప్రవర్తతే ।
తత్రస్త్రీచేష్టితాకారో జాయతే షండసంజ్ఞితః । ఋతౌ
పురుషవద్వాపి ప్రవర్తేతాంగనా యది। తత్రకన్యా యది
భవేత్ సాభవేన్నరచేష్టితా॥

వెంటనే అద్దమునైనను, చక్కనిబిడ్డ ముఖమునైనను, భర్తృముఖమునైనను, చూడవలయునని చెప్పెదరు.

ఆరబ్ కాబోలునందు మహమ్మదీయులు, మనదేశమువారిలో గొందరు చేయకున్నను, ఋతుస్నానము చేసినవెంటనే భార్యాభర్తతో ముసాహాఫా (చేతులతో చేతులుచేర్చుకొనుట) చేసి ఒకరి మోమునుఒకరు చూచుకొని అస్సలాము అలేకుం (శుభమగుగాక) అని ఒకరితో నొకరు చెప్పుకొను వాడుకకలదని విందుము. ఇంతియగాక బైబిలు మొదటిభాగము 30 అధ్యాయము 37 వ వాక్యము నందు ఈదిగువవిధముగ వ్రాయబడియెను. ''పిమ్మట యాకూబ్ పొన్న బాదం అర్మోన్ అనెడువ్రాకులకొమ్మలను నరికి వానియందు అక్కడక్కడ తెలుపు కానబడునట్లు పట్టనువలిచి మేకలునీళ్లు త్రాగుటకై వచ్చు కాలువలయందును తొట్లయందును వాటికంటికి కనుపడులాగున వడవేసియుంచును. ఆవినీళ్లుత్రాగవచ్చినప్పుడు క్రీడించువాడుక కలదు. అట్లుతమ కంటికి ఎదుటనున్న కొమ్మలనుచూ

చి సంపర్కము చేసినందున తెలుపు నలుపు వన్నెలుగలవియును చారలుగలవియును అగుపిల్లలను ఈనినవి" దీనినిబట్టి ఈఆచారము అనాదిసిద్ధముగ ఆరబ్ హిందూ దేశములయందు వాడుకలోనున్నట్లు విస్పష్టమగుచున్నది.

ఆడుగుఱ్ఱములు మగవానితో కలియునపుడు వానియెదుట నుత్తమాశ్వముల నిలుపుదురు. అందువలన నవి మంచిగుఱ్ఱముల గనును. ఈఆచారమును బట్టియే పడకగదులలో సాత్త్వికవిగ్రహాదులపటముల గోడలకు గట్టువాడుకకలదు.

స్త్రీలు, సంభోగతరుణమున మాలిన్యవస్త్రముల దాల్చి! భయవ్యాకులిత స్వాంతలయియున్నపక్షమున అపలక్షణములుగల బిడ్డలు పుట్టుదురు. అందుకు సాదృశ్యముగ మనగ్రంథములయందనేక నిదర్శనములు గానవచ్చుచున్నవి. సంగమకాలమున వ్యాసుని వికృతవేషమునకు వెఱగంది తల్లులు కండ్లుమూసికొనుట, మోమునువెల్ల చేయుట వీనివలన ధృతరాష్ట్రపాండవులు పుట్టిరని వింటిమి. సంగమ కాలమునందు భార్యాభర్తలకుం

డు సాత్త్వికతామసాది గుణములు అప్పుడునిలచు గర్భమునకుగూడ పట్టువడును. దీనినే జాఫుత్ అబ్ సార్ అనునొక మహమ్మదీయగ్రంథకర్త సాదృశ్యముల గనుపర్చుచు నిరూపించెను.

గర్భవతులకు అకస్మాత్తుగ సంభవించు మిక్కుటమగు భయమువలనగాని ఎక్కుడను సంతోషముచేతగాని గర్భస్రావము కొన్ని వేళలయందు కల్గుననియు కానిచో పిండమునకు ఆగుణములే పట్టుబడును. అదియెట్లనిన.

(1) యూష్టిక్ పట్టణమున గర్భిణియొకర్తు చిలుకనుచూచి భయపడెను. ఆ భయము దాని హృదయమున నెలకొని యుండుటచేత ఆ స్త్రీకి పుట్టినబిడ్డకు మాటలు నడతలును చిలుకవిధముగ నుండెను.

(2) ఒకచూలాలు అంగహీనయగు ఒకబిడ్డను రెండవమాసమున పూనికతో చూచి ఆశ్చర్యపడుచు మనకడుపుననున్న బిడ్డయును ఈవిధముగ నగునేమోయని శంకించుచుండెను. ఆశంక కనుగుణ్యముగ ఒకచెవి ఒకకాలుగల బిడ్డపుట్టెను.

పైనముదాహరింపబడిన విధముననే సుశ్రుతాచార్యులుకూడ నుడివిరి. గర్భధారణసమయమున స్త్రీయొక్క మనసు తనపైన నిలిచియున్నయెడల తనవలెను, భర్త, సమీపబంధువులు మొదలగువారిపైనలగ్నమైనచో వారివారిననుకరించియు కలుగుసంతానముండును.

దేవతాదర్శనము, దంతధావనాదిశౌచము, సదాచారములోనగు వానిపై ఆసక్తిగల గర్భిణికి ప్రశస్తగుణములు గల బిడ్డలుపుట్టుదురు. పైలక్షణములకంటె విపరీతాచారములుగలస్త్రీకి దుర్గుణములుకల సంతానము కలుగును అనియును, వాతాదిదోష ప్రకోపమున దోహదకాలమున యిష్టపదార్థానుభవము లేకపోవుట లోనగుహేతువులచేత బొక్కరొమ్ము, పిచ్చి, కుంటుతనము, మూకత్వము, ముక్కుతోమాటలాడుట, మొదలగు లక్షణములుకల శిశువులు కల్గుదురు అనియును, భార్యాభర్తల శుక్లశోణితములయందలి లోపములబట్టి ఆస్యేకాది నపుంసకులు కల్గుదురు అనియును, సుశ్రుతము చరకములోనగు ఆయుర్వేదగ్రంథములయందు వివరింపబడియెను.

ఈ గర్భధారణ మెట్లుగలుగును అను విషయముగూర్చి మనవారియొక్కయు, పాశ్చాత్యులయొక్కయు అభిప్రాయముల సంగ్రహముగ వివరించెదము.

మనవారి అభిప్రాయము.

స్త్రీపురుషులు పరస్పరాలింగనాదులయందు యిచ్ఛకలవారయి సంభోగించునపుడు వారిరువురకర్మేంద్రియ సంఘర్షణమువలన ఊష్మమును వాతమును ప్రకోపించి వీనివలన శుక్రముద్రవించి స్వస్థానమునువిడిచి యోనిమధ్యమునబడి యోనియందంతటను వ్యాపించి ఆర్తవముతోగలియుచున్నది. ఈవిధముగ శుక్లశోణితములు కలిసినతోడనే జీవుడు సూక్ష్మమగు లింగశరీరముతోడ శుక్రశోణితస్థానమున గర్భాశయమును జొచ్చి గర్భరూపముగనుండును. గర్భమునందలి శుక్లము మొదలగు సమస్తవర్ణములకు తేజోధాతువే కారణము. బీజపతనసమయమునందు తేజోధాతువులో ఉదకధాతువు అధికముగ గూడియుండిన గర్భమునకు కృష్ణవర్ణము, పృథివ్యాకాశ ధాతువులు అధికముగ గూడియుండిన గ

ర్భమునకు కృష్ణశ్యామ వర్ణములు, ఉదకాకాశధా
తువులు అధికముగఁగూడియుండిన గర్భస్థపిండము
నకు కృష్ణశ్యామవర్ణములు కల్గును. గర్భమునకు
ఇంద్రియ విభాగకాలమగున నాలుగవమాసమునం
దు తేజోధాతువు దృష్టిభాగమునందు వ్యాపించని
యెడల పిండమునకు జాత్యంధత్వమును, ఆ తేజో
ధాతువే రక్తయుక్తమై దృష్టిభాగమునందు వ్యాపిం
చిన గర్భమునకు ఎఱ్ఱనికండ్లు, ఆ తేజోధాతువే పిత్త
ముతో గూడి వ్యాపించిన గర్భస్థపిండమునకు పసుపు
వర్ణముకలనేత్రములు, కఫముతో గూడి వ్యాపించి
నగర్భమునకు తెల్లనినేత్రములు, వాయువుతో గూడి
వ్యాపించిన గర్భస్థపిండమునకు వికారదృష్టి కలు
గును.

శుక్లశోణితములు గర్భమున ఏకముగ గలిసి
నపుడు శుక్లమతిశయించిన పురుషుడును, శోణితమతి
శయించిన స్త్రీయును, వానిని భిన్నముగ సేయుట
వలన రెండుఖండములయి వానియందు జీవులు ప్రా
రబ్ధవశమున ప్రవేశించినకవలబిడ్డలనియును, ఆ రెం
ఖండలములలో నొకటిపెద్దది మఱియొకటి చిన్నదిగ

ను గర్భాశయమున పెరుగు కవలలోన నొకరు బలి
ష్ఠులుగను, మఱియొకరు బలహీనులుగ నుందురని
యును, శుక్లశోణిత సంయోగమున శుక్లభాగమతి
శయించిన పురుషులు, శోణితభాగము అతిశయిం
చిన స్త్రీలుకల్గుదురుఅని సుశ్రుతమందు వ్రాయ
బడియెను.

అంతర్వాయువు మిగులకలక బారి శుక్లశోణి
తములు కలబీజమును అనేకతునియలగ విభజించిన
యెడల వారివారి పూర్వజన్మకృతపరిపాకమునను స
రించి అనేకబిడ్డలు కలుగుదురుఅని చరకమునందు
వ్రాయబడియెను.

హూణాభిప్రాయము

ఈవిషయమై వెనుకవ్రాయబడినను సవిస్త
రముగా నీక్రింద వ్రాయుచున్నాము. స్త్రీజననావ
యవములందు కోడిగ్రుడ్డుఆకారముగనుండు రెం
డుకాయల బోలినఅవయవములుకలవు. అవిఒక్కొ
క్కటి బాదంకాయయంతయుండును. ఇవి స్త్రీయొ
క్కగర్భమున బొడ్డునకు రెండువైపులయందు వెన్నె
ముకతట్టుననుండు గోడను అంటియుండును. ఇందు

స్త్రీబీజములు పుట్టింపునందుచుండును. స్త్రీబీజము
లు ఒక్కొక్క అండాశయములో సాధారణముగా ప్ర
తి నెలకు ఒక్కొక్కటి పక్వమగుచుండును. అట్లు పక్వ
మైన స్త్రీబీజము అండాశయమును పగుల్చుకొని బ
యటపడును. ఇట్లు బయలుపడునపుడు దీని పరిమాణ
ము $\frac{1}{250}$ అంగుళముండి గుండ్రముగనుండును. వెం
టనే ఈ స్త్రీబీజము అండవాహిక అని చెప్పబడు గొట్ట
ములో ప్రవేశించును. ఈ గొట్టపుకొనయందు పాము
వాలుకలవలెనుండు చిన్నచిన్న అంచులు వ్రేలాడు
చు ఎల్లప్పుడు ముందుకు వెనుకకు కొట్టుకొనుచుండు
ను. ఇట్లు కొట్టుకొనుచుండు అంచులకలియికవలన ఆ
చుట్టుపక్కలనుండు ప్రదేశములో ఒకవిధమగు
సుడిగుండమేర్పడును. అండాశయమును పగుల్చుకొ
ని బయలుపడిన స్త్రీబీజము యీసుడిలోపడి అం
డవాహికగుండ పోవుచుండును. ఇట్లు పోయి అది గ
ర్భకోశమునందు ప్రవేశించును ఈసమయములందు
స్త్రీగర్భావయవములయందు రక్తము అధికమయి
కొన్ని రక్తనాళములు పగిలి ఋతుస్రావమేర్పడును.
ఎడమప్రక్కయందుండు అండాశయమున క్రమ

ముగా నెదుగుచున్న స్త్రీబీజములు తమంతట తా
ము పిండములు కానేరవు. స్త్రీపురుషబీజసంయోగ
ము పిండోత్పత్తికి మూలము. రేతస్సులోనుండు
పురుషబీజములు స్త్రీజననావయవములగుండ ఈదు
కొనుచు పోవును. ఈపురుషబీజములు స్త్రీబీజము
లకంటె మిగుల చిన్నవి. అతిచురుకయినవి. వీని
కి తల, తోక, కలవనియును ఈతోకల సహాయముచే
పురుషబీజములు అతిచురుకుగా నీదుకొని పోవుచుం
డుననియు వెనుక వ్రాసియుంటిమి. స్త్రీబీజములను
స్థూలబీజములందురు. ఇట్లు నీదుకొనిపోవు పురు
షబీజములు, స్త్రీబీజముల కొరకై వెదకికొనుచు గర్భ
కోశముగుండ పోయిపోయి తుదకు ఏదో ఒకటి ఋతు
స్రావమయిన కాలమున అండకోశమునుండి బయ
లుదేరి అండనాళముగుండ వచ్చుచుండెడు స్త్రీబీజ
మును చేరి దానియందు జొచ్చి దానితో నేకీభావ
ము జెందుచుండును. ఇట్లు ఐక్యము జెందజాలని పురు
షబీజములన్నియును నాశము జెందును. ఈవిధ
ముగ నైక్యమగుటచే నేర్పడిన సంయుక్తబీజమే పిం
డమగును. ఇట్లు స్త్రీపురుషబీజములు ఏకమగుటయే

Fig. 3

[85 వ పుట]



Fig 4.

[88 వ పుట]

కవలబిడ్డలు.

పిండోత్పత్తి అనబడును. ఈసమయమున నీపిండము ఏకకణము. ఇది యే చీలి చీలి అనేక కణములయి ఒక్కొక్క కణమునుండి ఒక్కొక్క భాగము పుట్టి మానవశరీరమునంతయు నిర్మించుచున్నది.

ప్రతి అండకోశమునుండి నెలకొకస్త్రీబీజము పుట్టునని చెప్పియుంటిమి. ఇందుప స్త్రీబీజమునందు అయినను పిండోత్పత్తి అయినచో రెండవస్త్రీబీజము పెంపుమాసి నశించిపోవును. ఒకానొకప్పుడు ఇరువైపులనుండు అండకోశములనుండి వచ్చు రెండు స్త్రీబీజములను ఏకకాలమున రెండుపురుషబీజములతో నైక్యమైనయెడల రెండుపిండములు ఉత్పత్తియగును. ఈరెండును వృద్ధిపొందినయెడల కవలలు పుట్టురురు.

ఇంతియగాక, పిండోత్పత్తికాకమునుపు అరుదుగా స్త్రీబీజములు చీలి కణవిభాగమునందినట్లయిన అందుఒక్కొక్కకణము ఒక్కొక్కపురుషబీజములో నైక్యమై అనేకపిండములు కల్గుటయు కలదు.

స్త్రీ మర్మావయవములయందు గాని పురుష మర్మావయవముల యందుగాని స్వభావసిద్ధముగనైనను వ్యాధుల చేనైనను అనారోగ్య ద్రవములు కలిగి యుండు నప్పుడును, గ్రుడ్డునందుగాని జీవరేణువుల యందుగాని జీవశక్తి తక్కువగా నుండునప్పుడును, స్త్రీపురుషులయొక్క దేహతత్త్వములు ఏకవిధములై పరస్పరాకర్షణ లేకుండు నప్పుడును, గర్భము నిలువ జాలదు.

శ్రీమత్పరదేవతాయైనమః

స్త్రీజనకల్పవల్లి.

5 వ ప్రకరణము.

గర్భిణీచిహ్నములు-పిండవృద్ధి మొదలగునవి

క॥ గర్భమునందలి పిండము
నిర్భయమున నెదుగనిచ్చి నెనరున సుఖప్రా
దుర్భావమొనయ జేయుచు
గర్భిణులనులోకమాత గాచుత సతమున్

గర్భకోశమునశిశువు ఎదుగుటకు ౨౭3,280 దినములుపట్టును. అనగా 39,40 వారములుఅని చెప్పనగును. దీనిని సామాన్యగర్భధారణకాలపరిమాణముగ భావింతురు. కానికొన్నికొన్ని విషయములలో మిక్కిలి ఎక్కువకాల వ్యత్యయములు గన్పట్టును. కొన్నివేళలయందు శిశువు ఏడవమాసమున ప్రసవించుటయు, నవమాసపూర్తిఅయిన దనుక

కొన్నిమాసములపర్యంతము ప్రసవించకుండుటయు సంభవించుచున్నది. కొందరు గర్భధారణకాలము ఒకసంవత్సరమునకు పైబడి కూడయుండవచ్చునని చెప్పుదురుకాని అట్లగుటకు ప్రాయశః లెక్కించుట యందు లోపముండి యుండవచ్చును.

గర్భిణి చిహ్నములు.

వీనివిషయమై హూణహైందవ అభిప్రాయముల నీక్రింద వివరించెదము.

ఆంగ్లేయశాస్త్రవేత్తల అభిప్రాయము.

ముట్టుకాకుండుట గర్భధారణమునకు మొదటిగురుతుగా జనసామాన్యులుభావించెదరు, కాని కొన్నివ్యాధులచే కూడ నిట్లు కావచ్చును. కొన్నియెడల గర్భధారణానంతరముకొన్ని మాసముల పర్యంతము ముట్టుఅగుచుండుట సంభవించుచున్నది గాన దీనినే ప్రధానచిహ్నముగాభావింపదగదు.

నిద్రాభంగముకల్గుట, జ్వరమువచ్చినట్లుగా దేహమునకు కాక కల్గుట, వమనములగుట, నోటనీ రెక్కువేగా నూరుట, అజీర్ణముగనుండుట, బుద్ధిచ

పలతనందుట, స్తనములెదుగుట, రొమ్ములలో సూదులతో గుచ్చినట్లుండుట, స్తనములయందు మురుపు కనుపించుట, చను మొనలు పెరుగుట, పొత్తికడుపు క్రమక్రమముగ వృద్ధిబొందుట, పిండము పెరుగుచున్నట్లు తల్లికిదోచుట, ఇవిని సామాన్యముగ గర్భధారణ చిహ్నములుగ భావింపనగును. కాని వ్యాధుల వలనకూడ కదాచిత్తుగా పై లక్షణములుగానుపించవచ్చును. . నిజమెరుగుటకు స్త్రీమర్మావయవములను స్పెక్యులం వెజినా Speculum Vegina యంత్రసహాయమున బరీక్షింపనగును.

మఱియు గర్భమును ధరించుటను గూర్చిన చిహ్నమున మాసానుక్రమణికగ నిక్రింద వివరించుచున్నాము.

మొదటిమాసమున

తెల్లవారినిదురనుండి మేల్కొనిన వెంటనే నోటనీరూరును. కొందరుస్త్రీలకు నోటనుండి పచ్చనినీరు వెడలును. అరుచిపొడమును, కడుపులో మంటగనుండును. ఈవిధముగప్రతిదినము కొంతసేపుం

డును. కొందరు విశేషముగా నుమియుచుందురు స్త్రీమర్మస్థానములయందు ఇతరావయవములకంటె ఎక్కువ ఉష్ణముగనుండును.

రెండవమాసమున

పై చిహ్నములకు దోడుగ రొమ్ములనొప్పుటయేగాక అందు గడ్డకూడకట్టును. వాటిపైన వ్యాపించినపచ్చనినరములుమిక్కిలి స్థూలముగానుండును. చనుమొనల చుట్టునుండు ప్రదేశము మిక్కిలి ఎఱ్ఱనై యుండును. చనుకొనలచుట్టు ముండ్లు ముండ్లుగఉబికియుండును. పిసికిన పాలగుపడును. రొమ్ముల పైన తెల్లని గీతలుండును. పై కడుపు తట్టవలెనుండును.

మూడవమాసమున

పొత్తికడుపు పెద్దది అగుటయేగాక రొమ్ములుపెద్దవగును. స్టెతస్కోపు అను పనిముట్టును పొత్తికడుపుపై బెట్టి చెవులతో వినిన యెడల పిండమునకు జొప్పురక్తము నాళములలో ప్రవేశించుట వలన కల్లుశబ్దము వినుపించును.

నాల్గవమాసమున

కడుపులోపల మంటగ నుండును. నోటనీరు ఎక్కువగనుండును. ఈనెలలో వాంతి నిలిచిపోవును. పొత్తికడుపుకఠినముగా నగుపడును. పొత్తికడుపు పైనచేతితో అణచిచూచిన గర్భము ఏకచెండువలె చేతికితగులును. గర్భమున పిండచలనము తల్లికి కొంచెముగా దోచును స్టెటస్కోపును తల్లిబొడ్డుప్రక్కను పెట్టిచూచిన పిండము యొక్కగుండె నిమిషమునకు 130 మారులు కొట్టుకొనుచున్నట్లు వినపడును. దానినిబట్టి గర్భధారణము నిశ్చయింపనగును.

అయిదవమాసమున

పైనెలలయందు కనుపించు చిహ్నముల నన్నిటిని స్పష్టముగ దెలిసికొననగును. పిండము గర్భజలమున తేలుచుండును. మంత్రసాని తన అంగుష్టమును స్త్రీమర్మావయవమున నునిచిచూచిన మెత్తగా కానుపించును వ్రేలితో పైకెత్తిన యెడల క్రిందనుండుశిశువు గర్భజలముపై లేచితిరిగి చేతికితగులును దీనిని బలాటుమెంటు (Ballotment)అని చె

ప్పుదురు. ఇది గర్భధారణమును గురితించుటకు ప్రధానచిహ్నము. ఇదిబహు ముఖ్యమైనది పొత్తికడుపు పెద్దదయి ముందుకు వచ్చును.

ఆరవమాసమున

పిండము పెద్దదయి బొడ్డునుఅంటును. రక్తము గర్భనాళములలో పారుట విస్పష్టముగ గనగును. శిశువుగుండె కొట్టుకొనుట బాగుగా వినపడును. శిశువు చలనము బాగుగా తెలియును. పైమాసముల చిహ్నము లన్నిటికిదోడు యీచిహ్నములు కూడకానుపించును.

ఏడవమాసమున

పైమాసముల యందలి లక్షణములన్నియు కానుపించుటయే గాక పొత్తికడుపు మిక్కిలి పెద్దదయి రెండుఅంగుళములు బొడ్డుపైకివచ్చును.

ఎనిమిదవమాసమున

కడుపుగుండ్రముగ నుండును బొడ్డుపైకిఉబ్బును. శిశువుయొక్కశిరము అంగుళీపరీక్షవలన నెఱుగనగును. గర్భముపైన చేయినిడిన పిండచలనము బాగుగ తెలియును. స్త్రీమర్మస్థానము మిగులతడిగ

ను, కఠినముగను, రొమ్ములు పెద్దవిగను, కఠినముగ
ను, ఉండును. గర్భనాళమంగలి రక్తాభిసరణశబ్దము
బాగుగ వినుపించును.

తొమ్మిదవమాసమున

గర్భము రొమ్ము కంటె యుండదు పైమాస
ములందలి చిహ్నములన్నియు గానుపించును. ఈ
మాసాంతమున కొందరు స్త్రీలు ప్రసవింతురు.

పదియవమాసమున

స్త్రీ మర్మస్థానములోపల శిశువుతల గుం
డ్రముగ నుండినట్లు గానుపించును మర్మస్థానము
నుండి తెల్లని ద్రవము వంటిద్రవము వెడలుచుండును.

ఆయుర్వేదాభిప్రాయము.

చిత్తమునందాయాసము దోచుట, బడలిక,
దప్పికగల్గుట, యోని స్ఫురించుట, యీలక్షణము
లు స్త్రీలకు గర్భము ధరించిన తోడనే కలుగునని
యు, చను మొనలు నలుపెక్కుట, నూగారు ప్ర
కాశముగనుండుట, కనురెప్పలొండొంటితో గలియు
ట, హేతువు లేకనే వమనమగుట, ఉత్తమగంధసే
వనాదులవలన భయము జెందుట నోటనీరూరుట

దేహము కృశించుట ఇట్టిలక్షణములు గర్భిణికి కల్గునని
యు సుశ్రుతాచార్యులు వచించిరి.

మఱియు, గుహ్యావయవముల యందు మే
హవ్యాధులు తటస్థించునప్పుడును, పిండివంటలలోన
గువానిని మిక్కుటముగ భుజించుటచేతగాని, ఉప
వాసములు జేయుటచేతగాని, అలవితప్పిన పనుల జే
యుటచేతగాని, వాయువు ప్రకోపించి ప్రతిమాస
ము బయలు వెడలు ఋతురక్తము బొత్తిగా వెలికి
జారక లోపలనిలిచి గర్భిణులకు వలెనే క్షుద్మాంద్య
ము, సంపర్క మందభిలాష లేకుండుట, దేహకాంతి
మారుట, స్తనములుబ్బుటకమువు పెరుగుట, స్తనము
లందు పాలుపడుట, బడలిక, వేవిళ్లులోనగు గర్భ
లక్షణములు విచిత్రముగా కొన్ని యెడల తటస్థించును
ఈవ్యాధినే రక్తగుల్మ మని కొందరును, మిథ్యా
గర్భమని మఱికొందరును పిలుతురు. ఈమిథ్యాగర్భ
ము సంభవించునప్పుడు ఋతురక్తము వెలికిజారకుం
డుట వలన పేరుకొని క్రమక్రమముగా గడ్డకట్టుట
చేత నది యుండవలెనుండి కొన్ని తరుణములయందు
మిక్కిలిగను మఱికొన్ని సమయములయందు తక్కువ

గను పిండమువలె కదులుచుండును, కాని పిండమున
కువలె కాళ్లును చేతులును దీనికుండవు, దీనివలన
కొన్నియెడల కొందఱికి మరణము సహితము సంభ
వించును. మఱికొందఱికి ప్రసవవేదనవలెనే నొ
ప్పులు కానుపించి అది పతన మగుటయు కలదు.
ఈమిథ్యాగర్భమునకును, గర్భమునకును గలభేద
ములను గురితించు ఉపాయములు మొదలుగునవి
రెండవభాగమునందు వివరింపబడియెను.

ఇకస్త్రీపురుష గర్భలక్షణములను గుఱించి
యోజింతము.

ఆయుర్వేదాభిప్రాయము.

దక్షిణస్తనములయందు ముందుపాలుపడుట
కుడికనుబొమ పెద్దదిగనగుపడుట, తొలుత కుడి
తొడ గర్భభారముచేత ఉబ్బియుండునటుల నగు
పడుట, పురుషజాతీయములయిన అశ్వము, మామి
డి, ఏనుగు, మొదలగువానియందు ఇచ్ఛకలుగుట,
కమలములు నల్లకలువలు తెల్లకలువలు పులిచింత
మొదలగు పున్నామధేయ ద్రవ్యములగాంచుట,
ముఖము ఎల్లప్పుడు ప్రసన్నముగ గనుపించుట యిట్టి

లక్షణములుగల గర్భిణి పుత్రులగనును ఇందుకు
వ్యతిరిక్తలక్షణములుగలది కన్యకనుగాంచును అని
ఆయుర్వేదవేత్తలు అభిప్రాయబడిరి.

హూణాభిప్రాయము.

జీవరేణువులు గ్రుడ్డుతోడగూడినప్పుడే స్త్రీ
పురుష భేదమునకు మూలమేర్పడును. తరువాత
ఏహేతువుచేతను అది మారనేరదు. స్త్రీపురుషుల
కుడిబీజమునుండి కలిగినగ్రుడ్డును జీవరేణువులును
కలిసినచో పురుష శిశువు కలుగుననియును, ఎడమ
బీజమునుండి కలిగినగ్రుడ్డును, జీవరేణువులునుకూడిన
యెడల స్త్రీశిశువుపుట్టుననియు కొందఱు శారీరశా
స్త్రవేత్తలుఅభిప్రాయపడిరికాని వ్యాధిలోనగుకార
ణములచే కుడిబీజములునశించిన స్త్రీపురుషులకు పు
రుష సంతానమును ఎడమబీజములు నశించినవారికి
స్త్రీసంతానమును కలిగిన కారణముచేత పైవిష
యము యథార్థముకాదని అందరును ఇప్పుడు ఒప్పు
కొనుచున్నారు. అట్లయినయెడల ఎప్పుడు పురుష
సంతానము కల్గునో ఎప్పుడు స్త్రీసంతానము కలు
గునో విచారింతము. గ్రుడ్డునందలి జీవశక్తికిని దాని

తోగూడిన జీవరేణుసముదాయమునందలి జీవశక్తి
కిని గల తారతమ్యమునుబట్టి స్త్రీపురుషసంతానము
కలుగును. జీవశక్తి హెచ్చయినపుడు స్త్రీసంతానము
ను జీవరేణువులశక్తి హెచ్చయినపుడు పురుషసం
తానమునుగలుగును. ఈభేదము స్త్రీపురుషుల అ
న్యోన్యదేహపటుత్వములబట్టియు గర్భోత్పత్తి తరుణ
ములబట్టియు, ఉండును స్త్రీకంటె పురుషునకు ఎక్కు
వగా దేహపటుత్వము కలిగినపుడు గ్రుడ్డుయొక్క జీవ
శక్తికంటె దానితోగూడిన జీవరేణువుల శక్తి యె
క్కువగానుండును కాబట్టి పురుషసంతతికలుగునని
యు, సాధారణముగా చెప్పవచ్చును పురుషుని కం
టె స్త్రీకి ఎక్కువ దేహపటుత్వము కలిగినపుడు గ్రు
డ్డునందు శక్తి జీవరేణువుల శక్తిని మించియుండును
కాబట్టి స్త్రీసంతానము సాధారణముగా కలుగునని
యు, చెప్పవచ్చును.

ఇంతియేకాక రజోదర్శనకాలమునపుట్టు గ్రు
డ్డు దినదినమును కొద్దికొద్దిగా వృద్ధిపొందుచు అండ
వాహికలగుండా గర్భబిలమును సమీపించుచుండు
ను కాబట్టి రజస్స్రావము ఆగినతరువాత ఏడు యెని

మిదిదినములుగడిపి సంభోగించినచో గ్రుడ్డుకొద్దిగా
పెరిగియుండుట వలనను సమీపమునకువచ్చియుం
డుటవలనను దానిలో అధికముగా జీవరేణువులుక
లసి పురుషశిశువు ఏర్పడును. రజస్స్రావమునిలచిన
రెండుమూడు దినములలోపలనే సంభోగించిన యె
డల గ్రుడ్డుచిన్నదిగనుండుటచేత దూరముగనుండు
ను. అందువలన ఎక్కువగా జీవరేణువులు పోయి
దానితో చేరవుగనుక స్త్రీశిశువు యేర్పడును.

ఇంతియగాక సంతాననిర్ణయము చేయుట
కుజ్యోతిశ్శాస్త్రసంప్రదాయముల కొన్నిటిని సంగ్ర
హముగ వివరించెదము. 18618

*ఇరువదివ అంకెనువ్రాసి (గర్భిణీ) స్త్రీపేరు
న ఎన్ని అక్షరములున్నవో వానిని పైఇరువదికి కల్పి
తిథులలో అదివరకు అనగా అడిగేదినము పర్యం
తము ఎన్నిదివసములయినవో వానిని పైసంఖ్య
కుచేర్చి ఆమొత్తమునకు అయిదు కల్పగా వచ్చిన

---

*శ్లో॥ నఖధృవం నామచ గర్భవత్యాస్తిథిర్యు
క్తం శరనందయుతం చ, ఏకేనయుక్తం నవభాగశేషం స
మేతు కన్యా విషమేతు పుత్రః॥

మొత్తమునకు ఒకటి చేర్పవలెను. పిదప నావెరశి మొత్తమును తొమ్మిదింట భాగింపగా వచ్చు శేషము సరిసంఖ్య అయినయెడల ఆడబిడ్డ కల్గును అనియు బేసిది అయినయెడల కుమారుడు కల్గును అనియు వ్రాయబడినది.

$తత్కాలమున తిథి, వారము, నక్షత్రము యోగము, గర్భిణీ స్త్రీ నామాక్షర సఖ్యకలిపి మొత్తమును మూడింట భాగింపగా 1 మిగిలిన పుత్రుడును, రెండు మిగిలిన స్త్రీయును, ఏమియు మిగలకుండిన గర్భము చెడుటయును సంభవించును.

పిండాభివృద్ధి.

గర్భోత్పత్తినిగూర్చి వెనుకటిఅధ్యాయమున వ్రాయబడియెను. అట్లయినపిదప గర్భకోశముఎదుగుట మొదలిడును దానియందలి రక్తనాళములువిరివిజెంది చర్మము దళమగును. గుడ్డు అంటుకొని

$శ్లో॥ తిథి వారర్క్ష యోగానాం ఐక్యం నామాక్షరయుతం, త్రిభిజే సంయుతం చాపి శిష్టాచ్ఛేషతః ఫలం, ఏక శేషే భవేత్పుత్రో ద్వాభ్యాం కన్యావినిర్దిశేత్ త్రిశేష గర్భ పాతస్య జ్ఞాతవ్యం సర్వదా బుధైః

యుండు గర్భకోశముయొక్క లోదోలుముడుత యెడిగి గుడ్డును చుట్టి ఆవరించుకొనుటవలన గర్భకోశమునందు ఒకచిన్నగోళము మొలచినవిధముగ నేర్పడును. అట్లుస్థిరపడిన గుడ్డు గర్భకోశపురక్తనాళములనుండి మొదటచర్మముగుండను పిదప నాభినాళముగుండను పుష్టినిగొని తనయందలి మలపదార్థములను అందు విసర్జించుచు దినదినమును వృద్ధిజెందును. ఈవిధముగనవమాసపూర్తి ఆగుపర్యంతము ఎదిగి పిదప అది గర్భమునందు ఉండనేరక వెలువడును. గర్భము వృద్ధిజెందుకాలమున పిండమునకు ఏహేతువులచేనైనలోపములుకల్గినయెడల వికృతాకారములు సంభవించును.

ఈపిండాభివృద్ధిని మాసానుక్రమముగా వివరింపకముందు దానిని ఆశ్రయించుకొనియుండు మావి మొదలగు వాటినిగూర్చి ప్రాణశారీర శాస్త్రసంప్రదాయముల సంగ్రహముగ నిక్రిందవివరించెదము.

పిండాశ్రయములు.

రెండు చర్మపుపొరలు:—ఇవి పిండమును గప్పియుండును. రెండవ పొరలో గర్భజలముండు

ను. ఈగర్భజలము (Liquor Amnis) న పిండము కొలను మధ్యనుండు తామర మొగ్గ విధమున దేలుచుండును. ఈగర్భజలముపిండముయొక్క ప్రారంభదశయందు స్వచ్ఛముగ సుండును. కాని మాసమ్పూర్తి అయినపిదప పాలవలె గానుపించును. ఇది ఉప్పగ జిగటగ నుండుటయేగాక శుక్లము యొక్క వాసనవంటి వాసన కలిగి యుండును. పిండాకృతిని బట్టి గర్భజలముండును అనగా పిండము పెద్దది అయినయెడల గర్భజలము తక్కువగను, గర్భజలము ఎక్కువగనుండిన పిండము చిన్నదిగనుండును ఈ గర్భజలము కొందరు పూర్వశారీర శాస్త్రవేత్తలు తల్లివలన కల్గుననియును మఱికొందరు పిండము వలన కల్గుననియును చెప్పెదురు. ఇది మొదట కొన్ని అవున్సుల బరువుండి చివరకు 3, 4, పైంట్లవరకు మారుచుండును.

జరాయువు (Placenta) :—పిండమునకును మాతృగర్భమునకును మావి (Placenta) మూలమున సంబంధము కలదు. రెండుమాసములపర్యంతము మావి ప్రత్యేకముగా నగుపడదు. మా

వి మెత్తగను, బల్లపరుపుగను, అనేక వాహికలు కలదిగను, కొన్నియెడల గుండ్రముగను, మఱికొన్నియెడల కోడిగ్రుడ్డువలె నుండును. దానిమధ్యరేఖ సామాన్యముగా 6, 8, అంగుళములు కల్గిమధ్య 1, ½ అంగుళముల మందము కలిగి వలయాకృతి (Circumference) ని సమీపించిన కొలది పలచనై యుండును. ఇది సకటున సుమారు ఒక పౌను బరువుండును. దానివైపు ఒకటి పిండమువైపును రెండవది గర్భకోశమునకును అనుకూలించుచున్నది. దీనియందు వ్యాపించియుండిన బొడ్డు త్రాటియొక్క పరిశుద్ధ అపరిశుద్ధ రక్తవాహికలు వృక్షశాఖల ననుసరించి పిండోపరి భాగమునకు వృక్షాకృతిని కల్పించుచున్నవి, ఇది చర్మము పొరలలో గప్పబడియున్నది.

గర్భపువైపు భాగము గర్భమును అంటియుండి నిగనిగగా నుండును. అది విడినతరువాత చిందర వందరగా పగిలి నటుల గానుపించును. మావిలో రెండు ప్రత్యేకభాగములు కలవు. అందు ఒకదాని సంబంధము మఱియొకదానికి లేకుండ ర

క్తాభిసరణము (Circulation of Blood) జరుగుచుండును. పిండముపైన వ్యాపించు రక్తాభిసరణనాడులు బొడ్డుత్రాటి (Umbilical Cord) వియును, గార్భికజరాయు రక్తవాహికలు (Utero Placental Vessels) మాతృభాగముపైన రక్తాభిసరణమును జరుపునవియు అగుచున్నవి. పైనవివరింపబడిన రక్తాభిసరణములు ప్రత్యేక ప్రత్యేకముగా జరుగుచున్నవి.

మఱియు నీజరాయువు (Placenta) పిండమునకు పుప్పుసములు (Lungs) గా నెంచనగును. వృద్ధులకుండు ఉచ్ఛ్వాస నిశ్వాసములకును, జీర్ణమునకును ఉపచరించు అవయవప్రత్యామ్నాయము పిండమునకు మావి పనికివచ్చును. గర్భమున పిండము వృద్ధినందుకాలమున పరిశుద్ధ అపరిశుద్ధ రక్తములు దీనియందే మార్పు జెందును అని పైన వివరింపబడియెను.

మావియొక్క ఉభయపార్శ్వముల యందుండు రక్తవాహికలకు (Vessels) ప్రత్యక్ష సంబంధము లేదని భావింపబడెను. బొడ్డుత్రాటియొక్క

అపరిశుద్ధ రక్తవాహికలు పిండపార్శ్వము పైననున్న బొడ్డుత్రాటియొక్క పరిశుద్ధ రక్తవాహికలయొక్క మొదళ్ళతో శాఖోపశాఖలుగా చీలి చీలి అల్లిబిల్లిగా నలుముకొని యున్నవి. పెద్దవారి పుప్పుసములలో రక్తము తనయందలి అంగారామ్లవాయువును విసర్జించి వాయువునుండి ప్రాణవాయువును గైకొనుచుండు విధముననే మావిలో కూడ జరుగుచుండును. అనగా పిండముయొక్క రక్తము తనయందలి విశేషముగ నిలువయున్న అంగారామ్లవాయువు (Carbonic acid gas)ను విసర్జించి ప్రాణవాయువును గైకొనుచుండును.

తల్లికిని, గర్భస్థపిండమునకును రక్తాభిసరణసంబంధముండుటచేత తల్లి చాలినంత పరిశుద్ధవాయువును పూరించని యెడల గర్భమునందున్న పిండమునకు హాని సంభవించును. గర్భవతిగానుండునపుడు విశేషముగా కూర్చుని పాటుపడకుండుటచే శరీరము స్థూలమగుటయే గాక కలుగు సంతానము కూడ దుర్బలులు, క్షయ వ్యాధిబాధితులును అగుదురు. గర్భిణులు విశేషముగా పరిశు

[106 వ పుట]   Fig. 5.

మాతకుపకరించు మావి పై భాగము.

Fig. 6.   [106 వ పుట]

పిండమునకుపకరించు మావి పై భాగము

Fig. 7.   [108 వ పుట]

ద్ధవాయువును పీల్చకుండుటచే గర్భస్థ శిశువునకు చాలినంత పరిశుద్ధ వాయువు అందదు. అందువలన చచ్చిన బిడ్డలు (Still births; పుట్టుదురు ఒకవేళ చావక యుండినను పుట్టినతరువాత కొన్నిదినములలో చచ్చెదరు.

బొడ్డుత్రాడు (The Umbilical cord or Funis Umbilicus,) :—ఇది పిండమునకును మావికిని సంబంధము కలుపుచున్నది. ఈబొడ్డుత్రాడు రెండు పరిశుద్ధ రక్తవాహికల తోడను, ఒక అపరిశుద్ధ రక్తవాహికతోడను, ఏర్పడుచున్నది. పిండము వృద్ధిజెందు కాలమందెల్లప్పుడును అది పిండమంత పొడవుండును. పరిశుద్ధ రక్తవాహికలు పిండమునందలి అపరిశుద్ధ రక్తమును మావికిని, పరిశుద్ధరక్తవాహిక పరిశుద్ధరక్తమును మావినుండి పిండమునకును దీసికొని పోవుచుండును.

గర్భధారణా నంతరము 5, 6, వారముల పిదప యీత్రాడు వంకరలేక మూసికొని మిక్కిలి పొడవుగ నుండుటయేగాక 3, 4, బుడిపిలు గలిగి యుండును. ఈబుడిపెలు క్రమక్రమముగా కాను

పించకుండును. తరువాత ఆత్రాడు పొడవై చిన్నదగును. అది తరుచుగా నుండలుగా నుండిముడతలు పడియుండును. ఇకపిండ వృద్ధినిగూర్చి వ్రాసెదము.

అవయవ విభాగము లేకపిండము నాలుగు వారముల వరకును బూడిద వర్ణము గల జిగటగ నుండు ముద్దవలెనుండును. అప్పుడు గచ్చకాయంత తిత్తిలో పెద్దచీమంత యుండును. ఆరవ వారమునందు అది సీమ చిక్కుడు కాయంతయును, ఏడు యెనిమిది వారములు వచ్చుసరికి ముఖ్యావయములన్నియు, స్పష్టముగనేర్పడి 1, 2 అంగుళముల ప్రమాణముండును. మూడవమాసమున పిండము అరంగుళమువరకు ఎదుగవచ్చును. పిండవిధానము మాసానుక్రమముగ హూణ, హైందవ సంప్రదాయముల (సుశ్రుతముననుసరించి) నీక్రింద వివరించుచున్నారము.

ప్రథమమాసమునందు

శుక్లశోణితములు గర్భాశయమునందు కలలావస్థను జెంది యుండును అని ఆయుర్వేదవేత్తల

అభిప్రాయము.

రెండవ వారము చివరను పిండము సుమారు ఒక వడ్లగింజ యెత్తుండి $\frac{1}{12}$ అంగుళము పొడవుండును. మూడవ వారము చివరనుపిండము పరిమాణమునందును ఆకృతియందును ఒకచీమను బోలియుండును. ముప్పదియవ దినమున పిండముయొక్క పైక్రిందకొనలు (Upper and Lower extremeties) కనుపడుటయేగాక అది $\frac{1}{3}$ అంగుళము పొడవునకు వృద్ధిజెంది ముఖ్యావయవములు కానుపించును అని ఆంగ్లేయ శారీరశాస్త్రవేత్తలు అభిప్రాయపడిరి.

రెండవమాసమునందు.

కఫ, పిత్త వాతములవలన పరిపాకమును చెందిన పంచమహా భూతాత్మకమగు శుక్లశోణిత సముదాయము గర్భాశయమునందు స్వల్పముగ ఘనీభావము జెందును. అట్టిగర్భము స్పర్శనువలన గుండ్రముగ కఠినముగ నుండిన పురుష గర్భమనియు, ఇటుకరాయివలె చచ్చౌకముగనుండిన స్త్రీగర్భమనియు, బూరుగమొగ్గవలె (Hemispherical) నుండిన నపుంసక గర్భమని తెలియవలయుననియు

సుశ్రుతా[illegible]లు వచించిరి.

[illegible] దాదాపుగా పిండములయొక్క అన్ని భాగములు లగుపడును. కనురెప్పలను బాగుగా నిర్ణయింపనగును. ముక్కు పొడుచుకొని వచ్చును. నోరు పెద్దదయి తెరువబడుచుండును. కాలివేళ్లు చేతివ్రేళ్లు స్పష్టముగ నుండును అని హూణులు అభిప్రాయపడిరి.

మూడవమాసమునందు.

పిండమునకు హస్తములు, పాదములు, శిరస్సు మొదలగునవి కలుగుటకు హేతువగు పంచపిండములు ఆయాస్థానములందు జనించుచున్నవి. ఈమాసమునందే హస్తములు, పాదములు, శిరస్సు మొదలగు అంగములును, చెంపలు, ముక్కు, పెదవులు, నేత్రములు, చెవులు, వ్రేళ్లు, మొదలగు ప్రత్యంగములును, సూక్ష్మముగ పుట్టుచున్నవి. ఈ అంగ ప్రత్యంగములలో గర్భముయొక్క వెంట్రుకలు, మీసములు, శరీరరోమములు, ఎముకలు, గోళ్ళు, దంతములు, సిరలు, స్నాయువులు, దవడలు, రేతస్సు మొదలగు కఠినమగునవి పితృజనిత

ములు, గర్భముయొక్క మాంసము, రక్తము, మేదస్సు, మజ్జ, హృదయము, నాభికమలము, యకృత్తు, ప్లీహము, అంత్రములు. గుదము మొదలగుమృదుపదార్థములు, మాతృజనితములు. శ్రోత్రేంద్రియములు, జ్ఞానము, శిల్పిశాస్త్రజ్ఞానము, ఆయువు, సుఖదుఃఖములు, ఆత్మజనితములు. పరాక్రమము, ఆరోగ్యము, బలము, వర్ణము, మేధ, మొదలగునవి సాత్మ్యజనితములు. పిండముయొక్క హృదయమునకును, తల్లియొక్క హృదయమునకును, అనేకరసవాహినీసిరల సంబంధము కలదు. పిండమునకు మాతృభక్షిత ద్రవ్యసారము వచ్చుచుండును. కాననే పిండమునకు దౌహృది యను నామముకలదు.

ఈ మాసమునందు కనురెప్పలు బాగుగా వికసించి గట్టిగా మూసికొనియుండును. ముక్కుప్రక్కలను నిర్ణయింపనగును. పెదవులు స్పష్టముగ నుండును. నోరుమూసికొని యుండును జననావయవములు త్వరితముగా వృద్ధియగును మేఢ్రము పెద్దదిగనుండును. వృషణములందు కొంచెముగ జలధాతువుండును వానియందలి బీజములగువడవు

యోని గానుపించును. భగలింగము యెక్కువగా పొడుచుకొనివచ్చును. వెన్నుపాము (Spinal cord) మృదువుగ నుండినను మెదడుఎక్కువగా వికసించియుండును. పుప్పుసములు బహు సూక్ష్మముగ నుండును యకృత్తు పెద్దదిగ నుండును. హృదయకృత్యము తేలికగ గుర్తింపనగును పైక్రింది అవయవములు వికసించియుండును. పిండము $3\frac{1}{2}$ అంగుళముల పొడవును $2\frac{1}{2}$ అవున్సుల బరువును కలిగియుండును.

నాల్గవమాసమునందు.

సర్వాంగ ప్రత్యంగ విభాగము స్పష్టముగ నేర్పడుచున్నది. కనుకనే తల్లికి తన దేహమందంతటను బరువు తోచును ఈమాసమునందు గర్భమున కేర్పడిన హృదయము ఆత్మకు స్థానమగుటవలన దానియందు [illegible]యొక్క సంబంధము కల్గుచున్నది. కావున నీమాసమునందు గర్భము శబ్దస్పర్శరూప రసగంధ స్వరూపమయిన యింద్రియార్థముల గోరుచుండును అని ఆయుర్వేదవేత్తలు అభిప్రాయపడిరి.

ఈమాసమునందు పిండమునకు స్త్రీపురుష జాతి చిహ్నమేర్పడును. నోరు, ఆసనము బాగుగ గానుపించును. గోళ్లుఏర్పడుటకు మొదలిడును. 5½ అంగుళముల పొడవును 7½ అవున్సుల బరువుండును అనిఆంగ్లేయవైద్యశాస్త్రవేత్తలు అభిప్రాయపడిరి

అయిదవమాసమున

వెనుకటి నెలలకంటె ఎక్కువగా పిండము యొక్క రక్తమాంసములు వృద్ధిగాంచుచుండును. కనుకనే ఈ మాసమున తల్లిచిక్కిపోవును. పిండమునకు మనస్సు యేర్పడుచున్నది అని ఆయుర్వేద వేత్తలఅభిప్రాయము.

ఈమాసమున కండర సముదాయము (Muscular System) బాగుగా గుర్తింపబడును. పిండచలనములు వేగముగ గన్పట్టును. తల యింకను మిగుల పెద్దదిగా నుండుటయేగాక దానిపైన తెల్లనివెంట్రుకలుండును. 7, 9, అంగుళముల పొడవుండును. 6, 8 అవున్సుల బరువుండునని హూణులు అభిప్రాయపడిరి.

ఆరవమాసమునందు.

పిండము యొక్క బలము, ముఖవర్చస్సు వెనుకటి మాసము కంటె ఎక్కువగనగును. కనుక తల్లి బలము క్షీణించును. ముఖము వాడును. ఈమాసమున పిండమునకు బుద్ధి స్పష్టముగ నేర్పడుచున్నది అని ఆయుర్వేదవేత్తల అభిప్రాయము.

ఈమాసమున స్థూలత్వచ (dermis) ను గుర్తింపనగును. చర్మము సున్నగ మృదువుగనుండును. చర్మముముడతలుగా కనుపించును, వృషణములు చిన్నవిగా నుండి మిగుల యెర్రగానుండును. యోని ముందుకు కానుపించును దాని పెదవులు విడియుండును భగలింగము పైకుబ్బును గోళ్లు ఏర్పడును. పొడవు 10, 12 అంగుళములు, బరువు 2 పౌనులుండును. ఈమాసమున పుట్టిన పిండములు సామాన్యముగా కొంతకాలమువరకే ఊపిరి విడిచి ఏడ్చెదరు. కాని బహుఅరుదుగా బ్రతుకుదురు అని హూణుల మతము.

ఏడవమాసమున.

హస్తపాదములు మొదలగు అంగవిభా

గము, నాళికము, వేళ్లు, వెండ్రుకలు, మొదలగు ప్రత్యంగ విభాగము స్పష్టముగ నేర్పడును. ఈమాసమున తల్లి మిక్కిలి తెల్ల బారుటయేగాక సాక్షినట్లుగానుండును. ఈమాసమున తల్లి సౌందర్య ముతిశయించును, అని ఆయుర్వేద వేత్తల అభిప్రాయము.

ఈమాసమునందు పిండముయొక్క శరీరభాగములు దాదాపుగా స్థిరప్రమాణమునకు వచ్చును. తల, గర్భగహ్వరమున దిగువతట్టుననుండి గర్భద్వారమునకై తిరుగును అంగుళీ పరీక్షవలన నదిగుండ్రముగను, గట్టిగను, చలించునదిగను, యుండునని తెలియనగును కనురెప్పలు తెరచుట మొదలిడును క్రొవ్వు అతిశయించును. అందువలన యావత్తు ఆకారము ఎక్కువగ గుండ్రముగ నుండును. ఈమాసాంతమున పిండము 14 అంగుళముల పొడవును, 8 పౌనుల బరువును ఉండును అని హూణ వైద్యాభిప్రాయము.

ఎనిమిదవమాసమున.

తల్లి బిడ్డ ఓజస్సును, బిడ్డ తల్లి ఓజస్సును

గ్రాపుదురు. ఈవిధముగ నొకరితరువాత మఱియొకరు జేయుచుందురు. మన దేహమునందలి అన్ని ధాతువులలో ఓజస్సు బహు ముఖ్యమయిన దగుటవలన తల్లి బిడ్డ ఓజస్సును గ్రైకొనినపుడు తల్లి సంతోషకరముగ నుండును. బిడ్డ సాక్షియుండును. ఆవిధముగ బిడ్డ తల్లిఓజస్సును గ్రైకొనునపుడు తల్లి సాక్షినట్లుండును. ఈమాసము తల్లికిని బిడ్డకును చాలా ఉపద్రవ కరమైనది. ఈమాసమునందు జనించువారు రాక్షసులకు భాగార్హులగుటవలన జీవించుట దుర్లభము. అందువలన తద్దోషనివారణార్థము బాలుర రక్షణ విషయమై కుమార తంత్రమున జెప్పబడి యుండు విధప్రకారము రాక్షసులకు మాంసోదనమునుగాని లేక మాషోదనమునుగాని బలియీయవలయును అని ఆయుర్వేదవేత్తల అభిప్రాయము.

ఈమాసమునందు పిండము నిలువునకన్న అడ్డమునఎక్కువ పెరుగును. ఈతరుణమున బిడ్డప్రత్యేకముగాజీవింపశక్తియుండును. బీజములు (Testes) వృషణములలోనికి దిగును. కపాలము యొక్కయు

ప్రక్క యెముకల యొక్కయు, అవయవముల యొక్కయు, మృదుభాగములు గట్టిబారి ఎముకలగును. గోళ్లుపూర్తిగా యేర్పడును. పొడవు 16 అంగుళములు, బరువు 4 పౌనులు కంటె హెచ్చుగా నుండును అని పాశ్చాత్యుల అభిప్రాయము.

తొమ్మిదవమాసము.

ఎనిమిదవ మాసముగడచిన తరువాత ఒక దినము అతిక్రమించినను, తొమ్మిదవ మాసమువచ్చి నతరువాత పదియవమాసము వచ్చువరకును, పిండమునకు బయలువెడలు కాలము. ఈమాసము నందు కూడప్రసవింతురు అని ఆయుర్వేదవేత్తలఅభిప్రాయము.

నవమాసపూర్తి అయినతరువాత పిండము యొక్క పొడవుసామాన్యముగా 18 మొదలు 20 అంగుళములవరకునుండి మొత్తముమీద 6, 8 పౌనులు బరువు నుండును. గర్భధారణ కాలము సుమారు 280 దినములుగ భావింపబడినందున ప్రసవించుటకు యీమాసాంతము వఱకు నిశ్చిత కాలముగభావింపనగునని హూణుల అభిప్రాయము.

పాశ్చాత్యాభిప్రాయానుగుణ్యముగ పిండము యొక్క తూనికలు కొలలు పైనవివరింప బడినను, కొన్ని కొన్ని యెడల వానికిఎక్కువవ్యత్యయములు గన్పట్టుచున్నవి. కొన్ని విషయములలో ప్రసవించు కాలమున బిడ్డ 24 అంగుళముల పొడవుండినట్లు అనేక సాదృశ్యములు కలవు. క్రొత్తగా పతితమైన పిండము 10, 15 పౌనుల బరువుండినట్లుకూడ మిక్కిలిఅనుభవము గల గర్భ గోళ శాస్త్రవేత్తలు అనేక గ్రంథముల వ్రాసిరి. ఒకటి రెండు విషయములలో అట్టిపిండము 17 పౌనులను మించినట్లుకూడ కన్పడుచున్నది. 6మాసములవరకు పిండము యొక్క శిరము పైకుండి తరువాత భూమి యందలి ఆకర్షణశక్తిచేతను, పిండ చలనము చేతను ప్రసవ తరుణమున సాధారణముగ క్రిందకై తిరుగును ఇట్లుండుట చేతనే సుఖప్రసవము కలుగ గలదు. అట్లుకాని యెడల యెదురు కాళప్రసవము మొదలగునవి సంభవించును.

పిండమునకుండు అవయవములలో ముందేదికల్గు ననుటను గూర్చిఅనేకఋషులు అనేకా

భిప్రాయముల బడిరి. వానిని సంగ్రహముగ నీక్రింద వివరించుచున్నారము.

దేహేంద్రియములకు శిరము ప్రధానమగుటవలన గర్భస్థపిండమునకు తొలుత శిరస్సుజనించునని శౌనకుడును, బుద్ధిమనస్సులకుహృదయముస్థానమగుటచేముందుగా హృదయముపుట్టుననికృతవీర్యుడును, శరీరమునాభివలన వృద్ధినిపొందుచుండుటచేత నాభియేముందుకలుగునని పరాశర్యుడును, సమస్తకృత్యములకుహస్తపాదములుమూలముకానముందు పాణిపాదములు జనించునని మార్కండేయుడును సమస్తశరీరముకల్గుటకు మధ్యశరీరము ముఖ్యమగుకతమునమధ్యశరీరమే ముందుజనించునని గౌతమపుత్రుడగుసుభూతియు, వచించిరి. అయినను వెదురు మొలకలు మామిడిపండ్లు లోనగువానియందలి కేసరములు, రసము, విత్తు, బేసము లోనగునవి పరిపక్వమైన పిదప స్పష్టముగ గన్పడుచున్నను తారుణ్యదశయందు అతిసూక్ష్మములగుటవలన కనబడకలోపలనుండు విధమున శిరః పాణి పాదాద్యంగములు చక్షుశ్శ్రోత్రాది ప్రత్యంగములు ఏకకాల

మునందే గర్భస్థపిండమునందు జనించియున్నను, అవి అతి సూక్ష్మములగుటవలన కనుపడక కాలాంతరమున కనుపడుచుండును కాబట్టి గర్భోత్పత్తి కాలమందే గర్భములోనుండుపిండమునకు సర్వాంగప్రత్యంగములు ఏకకాలమునందే పుట్టుచున్నవని ధన్వంతరి అభిప్రాయపడెను ఆయన అభిప్రాయమునే సుశ్రుతాచార్యులు కూడ అంగీకరింప దగినదిగా భావించిరి. మాయభిప్రాయము కూడ దీనిననుసరించియే యున్నది.

గర్భధారణ మయినది మొదలు నాలుగవ మాసపర్యంతము గర్భిణీయొక్క సర్వశరీరావయవములయందు అడ్డముగ వంకరగ వ్యాపించి సన్నముగ లావుగనుండు రసవాహినీ సిరలయందలి అన్నాది రసము అంగ ప్రత్యంగ విభాగములు కాని గర్భమునందుండు పిండమును వృద్ధి చేయుచుండును, పిమ్మట స్పష్టపడిన అంగ ప్రత్యంగ విభాగానంతరము తల్లి భక్షించిన ద్రవ్యములో నాదియైన ఆహారరసము తల్లియొక్క రసవహానాడి యందు కట్టబడి యుండెడి గర్భనాభి నాళమార్గముగ గర్భపిం

దమును జెంది ఆగర్భముయొక్క శరీరమును వృద్ధిచేయుచుండును.

గర్భము తల్లియొక్క రసరక్తముల నపహరించి డి సిరలనిరోధించుటవలన సారక్తనాడి జరాయు (Placenta) రూపముగ రసనాడె నాభినాళముగనై గర్భమునుజెంది గర్భము నిటునటు కదలనీయక దృఢముగ చుట్టుకొనియుండుటయే గాక తల్లి భుజించెడు నాలుగువిధములగు అన్నరసములు, (ఖాద్య లేహ్య, పేయ, చోష్యములు) మూడుభాగములుగనై ఒకభాగము తల్లి శరీరపోషణమును, రెండవభాగము స్తన్యవృద్ధిని, మూడవభాగము నాభినాడిమార్గమున గర్భమునుజెంది దానిని క్రమక్రమముగ వృద్ధిజేయుచుండునని భోజుడు అభిప్రాయపడెను. ఈయభిప్రాయమునే సుశ్రుతాచార్యులు మొదలగు ఆయుర్వేదవేత్తలు పాటించిరి.

ఏవేళల, దేహముయొక్క ప్రకృతి వికారములతో వ్యాప్తమై గర్భాశయమునుజెందియుండు శుక్రశోణిత సముదాయమే గర్భమని పిలువబడును. అగ్ని, సోముడు, వాయువు, సత్త్వగుణము, రజో

గుణము, తమోగుణము, చక్షురాదిపంచజ్ఞానేంద్రియములు, భూతాత్మ (కర్మపురుషుడు) ఇవిశరీర పోషణమునకును, శరీర కాంతి మొదలగువానికిని కారణమగుటచే ప్రాణములనబడును. వాయువు ప్రసవకాలమువరకు క్షేత్రనాయుక్తమైన గర్భముయొక్క వాతాదిదోషములను రక్తాదిధాతువులను, మలములను, చరణాద్యంగములను, అంగుళ్యాది ప్రత్యంగములను, విభజించుచుండును, తేజస్సుగర్భమునకు రూపాంతరమును కలుగచేయుచుండును. ఈవిధముగ వాయువుచేత విభక్తమై పరిణామమును జెందిన గర్భమును తేజస్సు శోషింపజేయుచుండగా దానిని ఉదకము తడుపుచుండును. ఉదక సంబంధమువలన స్రవించుగర్భమును పృథివిగట్టిగ జేయుచుండును, అట్టిగర్భమును ఆకాశము వృద్ధిజేయుచుండును. ఈవిధముగ పంచమహాభూత సంబంధమువలన వృద్ధినందినగర్భము, హస్తములు, పాదములు, నాలుక, ముక్కు, చెవులు, పిఱుదులు, మొదలగు యంగములతో గూడియుండునపుడు శరీరమనబడును. ఆశరీరము, హస్తపాదములు, మధ్యభాగము

శిరస్సుఅను ఆరుఅంగములతో గూడియుండును అని ఆయుర్వేదవేత్తలు వచించుచున్నారు. ఇకపిండమునందలి వైచిత్ర్యముల గురించి ఆంగ్లేయ శాస్త్రానుగుణ్యముగ నించుక వివరించెదము.

పిండవైచిత్ర్యములు.

పిండముయొక్క శిరస్సు:— ఇది విపరీతముగ పెద్దదైయుండును. దీనియందలి కపాలాస్థులు పల్చని చర్మములతో కలుపబడినవి. ఇట్లుండుటచేత ప్రసవకాలమున నయ్యవి సమీపించును లేక నొకదానిపై నొకటి చేరును. అందువలన శీర్షోదయము ఎక్కువ సులువుగా నగును. వీనివలననే మంత్రసాని దానిని తనిపెట్ట గల్గును. హృత్కోశము (Pericardium) యొక్క ఊర్ధ్వభాగముపైనున్న హృదయకుహరమున (Thorax) నొక్కపెద్ద గ్రంధి (Thymus gland) కలదు. శిశుజననానంతరము కొన్ని నెలల కొంచెముగా పెరుగునని చెప్పబడినను, మూడవమాసాంతమున సామాన్యముగా నది మిగుల పెద్దదగును. కానిచాలావఱకు శిశుజననానంతరము త్వరితముగా తగ్గి కౌమారమున మిగులచిన్నదై, వార్ధక్యమున బొత్తిగా

కనుపడకుండును. శిశువుభూపతనమగునపుడు దాని తూనిక సకటున సుమారుఅరఔన్సువుండును. దానికి విసర్జనవాహిక (Excretary duct) లేదు. ఆగ్రంథి అనేకనరములను, మీగడవంటి ద్రవపదార్థమును, కల్గియున్నది

పుప్పుసములు (Lungs) :— ఇవినల్లనిరంగుగలిగి ముడుచుకొని దట్టముగానుండును.

జీర్ణావయవములు (Digestiveorgnas)—అంత్రముల (Intestines) యందునల్లగగాని, కొంచము ఆకుపచ్చగగాని యుండుమలద్రవము తప్ప జీర్ణావయవములయందు ముఖ్యమయిన దేదియు కానుపించదు. ఆమలద్రవమునందు యకృత్తుయొక్కయు, అంత్రములయొక్కయు, విసర్జనీయపదార్థములుకలవు. శిశువుఎదిగినకొలది యీమలద్రవము కష్టము లేకయే బయలువెడలును.

యకృత్తు (Liver):—ఇదిమిగుల పెద్దదయి పుట్టిన తరువాత దానికృత్యములో కొంతవుపునములుచేయునుగాన త్వరితముగాతగ్గును.

మూత్రకోశము (The Bladder):--ఇదిపెద్దది

గనుపొడవుగనుండి కౌమారమునకంటె ఎక్కువవని చేయును. జననావయవములుఆరవవారము ప్రారంభిచక ముందు కానుపించవు.

ఈప్రకరణమున గర్భిణీ చిహ్నములను, పిండోత్పత్తి మొదలగు ప్రసవకాలమువరకు (హూణ హైందవశాస్త్రీను గుణ్యాముగ)పిండము గర్భమున చెందువృద్ధిని, పిండవైచిత్ర్యయములు మొదలగువానిని, దెలిపి యున్నాము. ఇకప్రసవకాల నిర్ణయము ప్రసవావస్థ వీనినిగురించి వ్రాయకముందు గర్భధారుణతరుణమున యువతులు గమనించవలసిన ఆరోగ్యనియమముల గొన్నిటిని సంగ్రహాముగ రాబోవుప్రకరణమున వివరించుచున్నాము.

శ్రీమత్పరదేవతాయైనమః

స్త్రీ జనకల్పవల్లి.

6 వ ప్రకరణము.

ఆరోగ్యనియమములు.

క॥ కరితలు చూలుల దాల్చెడు
తరుణము లారోగ్యనియమ తతిచే నెపుడున్
వరలుత! సౌఖ్యములబ్బుత!
బరమేశ్వరి కరుణవారు ప్రబలుచు మనుతన్!

ఈప్రపంచమునకోట్లకొలదిద్రవ్యము చేకూరినను,కోట్లకొలదిధాన్యమున్నను, ఇతరసౌఖ్యములనేకమబ్బినను, శరీరారోగ్యమనునదికఱవయినచో, ఎట్టి మనుజునిజీవితమైనను నిరర్థకము. ఈఆరోగ్యముపురుషులకేగాక స్త్రీలకును అత్యావశ్యకమే. మఱియు స్వభావసిద్ధముగా పురుషతత్త్వముకన్న స్త్రీతత్త్వము సునితము. అందువలన దేహారోగ్యమును పాటించనచో వారికనేకకీడు లెక్కువగామూడును.

ముఖ్యముగా గర్భధారణ తరుణమున నారోగ్యనియమముల గమనించని యెడల స్త్రీలు తమ ప్రాణములకు హానిని కల్పించుకొను వారలగుటయేగాక తమకు గల్గు సంతానముయొక్క యావజ్జీవితకాలమును దుస్తర విపత్సముద్రమున ముంచినవారగుదురు గాన నీప్రకరణాంశముల గర్భవతులు గమనింప బ్రార్థితులు.

ప్రసవించుటకు పూర్వము గర్భవతి ఆరోగ్యమును గూర్చి ఎక్కువగ శ్రద్ధనుతీసుకొనవలయును. అటుల జేయుటవలన తల్లియును, బిడ్డయును, సుఖపడుదురు. తల్లి సుఖముగ బ్రసవించును. బిడ్డ దార్ఢ్యముగ నుండును. తనశరీరారోగ్యము చెడకుండుటవలన తల్లి తనముద్దుబిడ్డతో ఆరోగ్యకరముగ కాలమును గడుపుచుండును. గర్భిణీతరుణమే గర్భస్థశిశువుయొక్క శరీరారోగ్యబీజమును నాటుటకుయుక్తకాలమగుటవలన తల్లియావిషయమును మరువక తాను మిథ్యాహారవిహారాదుల విడనాడవలయును.

దేహబలముతో పాటు మనోబలమునుగూర్చి మిక్కిలిగ శ్రద్ధను తీసుకొనదగును. మిక్కిలిగ

దుఃఖించుట, మనోవ్యధనందుటలోనగు వానివలన మనోబలము తగ్గుననుట యెల్లరకు దెలిసినవిషయమేకదా! అందువలన నరములయందలి పాటవము కూడతగ్గును. తల్లికిని, గర్భముననుండు శిశువునకును, ఎక్కువసంబంధము కలదు గాన తల్లి మనోబలము బిడ్డకుగూడ పరిణమించును. అందువలన బిడ్డమెదడునకుహానిసంభవించును. కాబట్టి గర్భవతిమానసికక్లేశముల వీడుటకు సర్వవిధముల బ్రయత్నించవలయును.

మఱియు, కొందఱు స్త్రీలకు బిడ్డలుగనకుండుటకై కొన్ని ఔషధముల నుపయోగించుదుర్వాడుక కలదు. అందువలన ననేకచేటులు మూడుటయు, కొన్నివేళల ప్రాణములకే మోసముకలుగుటయు, కొన్నిసమయములయందు వారిప్రయత్నముల కొనసాగక బిడ్డలగనుటయు, కల్గుచున్నది కన్న కానుపుబహుకురూపులుగనుందురు. అప్పుడుతల్లి యెంతదురవస్థనందునో తల్లికే విదితము భగవంతునికే గోచరము.

ఆరోగ్యభాగ్యము నందుటకు ఈదిగువ విషయముల గమనింప నగును.

(1) గర్భవతులు పరిశుభ్రమయిన గాలిని

పీల్చవలయును. మంచిగాలిని పీల్చుట ప్రతివారికి అగత్యమయినను, గర్భవతిగనున్నపుడు రక్తము మిగుల తెలుపుబారి యుండుటచేత అట్లుజేయుట స్త్రీకిబహుముఖ్యము. సంపూర్ణ గర్భధారణ కాలమున గర్భవతి దేహమున బ్రవహించురక్తము శుభ్రపడుటకు పరిశుద్ధమగు వాయువునులోనికి బీల్చవలయును. అందుకుగాని మంచివాయువు రాదగిన గదులయందు నివసింపవలయును. మంచిగాలి రాజాలని ఇరుకు గదులలో నెక్కువకాలము నివసించినచో బొగ్గుపులుసు వాయువును (Carqonic acid gas) పలుమారు పీల్చుచుండుట తటస్థించును. అందువలన స్త్రీయొక్కబలము చెడుటయేగాక శిశువునకు కూడ శరీరపాటవముచెడును. కాబట్టి గర్భిణులు నిద్రించుగదులు విశాలముగను పరిశుద్ధవాయువు చొరుటకు వీలుగను యుండవలయును. కిటికీలకు చేరువుగాగాని ఆరుబయిటగాని పరుండరాదు.

(2) గర్భిణులు పథ్యకరముగ భుజింపవలయు. మనము గైకొను భోజ్యపానీయాదులన్నియు రక్తమునందు జేరుచుండును కావున గర్భిణీ

రక్తమునందు లోపముల నివారింపజేయు పదార్థముల తినుట అవశ్యకర్తవ్యము. జీర్ణించుటకు నలవికాని భక్ష్యములు లోనగువానిని, మిక్కిలిగ వేడినికలిగించు వస్తువులను భుజింపరాదు. అందుచేత అజీర్ణము, పులితేపులు, గుండెలలో మంట, కలుగును. క్రొవ్వును వృద్ధిపొందించు పదార్థములను, గర్భవతులు ముఖ్యముగ తినరాదు, అందువలన దేహము లావగునుకాని అవయవములకు బలముకలుగదు. విశేషించి క్రొవ్వుగల పదార్థముల భక్షించునపుడు కడుపులోనున్న శిశువునకుగూడ క్రొవ్వువ్యాపించును. దానంజేసి ప్రసవించునపుడు కష్టముకల్గును. నీళ్లవిరేచనముల కలుగజేయని అన్నివిధములగు ఫలములను, కూరలను బాగుగతినవచ్చును. అవిరక్తపుష్టికరములు. బంగాళాదుంపలు క్రొవ్వును ఎక్కువగా కలిగించును కాన వాని నిమితముగ గైకొనవలయును కాబట్టి కండకు బలమునుకలిగించు వస్తువులను భుజింపవలయునేకాని క్రొవ్వును యెక్కువజేయు పదార్థములను గైకొనతగదు.

మత్తును కలిగించు పానీయములను (Alcoho-icdrinks) వైద్యుడు నియోగించిననేగాని పుచ్చుకొనరాదు. అట్టి పానీయములు (Drinks) రక్తవర్ణమును హెచ్చించునేకాని (Inflame the blood) రక్తపుష్టిని కలిగించవు. మఱియు ఈ పానీయముల గైకొనినపుడు కలుగు సంతానముకన్న వీనిని గ్రహింపకముందు కలుగు బిడ్డలు దార్ఢ్యము కలిగియుందురు.

ఆకలి బాగుగనుండునపుడు భుజింపవలయునేకాని అప్పులు గోజిల్లునపుడు తినరాదు. ఆకలిలేనపుడు భుజించినచో జఠరదీప్తికిబలము తగ్గుటయేగాక వ్యాధులుకూడ కల్గును. కాన దేశకాలప్రకృతుల ననుసరించి గర్భిణికి కోరినపదార్థముల తినుటకు నొసగవలయును.

ఎండిన అన్నమునుగాని, చద్దిఅన్నమునుగాని, పాసిన అన్నమునుగాని, తడసిన అన్నమునుగాని భుజింపరాదు. మిక్కుటముగ భోజనమును గైకొనతగదు.

(3) చూలాలు వస్త్రములను బిగువుగ ధరింపరాదు. ధరించు వస్త్రములు మిక్కిలి తేలికగను,

పరిశుభ్రముగను, ఉండవలయును. గర్భము వృద్ధియగుచునకొలది వస్త్రముల వదులుగా కట్టుకొనవలయును. కొందరు బిగువుగ బట్టల ధరింపనిచో శరీర సౌందర్యము చెడునని దుర్భ్రమ పడుదురేకాని శరీర సౌష్ఠవము ప్రసవానంతరము వేసికొను నడికట్టునుబట్టి యుండునేకాని ప్రసవమునకు పూర్వము తాల్చువస్త్రముల బట్టియుండదు. గర్భవతులకు వస్త్రాదుల బిగువుగధరించినచో గర్భస్రావము, అకాలప్రసవము, చనుమొనలయందలి వ్యాధులు, శిశుదౌర్బల్యము, కష్టప్రసవము లోనగునవి కలుగవచ్చును. రవికలను బిగుతుగా తొడగుటవలన నజీర్ణము, రక్తపారిశుధ్యమునకు భంగముకలుగును.

(4) చూలాలు దేహ పరిశ్రమ చేసికొనవలయును పరిశ్రమలేనియెడల శరీరము ఆరోగ్యముగనుండదు. కండరములకు బలముకలుగదు. గర్భధారణమయినది మొదలు సంపూర్ణ ప్రసవకాలము చేరువరకు గర్భకోశమున (uterus) అనేకమార్పులు కలుగుచున్నవి యందు, గర్భధారణకాల ప్రారంభమున నది $2\frac{1}{2}$ అంగుళముల పొడవునుఒకటొన్న

ఎత్తునకలిగియుండుననియు, పిదప ప్రసవకాలమా సన్నమయినపుడు గర్భగోళము 24 అంగుళములపొడవుకలిగి 12 అవున్సుల ఎత్తుకలిగి యుండుననియు, డాక్టరుప్లేఫెయరు అను నొకప్రసిద్ధఆంగ్లేయవైద్యశాస్త్రజ్ఞుడు వ్రాయుచున్నాడు. మఱియు నీపొడవులు, తూనికలు లోపలిపిండమునకు గాక కేవలగర్భగోళమునకే వర్తించును.

అవయవమునకు బలము దానియందుండు కండరముల (Muscles) నుబట్టియుండును. కాళ్లయందలి కండరములకు బలముతక్కువగ నున్నయెడల మనము నడువజాలము. చేతులయందుండు కండరములలో పాటవములేనిచో మన మేపనినయిన చేయజాలము. అదేవిధముగ గర్భగోళమునందుండు కండరబలము క్షీణించుటవలన ప్రసవానంతరము ముడుచుకొన (Contract) జాలవు. ఇట్లుముడుచుకొనకుండుటయే ప్రసవానంతరము రక్తస్రావము కలుగుటకుకారణము.

దేహపరిశ్రమలేక దేహమునందలి కండరములు బాగుగ వికసింపవు. దానంజేసి గర్భవతు

లకు శరీరపరిశ్రమ అత్యావశ్యకము. ప్రసవానంతరము రక్తస్రావముచే బాధనందనేక యువతులు మొదటనుండి దుర్బలత్వముగలవారును, ప్రసవించుటకు ముందునుండియుమంచ మెక్కువారును, అయియున్నారు. శరీరపరిశ్రమ ప్రధానమయ్యును, మిక్కిలిగ పరిశ్రమచేయుట, పరిశ్రమను దుర్వినియోగపరచుట వీనిని ముఖ్యముగ విడనాడవలయును. చూలాండ్రు తమదేహమునకు ఎక్కువగ నాయాసమును కలిగించుకొనరాదు.

పాడుపడియుండు గృహములు, శ్మశానములు, వీనియందు తిరుగుటతగదు. క్రోధమును కలిగించుపనులను భీతికరమగు కృత్యములను విడువవలయును. ఎక్కువబరువును మోయుతగదు. గట్టిగ మాటలాడరాదు. దేహమున కాయాసమును కలిగించు పనులనువర్జింపవలయును. ప్రాతఃకాలమందుగాని, కెంజాయి యెండయందుగాని, సాయంకాలమందుగాని, ఒంటరిగా బాటయందు నడువతగదు. అనేక వృక్షములుగలతోటలోనికి మధ్యాహ్నమున పోజనదు. బండి, గుర్రము, మొదలగువానిపై

స్వారీచేయతగదు. జ్వరము, మశూచి, లోనగు అంటుజాడ్యములు గలవారి యిండ్లకు బోగూడదు. ఉన్నతప్రదేశములయందు ఎక్కిదిగుట, దుముకుట, గంతులవేయుట, పరుగెత్తుట, స్వారీచేయుట, మిక్కిలివరగుట, పైకెగిరిగాని, కాళ్లసత్తిగాని, వస్తువులనందికొనుట, నృత్యముచేయుట, గొబ్బితట్టుట, మిక్కిలి నడచుట, వీనిని విడువవలయును. ప్రసవించునప్పుడును, స్తనము లెదుగునపుడును, పొత్తికడుపు, బొమ్మవీనియందలి కండరముల చలనముండును. ఈకండరములే సంగీతము పాడునపుడు చలించును గాననేకాబోలు సంగీతముపాడుట చూలాలునకు మంచిపరిశ్రమ అని అందురు. గర్భవతులు ఇండ్లయందుగాని, దొడ్లయందుగాని, మంచిగాలిలో తిరుగుచు గృహకృత్యముల నిర్వర్తించుచుండవలయును. పాటుపడు. యువతులకును, సోమరులవలెకూర్చుని నాగరికులమని కులుకుస్త్రీలకును, భేదముప్రసవతరుణమున గన్పట్టును. మొదటివారు బలిష్ఠులుగనుండుటచేత ప్రసవవేదనకు లక్ష్యపెట్టక రెండునొప్పులలో ప్రసవింతురు. కడపటివారు తినికూ

ర్చుండుటచేత దుర్బలులై ముక్కుచు మూల్గుచు సొక్కుచు సోలుచు "ప్రసవవేదన" అనిన మాత్రమునవే మహాభయమును చెందుచున్నారు.

(5) మిక్కిలివేడిగాగాని, చల్లగాగాని యుండునీటను స్నానమాడరాదు. స్నానమాడునపుడు మిగులనానరాదు. దిగంబరులై స్నానము చేయతగదు. భుజించినవెంటనే స్నానము చేయకూడదు. సముద్రమునందు గాని కొండకాలువలయందుగాని పయినుండి ధారగా పడుచోటనుగాని స్నానమాడరాదు.

(6) తల్లియొక్క శరీరధర్మములును, జీవశక్తులును, బిడ్డను వృద్ధిపొందించుటకు బదులుగా సంభోగమునందు వ్యయపరుపబడినయెడల నాబిడ్డవర్ధిల్లుటయెట్లు? తల్లికిని గర్భస్థశిశువునకు సంబంధము ఎక్కువగానుండును. అందుచేత తల్లియొక్క శారీర, మానసిక, వ్యాపారములు బిడ్డకుకూడ అలవడును. కాబట్టి తల్లియొక్క కామాది దుర్గుణములు బిడ్డకుపట్టుపడును. ఈవిధముగా జన్మసిద్ధములైన దుర్గుణములు, ఎంతనీతిని గఱపినను మానవు. మఱియుగ

ర్భస్థశిశువునకు తల్లిదండ్రుల సంభోగమువలన ననేకకీడులు కూడ సంభవించును. కాబట్టి, పురుషుడు గర్భవతియగు తనయిల్లాలితో సంభోగించుటయు, కామవికారముల కలిగించుటయుకూడదు. మఱియు, భార్యాభర్తలు వేరువేరు స్థలములందు బరుండుట యుక్తము. రాత్రులయందు విశేషముగ మేలుకొనక, పదిగంటలసుమారున బరుండి అరుణోదయమున నిద్రనుండిలేవవలయును. పగలుతగుమాత్రము నిద్రింపనగును.

(7) స్త్రీ, తాను గర్భమును తాల్చినదిమొదలుఎల్లపుడు సంతోషస్వాంతురాలయిపరిశుభ్రముగనుండి, తెల్లనివస్త్రములను వీలుకొలదిఆభరణాద్యలంకారములనుధరించుచు, శాంతికరములు శుభప్రదములుఅగుపనులజేయుచు, మలినవస్త్రముల నాల్పక, మలినగాత్రులనునీచులను చేరక, దుర్గంధమునుభయంకర పదార్థదర్శనమును విడుచుచు, భీతినిపుట్టించుకథలవినక, కాలమును గడుపవలయును.

(8) గర్భవతికి గర్భధారణ తరుణమున పులకింపగు గానము మొదలగువానిని వినుట యం

దు కోరిక గలిగినప్పుడు అవి లభించనియెడల గర్భమునను౦డు శిశువునకు శ్రోత్రేంద్రియములకు బాధయు, ప్రీతికరమగు వస్త్రములు, చందనము మొదలగువానిపై కోరికపుట్టి అవి తీరనియెడల గర్భస్థశిశువునకు చర్మమునందు బాధయు, కండ్లార దేవతాదర్శనము మొదలగువానిని జేయుదమని ఇచ్ఛకలిగి అవిలభించనియెడల గర్భస్థశిశువునకు నేత్రములయందు బాధయు, షడ్రసాన్న భక్ష్యభోజ్యాది పదార్థములందు కోరికపుట్టి అవిచేకూరనియెడల గర్భస్థశిశువుయొక్క రసనేంద్రియమునందు బాధయు, ప్రీతికరమగు సుగంధద్రవ్యాదుల వాసనచూతమని కోరికకలిగి అవిలభించనియెడల గర్భస్థశిశువుయొక్క ఘ్రాణేంద్రియములకు బాధయు, సంభవించుటయేగాక గర్భిణికికూడ హానికలుగును కాబట్టి ఈదోషపరిహారార్థమై వైద్యుడు కాలానుగుణ్యముగ తత్త్వబలిమిని విచారించి ఉపచారముల జేయింపవలయును. దానంజేసి గర్భిణీ స్త్రీమనోరథము సంపూర్తిగాంచును. దానికిఫలము సత్పుత్రులగాంచుటయని నొక్కి చెప్పవచ్చును.

(9) ఇంతియేగాక, గర్భిణిస్త్రీ (వీలువెంబడిని) మృదువగు మెత్తలు, బాలీసు మొదలగు పరుపుదిండ్లు, మిక్కిలి పొడవుగనుండక వైశాల్యముగనుండు పడక గదులయందు విశ్రమించుచు, ప్రియమై, ద్రవయుక్తమై, మధురప్రాయమై అగ్నిదీప్తికరము యుండు పదార్థముల భుజించుచు, పై నియమముల ప్రసవ పర్యంతము గమనించుచుండవలయునని శుశ్రుతాచార్యులు వచించిరి.

కాబట్టి మంచిగాలిని పీల్చుచు, తేలిక దుస్తులధరించుచు, మిథ్యాహారాముల విడనాడుచు, యీ మొదలగు నియమముల గమనించుచు, ప్రవర్తించినయెడల స్త్రీలకు అపరిమిత సౌఖ్యము కలుగును. అందువలన సుఖప్రసవము కలుగుటయేగాక సత్సంతానము బడయనగును.

శ్రీమత్పరదేశశాస్త్రైకము:

స్త్రీజనకల్పవల్లి.

7 వ ప్రకరణము.

ప్రసవకాలము.

కం॥ లతికలు పుష్పఫలాది
ప్రతతింబలె గేహినుల స్వభావంబుగ సం
తతి గన్పట్టున సుఖ సం
గతమై బాలుపాలుగరిమ గౌరి యొసగుతన్.

అయిదవ ప్రకరణమున నవమాసాంతము వఱకు గర్భపిండ వృద్ధినిగురించి వ్రాసియుంటిమి. అట్లు వృద్ధివందిన పిండము ఈ మాసాంతమునగాని, పదియవ మాసమునగాని, పండిన పండు చెట్టునుండి క్రిందకు రాలువిధమున భూపతనమగును. ఇట్లు ప్రసవించుటకు ముందు పిండము గర్భమున

సుమారు 39 వారములుండునని స్థూలముగా చెప్పనగును. కొందరు ఆంగ్లేయవైద్యశాస్త్రిజ్ఞులు గర్భధారణ మయిన తేదీ మొదలు 273, 280 దినములమధ్య ప్రసవకాలముండునని చెపవెచున్నారు అనగా తొమ్మిది ఇంగ్లీషుమాసములకును, లేక పది చాంద్రమాన మాసములకును మధ్యగానుండును. కాని గర్భధాదణము సరీగాఎప్పుడగునో నిర్ణయించుట మిక్కిలి అసాధ్యమనుటకు కొన్ని శారీరశాస్త్రసంబంధమగు హేతువులు కలవు గాన నటుల గనిపెట్టుట మంచిఅనుభవముగల వైద్యునకయినను మిక్కిలి అసాధ్యము. అయినను, కడపటబహిష్టగుట మానిన తేదీని జ్ఞాపకముంచుకొన్నట్లయిన ప్రసవకాలమును, డాక్టరు ఫారిథెరా స్మిత్తు దొరవారిచేత మిక్కిలి తెలివిగ గనిపెట్టబడిన తక్తావలన, సుమారుగా నిర్ణయింపవచ్చును ఆతక్తాను ఈక్రింద పొందుపఱచుచున్నాము.

ప్రసవకాల నిర్ణయము చేయుగల పట్టిక.

Nine Calender Months. తొమ్మిది ఇంగ్లీషు మాసములు.					Ten Lunar Months పది చాంద్రమాన మాసములు.		
నుంచి.		వరకు.		దినములు	వరకు.		దినములు
జనేవరి	1	సెప్టెంబ	30	273	అక్టోబరు	7	280
ఫిబ్రేవరి	1	అక్టోబరు	31	273	నవంబరు	7	280
మార్చి	1	నవంబరు	30	275	డిసెంబరు	5	280
ఏప్రిల్	1	డిసెంబరు	31	275	జనేవరి	5	280
మే	1	జనేవరి	31	276	ఫిబ్రేపరి	4	280
జూన్	1	ఫిబ్రేవరి	28	273	మార్చి	7	280
జులై	1	మార్చి	31	274	ఏప్రిల్	6	280
ఆగస్టు	1	ఏప్రిల్	30	273	మే	7	280
సెప్టెంబరు	1	మే	31	273	జూన్	7	280
అక్టోబరు	1	జూన్	30	273	జులై	7	280
నవంబరు	1	జులై	31	273	ఆగస్టు	7	280
డిసెంబరు	1	ఆగస్టు	31	274	సెప్టెంబరు	6	280

పైననుదాహరింపబడిన తక్తాలో ఇంగ్లీషు మాసములదెలుపు ఒకభాగమును, చాంద్రిమాన మాసములను దెలుపు ఒకభాగమును రెండుభాగములుకలవు. వానిని ఈవిధముగ గ్రహింపనగును. 1వ జనేవరి తేదీనిముట్టగుటకు మాని నందున ప్రసవించుట శీఘ్రముగఅయినయెడల 30వ శెప్టెంబరుఆఖాంతమునందును, అనగాతొమ్మిదిఇంగ్లీషు నెలలచివరను, లేకమిక్కిలిగాఆలశ్యమయిన యెడలపదిచాంద్రిమాన మాసముల చివరను 7వ అక్టోబరు తేదీని ప్రసవించునని ఎంచవచ్చును. ఏ తేదీనిబహిష్టగుటఆగినదో అప్పటినుంచి తొమ్మిదిఇంగ్లీషు మాసములును లేకపది చాంద్రిమానమాసములును, పైతక్తానుచూచినమాత్రముననే చెప్పవచ్చును. కడపట బహిష్టగుట4జనేవరి తేదీనికనిపెట్టబడిన దనుకొందము. అపుడు 1వ జనేవరికి సూటిగాఉన్న 30వ సెప్టెంబరుకు నాలుగురోజులుకలుపవలయును. అనగా అక్టోబరు 4 తేదీఅగును. అప్పటికి4వజనేవరి మొదలు లెక్కపెట్టినచో తొమ్మిదిఇంగ్లీషుమాసములగును దానికి7దినములుకలిపినచో 11వ అక్టోబరుఅగును. 4వజనేవరి మొ

దలు పదిచాంద్రమానమాసములగును. ప్రసవించుట శీఘ్రమయిన యెడల 4వ తేదీనిగాని మిక్కిలి ఆలస్యమయినయెడల 11వ అక్టోబరు తేదీనిగాని కలుగును. మఱియొక ఉదాహరణము:—8వ ఫిబ్రెవరి తరువాత ఒకస్త్రీ బహిష్టు అగుటమానిన దనుకొందము. పైతక్తాలో 1వ ఫిబ్రేవరికి సూటిగాఉన్న 31వ అక్టోబరు 8ని కలుపగా 8వ నవంబరుఅగును. శీఘ్రముగా ప్రసవించేయెడల ఈ తేదీయందు అని గ్రహింపనగును. పదిచాంద్రిమానమాసముల చివరను తెలుసుకొనుటకు ఈఎనిమిదవ తేదీకి ఏడుదినములుకలిపిన యెడల 15వ నవంబరు అగును. మిక్కిలి ఆలశ్యముగా ప్రసవించినయెడల ఈ తేదీనిఅని చెప్పవచ్చును. కావ ప్రసవకాలమును, ముట్టుఆగిన తేదీ మొదలు 9 ఇంగ్లీషుమాసములకును, పది చాంద్రిమానమాసములకును మధ్యనిర్ణయింపవచ్చును.

ఇట్లు పిండము బయలుపడుటకు ముందు నొప్పులు ఆరంభమవును. ఇట్లు అగుటనే ప్రసవవేదన అనీ అందురు. ఈ ప్రసవించుటకు 1, 2 దినములకు ముందు కొన్ని చిహ్నములు కనుపడును. గర్భగో

శయము (Uterus) వస్తికము (Pelvis) లో దిగబడును. శరీరము చులకనగ నుండును. స్త్రీ స్వేచ్ఛగా నూపిరి విడువకలిగి హాయిగా నడువ కల్గియుండును. కొన్ని సమయములయందు బంక విరేచనములగును. నీరుడు ధారాళముగరాదు. ఒకప్పుడు నీరుడు బొట్లు బొట్లుగ పడి కోకతడియును. నడచినను, దగ్గినను, నవ్వినను, నీరుడు ప్రయత్నము లేకనే వచ్చుచుండును. యోనినుండి చీమిడివంటి ద్రవము వచ్చుచుండును. దీనినే తీగెలువేయుట అనిఅందురు నడుచునపుడు కీళ్లయందు నొప్పియుండును. నిజముగు ప్రసవేదన ఆరంభించుటకు 24 ఘంటలకు ముందుగా యోనినుండి చీమిడివంటి రక్తధారలతో జేరిన ద్రవము బయలువెడలును. ప్రసవకాలము సమీపించిన కొలది సత్తురు ఎక్కువగా కానుపించును. దీనితోకూడ యోనిభాగమంతయు తడిగను, వదులుగను, మెత్తగను, వికావి జెందినదిగను, అగును.

ప్రసవవేదన ఆరంభించుట

నిజమగునొప్పులు ప్రారంభమగుటకు ముందు కొన్నిదినములకుగాని, లేక కొన్ని వారములకు

పూర్వముగాని దొంగనొప్పులు (False pains) మొదలిడును. కొందరు. చూలాండ్రకు తొలికానుపునకే దొంగనొప్పులు వచ్చును. సాధారణముగ ఇవి జీర్ణముకాని పదార్థముల భుజించుటచేత గలుగును.

దొంగనొప్పులకును, నిజమగునొప్పులకును, గల భేదమును ఈక్రింద వివరించుచున్నాము.

(1) దొంగ నొప్పులు వచ్చినపుడు తీగెవేయుట (Show) యుండదు. నిజమగునొప్పులు వచ్చినపుడు కొంచముగనో గొప్పగనో తీగెలవేయుట ఉండును. నొప్పులు ఎంతఅధికముగనుండినను తీగెలేనియెడల నిజమగు నొప్పులుకావు.

(2) దొంగనొప్పులు మొదట ఒక చోటను తరువాతమఱియొకచోటను మారిమారి గజ్జలలోను తొంట్లలోను మొలలలోను కడుపులోను కానుపించును. నిజమయినవి సాధారణముగ వెనుకతట్టున ప్రారంభమగును.

(3) దొంగనొప్పులు ఒకప్పుడు పావుగంట తరువాతను మఱియొకప్పుడు 1, 2 గంటలతరువాతను వచ్చును. ఒకానొకప్పుడు కొంచముగను, మఱి

యొకప్పుడు అత్యధికముగను కనుపించును. నిజము గునొప్పులు క్రమక్రమముగ వచ్చి చివరకుఅధికమగును.

ప్రసవకాల ప్రమాణము.

నెప్పులు ఎంతకాలము వరకుండునో సరిగాచెప్పుటఅసాధ్యమయ్యెను,అనుభవముగలవైద్యుడుకాని మంత్రసానిగానిసుమారుగా నూహింపగలరు.ప్రసవించు స్త్రీకినొప్పులుగొంచెము కాలముమాత్రమే యుండుననియు, ధైర్యమవలంబించి హుషారుగానున్నయెడల బహుత్వరితముగా ప్రసవముకలుగుననియు చెప్పవలయునేకాని దీర్ఘకాలముబట్టునని భయపడజేయరాదు అట్లుభీతి కలిగించినయెడల గర్భవతికి మనోవ్యాకులత హెచ్చగును. అందువలన బాధకూడ అతిశయించినట్లు తోచును.

మొదటినొప్పులునకటు సుమారు8 మొదలు 24 గంటల వరకును తరువాతవి 3 మొదలు 12 గంటల వరకును, ఉండును. కాని నిశ్చయముగా, కొన్నికొన్ని విషయములలో యింతకు హెచ్చుగను, అంతకు తక్కువగనుకలుగుచున్నవి.

స్త్రీలుకౌమారమున ప్రసవించినయెడల కొద్దినొప్పిలతోసుఖప్రసవము సంప్రాప్తమగుచున్నది. పెద్దవారికంటె పదునెనిమిది వత్సరములలోపు బాలికలు ప్రసవకాలమున నెక్కువ కష్టపడుచున్నారు.

గమనించవలసిన విషయములు.

(1) నెప్పులు ఎక్కువగు పర్యంతము ప్రసవించు స్త్రీని అటునిటు తిరుగజేయవలయును, పరున్నప్పటికంటె ఇట్లుచేయుటవలన శీఘ్రముగ ప్రసవించును.

N. B.:— యోనిపైగాని, కాళ్లవయున గాని, నరములు మిక్కిలి ఉబ్బినయెడల యావత్తు కాలము పరుండనీయవచ్చును.

(2)నొప్పులు దీర్ఘకాలమున్నయెడల గర్భవతిని పలుమార్లు నీరుడును వదలనీయనగును. వికసించిన మూత్రకోశము నొప్పులను ఎక్కువజేయును.

(3) నొప్పులు దీర్ఘకాలమున్నచో దేహమునందలిఉష్ణమునునాడినిపలుమార్లు పరీక్షించవలయును దేనియందు వ్యత్యయములు గనుపడినను వై

ద్యుని కొఱకు తక్షణము పంపవలయును.

ఈ ప్రసవవేదన చిహ్నములు కానుపించిన తోడనే ఒక గదియందు ఒక మంచముపైన పక్కను సిద్ధము చేయవలయును ఆగదికి యుండవలసిన లక్షణములలో గొన్నిటిని ఈ క్రిందవివరించుచున్నాము.

ప్రసవించుగదియొక్క లక్షణములు.

ప్రసవించు గది శుభ్రముగ నుండి ఎనిమిది మూరలకు ఎక్కువ కాని పొడవు, నాల్గు మూరలకు తక్కువకాని వెడల్పుగలిగి ఉత్తరపు లేక తూర్పుగోడకుగాని కిటికీలు కల్గి యుండవలయునని ఆయుర్వేదాభిప్రాయము.

ప్రసవించుగది సాధ్యమయినంత పెద్దదిగా నుండవలయును. కిటికీలుపైన క్రిందనుండవలయును. కనీసము ఒకపక్షమైనను ప్రసవించుస్త్రీ, బిడ్డ, మంత్రసాని ఆగదియందు రేయింబవళ్లు ముఖ్యముగా నుండవలయును. ప్రసవించు స్త్రీభోజనము చేయుట, ప్రక్షాళనము మొదలగునవి అచ్చటనేచేయింపవలయును. మంచిగాలి కొఱకు ఆగదిని విడిచి పో

కూడదు. ఆగదియందు మంచిగాలి ధారాళముగా రాగలిగి యుండవలయును. అందు నొక పరదాయుండుట బహుముఖ్యము. అందలి యుష్ణము 60°F మొదలు 65°F యుండవలయును. రేయింబవళ్లు ఉష్ణము సమానస్థితియందుండవలయునేకాని ఒకమారు ఎచ్చుగను ఒకతూరి తక్కువగ నుండగూడదు. అట్లుండుటచేత మాతాశిశువు లిరువురకు హానిచేకూరును. చీకటిగానుండు చిన్నగదులు ప్రసవించుటకు పనికిరావు. శీతకాలమున దక్షిణద్వారముగల గదిని, నడివేసంగిని ఉత్తరద్వారముగలగదిని నిర్ణయించుకొననగును. ఆగది చవిటిలేక నిశ్శబ్దముగా నుండవలయును. ఆగదికి చేరువగా మురికి కాలువలుగాని, పేడకుప్పలుగాని, కంపుకొట్టు మఱి యేతరగతి వస్తువులుగాని యుండరాదు. అందువలన ననేకకీటములు మూడుటయేగాక ప్రసవించు స్త్రీ ప్రాణమునకుకూడ హానివాటిల్లును. ఆగదులలో మురికేమియులేక పరిశుభ్రముగానుండవలెను, అని ఆంగ్లేయ శాస్త్రవేత్తలు అభిప్రాయపడిరి. ఈవిషయములు మనపూర్వులును

ఆమోదించిరి.

ఈ గదిలో నొక మంచమును దాని యిరు ప్రక్కలకు పోవుటకు గోడకై కొంతవరకు జరుపవలయును. దాని మీద పక్కవేసి ఆప్రక్కపైన రెండు గజముల రబ్బరు గుడ్డను, దుప్పటిని పరచియుంచవలయును. చూలాలు నడుముచుట్టును సళ్లగా నొకగుడ్డను చుట్టుకొని దానికొంగును సయిటగా వేసికొనవచ్చును.

ప్రసవ తరుణమున ఇరుగుపొరుగు అమ్మలక్కలాగదియందు గుమికూడుట మనలో నొకదురభ్యాసమయి యున్నది. పలువురు గుమికూడుటచే ఆగదిలో చప్పుడు చేయుటయేగాక దానిలోని గాలిని చెడగొట్టుచున్నారు. మంచిగాలియొక్క అవశ్యకతను గురించి క్రిందటి ప్రకరణమున వ్రాసియే యున్నాము. కాన ప్రసవించుగదియందు పలువురు గుమికూడకనుండునటుల చేయుటయే మనము చూడవలసిన గొప్పపని ఆ గదియందు యిద్దరు ముగ్గురుకన్న నెక్కువమంది నుండనీయరాదు. అందు ముఖ్యమైన మనిషి మంత్రసాని. ప్రసవ స్త్రీ

యొక్క స్థితి అంతయు మంత్రసానిని బట్టి యుండును. కాన మంత్రసాని తెలివిగలదై మిక్కిలి అనుభవశాలిగ నుండవలెను. కాబట్టి మంత్రసానికి వుండవలసిన లక్షణములగొన్నిటి నీక్రింద వివరించుచున్నాము.

మంత్రసాని లక్షణములు.

నీతిప్రవర్తన పరిశుద్ధముగ నుండవలయును. దృష్టి బాగుగా యుండుటయేగాక చక్కగా వినగలిగి యుండవలయును. శరీరము ఆరోగ్యముగా నుండవలయును. శుభ్రముగ నుండవలయును. విధేయత గలిగియుండి వైద్యుడు చెప్పినచొప్పున నడుచుకొనవలయును. అగత్యమైనచో వైద్యుడిచ్చు ఔషధమును మూలబెట్టి, గర్వాతిశయముచేత తన మందును దానికి ప్రత్యామ్నాయముగా వాడజనదు.

మంత్రసాని చేయవలసిన కృత్యములు.

(1) నాడిని పరిక్షించుట, ఉచ్ఛ్వాసనిశ్వాసముల లెక్కించుట, దేహమునందలి యుష్ణమును యంత్రసహాయమున దెలిసికొనుట, వీనిని ఎరుగవలయును. తనగోళ్లను చివ్వుకొనవలయును.

(2) పిండికట్లు, కాపడము చేయుట వీనిని గుర్తెఱుగ వలయును.

(3) వైద్యుడు రాకముందు గర్భవతి ప్రసవించిన యెడల చేయవలసిన విషయముల నెరుగవలయును. మావి మొదలగువానిని తీయగల్గియుండవలయును.

(4) నడికట్టును తత్త్వపటిమ చెడకుండునటుల వేయ గలిగి యుండవలయును.

(5) రక్తస్రావము, మూర్ఛ, సంభవించిన యెడల రోగికి వైద్యుడు రాకముందు కట్లను కట్ట గలిగి యుండవలయును.

(6) ప్రసవానంతరము సంభవించు వ్యాధుల పూర్వరూపముల గుర్తెరిగి వైద్యుడురాకముందు చికిత్సింప గల్గియుండవలయును.

(7) స్తనముల కాపాడుట గుర్తెరుగ వలయును.

(8) శిశువు యొక్క బొడ్డును గురించి చికిత్సింప గలిగి యుండవలయును.

(9) వీనికన్నిటికి తోడుగ ప్రసన్న ముఖ

ము, కరుణార్ద్ర హృదయము, ప్రామాణికత్వము మృదుభాషణము, విద్యా కౌశల్యత గలిగి యుండిన మంత్రసానిగర్భిణులపాలిట దైవమనిచెప్పనొప్పు. ఇట్టి లక్షణములు సామర్థ్యములుకల మంత్రసానులు దొఱకుట యన్న తేలికగాదు. అట్లగుట వైద్యశాలలో నారి తేరిన సద్వైద్యుల శుశ్రూషాపరిచర్యాదుల వలనగానిసంభవింపనేరదు, కాబట్టి యువతులకు చక్కగా విద్యనేర్పి, తమ ప్రాణములనేగాక ఇతరుల ప్రాణములను గాపాడ గలిగి ఇహ పరలోకసుఖముల నందగలరు గాన జననావయవ మర్మములవారలకు బాగుగా భోధించిన యెడల వారలెంత బాగుపడుదురో, దేశమెట్టిమహోన్నతస్థితికి వచ్చునో యోజింపుము!

ప్రసవ వేదన చిహ్నములు కానుపించినతోడనే పైన లక్షణములు కలిగి మిక్కిలి అనుభవజ్ఞురాలగు మంత్రసానిని పిలిపించ వలయును. ఈప్రసవ తరుణమునగర్భములోని పిండముయొక్క శిరస్సు సాధారణముగ క్రిందకు తిరిగి యుండునని యు, అందుచేత సుఖ ప్రసవమునకు వీలగనుండు

ననియు యిదివరకే చెప్పియుంటిమి. ఇట్టియెడల కలుగు ప్రసవమునే స్వాభావిక ప్రసవమని అని యెదరు ఈప్రసవమందు నెక్కువ కష్టము లేక ప్రసవించెడి స్త్రీకి ఉపద్రవము కలిగియుండదు. ఇందు వైద్యుని సహాయము లేకయే మంత్రసాని పనిని నెరవేర్చగలదు.

కొన్నిచోట్ల కొన్ని కారణములచే పిండము యొక్క శిరస్సు క్రిందవైపునకు తిరుగక పోవచ్చును అట్టి సమయములయందు శీర్షోదయము కాక ముందు శిశువు యొక్క కాళ్లు కనుపడును. దీనినే ఎదురు కాళ్ల ప్రసవమని చెప్పుదురు. ఇదిఒక అ స్వాభావిక ప్రసవము ఈ ప్రసవము కష్టతరమై మాతా శిశువులకు గొన్నియెడల ప్రాణోపద్రవమును కలుగజేయుచున్నది. ఇట్టివానియందే మంత్రసానియొక్క చాకచక్యమును, తెలివియు, నైపుణ్యతయు, గనవలెను, ఇదికొన్నియెడల ప్రాణోపద్రవము కల్గించు గాన మంత్రసానికిఅలవితిప్పిన సమయములందు తగిన సాహాయ్యము నొనర్చుటకు తెలివిగల వైద్యుడొకడు సిద్ధముగ నుండవలెను.

మఱియు ప్రసవావస్థను మూడు దశలుగ విభాగింపవచ్చును.

మొదటిదశ:—నొప్పులు ప్రారంభించుట, తీగవేయుట, మొదలుకొని గర్భ ముఖద్వారము (Mouth of the womd) బాగుగావిరివిచెందుపర్యంతము మొదటిభాగము అని చెప్పనగును. ఇప్పటికి నొప్పులు ప్రతిమాసపు ముట్టుసమయములందుకన్న దువానివలె కొద్దిగనుండును. ఈదశ అన్నిటిలోనికి ఎక్కువకాలము పట్టును. పిమ్మటగర్భ ద్వారముఖమునందు మూతగానుండు ఒకవిధమగు జిగటపదార్థము కొంచెమురక్తముతోగూడి బహుళతరుచుగ-పైకివచ్చునని చెప్పియుంటిమి. ఇది వచ్చుటచూచి నిజమగు నొప్పులని నిశ్చయింపనగును.

రెండవదశ:—గర్భస్థ పిండమునకు ఆధారభూతమగు జలధాతువుపైని జవ్వపగిలి వెడలును. దీనిని సామాన్యముగా నీరుకుండపగులుటఅని అందురు.ఇట్లువగిలిన వెంటనే స్త్రీకిగొప్పకష్టముతగ్గినట్లుతోచును.ఈదశయందు కడుపుమెలివేసినట్టు నొప్పులారంభించును. ప్రారంభమున నవి క్రమముగానుండక

మొదట రెండుగంటలకొకపర్యాయమును, పిదపగం
టకొకమారును అటుపిమ్మట అరగంటకొకతూరియు,
వచ్చుచుండును. ఈమొలినొప్పులు అంతకంతకు వేగి
రవేగిరము క్రమముగా వచ్చిబాధ ఎక్కువగానుం
డును. ఇట్టితరుణమున అనేకులకు దేహము వడకెత్తి
కొన్ని సమయములందు పండ్లు కరచుకొనిపోవును.
ఇట్లగుట జబ్బుగాదు కాన మందు లనవసరము. అపు
డు వేడిజావనిచ్చిన నెమ్మదిగానుండును. కుదుపుచేత
బాధనందునపుడు బనాతుపచ్చడముగాని మఱియొక
దుప్పటినిగాని పైనకప్పి చెమటపట్టినతరువాత క్ర
మముగా తీసివేయవచ్చును. పైకిచలిచేత దేహము వడ
కుచున్నను లోపలనుండు వేడిమి తగ్గదుగనుకను వె
ట్టమిక్కిలి యెక్కువఅయినయెడల ప్రసవించుట ఆ
లస్యమగును గనుకను కప్పినబట్టలు అతివిస్తారము
గానుంచరాదు. కొందరుస్త్రీలకు నొప్పులు ప్రారం
భించినది మొదలు శరీరము నలతగానుండి అరుచి వ
మనములువచ్చుచు బిడ్డపుట్టువరకు భక్షించిన దేమి
యులోపలనిలువకుండును. అప్పుడుకూడా భయపడ
నక్కరలేదు. అట్టినలతతరువాత మేలేగూడును, ఈ

మొలినొప్పులున్నపుడు ఏమాత్రము తినకకూడదు.
అట్లుచేసినయెడల ఆయాస మెక్కుడగును. ప్రసవ
ముఆలస్యమగును. ఇట్టి తరుణమున సముపనైనను
నడువవలయును లేదా కూరుచుండవలయును కా
నిపరుండరాదు. కొంతకాలమునకు నొప్పులు ఆగు
ను. కాని వెంటనే నొపపెలు ఆగి ముక్కుడు పు
ట్టును. స్త్రీఊపిరిని బిగియ బట్టి తనచేతితో నేవ
స్తువు నైనను పట్టుకొని తనకాళ్లను గోడకుదట్టి ము
క్కుచుండును. స్త్రీముఖము కమలును. నొప్పు
లాగినపుడు ఉచ్ఛ్వాస నిశ్వాసములు ఎక్కుడగుట
యు, గొంతు బొంగురుపోవుటయు, కలుగును.

స్త్రీముఖము భయాకులితమైనటుల గానుపిం
చును. నొప్పులు వచ్చుచు ఆగు చుండునపు డెల్ల
ను శిశువుయొక్క తల బయటకు వచ్చుచు లోనికిబో
వుచుండును. యోనిద్వారము కడకుశిరస్సువచ్చిన
వెంటనే నొప్పిమెక్కువకల్గును. అందువలన గొప్ప
ముక్కుడువచ్చి శీర్షోదయమగును. ఆసమయమునందు
స్త్రీ గొప్పగా అరచును. తరువాత కొంతకాలము
నొప్పి ఆగును. వెంటనే నొప్పివచ్చి శిశువుయొక్క

మిగిలిన భాగములు సంపూర్ణముగా బయటకు వచ్చును. శిశువు జననమైన కొంతకాలము వరకు నొప్పిలేక కొంచెము విశ్రాంతికలుగును.

మూడవదశ:— ఈదశయందు చెప్పబడిన నొప్పులుమాఱిపోట్లుపొడిచినట్లు మఱియొకవిధమగు నొప్పులారంభించును. ఈదశయందు జరాయులోనగు పిండశేషములుబయలుపడును పైన చెప్పినవిశ్రాంతి కల్గినపిమ్మట కొంచెమునొప్పికల్గి పదినిమిషములలో మావి (Placenta) క్రిందపడును దీనితోకూడ కొంచెము రక్తము వెడలును. దీనితో ప్రసవము సంపూర్తిగాంచును. తరువాత పొత్తికడుపును చేతితో తడిమిచూచిన గర్భకోశము వంకాయవలె గుండ్రముగ నున్నట్లు చేతికి దగులును, మఱియు నొప్పులు కొంచెము 1, 2, దినముల పర్యంతము ఉండును. ఈ విధముగ నొప్పులు కానుపించుటవలన మేలు కల్గును. కొందరికి పది దినములవరకు నొప్పులు మిక్కిలి కొంచెముగ గన్పడును. ప్రసవించిన ఒక మాసమునకు గర్భకోశము యథాస్థితికి వచ్చును.

మఱియు ప్రసవకష్టమున గమనింపవలసిన విష

యములవెనుక నుదాహరింపబడినవానినిగాక మఱి కొన్నిటిని ఈదిగువవ్రాయుడమగును. రక్తస్రావము అధికముగానున్నయెడల వైద్యసహాయ మత్యావశ్యకము. పైననుదహరింపబడిన మూడుదశలలో మొదటిదశయందు గర్భముదిగుట, శిశువుభూపతనమగుటకు ప్రయత్నమగుటకుగాను తీగెలువేయుట, గర్భద్వారమున కడ్డుగానున్న మూతవిచ్చిపోవుట, సంభవించును. ఈదశయందు స్త్రీయెప్పటివలె ఇంటియందు పనిపాటలు చేసికొనవలయును. రెండవదశయందు మెలినొప్పులచేత గర్భముఖద్వారము క్రమక్రమముగా తెరచుకొనుచు శిశువుతలరాదగినంత స్థితికి వచ్చును. ఇప్పుడుగదిలోనుండవలయును. మూడవ దశయందు పోట్లుపొడిచినప్పుడెల్లను బిడ్డకొంచెము కొంచెము జరుగుచుండును. వీనిలో మొదటి రెండు దశలయందు తెలివిలేని మంత్రసానులు చెప్పినవిధముగా విని యెంతమాత్రము తినుకరాదు. అందువలన బలహీనత సంభవించి ప్రసవము మఱింత ఆలస్యమగును. మూడవదశయందు గదిలోనేపనుండి యుండి సరిగానొప్పివచ్చినపుడు మాత్రము ఊపిరి

బిగియపట్టి కొద్దిగాక్రిందికి తినుకవచ్చును. నొప్పిఅసహ్యమైనయెడల కడపటిదశయందు స్త్రీ ఏడువవచ్చును. వెన్నుఅనగానడుమునకు వెనుకతట్టుననొప్పుతెత్తినపుడు మెత్తని తలగడను వెన్నున జేర్చి మంత్రసాని తనచేతులతో దృఢముగా నొక్కవచ్చును. చేతులకును నడుమునకును మధ్యతలగడలోనగు మెత్తనివస్తువు లేమియు లేక కేవలము చేతులతో నొక్కినయెడల అనేకచోట్ల కఠినమగు చేతులవలన నడుమునకు హానికలుగుచువచ్చినది. నొప్పులు ముందునైపున కడుపుమీదికి వచ్చినపుడు మంత్రసాని కడుపుమీద చేయిబెట్టి నొప్పివచ్చినపుడెల్ల దృఢముగ నొక్కుచు రావలెను. ఇందువలన బాధ తగ్గును. సుఖప్రసవము కలుగును. ఈచెప్పిన పద్ధతికంటె వ్యతిరిక్తముగా మంత్రసాని వర్తించి యిష్టమువచ్చినచోటునందెల్ల నొక్కిపిసుకుచు వచ్చినయెడల తల్లికిని బిడ్డకును హానికలుగును. కడపటినొప్పులు వచ్చినపుడు స్త్రీ రెప్పలువాల్చి కనులమూసికొనవలయును. బాలింతకు అధైర్యమును కల్గించెడి మాట నొకదానినైనను గదిలో చెప్పనీయరాదు.

పిల్లకుగాని తల్లికిగాని భంగమువచ్చిన ప్రసవవార్తల జెప్పెడి మంత్రసానిని సహితము చేరనీయరాదు. ఆరంభదశలో బాలింతతో ఉత్సాహము సంతసము నిచ్చుమాటల నాడుట అగత్యమయ్యెను, ప్రసవమగుచున్న చివరదశయందు అప్పుడప్పుడు సమస్తము అనుకూలముగా నడుచుచున్నదని ధైర్యముకలిగించెడు ఒకటి రెండు మాటలనుతప్ప మఱియేవిధమగు ప్రసంగమును చేయరాదు. బాలింత తొందరపడినను దగ్గరనుండువారు ధైర్యమును కలిగించవలెను. నొప్పులుపడునపుడు కావలసినయెడల బాలింతకు వేడిజావనీయనగును. నొప్పులుపడునపుడు మలమూత్రవిసర్జనము బాగుగా జేయింపనగును. ప్రసవానంతరము 12 గంటలలోపల మూత్రము రానియెడల వెంటనే వైద్యుని బిలిపించవలయును.

మిక్కిలి చమటబట్టినపుడు గదియందలి కిటికీలతలుపుల తెరువవలయును. బిడ్డను కనునపుడు కండ్లు మూసుకొనవలయును. ప్రసవ నొప్పులు చాలాకాలమగునపుడు బలముకలుగుటకు తేలికగనుండు పుష్టికరపదార్థముల నీయనగును. ప్రసవకష్ట

ములయొక్క ప్రారంభదశలో స్త్రీ భోజనము చేయనుద్దేశించిన యెడల దానినీయనగును. క్లోరొఫారము (Chloroform) ఈయవలసివచ్చినప్పుడు కఠినపదార్థములభుజింపరాదు. ముఖ్యముగానాల్గుగంటలకుపూర్వము యీయతగదు. అపుడు పాలుమొదలగు తేలికగానుండు పదార్థముల నొసగనగును. ముఖ్యముగా కష్టపడునపుడు నిషాకల్పించువస్తువులను వాడరాదు. కాని స్త్రీ దుర్బలముగానుండినను, డస్సినను, ఒక గ్లాసుషాంపియనుమగాని లేకయితరసారాయినిగాని లేక తగుమాత్రము బ్రాందినిగాని బహుమితముగ వాడనగును.

ఇక స్ఫుటముగానొప్పులుండనియెడలప్రసవముత్వరితముగనగుటకు సులభుమార్గముల గొన్నిటినివివరించుచున్నాము. శిశువుతిన్నగను, క్రమముగను, ఉన్నయెడల నీవిధుల గమనింపవలయునేగాని బిడ్డమామూలును అతిక్రమించియుండునపుడు వీనినిపాటింపజనదు. అపుడు సద్వైద్యసహాయమే తారకము. శిశువుక్రమముగా నుండి నొప్పులు స్ఫుటముగా నుండనియెడలను, ప్రసవమునకు తగు ప్రయత్నము

లనుకూలముగా నుండనపుడును ఈ దిగువవిషయముల నాచరింపవలయును.

(1) పొత్తికడుపుచుట్టునడికట్టుబిగువుగా వేయవలయును. గర్భముఖము బాగుగా విరివిజెందునుగాన రెండవ దశయందు తప్ప ఈవిధముగా నడికట్టు వేయరాదు. (2) పొత్తికడుపు ప్రక్కలను (Walls) రుద్దవలయును. (3) 8 ఔన్సుల యుదకములో ఒక ఔన్సు పంచదారను కలిపి యిచ్చిననవి గర్భకోశకండర సముదాయమునకు పుష్టి నీయజాలుననియు మొదటిపర్యాయము దీనిని గైకొనిన తరువాత నొకసమయమందు తప్ప యితరవిషయములలో ఇరువది మొదలు 40 నిమిషములలో దాదాపుగా బిడ్డపుట్టువరకును గర్భకోశకండరములు సంకోచముజెందిపిండమును వెలువడజేయ జాలుటకు బహుగొప్పప్రయోజనకారిగానుండెననియు, ఆఒకపర్యాయమందు సహితము పైమందును మఱియొకమారు పుచ్చుకోవలసి వచ్చెననియు, ఆన 1897 సం॥ మెడికల్ అనూల్యాయల్ నందు యం. బోసీ దొరవారు వ్రాయుచున్నారు. ఈచికిత్సబహుతేలికగుటచేత

వాడతగినదైయున్నది. పైమందునకుఁగొంచెము ఫ్రూట్ జూస్‌ను (Fruit Juice) కల్పినయెడల బాగుగానుండునని మఱికొందరు హూణవైద్యులభిప్రాయపడిరి.

ఇకశిశువు పుట్టకముందు వైద్యుడు రానియెడల మంత్రసాని గమనించవలసిన విషయముల సంగ్రహముగవ్రాసెదము.

గంద్రగోళముచేసి ప్రసవించుస్త్రీకి యేమియు దోచకుండునటుల జేయకుండుట బహుముఖ్యము. ప్రసవించుస్త్రీకి ప్రక్కనుమఱియొకస్త్రీ సుఖముగ ప్రసవించుటకుగాను మంత్రసాని చేయుపనులకుదోడ్పడవలయును. నొప్పులుఅధికమయి శిశువు శిరస్సు అతిత్వరితముగ వచ్చుటచేత గుదమునకును యోనికిని మధ్యనుండుప్రదేశము చిట్లకుండునటుల తగు శ్రద్ధనుతీసుకొనుట అత్యావశ్యకము. ప్రసవకష్టముయొక్క యుద్రేకము తగ్గుపర్యంతము శిశువుయొక్క తల బహిర్గతము కాకుండునటుల దానిని మెల్లగా వెనుకకు అదుముటచేత తెలివిగలపరిచారిక దానినిఆపగలదు. శిరోదయమగునపుడుమఱియొకగర్భకోశ సంకోచము మిగిలిన శిశుదేహమును వెలి

కిద్రోయకపూర్వము సామాన్యముగా కొంచెము విశ్రాంతి (Pause) ఉండును. భుజములు బయలుపడునపుడును అదేవిధముగ పుండకు కుళ్లకుండునటుల శ్రద్ధనుతీసుకొనవలయును. శిరోదయానంతరము ఆలస్యమయి ముఖముకమిలి ఉబ్బినయెడల, పొత్తికడుపుపైన ఎడమచేతితో గట్టిగనొత్తవలయును. అందువలన గర్భకోశము సంకోచముజెంది శిశుజననము త్వరితముగనగును. గర్భకోశసంకోచములకై అనుభవముకల మంత్రసాని నిరీక్షించవలయునేకాని, త్వరితముగప్రసవించుటకు శిశువుయొక్క తలను భుజములను లాగుటకు ప్రయత్నింపరాదనియు, అట్లుచేయుటచే గర్భకోశము వికాసముజెందక హానికల్గుననియు, అందువలన రక్తస్రావము ఎక్కువగా కలుగుననియు, డాక్టరు స్వేయర్‌దొరగారు వ్రాయుచున్నారు. మఱియు పైనచెప్పినచొప్పున శిశువును లాగుటచేత గుదమునకును యోనికిని మధ్యనుండుప్రదేశము చీలి గొప్పయుపద్రవము కూడసంఘటించుచున్నది. రెండవప్రసవదశలో కుడిచేతితో శిశుశిరమునకుమోపునిచ్చి,

సరిగా బొడ్డుక్రిందపొత్తికడుపుపైన ఎడమచేతితో నొక్కుటతప్ప శిశువును ఎంతమాత్రమును ముట్టజనదు. ప్రసవము త్వరితముగ నగునటుల జేయుటకిది చాలును. కొన్ని వేళలయందు బొడ్డుత్రాడు మిగుల పొడవైనపుడు శిశువు మెడకు నది చుట్టుకొనియుండవచ్చును. దానిని తొలగించుటకు ప్రయత్నింపవలయును. అట్లు చేయనిచో బొడ్డుత్రాటియందు నాడికొట్టుకొనుట ఆగిపోవును. అందువలన శిశువు మృతి జెందును. కదాచిత్తుగా భూపతనమగు శిశుముఖమున పొరయొకటి కప్పియుండును. దానిని వెంటనే చీలివేయవలయును. అట్లు చేయనియెడల శిశువు వుద్దుకుడుచుకొనును.

పిదప శిశువుయొక్క కనులకును ముఖమునకు అంటుకొనియుండు జిగటపదార్థములను జాగ్రతగా తుడువవలయును. ప్రతిశిశువు భూమిమీద పడిన వెంటనే ఏడువవలయును. అట్లు ఏడువనియెడల బిడ్డ పిర్రలపైన కొట్టి ఏడిపించవలయును. పుట్టిన శిశువు పైకి చచ్చినట్లుగా కనుపడినయెడల పిర్రలమీదను వీపుమీదను చుర్రుమనునట్లు కొన్ని దెబ్బలను కొట్టవలయును. నవాసాగరము, సున్నముకలిపిన వుప్పును

(Smelling salt) ముక్కుక్రింద బెట్టవలయును. చచ్చినట్లు అగుపడుపిల్లలు సాధారణముగా పిర్రలమీద కొట్టుటచేతనే బ్రతుకుదురు. ఈపనిని మానుటవలన ననేకులు నిర్హేతుకముగా మృతిజెందుదురు. చచ్చినట్లు పుట్టినబిడ్డను ఏడ్పించినయెడల దానిని బ్రతికినట్లుగా భావింపనగును. బొడ్డుత్రాటియందు నాడి కొట్టుకొనుచుండినయెడల దానిని కట్టివేయతగదు. వెచ్చని చేతులతో శిశువుయొక్క కాళ్లను, చేతులను వీపును, రొమ్మును, చక్కగా రాయవలయును. పైపద్ధతులవలన ప్రాణము తేరుకొనక బొడ్డుత్రాడు కొట్టుకొనుట మానివేసినపక్షమున త్రాడు ముడివేసి బొడ్డుకోసి బిడ్డను చటుక్కున వేడినీటియందు ముంచవలయును. అట్లుముంచిన వెంటనే ప్రాణము తేరి ఊపిరియాడని పక్షమున నీళ్లలోపలనుంచిన ప్రయోజనము లేదు. గనుక తక్షణము నీళ్లనుండి శిశువును తీసివేయవలయును. పైనచెప్పిన పద్ధతులవలన తెలివి రానియెడల శిశువును మొగము పాన్పుమీద ఆనునట్లుగా బోరగిల పరుండబెట్టి మెల్లగా శరీరమును వీపువరకును వచ్చునట్లుగా పొర్లించుచు మరల

మొగము ప్రక్కమీద ఆనునట్లుగా నిమిషమునకు పదిహేనుమారులు చొప్పున కొంతసేపు పోర్లించిన యెడల ప్రాణము రావచ్చును, అప్పటికిని రానియెడల మంత్రసానిగాని మరియొకరుగాని పైకిపోకుండునట్లుగా శిశువుముక్కును ఎడమచేతితో గట్టిగా పట్టుకొని శిశువునోటిలో నోరుపెట్టి గట్టిగా ఊది, శ్వాసకోశముపైకి లేచినతోడనే కుడిచేతితో రొమ్మును పైకినిమురుచు లోపలిగాలి మరల పైకి వచ్చునట్లు జేయుచు నిమిషమునకు 15 మార్లు చొప్పున కొన్ని నిమిషములవరకు ఆప్రకారముగా చేసినయెడల సాధారణముగా బిడ్డ ఉలికిపడి ఏడ్చుట సంభవించును. అట్లు జరుగుట ప్రాణము తప్పరిల్లుటను సూచించును. బొడ్డుత్రాటియందు నాడికొట్టుకొనుచున్నయెడల ప్రాణము తెప్పరిల్లు పర్యంతమును దానిని ముడివేయజనదు. శిశువు ఊపిరివిడిచి ఏడ్చుటకు ముందుగా బొడ్డుత్రాటిని కట్టివేసిన యెడల బిడ్డ బ్రతుకుట నిస్పృహ జేసికోవలసినదే. చలనమున్నంత వరకును బొడ్డుత్రాటిని ముడివేయక పూర్ణముగా నుంచినయెడల తల్లియొక్క రక్తప్ర

సారమును పోషణమునువచ్చి బిడ్డ బ్రతుకవచ్చును. అప్పటికిని ప్రాణము రానియెడల బిడ్డచచ్చినట్లుగా భావింపనగును. ఇట్లు చచ్చినటులకనుపించు బిడ్డలు, పనిపాటలుమాని యూరక కూర్చుండి ఇష్టానుసారముగా భుజించి మెత్తని పాన్పులమీద సోమరులై పరుండి కాలము వృధచేయు గొప్పవారి భార్యలమని మురిసి మురిసి తనివి జెందు యువిదలకే చాలమట్టుకు కల్గునుగాని, పెందలకడ లేచి యొడలువంచి గృహకృత్యములనిర్వర్తించి మితభోజనముచేయు పేదలభార్యలకుబహుఅరుదుగా పుట్టుదురు. ఈసందర్భమున కవల బిడ్డల గనుటను గూర్చియు, ఎదురుకాళ్ల ప్రసవముగూర్చియు లఘువుగా వివరించెదము. ఇవియును, మిగిలిన అస్వాభావిక ప్రసవములును, కేవల శస్త్రవైద్యమువలననే సమర్థింపబడవలయును గనుకను శస్త్రవైద్యము చాలమట్టుకు జనసామాన్యులకు దురవగాహముగుటవలనను వానినిగూర్చి ఈ గ్రంథమున వ్రాయలేదు. కవలబిడ్డలను గనినయెడల నీదిగువ సలహాను గమనించుట బహుముఖ్యము. రెండవబిడ్డపుట్టుపర్యంతము మొదటిబిడ్డయొక్క మావిని

తీసివేయుటకు ప్రయత్నించుపరాదనియు, ఇట్లుతటస్థించినయెడల రెండును ఒకమారే వెడలగొట్టబడునవనియు, రెండవబిడ్డ పుట్టకముందు మొదటిశిశువుయొక్క మావిని బలవంతముగా తీసివేసినయెడల భయంకరమైన రక్తస్రావము కలుగుననియు, అప్పుడు గర్భకోశము సంకోచముజెందజాలదనియు, డాక్టరు స్వేయిన్ దొరవారు వ్రాయుచున్నారు. శిరోదయానంతరమున గాని, లేక కవలల విషయములో మొదటి శిశువు పుట్టినతరువాతగాని, ఆలస్యమైనపుడు గర్భకోశముపైనుండు పొత్తికడుపు గట్టిగా నొత్తి ప్రసవము త్వరితముగ నగునట్లు చేయుట ఎల్లపుడును శ్రేయోదాయకము. ఇట్లు కొంచెము బిగుతుగా నడికట్టు వేయుట ఒత్తుట కనుకూలమగు మార్గముగా నుపచరించును.

ఎదురు కాళ్లప్రసవమనగా మామూలుగా శిరోదయమగుటకు బదులుగా శిశువుయొక్క పిరుదులు ముందువచ్చుట. అందువలన ప్రసవించుటలో కష్టమెక్కువగును. అట్టితరుణములో తల్లికంటె బిడ్డకు ఎక్కువ ఉపద్రవము కల్గును. అందుచే బిడ్డ

వుడ్డుకుడుచుకొనును. ప్రసవించుటలో మిక్కిలి తెలివితక్కువగా సమర్థింపబడినయెడల శిశువుయొక్క భుజము విరుగవచ్చును. కాబట్టి మంత్రసాని మిక్కిలి తెలివిగలదై యుండినసరే లేనియెడల వెంటనే ఆరితేరిన ఆంగ్లేయవైద్యుని కొఱకు పంపవలయును. ఒకవేళ వైద్యుడు వచ్చుట ఆలస్యమైనయెడల తెలివితక్కువగా బిడ్డను అటుయిటు లాగరాదు. అందువలన ఉపద్రవము సంభవించును. ఈ ప్రసవానంతరము బిడ్డ చచ్చినట్లు కనుపించవచ్చును. దానిని పైన చెప్పినచొప్పున మంచిస్థితికి తేవలయును.

బహుఅరుదుగా బిడ్డ కనుపడకముందు బొడ్డుత్రాడుక్రిందకు దిగును. అందువలన బిడ్డవుడ్డుకుడుచుకొని ఉపద్రవము సంభవించును. కాబట్టి తల్లిని ఇటుఅటు తలుగనీయక తక్షణమే పరుండజేయవలయును. మంత్రసాని బొడ్డుత్రాటిని పైకిలాగునపుడు ప్రసవించు స్త్రీ మోకాళ్ళమీదను మోచేతులమీదను ఉండుటకు సహాయము చేయబడవలయును. త్రాడు వెనుకకుపోనియెడలను, క్రిందికి తిరిగి తిరిగి వచ్చుచుండినను వైద్యుని కొఱకు

తక్షణమే వంపవలయును. ఈ మధ్యకాలములో శిశువు తిన్నగను క్రమముగను ఉన్నయెడల ప్రసవము త్వరితముగ అగుటకు నడికట్టును గట్టిగా వేయవలయు. ప్రసవించు స్త్రీ తొడలక్రింద ఊతగా పుంజుటకై ఒకదిండునుంచి, త్రాడువచ్చునైపున ఆమెను పరుండునటుల జేయరాదు.

బిడ్డ బ్రతికియున్నదైన బొడ్డుత్రాటియందు నాడీస్పందనము మానుపర్యంతము దానిని కట్టరాదు. అందువలన, మావినుండి బిడ్డకుపోవు సుమారు మూడౌన్సుల రక్తము శిశువునకు బ్రసరింపజాలదు.

క్రమముగాపుట్టి ఏడ్చి తిన్నగానున్నయెడల, శిశువు పొత్తికడుపునకు సుమారు రెండు అంగుళములదూరమున బొడ్డుత్రాటికి అడుగు పొడుగు దారమును ఒకదానిని బిగించి దానికి మూడంగుళములదూరమున అదేవిధముగ మరియొకదారమును కట్టి ఆరెండుకట్లకును మధ్యగా బొడ్డుత్రాటిని పదిలముగా కోసివేయవలయును. మావిని మంత్రసానిగాని ఇతరులుగాని ఎంతమాత్రము బలవంతముగా పైకిలాగకూడదు. ఏమియుజేయక

ఊరకున్నయెడల కొంతకాలమునకు దానంతట అదే బయటకువచ్చును. కాని కుడిచేతితో బాలింతరాలిపొత్తికడుపును నొక్కినయెడల గర్భకోశము వేగముగా ముడుచుకొనిపోయి మావి వెలుపలకువచ్చి రక్తస్రావ మాగును. గంటసేపటివరకు మావి వెలుపలికిరాక స్రావము అధికముగానున్న యెడలవైద్యసహాయముఅత్యంతావశ్యకము. మంత్రసాని బుద్ధిహీనతచేత మావిని బలవంతముగా లాగుటవలన బాలింతకు అనేకకీడులుమూడును. గాన నీవిషయము గమనించుట అత్యావశ్యకముయున్నది. ప్రసవానంతరము ఘంటసేపటివరకునా స్త్రీని బిడ్డనుకన్నప్పటి స్థితిలోనేపరుండనిచ్చి కాళ్లుమాత్రము చాచుకొని అనుకూలముగ ఉండునట్లుగాచేయవలయును. 1, 2 గంటలయిన తరువాత ఆమెను ఇద్దరు భుజములకడను తొంట్లకడను పట్టుకొని నెమ్మదిగా ఒకప్రక్కనుండి మఱియొక ప్రక్కకునొత్తిగిల పరుండబెట్టవలయును. అంతేకాని ఆమెకు ఎంతమాత్రమును స్వప్రయత్నముచేత నొత్తిగిలనీయరాదు. బాలింతరాలు ఆతరుణమునందు

ప్రక్కమీద నిలువుగాలేచి కూర్చుండుట తగదు. ప్రసవానంతరము సామాన్యముగా బాలింతకు చలి, ఆయాసము కలుగును. కాబట్టి అప్పుడు ఒక దుప్పటిని దేహమునిండ ముసుకువేసి ఆమెకు ఉక్కగానున్నట్టు తోచినతోడనే తీసివేయవలెను. పైనబట్టలు ఎక్కువగా కప్పరాదు. అట్లుకప్పినయెడల రక్తస్రావమెక్కువై మూర్ఛకూడ సంభవించును. కాళ్లు చల్లగనున్నయెడల ఫ్లానలుగుడ్డ చుట్టపెట్టి దిండుమీద కాళ్లు పెట్టుకొనవలయును. ప్రక్కబట్టలు మొదలయినవి తరుచుగా మార్చి క్రొత్తవాని నుపయోగపరుచుట బాలింతలకు బహుముఖ్యము. బాలింత శుచిగానుండనియెడల మురికివలన ప్రసూతిరోగములు, జ్వరములు మొదలుగునవి సంభవించును. కాబట్టి బట్టలు మొదలయిన వానిని గాలిలో నారబెట్టి శుభ్రపరచుటయేకాక సూతికాగృహములోనికి మంచిగాలి వచ్చునటుల జేసి, త్రాగునీటిని పరిశుభ్రముగా నుంచవలయును. శిశువు పుట్టినతోడనే బాలింతకు వేడిగానుండని తేయాకునీటిని దాహమునకు ఇచ్చుట మిక్కిలిమంచిది.

బాలింత మంచముమీద సరుదుకొని కొంచెము నెమ్మదిపడిన తరువాత లోపలికి వెచ్చని జావ నీయవలయును.

ఒక మెత్తని గుడ్డను రెండు మూడు మడతలువేసి గర్భమునకు పైభాగమున వేసి దానిచుట్టును కడుపునకు మూడుమూరల గుడ్డను నడికట్టుకట్టి దానిని మిగుల గట్టిగా బిగింపక సాధారణముగా బిగువుగానుంచి ప్రతి సాయంకాలమునందును, ఉదయకాలమునందును వదులయినపుడెల్లను మరల బిగించుచుండవలయును. మనదేశమునందుస్త్రీలు ధరించుచీరెలయొక్క చివరభాగమును నడికట్టు క్రింద ఉపయోగింతురుగాని ప్రత్యేకముగానుండుట బహు మంచిది. ఈనడికట్టు వేయుటవలన బాలింతరాలునకు హాయిగానుండుటయేగాక కడుపుయొక్క పరిమాణము ఎప్పుడునుమారకుండును. రక్తస్రావము హెచ్చక తగ్గిపోవును. కాబట్టి నడికట్లు లేకుండుటవలన బానకడుపులై రూపములుచెడి కానుపులు అధికమయినకొలది వారికి వికారరూపములు సంభవించును.

పురిటింటివిషయమై వెనుక వ్రాసియుంటిమి. ఆగదిలో నిప్పుగాని పొగగాని లేకయుండునటుల జాగ్రత్త తీసికొనవలయును. గాలి ధారాళముగా వచ్చుచుండవలయును. నిప్పు, పొగ మొదలయిన వానివలన గాలి చెడుటచేత ననేక బాలింతరాండ్రును శిశువులును నానావిధములగు వ్యాధులకు లోనై ప్రాణములనుసహితము కోల్పోవుచున్నారు. శిశువు శరీరము వెచ్చజేయుట మొదలైనవానికి అగత్యమైనయెడల పొగలేకుండ కొంచెము నిప్పును పురిటింట నుంచుకొనవచ్చును. గాలిస్వేచ్ఛగావచ్చుచు పోవుచుండుటకై తలుపును ఓరవాకలిగ నుంచవలయును. ప్రసవించిన వెంటనే తలుపులు మొదలయిన వానిని మూసి, గది చీకటిగానుండునట్లు జేసి, నిశ్శబ్దముగానుంచి, బాలింతరాలునకు నిద్రవచ్చునట్లుగాగావించి, కొంతకాలము శాంతినీయవలయును. అట్లుచేసినచో ఆమెకు మిగుల ఆరోగ్యము కలుగును. కనుక శిశువునకు నీళ్ళుపోసి బట్టలువేసినతోడనే బాలింతతో మాటలాడక మంత్రసానితప్ప మరెవ్వరును ఆగదియందు ఉండక లేచిరావలయును.

బాలింతకు ప్రసవానంతరము పదిదినములు మనస్సునకుగాని దేహమునకుగాని, ఎంతమాత్రమాయాసమునుగలుగనీయక సంపూర్ణ విశ్రాంతి నొసగవలయు. ప్రసవమైనతోడనే బాలింతకు మూత్రమునువిడువవలసివచ్చినపుడు ఆమెనుపరుండపెట్టియే ఆపనిని చేయింపవలయును. లేచికూర్చుండ నిచ్చినచో రక్తస్రావము అధికమై జబ్బుచేయును. కాబట్టి నిద్రించుటకుముందుగా పరుండియే మూత్రమును విసర్జించునట్లు చేయవలయును. ప్రసవానంతరము మూడుదినములవరకును విరేచనముల నిమిత్తము యేమియు జేయరాదు. మూడవదినమున కాఫీనీటిని గాని కొంచెము వేడినీటినిగాని పుచ్చుకొనినయెడల దానంతట అదే విరేచనమగును. అట్లుకాని యెడల డబ్బెత్తు చిట్లాముదమును లోపలికి పుచ్చుకొనవలయును. ఇక బాలింత గమనించవలసిన మఱికొన్ని విషయముల రాబోవు ప్రకరణమున వివరించుచున్నాము.

శ్రీమత్పరదేవతాయై నమః

స్త్రీజనకల్పవల్లి.

8 వ ప్రకరణము.

బాలింతతనము.

కం॥ గరిత ప్రసవించు పిమ్మట
బురిటింటను శిశుగణమ్ము బ్రోచుటకై
సురవిభుల మఱువకుండగ
వరమును జగదేకమాత వారక నిడుత౯

ప్రసవించినస్త్రీ ఆరోగ్యావస్థ యందుండిన మందులనిచ్చుటయనవసరము. సుకుమారిణులగుస్త్రీల కపథ్యాదోషముల వలనను, అపరిశుద్ధముగనుండుటచేత అంటువ్యాధులు మొదలగునవి యుండుట బట్టియు, ప్రసవానంతరము అనేకమందుల వాడవలసి వచ్చును. అట్లుపయోగపరచని యెడల చేటు

లు సంభవించును. పురిటింటిలో నులక మంచమునుగాని, నవారుమంచమునుగాని, అది లభించనియెడల వరిగడ్డినివేసి దానిపై చిరుచాపగాని కంబళినిగాని, వేయవలయును. మంచముపైన టెంకాయనార మెత్తను వేయవలయును. మెత్త నగము పొడవువరకు మైనపు గుడ్డ (Water proof) ను వేయవలయును. ఈగుడ్డవలన అడుగున నుండు మెత్త తడియదు. దానిపైన గుడ్డనుగాని కంబళినిగాని పరుపవలయును. మంచము సుమారు అరగజ మెత్తుండి మిగుల పొడవుగ నుండరాదు. ప్రసవించుగదిలోనికి గాలి ధారాళముగ రాదగియుండవలయుననియు ఈగదియందు అగ్ని, పొగ, మొదలగునవి యుండరాదనియు ఇదివరకే చెప్పియుంటిమి. ఈ గది నేల తేమగాగాని, ఊకువగాగాని యుండతగదు.

ప్రసవించినస్త్రీకి బలము తగ్గియుండును. అందులో ముఖ్యముగా అతిసుకుమారిణులు, దీర్ఘప్రసవవేదన నందినవారు, రక్తస్రావమువలన బాధ నందినస్త్రీలు, మొదలగువారుబలహీనులైయుందురు బలహీనతవల్ల అయాసము కల్గును. కాన కొందరు

ప్రసవించిన వెంటనే వణుకుటయు, ఆయాసపడుటయు, కల్గుచున్నది. కాన బాలింతను బలహీనతనుండి బహు జాగ్రత్తగా కాపాడనగును.

ప్రసవించిన వెంటనే నాడీస్పందనము తగ్గియుండును. ఒకానొకప్పుడది నిమిషమునకు 40, 50 మారులు కొట్టుకొనుచుండును. నాడి తగ్గియుండుట శ్రేయోదాయకము. నాడీస్పందనము 80 కిపైగా నుండిన చెడుగగా భావింపనగును. నిమిషమునకు 100 కిపైన యుండుట దుర్గుణము. నాడి వేగముగ కొట్టుకొనుచుండిన మనము అనుమానించవలసి యుండును.

దేహమునందలి యుష్ణముగనిపెట్టుట అత్యావశ్యకము. దినమునకు మూడుపర్యాయములు అనగా ఉదయము 7, 8 గంటలకొకమారును, మధ్యాహ్నమున 1,2 గంటలకొక తేపయును రాత్రి 7,8 గంటలకొక పరియును, అంతరుష్ణమాను ధర్మామెటరను యంత్రమువలన కనిపెట్టుచుండవలయును. 100°గాని లేక పైగాగాని అంతరుష్ణము ప్రకోపించిన యెడల శరీరమున జబ్బున్నట్లుగా నెఱుగవల

యును. అంతరుష్ణస్థితి ఎంతర్వ్రీతముగ నెఱిగిన నంత మేలు కల్గును. ఉండవలసిన దానికంటె తక్కువగా నుండిన దేహముదుర్బలముగ నుండినట్లు గుర్తెరుగవలయును.

అంతరుష్ణము 98.°14 ఉండినను, నాడి 70,80 పర్యాయములుకొట్టుకొనుచుండినను, మంచిచిహ్నముగా భావింపనగును. మయిల (Lochia) అఠాత్తుగానాగదు. మూత్రోత్సర్జనమునకు అడ్డుకలుగదు. పాలుపడకుండవు. ముఖ్యముగా, బాధలుగాని, నొప్పులుగాని, (ప్రసవానంతరము వచ్చునొప్పులు పోయినతరువాత)యుండవు. తలనొప్పి, వణుకు, నీళ్లవిరేచనములు కలుగవు. ఇవి సుముఖచిహ్నములు.

ఇందుకు విరుద్ధముగా నాడీస్పందనముగాని, అంతరుష్ణము నూరు డిగ్రీలకు దాటిగాని, యున్నయెడలదానిని ఉపద్రవచిహ్నముగా భావింపనగును. నిద్రాభంగము, చిరాకు,విశ్రాంతిలేకుండుట మొదలగునవి చాలాకాలమువరకుండి హెచ్చినయెడల వైద్యసహాయముఅత్యావశ్యకము. సామాన్యముగా పాలుపడుటహఠాత్తుగానాగినను బాలింతకుబయిటకు

పొవుముయిల ఆకస్మికముగా నిలిచినను, ఉపద్రవము కల్గునని యెంచనగును. ఎడ తెగని నీళ్ల విరేచనములు, వణుకు, ఆపాదమస్తకము నొప్పులు, ఇవి ఉపద్రవ చిహ్నములు. చలి, వణుకు ఉన్న యెడల అంతరుష్ణము 100°గాని అంతకు హెచ్చుగాగాని యుండిన వైద్యునికొరకు తక్షణము పంపవలయును. ఆకస్మికముగా బిడ్డపై బాలింతపిడి అసూయతగా నుండిన కొన్ని సమయములందు మానసిక క్లేశము వచ్చునని గ్రహింపనగును.

ప్రసవకష్టములపొందు సమయమునందును, ప్రసవించిన కొంతసేపటివరకును, ఉష్ణమతిశయించి వెంటనే తగ్గుచు, బిడ్డను కనిన ఇరువదినాల్గుగంటల తరువాత కొన్ని దినములపర్యంతము ఉష్ణముమునెక్కువగానుండును. 48 గంటలతరువాత రొమ్ములలో పాలుచేరును. అందుచేత సామాన్యముగానుండు ఉష్ణము కంటె ఒకటి రెండు డిగ్రీల ఉష్ణము అధికముగనుండును. దీనినే "పాలసలుపు" అని అందురు. పాలు బాగుగ పడిన తరువాత యీ కాక తగ్గును. మనోవ్యాకులత, మలబద్ధము, లోనగు కా

రణములవలన నుష్ణము అధికముకావచ్చును. పాలసలుపు వచ్చినపుడు జ్వరమువచ్చును. రొమ్ములు కదుములుకట్టును. ఆయాసముగ నుండును. చలి, వణుకు, కొంచెము గన్పట్టును. రొమ్ములు బరువుగ నుండును. శిశువు పాలను గ్రోలుటచేత నాయాసము తగ్గును. ఈపాలసలుపు ప్రతి బాలింతకు కలుగుట విధాయకముకాదు.

బిడ్డపుట్టిన తరువాత 1, 2 దినములవరకు పాలుపడవు. అయినప్పటికి తల్లి బాగుగా విశ్రాంతి నంది పాలునీయగలిగినపుడు వెంటనేశిశువును పాలు గుడపవలయును. స్తనములకును గర్భకోశమునకును ఎక్కువ సంబంధము కలదు. కాన పాలను త్రాగుట గర్భకోశకండరముల ముడుచుకొనునట్లు జేయును. అందువలన ఇదిరక్తస్రావమును కొంత మట్టుకు ఆపగలుగును. ప్రసవానంతరము 1, 2 దినములకు బిడ్డను పాలు గుడుపునపుడు కొన్ని వేళలయందు నొప్పులు (After pains) సంభవించును. ఇది తల్లికి కష్టకష్టముగనుండినను ఇట్లుండుట బహు ప్రయోజనకారియని మంత్రసాని బాలింతకు బో

దింపవలయును. ఏలననగా, ఈనొప్పులు గర్భకోశ
సంకోచముల వలన నేర్పడినవి. ఇవి గర్భకోశము
నందలి నెత్తురు కుదపలను (Clots) వెడలింపజేసి
దానిని ఎప్పటి స్థితికి దెచ్చును. అందువలన రక్త
స్రావోపద్రవము సంభవింప జాలదు. ఈనొప్పులు
మొదటికానుపు తరువాత ఎపుడును కలుగవు. కా
నుపులు ఎంతత్వరితముగా నొకదాని వెంట నొకటి
వచ్చునో నొప్పులుఅంతతక్కువగా కన్పడును. ఏ
లననగా, పలుమారు బిడ్డలగనుచుండుటవలన గర్భ
కోశమునకు బలము తగ్గును. అందువలన నందలి
కండరములకు శక్తి క్షీణించును. వానికి సత్తువసన్నగి
లుట వలన గర్భకోశము వెనుకటికంటె తక్కువగా
ముడుచుకొని నెత్తురుకుదపలను తక్కువగా వెడ
లింప జేయును. ఆరుగంటల వరకును ఈనొప్పుల
కు చికిత్సనొనర్పజనదు.

ప్రసవానంతరము గర్భకోశము చేతికి చెం
డువలె తగులనియెడల జబ్బుసంభవించును. గర్భ
కోశమున రక్తము గడ్డలుకట్టి మురుగుటవలన జ్వర
ము సంప్రాప్తమగును. ప్రసవించిన వెంటనేగర్భకోశ

ము ఇరువదిపలముల యెత్తును, 2 వ వారముఅయి
నతరువాత ఎనిమిదిపలముల యెత్తును, మూడవ
వారపు చివరను నాలుగు పలముల యెత్తును, ఉం
డును. మఱియు, గర్భకోశము రెండవ మాసాంత
మున ఎప్పటి తూనికకు వచ్చును.

మైల (Lochia) ప్రసవకాలము మొదలు
మూడు వారములవరకును గర్భకోశమునుండి వ
చ్చుచుండును. ప్రప్రథమమున నీద్రవము పరిశు
ద్ధకరమై నెత్తురుకుదపలతో చేరియుండును. మూ
డు నాలుగు దినములతరువాత నీనెత్తురుయొక్కరం
గుమారి యేడవ యెనిమిదవ దినమున పైనచెప్పిన
యెరుపురంగు ఆకుపచ్చరంగుకు మారును. ఈమై
ల కొందఱికి విశేషముగను, మఱికొందఱికి కొంచము
గనుండుటయేగాక కొన్ని తరుణములయందుకంపు
కూడవేయును. కాని, ఇతరవిషయములలో బా
లింత బాగుగా నున్నయెడల దిగులుపడుట అనవస
రము. సర్వసామాన్యముగా మైలి మొదటి పది
హేనుదినముల తరువాత బహుకొంచముగ వెడ
లును. కాని కొన్నివేళలయందు ఉపద్రవము కలి

గింపక నెలవరకుగాని అంత కెక్కువవరకుగాని అది బయలు వెడలును. ప్రసవానంతరము మొదటి కొన్నివారములలో కలుగు మానసిక కల్లోలములు మొదలగు వానివలన మకిల తిరిగి ఎరుపు కలిగి ఎక్కువగా వెడలును. సుఖప్రసవానంతరము శారీర, మానసిక విశ్రాంతి బాలింత కవసరమనుటకిది యొకకారణము. మకిల రంగుగలిగి యెక్కువగా వెడలువరకును బాలింతను ఇటునటు ముఖ్యముగా తిరుగనీయరాదని డాక్టరు ప్లేఫెయర్ దొరవారు వ్రాయుచున్నారు. ఈసిద్ధాంతము గమనింపబడవలసినదే. బాలింత పరుండవలసిన తీరును అప్పుడపుడు మార్చవలయును. ఎల్లప్పుడు వెల్లకిల బరుండుటవలన యోనియందుమకిల చెడియుండును. కాని యెప్పుడు ఒకవైపుననే పరున్నయెడల నదిగర్భకోశముననుండును. మకిల కంపుకొట్టునపుడు నాడీస్పందనమును, అంతరుష్ణమును బహు జాగ్రతగా కనిపెట్టు చుండవలయును. ఇవి స్వాభావిక స్థితిని మించినయెడల ముఖ్యముగా ఒణుకు, మూర్ఛ కల్గునుగాన వైద్యునికొరకు తక్షణము పంపవలయును.

ప్రసవానంతరము బాలింతకు జ్వరము రాకుండా కాపాడుట అవశ్యకర్తవ్యము.

ప్రసవానంతరము మంత్రసాని నిర్వర్తించవలసిన కృత్యములనెరవేర్చిన పిమ్మటస్త్రీని నిద్రింపజేయవలయును. బిడ్డ గనుటయందు మిక్కిలిగాకష్టపడిన యెడల ప్రసవానంతరము బాట్లీసుసొల్యూషన్ ఆఫ్ ఓపియమ్ (Battley's solution of opium) 14 లేక 20 చుక్కలను నీటిలో కలిపి యీయవలయును.

వైద్యుడు ప్రసవానంతరము కొన్నినిమిషములతరువాత నాడిని పరీక్షించి రక్తప్రవాహముండుటను, నీరును వెడలుటనుగురించిచూచుటయేగాక అతిజాగరూకతతో నాడీస్పందనమును పరీక్షించుచు ధర్మామీటరుచేజ్వరమున్నది లేనిదికనుగొనుచుండవలయును. నాడి ఉష్ణస్వభావము గలిగియున్న యెడల సమస్తముక్రమముగా జరుగుచున్నటులు భావించవలయును, కొన్ని తరుణములయందు నీరుడునిలచినపుడు వేడినీటిలోముంచిన స్పంజితోపొత్తికడుపుచు కాచినయెడల నీరుడుధారాళముగా వెడలును.

ఆవిధముగా చేసినను నీరుడు వెడలనిచో లిక్విడి ఎక్స్ట్రాక్టు ఆఫ్ ఎర్గాట్టు (Liquid Extract of Ergot) అరఘంటకొకమారు 10,20 బొట్లుచొప్పున మూడునాలుగు పరియాయములు యివ్వవలయును. కొన్నిసమయములయందు ఈచికిత్సవలన నుపయోగము లేక నీరుడు వెలుపలకు జారక కడుపుబ్బి మిగుల శ్రమకలుగును. అప్పుడు శలాకను నీటిని తీసివేయవలయును. ప్రసవానంతరము మిక్కిలిగా నొప్పులుండిన పైనచెప్పినచొప్పున నల్లమందరఖును యియ్యవలయును. మకిలవిశేషముగా పడినట్టయిన బెల్లోడోనాలేక క్లోరఫారం తైలమును (Belladonna or chloroform liniment) పొత్తికడుపుపయి పవ్రూసి పిదపఅవిశపిండిని (Linseed poultice) పొత్తికడుపుపయిన కట్టవలయును. నొప్పులధికముగానున్నయెడల క్వైనైను మాత్రలు పదిగింజలఎత్తు రెండుపూటలను వాడినయెడల యేవిధమైనజబ్బులు కలుగవు. పూటకు మూడు గింజలయెత్తు క్వయినా మాత్రలను ప్రతిదినము మూడుపూట్లతొమ్మిదిదినములవరకు యిచ్చినయెడల బాలింతనొప్పులు జ్వరము

మొదలగునవి కానుపించవు, *కాల్చిన ఇంగువను రెండుగింజలెత్తు మొదటి రెండు దినము లీయవచ్చును. కొందరు సూతికాభరణము, కస్తూరి, గోరోజనము వెల్లుల్లిసంగతి సందర్భములను విచారింపకనే మిక్కిలిగా వాడుదురు. అందువలన నెత్తురుబంక విరేచనములు, అజీర్ణము మొదలగు వ్యాధులు సంభవించును. గాన అనుభవజ్ఞులగు వృద్ధవైద్యుల అభిప్రాయము ననుసరించి నడచుట యుక్తము.

ఇక బాలింతల పథ్యము విషయమై విచారింతము. బాలింతలకు మిక్కిలిగ ఉపవాసము చేయుట తగదు. బాలింతకు పథ్యము పెట్టునపుడు స్త్రీ తేటగానుండి బాగుగా ఆకలి కలిగియుండుటను గని పథ్యమును యియ్యవలయును. దేహదార్ఢ్యముగల కొందఱికి కాల్చిన గోధుమరొట్టెను కాఫీలో కొద్దిగా ఆవుపాలుపోసి దానిని పగలు 12 ఘంటలకొకమారును సాయంత్రము 5 ఘంటలకొకమారును యియ్యవలయును. మూడవదినమున స్త్రీని

*ఇంగువను రసకర్పూరమును వాడుటలో దేశాచారభేదము గలదు. కాన నాయా యాచారమును బట్టి వాడవలెను.

తేలికగా నుండుటను గని పాతవరియన్నము వేయించి వండిన కందిపప్పును కారపుపొడిని యియ్యవలయును. వీలుగ నున్నయెడల సాయంత్రమున గోధుమరొట్టెను యియ్యవలెను. కాలప్రవర్తి మొదలగునవి క్రమముగా నున్నయెడల మునగకాయ మొదలగునవి వాడనగును. పెసలు, మినుములు మొదలగు గురుకరద్రవ్యములను వాడరాదు. సారాయి మొదలగు నిషావస్తువులను వికారముగల వస్తువులను వాడరాదు. రాత్రిళ్లు 7 ఘంటలవయిన ఆహారమును వాడరాదు. రాత్రులయందు విశేషముగా నీటిని త్రాగరాదు. వాతోద్రేక పదార్థములను భుజింపరాదు. పురిటింటియందు మిక్కిలి ఉష్ణములేక చల్లగాపరిశుద్ధముగా నుంచుకొనవలయును. మలబద్ధముగా నున్నయెడల వైద్యునితో సంప్రదించి విరేచనౌషధములను గైకొనవలయును. తొమ్మిది దినములవరకు బాలింత పడకగది వదలతగదు. పదియవదినమున లేవవచ్చును. 11 వ దినమున వామును పాలతో నూరి ఉడికించి తలకురాచుకొని వేడినీటితో స్నానముచేయవచ్చును. స్నానానంతరము త

లను త్వరగా ఎండునట్లు చేయవలయును. గాలితగులరాదు. మూడవవారము తరువాత స్త్రీ బయటికి రావచ్చును. ఈ విషయములన్నియు శరీర పాటవము లేని సుకుమారిణులవిషయమై వర్తించును గాని మిక్కిలిగా దేహపరిశ్రమగల లంబాడీ మొదలగు జాతివారికి వర్తించవు. స్త్రీ ప్రసవించిన తరువాత అతి దుర్బలముగా నున్నయెడల 20 దినముల తరువాత బలకరౌషధముల వాడనగును. ఒకనెల గడచిన తరువాత మిక్కిలి సుకుమారిణులగు స్త్రీలు మంచి గాలిగల ప్రదేశములలో తిరుగవచ్చును.

కాబట్టి బాలింతలు పైవిషయముల బాగుగా గమనించి తమ దేహమును చక్కగా కాపాడుకొనినయెడల తమకేగాక తమకుగల్గు బిడ్డలకుకూడ అపరిమిత సుఖము కలిగించినవారగుదురు.

శ్రీమత్పరదేవతాయై నమః.

స్త్రీ జనకల్పవల్లి

9 వ ప్రకరణము.

శిశుసంరక్షణ.

క॥ సంతానమ్మును దయనిడి
సంతసమున వారిసాకుసరణి దెలిపి య
శ్రాంతసుఖావాప్తిని సీ
మంతినులకు సకలలోకమాత యొసగుతన్.

ఏడవప్రకరణమున శిశుజననమువరకు వ్రాసియుంటిమి. ఎనిమిదవ ప్రకరణమున బాలింత గమనించవలసిన విషయముల సంగ్రహముగ వివరింపబడియెను ఇక నీప్రకరణమున శిశువులు పోషింపబడు మార్గములగూర్చి వ్రాయవలసియున్నది.

ఈప్రపంచమున మనుజునకు ఆహారము ప్రాణమునకు ముఖ్యాధారములలో నొకటి. శిశువులకాహారము క్షీరములు. ఎన్నిడబ్బాల పాలుపోసినను, ఎన్నిజంతువులపాలనువాడినను, కడుపారగనిన తల్లిపాలతో సమాన మెద్దియుకాదు. ఈక్షీరములు స్తనములయందు పుట్టును. ఇట్లుగల్గుటసృష్టివైచిత్ర్యములలో నొకటిగాపరిగణింపదగును. ఈక్షీరోత్పాదక క్రమము, ప్రతివానికిని కడుఆశ్చర్యమునుఆనందమును కల్గించి పరమదయామయియగు నాపరమేశ్వరియొక్క అపరిమాన ప్రేమా విశేషమునుసూచించుచున్నది. ఆక్రమమునుగురించి ముందుగావివరించి తరువాత శిశుసంరక్షణ యందు ముఖ్యముగ గమనింపవలసిన విషయముల దెల్పెదము.

పిండముయొక్క ఆహారము తల్లిరక్తము నుండియే వచ్చుచున్నది. శిశువు పుట్టినతరువాత దంతములు (Masticatory organs) పూర్తిగావచ్చు పర్యంతము బిడ్డకుతల్లిపాలే ఆధారము. స్తనములలోని రక్తమునందలి పదార్థములనుండి క్షీరములు తయారగుచున్నవి. ప్రతిస్తనము అనేకవృత్తముల (Lobes) తో నేర్పడినది. ప్రతివృత్తము చిన్నచిన్నవానితో కూడియున్నది. చిన్నవృత్తము మిక్కి

Fig. 16. [195 వ పుట.]



Fig. 17



స్తనమండల విభజనము.

1, 1, సామాన్య బహిఃపార్శ్వవాహికలు.

2, 2 చిన్నవృత్తములు.

స్తనమండలము, క్షీరోత్పత్తి.

N.B.— స్తనములు (Mammary Glands) పెద్దవగుచుండును. గర్భధారణతరుణ నవి పెద్దవయి
6, 7 ప్రక్క ఎముకల మధ్యనున్న వక్షస్థలమునందు ప్రసవానంతరమున శీఘ్రముగ నేపుజె వార్ధక్యమున
బోరఎముక (Sternum) వైపునుండి చంకలవరకు వ్యా ఇలకర్చుకొని పోవును. స్తనములకు మధ్యభాగముననగాని
పించి యున్నవి. యౌవన ప్రాదుర్భావమునకు పూర్వము లేక కొంచెము క్రిందనగాని మొండును. వీని
అవి చిన్నవిగనుండి, జననావయవములు వృద్ధిజెందుకాలది స్తనాగ్రము లనియు, చూచుకములని (Nipples)

లి సూక్ష్మపదార్థములతో కూడియున్నది. ఈసూ
క్ష్మపదార్థములు నువ్వుగింజలంత చిన్నవై కొంచెము
మెరిగినతెల్లగనుండును. కన్యకలయందుయీసూ
క్ష్మపదార్థములు కనుపడకుండును. వీనినుండియే
బహిష్కార్య వాహికలు (Tubuli Lactiferi) పు
ట్టి పెద్దవయి ఒకదానితో నొకటిచేరి చనుమొన
(Nipple) క్రింద నుండు నిలవ చోటుల (Sinuses)
యందు అంతమగుచున్నవి. ఈనిలవచోటులు
సుమారు 15, 20, కలవు. ఇవిఅన్నియు ఒక
దానితో నొకటి సంబంధము జెందక స్తనాగ్రము
పై తెరువబడుచున్నవి.

కొన్నిచోట్లను గర్భధారణముయొక్క కడప
టిభాగమున పాలుస్తనములనుండి స్రవించుచుండు
ను. తాత్కాలిక స్థితిగతులనుబట్టియు, ప్రవర్తన
బట్టియు, క్షీరోత్పత్తికాలము స్త్రీలలో మారుచుం
డును. శిశువులకు సుమారొకయేడునకు పండ్లువచ్చు
ను. గాన దానినిపాలద్రావు కాలపరిమితిగ నెంచనగు
ను. కాని సాధారణముగా రెండుమూడు ఏండ్లవర
కు స్త్రీలు తమబిడ్డలకు పాలనిచ్చుచుందురు. ఇంతి

యగాక ఇద్దరు ముగ్గురు బిడ్డల నొకమారే పాల
ద్రావించుచుందురు. పలుమారు బిడ్డలనుపాలద్రా
వించినకొలది చాలాకాలమువరకు పాలుబడుచుండు
ను. కాని మొదటి పాలలోనుండునంత మీగడపదార్థ
ము విశేషముగ తరువాతవచ్చు పాలయందుండదు.
పాలయందలి పదార్థవిశేషముల విషయమై అనేక
శారీరశాస్త్రవేత్తల అభిప్రాయభేదములు కలవు.
ప్రసవముయిన పండ్రెండవ దినమున పరీక్షింపగా
నీదిగువవిషయములు ప్రమాణములచేగనిపెట్టబడియెను.

పదార్థములు.	స్త్రీ.	ఆవు.	మేక.	గాడిదె.
జలధాతువు	905.8	861.0	868.0	907.0
వెన్నపదార్థము	33.4	38.0	33.8	12.1
కేసీను	29.1	68.0	40.2	16.7
మధురపదార్థము	...	29.0	52.8	62.3
లవణపదార్థము	1.9	6.1	5.8	...

పాలయొక్కపరిమాణమును, గుణమును, మన
ములోపలికిగైకొనుపదార్థములనుబట్టియు, వ్యాధుల

ననుసరించియు, వాడుమందులు విషములు ఇతర అనారోగ్యవస్తువులనుబట్టియు, ప్రవర్తనలవలనను, మార్పుజెందుచుండును. పాలు స్తనరక్తమువలన పుట్టునుగనుకను, స్తనరక్తము తిండిబండారాలను ననుసరించి యుండును గనుకను, శిశువుయొక్క ఆరోగ్యము తల్లియొక్క అన్నపానాదుల నెక్కువగా నాశ్రయించి యుండును. ద్వేషము, విచారము, మొదలగు మనోవైకల్యముల వలన పాలధార మార్పుజెంది శిశువునకు హానికల్గించును. తల్లులు పాలనిచ్చు తరుణమున విషపదార్థములు మొదలగు వానిని భుజించుట, మత్తునుకలిగించు వస్తువుల మిక్కుటముగాతినుట, వీనిచేత శైశవమునచాలమంది బిడ్డలును, బాల్య యౌవనావస్థలయందు కొందరును, మృతిజెందుచున్నారు. పైన చెప్పబడిన దురభ్యాసములకు లోనయిన తల్లుల బిడ్డలు కొన్నియెడల నాయాతరుణములయందు మృతిని దప్పించుకొన్నను, వారి దేహపటుత్వము తరువాత తరువాత సరిగానుండుటలేదు. మఱియు గోవులను శుభ్రముగా నుంచకుండుటచేతను, గోక్షీరముల

యందు అపరిశుద్ధ జలమును కల్పుచుండుటచేతను, వానిని నుపయోగించవలసివచ్చిన శిశువులకుకూడ అనేకకీడులు మూడుచున్నవి. చూడి ఆవుపాలు ద్రాగరాదు.

స్త్రీప్రసవించిన వెంటనే శిశువుబాగుగా ఏడ్చుచుండుటగని, దానిని వేడినీటితో సబ్బునురాచి చక్కగాకడిగి స్పంజి (Sponge) తో తుడవవలయును. దేహమునకు చిట్లాముదమును రాచి రుద్దినయెడల దేహమున నంటుకొనియున్న తెల్లనిపదార్థము కరుగును. పిదపవేడినీటితో పట్టిరాచి బాగుగాకడిగి స్పంజితో తుడువవలయును. ఒకగుడ్డపీలికను కాల్చిమసి చేసి ఆమసిగుడ్డతో బొడ్డుపేగునుకట్టి చుట్టవలయును ఇట్లు బొడ్డుపడిపోవువరకు అనుదినము క్రొత్తక్రొత్తగా కట్టుచుండవలయు. బొడ్డువారముదినములలో పడిపోవును. బొడ్డుపేగు పడిపోయినతరువాత బొడ్డుపైనఒకగుడ్డమడ్చి పెట్టికట్టినట్లయిన బొడ్డుఉబ్బదు.

మఱియు బిడ్డలదుస్తులు దేశాచారములనుబట్టి మారుచుండును. మనవారు తల్లిప్రక్కను వేడిగా నుండు కంబళ్లైనను గుడ్డలవయినను వేసి దానిపై

డ్డనుపరుండబెట్టి దానిపైన గుడ్డనుకప్పుదురు. మఱియు సన్ననికంబళితో బిడ్డమొగముతప్పకడమభాగమునుమూసిపెట్టవలెను. శిశువును స్నానము చేయించినతరువాత తల్లి చనుబాలను త్రాగునట్లు జేయవలయును ఇప్పటిపాలను ముర్రుపాలని అందురు. ఈ ముర్రుపాలు త్రాగిననే కాని శిశువునకు విరేచనము బాగుగాకాదు. చంటిలో పాలు బాగుగా పడు పర్యంతము ఇతరులవద్ద పాల నిప్పించవలయును. ఆరుగంటల కొకతూరి ఒక చిన్నగరిటెడు పాలు రెండు దినములు పోసిన శిశువునకు కడుపు నిండును. మూడవదినమున తల్లికి ముర్రితగ్గి తెల్లని పాలువచ్చును. ఆపాలనుపసికూనగ్రోలనగును.

తల్లి దార్ఢ్యవంతురాలయినయెడల దానిపాలను త్రాగుట శిశువునకు కడు శ్రేష్ఠము. కాని కొందరు స్త్రీలకు పాలుపడకుండును. మఱికొందరికిపాలు పడి కొన్నిదినములవరకు మాత్రమేయుండును. అట్టి సమయమున దాదిచేత పాలనిప్పించవలయును పాల నిచ్చుటకు దాది నేర్పర్చుటలో ననేకవిషయముల యోజింపవలయును. దాది వ్యాధిలేనిదిగ, దార్ఢ్య

ము గలదిగ, కరుణకలదిగ, సంతానవతిగ నుండవలయును. పదునారు వత్సరములకు పైగా ముప్పది అయిదు వత్సరములకు లోపలగా నుండవలయును. గండమాలలోనగు మేహసంబంధమగు వ్యాధులచే బాధపడునదిగా యుండరాదు. దాదిబిడ్డను పట్టి దాదియొక్క బలాబలము గుర్తింపవలెను. నెలలో పసికూనకు రెండుగంటల కొకపర్యాయము పాలనీయవలయును. అటుపయిన మూడుగంటలకు ఒకతూరి యొసగవలయును. అట్లుచేయక బిడ్డ యేడ్చినప్పుడెల్ల పాలనిచ్చిన బిడ్డకు అజీర్ణము, కడుపునొప్పి, మొదలగు వ్యాధులుసంభవించును. అందువలన తల్లికిని బిడ్డకును అసౌఖ్యముగనుండును. నెల దినములైన తరువాత పగలు యిచ్చినన్ని పర్యాయములు రాత్రుళ్ళు యీయకూడదు. రాత్రి తల్లి పరుండబోవునపుడు ఒకపర్యాయము తెల్లవారిజామున ఒకపర్యాయము తల్లి బిడ్డకుపాలనీయవలయును. అట్లుచేయుటచేత మాతాశిశువులకు ఆరోగ్యము గలుగును. ఈమధ్యకాలమున పాలనిచ్చుచు వచ్చినతల్లికి 6, 7 గంటల నిదుర యుండదు.

అందువలన తల్లికి జబ్బువచ్చును. ఈ మధ్యకాలములో బిడ్డకు ఆహారము గావలసివచ్చినట్లు కన్పడిన యెడల ఒక గరిటెడు ఆవుపాలను ఒక గరిటెడు నీటిలో కలిపి యీయవలయును.

తల్లులు ఆరోగ్యప్రదములగు పదార్థముల భుజింపవలయును. వారు ఎక్కుడగు కారపు వస్తువులను, ముదిగిన పదార్థములను, వాతప్రకోప పదార్థములను, గుదుకరి ద్రవ్యములను, భుజింపతగదు. కొందరు యువతులకు కడుపుమాన మెఱుగక పశువులవలె మెక్కు దుర్వ్యాపకకలదు. అందువలనబిడ్డలకును తమకును వ్యాధులు సంభవించును. పాలనిచ్చుస్త్రీలు పరిశుద్ధ వాయువుగల ప్రదేశములలో నివసించిన యెడల ఆరోగ్యము కల్గును.

మఱియు, దాదిచేతపాల నిప్పించునపుడు అజీర్ణము మొదలగు వ్యాధులు కల్గినయెడల, దానిపాలు బిడ్డకు సరిపడి యుండలేదనిగాని, లేక పాలనిచ్చు క్రమము తప్పియుండినదనిగాని, భావింపనగును. ఈ విధముగా అజీర్ణముకలిగి బిడ్డచిక్కినట్లుతోచిన యెడల మఱియొకదానివలనగాని పోతపాలవలనగానిశిశు

పోషణ చేయవలయును.

పసితనమునందు బిడ్డలకు జరుగు పోషణముబట్టి పెద్దవారయిన తరువాత బలముండును. కనుక శిశుసంరక్షణ నతి జాగ్రత్తతో చేయవలయును ఆరుమాసములువచ్చువరకును చనుబాలకంటె ఇతర ఆహారము లెవ్వియును ఎక్కుడు దార్ఢ్యము కలుగజేయవుగాన తల్లిపాలనిచ్చుట బహుశ్రేష్ఠము. ఈసమయమునందు బిడ్డలకు పాలను మరపించుట యుక్తముకాదు. అట్లుచేసిన యెడల శిశువుయొక్క ఆరోగ్యమునకు హాని వాటిల్లును. ఒకవేళ తల్లివద్ద పాలులేకుండినయెడల వెనుకవ్రాయబడిన నియమములననుసరించి దాదులచేత పాలనిప్పించుట యుక్తము. మఱియుదాదులు పాలురెండు గంటలకొకపరియాయము ఇవ్వవలసినదే గాని చీటికిమాటికి నీయజనదు. ఒకవేళ యుక్తమగుదాది దొరకనియెడల వైద్యుని అభిప్రాయము ననుసరించి పాలను వాడనగును.

కొందరు బిడ్డలకు తల్లివద్దపాలు లేకుండుట చేతను సరియైనదాదులు దొరకకుండుట వలనను,

అనేకవిధములగు నూకలు, పిండి మొదలగు పుష్టిక
రద్రవ్యముల జీర్ణించుకొను శక్తిలేకుండుటబట్టియు,
ఆవుపాలు పోయవలసి వచ్చును. కాని చనుబాల
కును ఆవుపాలకును వ్యత్యాసముండుటబట్టి గోక్షీర
ముల యథాస్థితిగ వాడుటవలన ననేకఅసౌకర్యము
లు సంప్రాప్తము లగుచున్నవి. అందువలన నావు
పాలను చనుబాలతో బాటుగా జేయవలయును.

మఱియు, పోతపాలను పోయవలసివచ్చినపుడు
పాలగుడుపుబుడ్ల(Nursing Bottles)ను వాడుటమం
చిది. ఇట్టి బుడ్లు రెండుండవలయును. ఒకబుడ్డి నుప
యోగింపబడుచుండగా రెండవదానిని బాగుగాక
డిగి, ఒకమట్టి లేక రాతికుండయందు నీళ్ళుపోసి
దానిలో సోడానుకలిపి అందాబుడ్డికినుండు రబ్బరు
నుతీసివేసిపెట్టి కొంతసేపాగి తిరిగిశుభ్రముగాకడిగి
పెట్టుకొని వాడుకొనవలయును, పిదపనారబ్బరును
చేతతో బాగుగా శుద్ధిచేయవలయును.

ఈ సందర్భమున ఆవు, మేక, గాడిద వీని
పాలగుణములగూర్చి యొకింత విచారించుట యు
క్తము.

ఆవుపాలు:—వీనిచే బిడ్డలను సాధారణ
ముగా బెంతురు. ఇందు మాంసకృత్తు విశేషము
గను మధురపదార్థము జలపదార్థము తక్కువగ
నుండును. అందువలన బిడ్డలకు జీర్ణించుట కష్టము
గా నుండును. కాన చిక్కని ఆవుపాలను రెండు
పాళ్ళుగైకొని వానిని ఒకపాలు వేడినీటితో కలిపి
అందుకొంచెము కలకండ పొడివేసి యీయనగును.
ఇవి చనుబాలతో సమానముగనుండును. ఈపద్ధ
తి రెండుమాసములలోపు వారికేవర్తించును. అంత
కుపైబడిన వయస్సుకలవారికి పరిశుద్ధమైన ఆవుపా
లను వెచ్చజేసి పైనజెప్పిన ప్రకారముగాక ఉదకము
కొద్దిగాతగ్గించి, పాలలోకలిపి అందుకొంచెము కల
కండనుజేర్చి యీయవచ్చును. మఱియుఆవుపాలను
కాచునపుడు కొంచెము వామును మూటగట్టి ఆ
మూటను అందులోనునిచి పాలుకాగినపిదప ఆమూ
టను తీసివేయవలెను. ఈపాలను బిడ్డలకు పో
యునపుడు సీసాలోపోసి పట్టుట యుక్తము. కాని
సీసాలోపాలు నిలవయుంచకుండ వానిని వెంట
వెంటనే కడిగి శుభ్రముగా నుంచుచుండ వలెను.

మేకపాలు:—చనుబాలతో సమానముగ నుండును. ఇవి అన్ని పాలకంటె బహుశ్లేష్మము లయినవి జఠరదీప్తిని కల్గించి పుష్టినిచ్చును. త్రిదోషహరమైనవి వాతము, శూల, విషము, క్రిమిరోగము, దగ్గు, వగర్పు, క్షయ, జ్వరాతిసారము, ఉబ్బు, పాండు, జ్వరము, రక్తపైత్త్యము వీనిని హరించును. పురాణజ్వరము, రక్తకాస, రొమ్ములో పుండు వీనికుపచరించును. బాలురకు, శిశువులకు మిగుల అనుకూలముగనుండును. ఇంతియెగాక బిడ్డలకు మేకచంటి పాలను గుడిపిన బహు ఆరోగ్యకరముగ నుండును.

గాడిదపాలు:—ఇవి మనిషి పాలవలె పలచగనుండును. తేలికగా జీర్ణించును. వాతము హరించుటయేగాక శిశువులకు సంభవించెడు నానావిధములగు కాసలు, ఉబ్బసదగ్గులు, నీరు చురుకులోనగునవి హరించుటయేగాక, పేగులకును మూత్రపు సంచికిని బలము కల్గును. కరపాణి మొదలగు బిడ్డలకుకలుగు వ్యాధులు జ్వరములు మొదలగు వానిని పోగొట్టును. చనుబాలయందువలెనే గాడి

దెపాలలో మాంసకృత్తు (Proteid), వెన్న తక్కువగా నుండును. లవణపదార్థము (Salt) ఎక్కువగనుండును. కాని పట్టణములయందు గాడిదెపాలు దొరుకుట కష్టసాధ్యము.

శిశువునకు పండ్రెండు నెలలు మొదలు పదునెనిమిది మాసములలోపల చనుగుడుపుట మాన్పవలయును. అయినను ఈవిషయము తల్లియొక్క దేహస్థితియు, బిడ్డయొక్క శరీరవృద్ధియు పరికించి నిర్ణయింపవలయును. దినమును పాలనిచ్చు పర్యాయములు నానాటికి నొక్కొక్కతేపగా తగ్గించుచు వచ్చినయెడల మాతాశిశువుల కిరువురకు కష్టములేకయె పాలద్రాగుట మానిపోవును. ఇట్లుమాన్పించుటకు పూర్వము సులభముగ జీర్ణించు ఏపదార్థమునైనను తినిపించుచు రావలయును. అంతపర్యంతము ఉమ్మినీటికి (Saliva) జీర్ణవ్యాపారమునకు కావలసినంత తోడ్పడుశక్తి కుదిరియుండదుగాన పండ్లు బాగుగా వచ్చువరకు మిశ్రపదార్థముల నాహారముగా వాడజనదు. క్రొవ్వుగల్గినట్టియు, మధురముగ నుండునట్టియు, పదార్థముల బిడ్డలకీయరాదు.

మాంసాహారముల నిచ్చిన వారిని కోపిష్ఠులుగ, దుష్టులుగ, కలహప్రియులుగ, చేయగలవు గాన వారినిబిడ్డలకు విశేషించి యీయతగదు. గురుకర ద్రవ్యముల వర్జింపవలయును.

బిడ్డలనుఎల్ల వేళలయందు వెచ్చగానుండునటుల జేయవలయును. శిశువులను మిక్కిలివేడినీటియందు కాని చలినీటియందుకాని స్నానము చేయింపక, నులివెచ్చని నీటను స్నానముచేయించుట యుక్తము, బిడ్డలకు అనుదినమును స్నానము చేయించి మాడునకును దేహమునకును ఆముదమును రాయవలయును. కొందరు బిడ్డలకు స్నానానంతరము డస్టింగు పౌడరు (Dusting Starch Powder) ను వాడుదురు. బిడ్డలకు మాడున చమురు రాయుటవలన పుండుమొదలగునవిపుట్టవు. శిశువులకు అతినిద్ర కావలయును. శిశువు పెరిగినకొలది నిదురతగ్గును. 10 సంవత్సరములలోపు బిడ్డలకు రాత్రి 10 ఘంటలు నిద్రకావలయును.

బిడ్డలకనేకులకు తరుచుగా విరేచనబద్ధమేర్పడును గాన వారికి చీటికి మాటికి భేదిమందుల నీ

యరాదు. దీనికి తల్లియొక్క మలబద్ధమే చాలామట్టుకు మూలము. ఇంతియగాక చన్నుగుడుచుట, మలమూత్ర విసర్జనము జేయుట, యీమొదలగు వాడుకలను అనుదినము ఆయాకాలములందు నియమమును విడువక జేయుచువచ్చినయెడల శిశువులకు మలనిరోధముసంభవింపదు. నియతినివీడుటయే దానికి ప్రబలహేతువగుచున్నది. శైశవమునసీనియతిని పాటించుటచేత పెద్దతనమున నీవ్యాధి సంభవింపకుండును.

మిశ్రాహారములను, సంబారాదులు కలిసిన గొప్పవంటకములను, మాంసమును, కాఫీని, తేయాకును, గురుకరములగు కాయగూరలను, బిడ్డలకు వాడజనదు. తేలికగ నుండినట్టియు, మంచి బలమును కల్గించునట్టియు, ఆహారములనిచ్చుచు ఇష్టానుసారముగ వారిని ఆడుకొన నీయవలయును. బయట మంచిగాలియందు చక్కగా వారిని తిరుగులాడనీయనగును. బరువుగలదుస్తుల ధరింపనీయరాదు. దుస్సాంగత్యముల జేరనీయరాదు,దురభ్యాసములపాలుగాకుండునటుల జాగ్రత్త తీసుకొనవలయును.

పలుమారు బిడ్డలు మూత్రవిసర్జనము జేయుట వ్యాధిగాని అభ్యాసముకాదు. రాత్రిపూట వారికి ద్రవపదార్థములనీయక, తేలికగానుండు పదార్థముల నిచ్చి, రేయిని 1, 2 పర్యాయములు లేపి వారిని మూత్రమును విడుచునట్లు చేయవలయును. మూత్రము లోపలనెక్కువగానిలిచి బొట్లు బొట్లుగావచ్చుచుండును. మఱియు వేడినీటిస్నానము వేడియొత్తడము దీనిని శాంతింపజేయును.

బిడ్డలకెక్కువగా మందుల పలుమారునొసగ తగదు. బిడ్డలకు తక్కువజాగ్రత, పోషణములవలెనే మితిమించిన జాగ్రత్తయు పోషణమును హానిని కలుగ జేయుచున్నవి. బిడ్డలు తమకు సంభవించు వ్యాధులను లక్ష్యపెట్టక తిరుగులాడునటుల జేయుట బహుముఖ్యము. జబ్బువచ్చినపట్ల వారికి ధైర్యమును తొలగింపరాదు.

శిశువులను అతిశీఘ్రముగా నడిపింపజేయుటచేత హానిసంభవించును. వారియెముకలు అతిసున్నితములగుటవలన వంగును. పదునెనిమిది మాసములపర్యంతము వారిని నడిపింపకూడదు.

శ్రీమత్పరదేవతాయైనమః

స్త్రీజనకల్పవల్లి.

10 వ ప్రకరణము.

బాల, బాలికా, పోషణ.

ఉ॥ బాలుర బాలికామణుల బాగుగబోషణ జేసి
విద్దెలన్। మేలుగనభ్యసింపగని మెచ్చెడు మేన
నొసంగికాన్పుకున్ । వీలని కూనలౌతరిని బెండిలి
సేయక యుండునట్లుగా । జాలగసాధ్విసంతతికి
జయ్యన యంబ వరంబులిచ్చుతన్ ॥

శైశవమున అనగా అయిదేండ్లలోపుగానున్న సంతతినెట్లు పెంచవలయునో వెనుకటి ప్రకరణమున వ్రాసియుంటిమి. ఇక బాల్యమువరకును అనగా పండ్రెండేడ్లు వచ్చుపర్యంతము సంతానమునకు ఆచరించవలసిన విషయముల లఘువుగా వివరించెదము.

బాలురకు పిండివంటకములు మొదలగు గురుకరద్రవ్యములను, మిక్కిలి కాక మిగుల జలుబు కలిగించు ఇతర వస్తువులను, భుజింపనీయ దగదు. బలము కలుగుటకు చిరుతిండ్లను విశేషించి పెట్ట

రాదు. అందువలన నజీర్ణము మొదలగు వ్యాధు
లావహించును. వేళకు మితముగ భోజనమిడుచు
మంచిగాలివీచు ప్రదేశములయందు తిరుగులాడు
నటుల జేయవలయును. రాత్రులయందు సుమారు
౯ గంటలు నిద్రపోనీయవలయును

అయిదవ వత్సరము వచ్చినతరువాత బిడ్డ
లను పాఠశాలలకు బంపి స్వభాషను అభ్యసింప
మొదలిడవలయును విద్య నేర్పించుటయందు బిడ్డ
ల మనస్సులకు భారమనియు కష్టమనియు దోచ
కుండునటుల జేయుచు, వారు నవ్వుచు తుళ్లుచు
ఆడుచు పాడుచు నిర్విఘ్నమూలముగ సంగతుల
నెఱిగి, అక్షరజ్ఞానమును వడసి, ప్రాపంచకజ్ఞానము
తెలిసికొనుచు, చక్కని గ్రంథముల క్రమక్రమ
మున ధారాళముగ జదువగలిగి వాని యర్థముల
వారివారి ప్రాయములకు దగినటుల గ్రహింపగలిగి
యుండునటుల జేయుటకు సర్వవిధముల తల్లిదం
డ్రులు ప్రయత్నింపవలయును. విద్యను గఱపుట
యందు బిడ్డలను దుర్జనుల సాంగత్యమును చేయనీ
యరాదు. దుర్భావనల నాడనీయతగదు. బిడ్డలు స
త్యమును విడనాడకుండునటుల జేయుచు, దైవము నె
డలను ప్రభువులైనను, పెద్దలయెడలను భక్తిగలిగి

ప్రవర్తించునటుల గావించుచు. ఆరోగ్య నియమ
ముల ననుష్ఠింపజేయుచు, కాలముబుచ్చు మహాను
భావుల జీవితమే జీవితము! ఎంతవృత్తి స్వాస్థ్య
ములున్నను, విద్యలేనియెడ యేమియు శోభస్కర
ముగానుండదు. విద్యయనునది మానవకోటిలో
స్త్రీపురుషులకు సమానముగా విలువకు మించిన
దివ్యాభరణమని చెప్పనగును.

మనపూర్వులలో ననేకవిద్వాంసురాండ్రగు
స్త్రీలుండియుండిరని వినియుంటిమి వారు రచిం
చిన మృదుమధురశైలిగల అనేక గ్రంథరత్నముల
గాంచుచుంటిమి. కష్టసుఖములయందు భర్తకు
జంటనై ఆలోచనల భర్తకు వేయింటిని జెప్పి మి
క్కిలి అనురాగముతో నాతని వెనువెంట నుండు
నదియు, భర్తయొక్క వ్యవహారాదుల బాగుగా
బరికించి దెలిసికొని యాతనికి లాభమబ్బినపుడుబ్బ
చునష్టమువచ్చినపుడు లేశమయిన నాతడుగుందకుండు
నటుల ధైర్యమును బోధించి యతని విచారమును
బారదోలునట్టియు, మగడు తనపనుల నిర్వర్తిం
చుకొని యింటికి వచ్చువేళ నాతని కించుకయిన
మనమున కాయాసము దోపనీయక సంతోషోత్సా
హముల గలిగించి గృహమును అపరస్వర్గము జేగ

యునట్టియు, నగు మహాసాధ్వియగు భార్య అబ్బుటకన్న మనుజునకు ప్రపంచమున వేరొండు సౌఖ్యమేమున్నది? కోట్లకొలది ద్రవ్యమున్నను, వేలకొలది గ్రామములున్నను, దానితో సమానమని చెప్పనగునా? ఇట్టి సతీతిలకములు విద్యనభ్యసించిన ఎంత చక్కగానుండును? దేశమెట్టి మహోన్నతస్థితికివచ్చును? మఱియు, విద్యాగంధమును, జ్ఞానమును లేక, తాముగాని తమ భర్తలుగాని సుఖపడుమార్గముల దెలిసికొన జాలక, బిడ్డల సాకనేరక, మృగప్రాయులై కాలము గడుపు తల్లులతోడ నిండియుండుగృహములు మహానరకకూపములని జెప్పనొప్పును. ఆహా! విద్యనేర్చినవారికిని, విద్యరానివారికిని ఎంతభేదము కలదు?

స్త్రీలకు విద్యనేర్పినయెడల వారు గృహకృత్యములకు భంగము కల్గింతురనియు, మగని నిర్లక్ష్యముగ జూతురనియు, దురభ్యాసములకు లోనగుదురనియు, కొందరు బుద్ధిమద కేసరులు చెప్పుచు స్త్రీలు చదువుకొనుట యుద్యోగములుచేయనా? ఊళ్లేలనా? అనిప్రశ్నింతురు. మగనికి సౌఖ్యమునందించి, కన్న కానుపును బాగుగాబెంచి, వారికి విద్యాభ్యాసము సద్గుణబోధ సత్కర్మాను

ష్ఠానము వీనిని చక్కగానేర్పి, మహోన్నతస్థితికి దెచ్చుటకన్న వేఱొక గొప్ప యుద్యోగ మెందుకు? ఇట్టిగొప్పకార్యముల నిర్వర్తించుటకు విద్యయెంత ముఖ్యము? చిన్ననాడు బిడ్డలను, వారితల్లులు సన్మార్గ ప్రవర్తకులుగ జేయకుండుటచే ఎందరు పెద్దతనమున చెడిపోవుచున్నారు? ఇట్టి సౌఖ్యపదవిని అబ్బజేయునది స్త్రీలకు విద్యదక్క మఱియొకటి లేదు గృహమునకు యాజమాన్యమును వహించు ఒకస్త్రీకి విద్యనేర్పుట అందలి బుడుతలకు విద్యాబుద్ధు లబ్బుటకు మూలమగుచున్నది. విద్యనభ్యసించినస్త్రీలు గృహకృత్యములనెక్కుడు తెలివితోడను శ్రద్ధతోడను నెరవేర్పగల్గుదురు. విద్య ఎచ్చటనైన దురభ్యాసములగఱపునా? భళీ! ఏమియీ చిత్రము? ఎట్లెట్లో వచ్చిరాని రెండుముక్కలనేర్చి, చేతగాని యక్షరములతో మిండగాండ్రకుయుత్తరములగిలికి, దిక్కుమాలిన బూతులతో నిండినగ్రంథములజదివి, చదువు పూర్ణముగా వచ్చునని కులుకు దుర్మతులగు యువతులనా చదివిన చెడుదురు అనుటకునిదర్శనముగాదీసికొనదగినది. ఇట్టిపాతకాత్ములు స్త్రీలయందేగాక పురుషులయందుకూడ ననేకులు కలరు. కాని వారినిగొప్పవారని చెప్పుట అ

నుచితము, అసమంజసము. మనయువతులకు సుగుణ సంపద వృద్ధిజేయుదమనిన సద్విద్య నేర్పుటయే ముఖ్యము. వినయము, వివేకము, పాతివ్రత్యము, నురాగము, దయాస్వభావము, జాగ్రత్త, వీనిని విద్యయేవృద్ధిపఱచును. సంభాషణమును అతి మధురముగా జేయుటకును, ప్రేమనుఎక్కువప్రియముగనుండునటుల నొనర్చుటకును, అందము మనమున కానందము కలుగ జేయుటకును స్త్రీలకు విద్యకన్న మఱి యొకటి ఏమికలదు? కాబట్టి అమూల్యముగు విద్యను బాలికలకు నేర్పుటబహుముఖ్యము. మఱియు మొదటిప్రకరణమున మనశాస్త్రముల ననుసరించి ఎనిమిదవవత్సరమునస్త్రీలకు వివాహమాచరింపవలయునని జెప్పబడినను వెనుకటికిని ఇప్పటికిని కాలభేదముకలదుగాన శాస్త్రవిరుద్ధము కాకుండునటుల కొంచెము మార్పుజేయుట యుక్తము.

కాబట్టి బాలురను బాలికలను బాగుగా బోధించి వారికి చక్కగావిద్యనేర్పి, అతిబాల్యమున వివాహము చేయకుండుటకు తల్లిదండ్రులు ప్రార్థింపబడుచున్నారు.

స్త్రీజనకల్పవల్లి.

ద్వితీయ భాగము.

విషయసూచిక.

	పుట
రజస్వల అగుటకు	1
ఋతురక్తము బాగుగ నగుట	5
ఋతుశూల	6
(అసృగ్దర) కుసుమరోగము	9
యోనిరోగములు	23
రక్తస్రావము	33
యోనికందము	35
వంధ్యారోగము	36
గర్భిణీవ్యాధులు, 44—94	
సామాన్య వికృతులు	
1 వమనములు	44
2 గుండెలలో మంట	49
3 పులితేపులు, వాతము	50
4 నోటిలో మిక్కిలిగ నీరూరుట	51
5 అజీర్ణము	51
6 మలబద్ధము	54
7 అతిసారము	56
8 మూలవ్యాధి	58
9 నిద్రలేకుండుట	60
10 తలనొప్పి	61
11 గుండెలు కొట్టుకొనుట	62
12 వాపులు	63
13 వాయురోగము	65
14 వేవిళ్లు	65
15 వాతపుపోట్లు	66
16 పండ్లతీపు	67
17 కాళ్ళమంట	67
18 తీవ్రమగు ఆకలి	68
19 అంగములోని తిమ్మిరిపట్లు	68
20 పక్కనొప్పులు	69
21 బొడ్డు పైదోలు బిరుసెక్కుట	69
22 స్తనములలో కలిగెడి నొప్పి	70
23 గర్భిణీస్త్రీ బహిష్టగుట	70
24 యోనినుండి వెడలు నీరు	71
అప్పుడప్పుడు సంభవించు వ్యాధులు.	
జ్వరము	78
జ్వరశూలలు	80
జ్వరాతిసారము	82
శూలలు	83
కామిలగ్రహణి,	84
శ్వాసకాసలు	85
మూత్రావరోధము అతిమూత్రము, గర్భచలనము కాకుండుటకు	86
కడుపుబ్బుటకు, బిగబట్టుటకు, పిండము కదులుచుండుటకు	89
సుఖప్రసవమునకు	91
గర్భజరోగములు 94—127	
మూఢగర్భము	97
గర్భస్రావపాతములు	99
గర్భపాతానంతర రక్తస్రావము, గర్భస్థపిండమరణము	107
మావిపడుటకు	108
యోనిసంకుచితము,	111
గాయము.	111
పుష్పావరోధము	112
సూతికారోగము	118
బాలింతలకు పడు చీముట్టుటకు, హీన సూతికకు	126
స్తనరోగములు 128—138	
పాలసలుపు	130
పాలుపడుటకు, పాలు వృద్ధిజెందుటకు	131
పాలు యెండుటకు	133
స్తనములు గట్టిపడుటకు	134
స్తనముల ఉబ్బరము,	135
స్తనముల గాయములు	136
సోమరోగము	138
అపస్మారము	143
బాలరోగములు 145-210	
చిల్లరరోగములు	150
అజీర్ణము, అతిసారము	157
అపస్మారము	159
అర్శస్సు (మూలవ్యాధి)	

	పుట		పుట
అరోచకము	160	బుడ్డలు, భగంధరము,	188
అశ్మరీ, ఉన్మాదము, కడుపు నొప్పి	161	మడమశూల	188
కర్ణరోగములు	162	మాదలు, ముక్కునుండి రక్తముపడుట, నోటియందలి రోగములు	189
కామిలా (కామెర్లు)	164	ముట్టుదోషము, మూత్రకృచ్ఛ్రము	190
కాలినపుండ్లు, కాసరోగము	166	మూర్ఛ, మేహ, రక్తపిత్తములు	191
క్రిమిరోగము	169	వరిబీజము, వాతము	192
కురుపులు	170	విరేచనములకు, శ్వాసకాస, స్వరభేదము	194
కుష్టు	171	హిక్కా, హృద్రోగము, క్షయరోగము	195
గవదబిళ్ళలు, గండమాలలు	172	మంథజ్వరము	196
గ్రహణి	173	బాలగ్రహములు	198
గ్రంథులు	175	సామాన్యగర్భమునకును, మిథ్యాగర్భమునకును, భేదములు, చికిత్సలు	211
గాయములు	176	వినోదవిషయములు	213
ఛర్దిరోగము, జ్వరములు	177		
తాపము, తామర	183		
దాహము, నాసా, నేత్రరోగములు	184		
పిట్టకారుట	185		
పాండు, పైత్యరోగములు	186		
బాలపాప	187		

శ్రీమత్పరదేవతాయైనమః

స్త్రీజనకల్పవల్లి.

☞ ఇందు స్త్రీలకు ప్రత్యేకముగా సంభవించు వ్యాధులకుమాత్రము అనేక యూనానీ హైందవ వైద్యశాస్త్రముల ననుసరించియు అనుభూతముగావాడు పద్ధతుల బట్టియు, బహు సులభముగనుండు చికిత్సలు వివరింపబడియెను.

రజస్వలా కాకుండుట

కారణములు:— (1) స్త్రీకి గర్భకమలము చిన్నదిగా నుండుటచేతను, సంతానబీజములు చిన్నవిగనుండుటవలనను, స్త్రీలకు 14, 15 సంవత్సరములు ప్రాయము వచ్చినప్పటికి రజస్వలం కాకుండుటయు, స్తనములు స్ఫుటముగా కనుపడకుండుటయు తటస్థించుచున్నది.

చికిత్స.

ఇట్టి స్త్రీకి 15, 16 సంవత్సరములవరకు నిరీక్షించి గర్భాధానము చేయవలయును. ఒకతూరి గర్భవతియైనయెడల రజోరక్తము క్రమముగా వెడలును.

(2) దగ్గు, దుష్టజ్వరములు లోనగు రోగములచేత దేహము శుష్కించి రజోదర్శనము కానేరదు.

చికిత్సలు.

(a) చేపనూనె, ఉక్కుద్రావకము కొన్ని నెలలు సేవించవలెను.

(b) వ్యాధి కనుపించకుండ యెండిపోవు స్త్రీలకు ఉక్కుద్రావకము సేవించుటవల్ల చాలా మట్టుకు నివారణమగును.

(3) అకస్మాత్తుగ గలుగు శీతమువల్లకూడ రజోరక్తము వెడలుట మాని తలనొప్పికూడ వచ్చును.

చికిత్సలు.

(a) వేడినీటిలో కటిస్నానము చేయించి ఒకగిన్నెడు కాఫీని యీయవలయును.

(b) ఆవిశెవిత్తులనునూరి గరిటెడుండు నీటిలో నుడకబెట్టి జిగురుగా గట్టిపడియున్నపుడు పాళాస్త్రివలెనగును. పిదప దానిని గుడ్డకు పట్టించి బొడ్డు క్రింద కట్టవలెను.

(c) సీమఆవపిండిని వేడినీటిలో కలిపి పాదముల యందుంచవలయును.

(d) వసువును సేవించినను, కురంజీవామును కొద్దిగా సేవించినను, పావలాయెత్తు కుంకుమపువ్వును రెండున్నర తులముల చిట్లాముదములో కలిపి యిచ్చినను, ఉపచరించును.

(4) స్త్రీమిక్కుటముగ కలిసినపుడు ముందుగా తలనొప్పి, విరేచనబద్ధము, ఏర్పడి రజోదర్శనమాగును.

చికిత్స.

ఉపవాసము చేయుట, శరీర పరిశ్రమ, వీనిని చేయవలయును.

(5) గర్భకమలమునందు బుట్టు వ్యాధులవలనకూడ మట్టు కాకుండుట సంభవించుచున్నది. వానికి శస్త్రవైద్య మావశ్యకము గాన అనుభవముగల ఇంగ్లీషు వైద్యులకు చూపవలయును.

నానావిధ చికిత్సలు.

1. కాంజికము, నువ్వులు, మినుములు, సగము పెరుగు సగము నీళ్లు వేసిన మజ్జిగ, లేక పెరుగు వీనినినూరి సేవించినను, లేక జ్యోతిష్మతీఆకులు, నల్లఆవాలు, నల్లవస, వేగిసపట్ట వీనిని పచ్చిపాలతో మూడు దినములు త్రాగినను స్త్రీలకు రజః ప్రాదుర్భావము కల్గును.
2. చల్లారిన నల్లనువ్వుల కషాయమున బెల్లమువైచి స్త్రీలు త్రాగిన రజః ప్రాదుర్భావము కల్గును.
3. నువ్వులు, విరిగిపట్ట, పెద్దనోవు, వీనిని కషాయము కాచి, చల్లారినపిదప, బెల్లమువైచి స్త్రీలుమూడు దినములు పుచ్చుకొనిన రజః ప్రాదుర్భావము కల్గును.
4. చేదుసొరవిత్తులు, దంతి, పిప్పళ్లు, బెల్లము, యవక్షారము, బొంతజెముడుపాలు, వీనినిచేర్చి వర్తిచేసి యోనియందుంచిన రజః ప్రాదుర్భావము కల్గును.
5. ముద్దిపువ్వులను పదిచొప్పున అనుదినమును భక్షించి

న స్త్రీ రజస్వలా అగును.

6. పాలు, కవిరి, నెయ్యి, తేనె, పంచదార, వీనినికలిపి 10 దినములు రెండు పూటలయందు భక్షించిన స్త్రీ రజస్వలా అగును.

7. మామిడిచెక్కను ఆవుపాలతో నూరి త్రాగినను. యష్టిమధుకమును ఆవుపాలతో కలిపి త్రాగినను, తెల్ల గురివిందాకు, పాతబెల్లం వీనినినూరి గచ్చకాయ కంటె హెచ్చుగా నలుబది దినములు రెండుపూటలయందు పుచ్చుకొనినను. కన్నెకుమారి (వేళ్ళు) బెల్లము సమభాగముగా ఉశిరికాయంత నలుబదిదినములు రెండుపూటలును పుచ్చుకొనినను, స్త్రీ రజస్వలఅగును.

8. దానిమ్మపువ్వు, మంచిగంధం, అతిబల. నూరిపాలతో కలిపి త్రాగినను, చల్లారిన నువ్వులకషాయమున బెల్లంకలిపి త్రాగినను, తెల్లజిల్లేడుపువ్వు, బెల్లంనూరి ఇచ్చినను, ముసాంబ్రం 1¼ చి. ఇంగువ 1¼ చి. పన్నెండుమాత్రలు చేసి రెండుపూటలయందు రెండు మాత్రలు ఇచ్చినను, స్త్రీ రజస్వలా అగును.

9. వెర్రిపుచ్చ వేరును యోనియందు పదిదినములుంచుచువచ్చిన రజస్వలా అగును.

10. ఆదివారమున ముళ్లముస్తెలను సమూలముగ భక్షించిన ముట్టు అగును.

ఋతురక్తము బాగుగఅగుటకు.

2. ముసాంబ్రం 1 చి॥ నీటితో కలిపి పుచ్చుకోవలయును.

1. ఆకాకరదుంప, ఆకాకరాకు రసము కలిపి లోపలికివ్వవలయును. (ప్రదరచికిత్సలచూడుడు)

ఋతురక్తము జారీచేయునవి (ఋతుబద్ధహరములు):— అశ్మభేది, అవిసెవిత్తులు, అశోకవృక్షము, అతిపత్రికము, అక్కలకర్ర, ఆముదము, అడవికంద, ఇసుకతుమ్మ, ఈశ్వరిచెట్టు, ఉలవలు, ఓమము, కటుకరోహిణి, కాజీపూట్ తైలము, కుసుంబాచెట్టు, గండాఫిరోజా, గచ్చచిగుళ్ళు, గచ్చచెట్టు, గుగ్గిలము, గాడిదెగడపాకు, చిట్లాముదముచెట్టు, చేదుబాదాం, జిల్లేడుచెట్టు, జటామాంసి, తురకవేపచెట్టు, తెల్లమద్దిచెట్టు, దాల్చినచెక్క, నీరువావిలిచెట్టు, నువ్వులు, నువ్వులనూనె, నీరుల్లిపాయ, పతంగిచెట్టు, పిన్నదూలగుండచెట్టు, పుదీనా, పెద్దపల్లేరు, పెద్దపిల్లిపీచర, ప్రత్తిచెట్టు. బొంకెక్కనాకు. బొబ్బర్లు, బొక్కెనచెట్టు, భూతాంకుశపుచెట్టు, మంజిష్ట మదనానబచెట్టు, ముసాంబ్రము, మెంతికూర, మెంతులు, మాండూకబ్రహ్మి, వెదురు, వస, వెర్రిపుచ్చ, వెల్లుల్లి వెర్రిచాదరాని, సంపెంగచెట్టు, సదాపచెట్టు, సోపు, సీమగోరింటవిత్తులు.

ఋతురక్తమును శుభ్రపరచునవి:— అశోకవృక్షము, కాసినిగింజలు, దాల్చినచెక్క, బొబ్బర్లు, వెల్లుల్లి.

రుతుమతులగుటను క్రమపరచునవి:—ఉలవలు, జీలకర్ర, తుంగముస్తలు, నేలగుమ్ముడు చెట్టు, పెరుగుతోటకూర, వెలిగారము.

ఋతుశూలలకు.

1. కాకరాకు పసరు, మంచి ఇంగువ కలిపి బహిష్టయిన నాలుగుదినములు రెండుపూటలను పుచ్చుకొనిన యెడల మట్టుకడుపునొప్పి కుదురును. ఇచ్ఛాపథ్యం.
2. ఇంగువను పూటకు అయిదుచిన్నముల చొప్పన ఆవు వెన్నలో కలిపి ఈయవలయును. ఇచ్ఛాపథ్యం.
3 కాకరాకుపసరు 2 తు. నెయ్యి 2 తు. మిరియాల చూర్ణం ½ తు. నూరి ఈయవలయును. ఇచ్ఛాపథ్యం.
4. నొప్పివచ్చినప్పుడు పెద్ద కాకరాకుపసరులో పాతబెల్లం వేసి పుచ్చుకోవలయును. పథ్యం మూడుపొద్దులయందు చప్పిడి.
5. కాకరాకుపసరు గరిటెడు, నూనెగరిటెడు కలిపి బహిష్టయిన మూడుదినములు ఉదయాస్తమయములయందు పుచ్చుకోవలయును. పథ్యం ఆరురోజులు చప్పిడి.
6. తిప్పతీగ, సన్నాకులునూరి మూడురోజులు ఈయవలయును. ఇచ్ఛాపథ్యం.
7. గాడిదగడపవేళ్లు, పొట్టుతీసిన వెల్లుల్లి రెక్కలు, మిరియాలు, వీనినిసమభాగములుగ నూరి ఉదయము

న రోజు 1 కి తు ¼ చొప్పన సేవించి మంచినీళ్లను త్రాగవలయును. పథ్యంచప్పిడి, కందికట్టు, అన్నం ఆవుపాలు.

8. తురక వేపచెక్క రసమును పుచ్చుకొనినను, శొంఠి పొడుము 1 తు, గాడిదగడపాకుపసరు 1తు పచ్చిఆవుపాలతో కలిపి మూడుదినములు ఉదయముమాత్రము పుచ్చుకొనినను, మూరొక్కండాకు పసరు 8 చుక్కలు కలిపి 3 రోజులు 3 ముట్లవరకు ఇచ్చినను, ఋతుశూల మానును. చప్పిడిపథ్యం.
9. వేపాకుపసరు మిరియాలు కలిపి మూడురోజులు రెండుపూటలు యిచ్చినను, చిట్రేతవేళ్ళ రసము 2 తులాలు, చక్కెరపంచదార 2 తు, వీనిని కలిపి యిచ్చినను, ఋతుశూలలు మానును.
10 వడియగట్టిన రాతిసున్నపునీళ్లు, బెల్లము సరిగా కలిపి యిచ్చినను, ఆవువెన్నతో కొంచెము రాతిసున్నమును కలిపియిచ్చినను నొప్పిమానును.
11. రేగి ఆకులు 9, మిరియాలు 9, నూరి బహిష్టయిన మూడురోజులు ప్రతిపూట ఈయవలయును. పథ్యం చప్పిడి.
12. గొబ్బిచెట్టుయొక్క తూర్పుదిశయందున్న పదిచిగుళ్ళను బెల్లముతో కలియనూరి వాకిటనున్న మూడుదినములు ఈయవలయును. చప్పిడిపథ్యం.
13. తెల్లనీరుల్లి ఏకపాయను జమ్మిచిగురుతో నూరి 3 ది

నములు ఉదయము మాత్రను పుచ్చుకొనవలయును. చప్పిడిపథ్యం.

14. రాచఉశిరికచెక్క తు|| ½. సన్నావాలు తు|| ¼, నూరి పంచదారతో మూడు రోజులు రెండుపూటలయందు ఈయవలయును పథ్యం:—చప్పిడి బియ్యపు రొట్టెనుగాని గోధుమరొట్టెనుగాని పంచదారతో తినవలయును.

15. గాడిదగడపాకు, ఉప్పుదీనిని రోటదంచి కొత్తకుండలో పోసి వేయించవలయును. పిమ్మట ఆభస్మమును చిన్నగవ్వ ఎత్తున శొంఠి 4 తు|| కలిపి మూడు దినములు ఈయవలయును. ఇచ్ఛాపథ్యం.

16. మారకొండాకు ఎక వెల్లుల్లిపాయ, మిరియాలు వీనిని సమభాగములుగ నూరి కలువలనున్న మూడు దినములు ఈయవలయును. ఇచ్ఛాపథ్యం.

17. చంగల్వకోష్టును వేడినీళ్లతో గంధం తీసి చెవులో పోయవలయును.

18 సాంబ్రాణి 3 తు|| మెత్తగా నూరి వస్త్రకాళితము చేసి పూటకు అరతులము చొప్పున వేడినీళ్ళతో ఇయ్యవలయును.

19. రసకర్పూరం, పొంగించిన వెలిగారం, రాతిసున్నం, మిరియాలు, జీలకర్ర, శొంఠి, పిప్పలి వీనిని 2 చి||ల చొప్పున చూర్ణించి దానికి సమము పంచదారతో కలిపి 4 రోజులు మూడుముట్లవరకు ఈయవలయును. చప్పిడిపథ్యం.

20. ఇంగిలీకము 1 తు||ను తెచ్చి నిమ్మకాయలో నుంచి గుడ్డచుట్టి చీమమన్నునిచ్చి కుమ్ములో ఉడికించి పిమ్మట ఆముక్కను తీసి దానికి సమం లవంగాలు వేసి పూటకు ⅛ చి|| మాత్ర చొప్పున రెండుపూటలయందు 3 రోజులు ఈయవలయును.

ఋతుశూలహరములు:—అడవిమల్లె, గురజకాయ, గాడిద, గడపాకు, తురకవేపచెట్టు, రాతిసున్నము, సున్నము, సీమగోరింటవిత్తులు.

నెలకు రెండుమూడు మారులు వాకిటనుండు వారికి తేరెడుచెక్కను ఉశిరికాయంత ముద్దచేసి అందు 9 మిరియములు ఉంచి మూడురోజులు రెండు పూటలయందును రెండు మూడు దఫాలు ఈయవలయును. ఇచ్ఛాపథ్యం.

*అసృగ్దరము. (కుసుమరోగము.)

నిదానము, లక్షణములు:— పరస్పరవిరుద్ధములైన క్షీరములు మత్స్యములు లోనగువానిని భుజించుట, మద్యమును త్రాగుట, జీర్ణము కాకుండునపుడు మరల నాహారమును గొనుట అపక్వపదార్థములను భక్షిం

---

*శ్లో|| "తదేవాతిప్రసంగేన ప్రవృత్తమనృతావపి। అసృగ్దరం విజానీయా త్పురస్తాదుక్తలక్షణం"—అనగా ఋతుకాలము కానిసమయమున ఋతురక్తము (ఆర్తవము) అధికముగ పలుమారు స్రవించినయెడల అసృగ్దరమని తాత్పర్యము. 'అసృక్ దీర్యతే అస్మిన్నితి అసృగ్దరమ్' అను వ్యుత్పత్తి చేత రక్తము స్రవించునదియే అసృగ్ధరము.

చుట, గర్భస్రావము తటస్థించుట అమితముగ సంభోగించుట, అశ్వములు లోనగువానిని నెక్కుట మిక్కిలిగ నడచుట, శోకము జెందుట ఉపవాసములు ఈమొదలగువానిచేత శరీరమునందలి ధాతువుల క్షయింపజేసికొనుట, మిక్కుటమగు బరువు నుమోయుట, అభిఘాతము జెందుట, పవలు నిదురించుట, లోనగు హేతువులవలన వాతాదిదోషములు ప్రకుపితములై ప్రదరమును కల్గించును. § ప్రదరమునే అసృగ్దరమందురు. ఈరోగము వాతపిత్తకఫసన్నిపాతభేదములచేత నాలుగువిధములుగనున్నది. దీని అన్నిటియందును శరీరమున నొప్పులు, శూలతోగూడి యోనినుండి దుర్గంధయుక్తస్రావము, వెడలును. మఱియు రక్తస్రావము మిక్కుటమైన యెడల బలహీనము, శరీరము తిరుగుట, మూర్ఛ, దప్పి, మంట, ప్రలాపము, పాండుత్వము, తునికిపాటు, వాత

§ శ్లేష్మప్రదరమును 'లూకోరియా' (Leucorrhoea) అనియు, స్రావము రక్తమై ఎక్కువగ వెడలిన 'మెనర్హేజియా' (Menorrhagia) అనియు, రక్తస్రావము తక్కువై యొకమారెక్కువగను ఇంకొకమారు తక్కువగనుండిన 'డిస్మెనూరియా' (Dismenorrhoea) అనియు, హూణవైద్యులు పిలుచుచున్నారు. కాబట్టి 'లూకోరియా' 'మెనర్హేజియా' 'డిస్మెనూరియా' అను మూడిటికి ప్రదరమనునది సామాన్యనామముగ నెంచబడినట్లు తోచుచున్నది.

దోషమువలన గలుగు సమస్తరోగములు, జనించును. రూక్షము, అరుణమునై నురుగుతోగూడి మాంసమును కడిగిన నీటివలెనుండు రక్తము స్రవించుచు, వాతదోషముచేత గల్గు బాధలు కలిగియున్నయెడల వాతజాసృగ్దరమనియు; పీతవర్ణమైనను నీలవర్ణమైనను రక్తవర్ణమైనను కలిగి యుష్ణమై పిత్తముచేత జనించిన పోటులోనగు బాధలతోగూడి రక్తము అధికముగ స్రవించిన పిత్తజాసృగ్దరమనియు, అపక్వరసముతో గూడి బూరుగులోనగు వృక్షముల బంకవలె పాండురవర్ణమైనను, మాంసమును కడిగిన నీటి రంగైనను కలిగినరక్తము స్రవించినయెడల కఫజాసృగ్దరమనియు తేనె నెయ్యి హరిదళము వీనివర్ణములగలిగి మూలగవలె చిక్కనై సీనుగువంటి దుర్గంధము కలిగినరక్తము స్రవించినయెడల సన్నిపాతజాసృగ్దరమనియు, తెలియవలయును. కడపటివిధము మిగుల అసాధ్యము. మఱియు, దప్పి, జ్వరము, క్షీణరక్తము, బలహీనము, కలప్రదరము మిక్కిలి అసాధ్యము.

డిస్మెనూరియా' (బాధకము) అనునది ఒకజాతి ప్రదరము. ఇది అనేకవిధములు, కొన్నిటికి నడుమునందును, నాభికిక్రిందను, ప్రక్కలను, వక్షమునందును, పోట్లుండును. కొన్నియెడల ఆర్తవస్రావము నెలపొడవునను లేక రెండుమాసములవఱకును అగుచునే యుండును. ఒకవిధమునందు నేత్రములు, అరచేతులు, యోని, వీనియందు మంటయున్నట్లు

తోచును. బంకతోగూడిన ఆర్తవస్రావములు వెడలుచుండును కొన్నిసమయములందు ఆర్తవస్రావము నెలకు రెండుపర్యాయము లగుట ఒకవిధమునందు మనస్తాపముకల్గుట, శరీరము బరువుగనుండుట, మిక్కుటముగ ఆర్తవము వెడలుట, అరకాళ్ళు అరచేతులు మంటగనుండుట, నానాటికి కృశించుట, నాభిక్రిందుగ పోట్లుపుట్టుట. ఈలక్షణములు కనబడును. కొన్నియెడల మూడునాల్గుమాసముల కొకమారు ఆర్తవస్రావము గనుపట్టును. మఱియొక విధమునందు. ఎక్కువదీర్ఘమగు వ్యవధానముల యందు ఆర్తవము స్రవించుచుండును. స్రవించునపుడు స్రావము తక్కువనగును. స్తనములు బరువై జారును. శరీరము కృశించును పోట్లుగలుగును.

చికిత్సలు.

1. తామరపుష్పముల రేకులు, మంచిగంధము, యష్టిమధుకము, తిప్పసత్తు, పంచదార వీనిని సమముగ వరిబియ్యపు కడుగుతో నూరి ఎండబెట్టి చూర్ణించి, చూర్ణమునకు సమముగ పంచదార కలిపి పూటకు ఒక తులము చొప్పున ఈయవలయును.
2. తామర మొగ్గలరసము దీనిని, ఆవునెయ్యి, పంచదార కలిపి త్రాగవలయును.
3. తెల్లగన్నేరువేళ్ళ చూర్ణమును పాలతో కలిపి త్రాగవలయును.

4. ఉత్తరేణిఆకు, మిరియములు పెరుగుతో కలిపి త్రాగినను, త్రిఫలరసమును పంచదారతో కలిపి త్రాగినను, ప్రదరము మానును.
5. తమలపాకులరసం అరసోలెడు, మిరియాలుపది, తెల్లవుల్లిపాయలు 20, వీనిని లేహ్యపక్వముగ వండి నాలుగుదినములు ఉదయమున సేవించవలయును.
6. పెద్దగోవును చూర్ణముచేసి నేతితో పుచ్చుకొనిన యెడల పోటుగల ప్రదరరోగములు మానును.
7. అడ్డసరపాకు స్వరసమునుగాని, తిప్పతీగె స్వరసమునుగాని త్రాగిన శ్వేతప్రదరములు మానును.
8. ఉసిరికాయల చూర్ణములోగాని, రసములోగాని, తేనెవేసి పుచ్చుకొనిన శ్వేతప్రదరములు మానును.
9. ఉసిరికవిత్తులను ఉదకముతో నూరి కల్కముచేసి తేనె చక్కెరవేసి కలిపి మూడుదినములు ప్రాతఃకాలమున స్త్రీ పుచ్చుకొనిన శ్వేతప్రదరములు మానును.
10. గంగరావి చిగుళ్ళు, ఇంగువ, పిప్పళ్ళు వీనినినూరి లోపలికియ్యవలయును.
11. పచ్చివెలగకాయ, జీలకఱ్ఱ, చక్కెరపంచదార వీనిని సమభాగములుగ నూరి పూట 1 కి నిమ్మకాయంత ఉండచొప్పున రెండుపూటల లోపలకు పుచ్చుకొనవలయును.
12. వేడమొత్తు వంగభస్మము, అరతులం తంగేడుగింజల

చూర్ణమును నాలుగుడబ్బులయెత్తు గేదెపెరుగులో కలిపి మూడుపూటలు ఈయవలయును. ఇచ్ఛాపథ్యం.

13. ఉత్తరేణి సమూలమును చితుకగొట్టి రసము తీసి ఆ రసములో పెరుగును కలిపి లోపలికి పుచ్చుకొనిన ప్రదరములు మానును.

14. యఱ్ఱగజ్జేరు యఱ్ఱకుసుమకు, తెల్లగజ్జేరు తెల్లకుసుమకు; వీని వేళ్ళను మూడు మిరియాలతో నూరి పూట 1 కి ఇందుపగింజలంత 5, 6 పూటలు పుచ్చుకొనవలయును. చప్పిడిపథ్యం.

15. తామరమొగ్గలు, శ్రీగంధం, చిఱ్ఱివేళ్లు, యష్టిమధుకం, శుద్ధిచేసిన రసాంజనము వీనికి సమభాగము పంచదార కలిపి నూరి తేనెతో లోపలికి పుచ్చుకొనవలయును.

16. మిరియాలు తులం, వేపయిగుళ్ళు వీనిని మెత్తగా నూరి కుంకుడుగింజంత మాత్రలజేసి ప్రతిపూట నాలుగుడబ్బులయెత్తు రెండుపూటలు గేదెపెరుగుతో పుచ్చుకొనేది. ఈ విధముగా 8 దినములు పుచ్చుకొనినయెడల స్త్రీపురుషుల నవరంధ్రములలో ఎచ్చటనుండి రక్తము పడుచుండినను నిమ్మళించును. ఇచ్ఛాపథ్యం.

17. గుడ్డమునిని మూడువ్రేళ్ళకు వచ్చినంత మంచితీర్థములో వేసి రెండుపూటలయందు 4, 5 దినములు ఈయవలయును. ఇచ్ఛాపథ్యం.

18. ములిపెంపలివేళ్లు 1 తులం, కలితో నూరి 7 దిన

ములు పుచ్చుకొనిన తెల్లకుసుమమానును. పథ్యం చల్ల అన్నం.

19. తెల్లగుడ్డమసి, రససింధూరం జేగురురాయి నూరి వెన్నతో కలిపియిచ్చిన తెల్లకుసుమమానును.

20. మామిడిచెక్క రసం 4 తులములు కవిరి ½ తు కలిపి యిచ్చిన తెల్లకుసుములు మానును.

21. లక్క 2 తు॥ లవంగములు 5 తు॥ నాయింటవేళ్ళు 5 తు॥ ఉత్తరేణివేళ్ళు 6 తు॥ వీనిని ఒకగుండజేసి 1½ శేరు నీటిలో వేసి 4తులములుగ కాచి చిన్నం శతపుటాభ్రక సిందూరమును వేసియిచ్చిన తెల్లకుసుములు మానును. పథ్యం చప్పిడి పాలు అన్నం.

22. పైడిపత్తిఆకురసం తు 4, మేడిచెక్క రసం తు 4, వరిపిండి తు 12, కలిపి రొట్టెజేసి కాల్చియిచ్చిన తెల్లకుసుమ మానును.

23. నేలతాటిగడ్డలు, చండ్రచెక్క, ఉసిరికపప్పు, పల్లేరు, నేరేడుచెక్క, పిల్లిపీచరవేరు, వీనిని సమభాగములుగ దంచి కషాయముగాచి త్రాగిన అస్థిస్రావము ప్రదరము, ప్రినాహిక, రక్తపిత్తము, శీఘ్రముగ హరించునని ఆయుర్వేదమునందు వ్రాయబడెను.

24, దీపద్రాక్షపండు, సింధూరము వీనిని తేనెతో మర్దించి మాత్రలజేసి 5 మాసములు సేవించిన కుసుమరోగమును, అస్థిస్రావములను నిస్సంశయముగ నశింపచేయునని సింధూరమణిదర్పణమునందు వ్రాయబడియెను.

25. ఎలుకపెంటికలు 1 తులం, పంచదార 1 తులం, వీనిని చూర్ణించి తగుమాత్రం పాలతో కలిపి పుచ్చుకొనిన సర్వప్రదరములుమానును అని యోగతరంగిణీ గ్రంథమునందు వ్రాయబడెను.

26 దర్భవేళ్ళనుగాని, నేలయుసిరిక చూర్ణమునుగాని, బియ్యపుకడుగుతో నూరి, మూడుదినములు పుచ్చుకొనిన ప్రదరరోగములు మానును.

27. తరిపక్వమైన మేడిపండ్లచూర్ణమును సమముగ పంచదారతో జేర్చి ప్రతినిత్యము ఒక తులంచొప్పున తేనెతో సేవించిన సమస్త కుసుమ రోగములు మానును.

28. దర్భవేళ్లను బియ్యపు కడుగుతో నూరి పుచ్చుకొనినను, అరటిపండునందు నెయ్యివేసిపిసికి భక్షించినను రక్తప్రదరములు మానును.

29. పోకపత్తిమసి, వళాగ్రిపు పోకచెక్కమసి, మజ్జిగతో కలిపి యిచ్చిన రక్తప్రదరములుమానును.

30. నల్లవుప్పిచెక్క లేక ఆకు తు 2, వెల్లుల్లిరెక్కలు 2, ఆవుదల్ల 8, తు॥ నూరికలిపి యిచ్చిన రక్తకుసుమలు మానును.

31. తామరతూడు ముక్కలు, ఆవునేతితో పూటకు తులంచొప్పున వేయించి యిచ్చిన రక్తకుసుమలు మానును. పథ్యం ఆవుపెరుగుఅన్నం.

32. వేయించిన శనగపిండి, పంచదార, జీలకర్ర వీనిని చూర్ణించి ఉదయమున ఆవునేతితోను రాత్రివెన్నతోను యిచ్చిన రక్తప్రదరములు మానును.

33. కాడిగచెక్కరసం, పంచదార, దాల్చినచెక్క కలిపి యిచ్చిన రక్తప్రదరములు మానును.

34. యర్రకలువదుంపచూర్ణము మిరియాలు. గసగసాలు, కురంజీవాము వీనిని నూనెతో నూరి 6 మాత్రలు చేసి మూడుదినములు యిచ్చిన రక్తప్రదరములు మానును. ఇచ్ఛాపథ్యం.

35. సుగంధి, యర్రకలువదుంపచూర్ణము, పంచదార, నెయ్యి వీనిని తు $\frac{1}{4}$ చొ॥ మిరియాలు, నల్లజీలకర్ర జీలకర్ర, శొంఠి, లవంగాలువీనిని $\frac{1}{2}$ తు చొ॥ వేసి నేతితో కలిపి పూటకు తు 2 చొ॥ యిచ్చిన రక్తప్రదరములు మానును. పెసరపప్పు, ఆవుచల్ల అన్నం పథ్యం.

36. వెలమసంధివేళ్లనుగాని లేక ప్రత్తివేళ్లనుగాని బియ్యపు కడుగుతో నూరి పుచ్చుకొనిన పాండుప్రదరములు మానును.

37. తాటికమ్మలమసి, మిరియాలు, పంచదార వీనిని నీళ్ళలో కలిపి త్రాగిన తెల్లజీరలు మానును.

38. పచ్చజొన్నలు, తాడికాయలు, గుంటగలగరాకు, వాము, వీనిని సమభాగములుగ గ్రహించి గుంటగలగరాకు రసమున నూరి పంచదారతో కలిపి యిచ్చిన రక్తప్రదరములు మానును.

39. వాము, గుంటగలగరాకు సమూలం, వీనిని సమభాగ

ములుగ గ్రహించి గుంటగలగరాకురసముతో నూరి యిచ్చిన రక్తప్రదరములు మానును.

40. జీరకావలేహము:—జీలకఱ్ఱ ప్రస్థము 1, పాలు ఆఢకము 1, లోహభస్మము ½ ప్రస్థము నెయ్యి ½ ప్రస్థము, వీనిని నొక పాత్రియందునిచి మందాగ్నిచే పాకము చేసి, లేహ్యముగ దించుకొని, చల్లారిన పిదప ఒక ప్రస్థము తెల్లచక్కెర వైచి పిదప దాల్చిన్ని, లవంగపత్రి, యేలకులు, నాగకేసరములు, పిప్పళ్ళు, శొంఠి, ఓమము, తుంగముస్తలు, వట్టివేరు, దాడిమచర్మము, రసాంజనము, ధనియాలు, పసపు, చేదుపొట్లు, వెదురుప్పు, తవక్షీరి వీనిని ప్రత్యేక ప్రత్యేకముగా చూర్ణము చేసి దినమునకు ఒకటికి రెండు రూపాయల యెత్తు తీసికొని పైలేహ్యములో మిశ్రమము చేసి భక్షించిన ప్రమేహము, ప్రదరరోగము, జ్వరము, అశక్తత, అరుచి, శ్వాస, దాహము, తృష్ణలు, పోవును.

41. పుష్యానుగచూర్ణము:—అగపశొంఠి రసాంజనము తుంగముస్తలు, నేరేడు, మామిడి వీనిలోపట్టలు, కాచివేళ్లు, కొండపిండివేళ్లు, మంజిష్ఠ, తామరకేసరములు, మారేడుపిందెలు, బూరగబంక, లొద్దుగచెక్క, నాగకేసరములు, కావిరాయి, శొంఠి, కాయఫలము, మిరియాలు, రక్తచందనము, పెద్దమానిపట్ట, ఆరెపువ్వు, ద్రాక్ష, యష్టిమధుకము, మద్దిపట్ట, కొడిశపాలవిత్తులు, అతివస, వీనిని పుష్యమీనక్షత్రమునందు సంగ్ర

హించి ప్రత్యేక ప్రత్యేకముగ చూర్ణము చేసి సమభాగములుగ తీసికొని ఆచూర్ణమును బియ్యపుకడుగులో వైచి కల్కము చేసి వానిలో తేనెవైచి పుచ్చుకొనిన అర్శ, అతిసారము, రక్తప్రవాహిక, బాలురకు జనించెడి క్రిమిరోగములు, స్త్రీలకు కలిగెడి యోని తాపము, యోనిరోగము, రజోదోషములు, నలుపు, యెరుపు, పసుపు, వర్ణములుగల సర్వప్రదరరోగములు నివర్తియగునని చరకమునీంద్రు(ఆత్రేయులు) జెప్పిరి.

42 ముద్గాదిఘృతము:—పెసర మినుము సమూలము కషాయము పెట్టి అందు సన్నరాష్ట్రము, చిత్రమూలము, తుంగముస్తలు, పిప్పళ్లు, వీనిని చూర్ణమును చేసి పైన చెప్పిన కషాయములో వైచి అందు మారేడుపండు, నెయ్యి, వీనిని తగుమాత్రము చేర్చి ఘృతపక్వముగా కాచి స్త్రీ పుచ్చుకొనిన రక్తప్రదరరోగము మానును.

43 శాల్మల్యాదిఘృతము:-బూరుగుపూలరసము కోలపొన్న గుమ్మడి వీనివేళ్ళు, చందనము, వీనికల్కముగాని స్వరసముగాని జేసి అందొక ప్రస్థము ఆవునెయ్యివైచి ఘృతపాకవిధిగ గాచి పుచ్చుకొనిన ప్రదరము హరించును. బలము, అగ్నిదీపనము కల్గును.

44 అశోకఘృతము.-ఆవునెయ్యి 4 సేర్లు, 2 సేర్ల అశోకవృక్షపుబెరడును 16 సేర్ల నీటిలో చాతుర్భాగావశేషముగా గాచిన కషాయము 4 సేర్లు, 2 సేర్ల జీలకఱ్ఱను 16 సేర్ల నీటిలో చాతుర్భాగావశేషముగ గాచిన కషాయము 4 సేర్లు, బియ్యపు కడుగు

4 సేర్లు, మేకపాలు 4 సేర్లు, నల్లగుంటగలగర, గుంటగలగర వీనిస్వరసము 4 సేర్లు, జీవకము ఋషభకము, మేద, మహామేద, కాకోలి, క్షీరకాకోలి, పిల్లిపెసలు, కారుమినుములు, అతిమధురము, రసాంజనము, అశోకవృక్షపు వేళ్లు, ద్రాక్ష, పిల్లితేగలు, చిరిగూరవేళ్లు ఇవి దినుసు 1 కి 4 తులములు, పైన సుదాహరించిన అన్నివస్తువులను ఘృతపాకవిధిగ గాచి చల్లార్చి దానికి ఒక సేరు పంచదారను కలపవలయును. ఈ ఔషధము బాధతోగూడిన ప్రదరమును హరింపజేయును, పుష్టిని కలిగించును, బలమును హెచ్చించి ముఖవికాసమును వృద్ధిపఱచును.

45 హింగ్వాదితైలము:— ఆవనూనె 4 సేర్లు, ఇంగువ అస్సభేది, సైంధవలవణము, శొంఠి, అతివస, చిత్రమూలపువేళ్ళు, కలబంద, సముద్రపునురుగు, (సొరపి) కర్పూరము, యవక్షారము, సజ్జక్షారము, పొంగించినవెలిగారము, పసుపు, మానిపసుపు, ఈదినుసులన్నియు గలిసి 1 సేరు, వీనిని కలిపి తైలపక్వవిధిగా తైలమునుకాచి స్త్రీజననాళయామముపైన రాచిన ఋతురక్తస్రావము కల్గును, పొట్టతో గూడిన కఠినమగు ఆర్తవస్రావము శాంతించును.

46 అశోకారిష్టము:— 12½ సేర్ల అశోకవృక్షపు బెరడును

256 సేర్ల నీటిలో చాతుర్భాగావశేషముగ గాచిన కషాయమును బాగుగ వడియగట్టి అందు 25 సేర్ల పాతబెల్లమును కల్పి అందు 16 పలముల ఆరెపువ్వు, నల్లజీలకఱ్ఱ, ముస్తలు, శొంఠి, మానిపసుపు, యెఱ్ఱకలువ వేళ్లు, కరకతాడి ఉసిరికలు, మామిడిటెంకలోనిజీడి, జీలకఱ్ఱ, అడ్డసరపువేరు బెరడు, రక్తచందనము, వీనిని దినుసుకు 1 పలము చొ॥ చూర్ణమును, కలిపి ఒకకుండలో నునిచి మూతనుమూసి మాసమువరకు నిలవ యుంచవలయును. పిదప నిర్మల వస్త్రమున వడియగట్టి తడవకు 4 తులములచొప్పున పగటిపూట రెండు మూడు పర్యాయములు పుచ్చుకొనిన రక్తప్రదరము, జ్వరము, రక్తపిత్తము, అర్శోరోగము, అగ్నిమాంద్యము, అరుచి, సెగ, శోఫరోగము, ఇవి హరించును.

47. ప్రదరారిరసము:— శుద్ధిచేసినరసము 1 భా, గంధకం 1భా, నాగభస్మము 1భా. వీనికి సమముగ *రసాంజనము— 8 భా. అన్నిటికిసమము లొద్దుగపట్టచూర్ణము 6 భాగములు— వీనిని కల్వములోవేసి అడ్డసరపురసముతో ఒకదినము మర్దించి రెండు వల్లప్రమాణముల మాత్రలనుచేసి తేనె అనుపానముతో స్త్రీలుపుచ్చుకొనిన దుస్సాధ్యమైన ప్రదరరోగము, రక్తాతిసారములు, హరించును.

శ్వేతకుసుమరోగహరములు:— నేలతాడిగడ్డ, క[illegible]మి, మోదుగపువ్వు, అగరుశొంఠి, లొద్దుగ, తామరగడ్డ,

జావిత్రి), అరటిగడ్డ, వల్లేరు, తుంగముస్తలు, నేరేడువిత్తులు, మామిడిముట్టెలు, చల్లగడ్డ, తామరకేసరములు, కలువగడ్డ, నేలవుసిరిక, యష్టిమధుకము, తిప్పతీగె, లోనగునవి. కుసుమరోగ హరములు:—అగ్నిచెట్టు, అరటికాయ, అరటిచెట్టు, అశోకవృక్షము, ఆబువ్వచెట్టు, ఏపిచెట్టు, ఏలకులు, కర్రనూనె, కలువదుంప, కాంచనవృక్షము, గైరికద్వయము, చీనావంచదార, చిలకతోటకూరచెట్టు, తగరభస్మము, తిప్పతీగెచెట్టు, తుత్తనాగము, దశమూలి, దేవదారుచెట్టు, నల్లమందు, నాగకేసరాలు, నైడివత్తిచెట్టు, పాఠచెట్టు, పాలసుగంధి, పెద్దదూలగొండ, బొంతఅరటిపండు, మర్రిఊడలు, మంచిగంధము, మానిపసపు, ముషిణిగింజలు, సోడిచెట్టు, మామిడిచెక్క, శ్రీగంధము, సన్నావాలు, సర్పాక్షిచెట్టు, సున్నము, సూరేకారము, యర్రకలువదుంప, ఉసిరికాయ, నల్లకలువగడ్డ, పన్నీరు, మాంసరోహిణి మొదలగునవి.

పథ్యము.

పాతమంచిబియ్యము, పాతచోడిపిట్టు, కందిపప్పు, పెసరపప్పు, మసరపప్పు, ఆవుమజ్జిగ, ఆవునెయ్యి, పొట్లకాయ, బీరకాయ, లేతరటికాయ, బెండకాయ, నక్కదోసకాయ, పొన్నగంటికూర, పెరుగుతోటకూర, మెంతికూర, అరటిపువ్వు, నల్లఆనపకాయ, బూడిదగుమ్మడికాయ, మేకమాంసము, దానిమ్మపండు, ద్రాక్షపండు, ఖర్జూరకాయ, నేరేడుపండు, పంచదార, తేనె మొదలగునవి.

అపథ్యము.

క్రొత్తబియ్యము; మోటుబియ్యము, సెనగలు, ఉలవపప్పు, ఉలవకట్టు, పెరుగు, కోడిమాంసము, వంకాయ, మునగకాయ, గోరుచిక్కుడుకాయ, చిక్కుడుకాయ. చేపలు, ఎండుచేపలు, నూనె, పిండివంటలు, శాక పైత్యము గురుత్వముచేయు పదార్థములు లోనగునవి.

యోనిరోగములు.

నిదానము:—మిథ్యాహార విహారాదులవలనను, దుష్టార్తవముచేతను, తల్లిదండ్రుల శుక్రశోణిత దోషములవలనను, పూర్వజన్మకర్మకృతపాపశేషము వలనను, ఇరువది విధములగు యోని వ్యాపత్తులు (రోగములు) జనించును.

యోనిరోగ వివరణము.

(అ) వాతజయోని రోగములు 5.

1. ఉదావర్తయోనివ్యాపత్తు:— యోనిద్వారమునుండి నురుగుతో గూడిన ఆర్తవము మిక్కిలి కష్టముచేత వెడలునది.
2. వంధ్యాయోనివ్యాపత్తు:—ఆర్తవము నశించి సంతానము గలుగకుండునది.
3. విప్లుతయోనివ్యాపత్తు. (కందూలయోని):—యోనిని కడుగకుండుటచేత దానియందు క్రిములుపుట్టి దురదతో గూడియుండును. అకస్మాత్తుగ గలిగెడు దురదచేత సంభోగమునందు మిక్కిలి పీడయును

కలుగును. ఈ వ్యాధియందు వాతముచే జనించువేదన ఎల్లప్పుడును వ్యాపించి యుండును.

4. పరిప్లుతయోని వ్యాపత్తు:— పిత్తప్రకృతిగల స్త్రీ పురుషునితో సంగమము సల్పునపుడు తుమ్మును తేపును అపుటవలన వాయువు పిత్తముతో గూడి యోనిని ఉబ్బునట్లుచేయును. యోనిని తాకిన నొప్పెత్తును. నీలముగను, పచ్చగను, రక్తము నొప్పితోగూడ స్రవించును. పొత్తికడుపు, కడుపు, బడపుగనుండును. విరేచనమగును. అరోచకము కలుగును. పిరుదులందును గజ్జలయందును పోట్లుకలుగును. జ్వరము వచ్చును.

5. వాతలాయోని వ్యాపత్తు:— యోని మిగుల కర్కశమై కఠినముగనుండి వాతముచే గలుగు బాధలు విశేషముగ నుండును.

(b) పిత్తజయోనిరోగములు. 5.

6. లోహితక్షయయోని వ్యాపత్తు.— రక్తము అధికముగ స్రవించుటచేత యోనియందు విశేషముగ మంట కలిగి రక్తము నశించును.

7. వామినీయోని వ్యాపత్తు.— గర్భాశయమునందుండు శుక్లమును గర్భధారణ దినమునకు ఆరవనాడుగాని, ఏడవనాడుగాని, నొప్పితోగాని, నొప్పిలేకగాని, యోనిముఖమునుండి స్రవించును.

8. ప్రస్రంసినీయోని వ్యాపత్తు.— వాతముచే పీడితమై

మిగుల కష్టముగ స్రవించునదియై స్వస్థానమునుండి రక్తమును స్రవింపజేయునది.

9. పుత్రఘ్నీయోని వ్యాపత్తు.— గర్భము మాటిమాటికి నిలచి పలుమారు జారి పడిపోవునది. ఇది రక్తక్షయముచే గల్గును.

10. పిత్తయోని వ్యాపత్తు.— తాపపాకజ్వరములు కల్గును.

పైన వివరించిన లోహితక్షయ, వామిని, ప్రస్రంసిని, పుత్రఘ్నియను నాలుగు వ్యాపత్తులయందును పిత్తముచే జనించు ఓషచోషాది వేదనలు విశేషముగ గల్గును. ఈ పిత్తజయోని రోగములు దాహపాక జ్వరములచే పీడింపబడిన నీల అసిత వర్ణములుకల ఆర్తవమును స్రవించుచుండును అని కొందరు ఆయుర్వేదవేత్తలు అభిప్రాయపడిరి.

(c) కఫజయోనిరోగములు. 5

11. అత్యానందయోని వ్యాపత్తు.— మైథునముచే సంతోషము కలుగకుండునది.

12. కర్ణినీయోని వ్యాపత్తు.— అకాల మైథునము వలన వాయువు కఫరక్తములతో గూడినదై యోనియందు రజోమార్గమున కడ్డముగ తామరమొగ్గవలె కట్టునది.

13. ఆచరణయోని వ్యాపత్తు.— సంభోగకాలమున పురుషునికంటె ముందు స్త్రీ మైథున క్రియనుండి విరమించుకొనునది.

14. అతిచరణయోని వ్యాపత్తు.— పురుషునికంటె దీర్ఘకాలమైథునేచ్ఛ గలిగియుండునది.

15. శ్లేష్మలయోనివ్యాపత్తు.— యోని జిగటగను మిక్కిలి దురదతోఁగూడి శీతలమై యుండునది.

పైన నుదాహరించిన అత్యానంద, కర్ణిని, అచరణ, అతిచరణ, యోనివ్యాపత్తులయందు కఫముచే గలుగు దురదలోనగు బాధలు మిక్కిలిగ నుండుననియు, ఆచరణ అతిచరణయోని వ్యాపత్తులయందు పుత్రోత్పాదకబీజములు నిలువవనియు, గ్రహింపవలయును.

(d) సన్నిపాతయోనిరోగములు. 5.

16. షండీయోనివ్యాపత్తు.— ఋతుమతి గాక స్తనములు జనింపకుండి సంభోగసమయమున యోని మిగుల కర్కశమై యుండునది.

17. అండలియోనివ్యాపత్తు.— గొప్ప మేహనముగల పురుషునితో సంభోగించుటవలన గ్రుడ్డువలె యోని ద్వారమునుండి బయలువెడలునది.

18. మహతీయోనివ్యాపత్తు.— యోనిద్వారము గొప్పదిగ నుండునది.

19. సూచివక్త్రయోనివ్యాపత్తు.— యోనిద్వారము మిక్కిలి స్వల్పముగ నుండునది.

20. సర్వజయోనివ్యాపత్తు.— త్రిదోషలక్షణముల విశేషముగ గలిగి యుండునది.

N. B. మిక్కిలి వృద్ధినొందిన మేహనముగల పురుషునితో నధికముగ రూక్షశరీరముగల స్త్రీయును, బలహీనమైన స్త్రీయును, బాలికయు, మిక్కుటముగ సంభోగించినయెడల వాతము ప్రకుపితమై యోనియందు చేరియో

నిరోగములను కలిగించునని సుశ్రుతమున వ్రాయబడియెను.

చికిత్సలు.

వాతప్రకోపమువలన గలిగిన యోని వ్యాపత్తులయందు వాతహరఘృత సేవనము ప్రయోజనకారిగ నుండును. తిప్పతీగె, త్రిఫలములు, దంతి, వీనికషాయముతో యోనిని కడుగవలయును. పిత్తప్రకోపమువలన గలిగిన యోనివ్యాపత్తులయందు పిత్తహరక్రియల జేయవలయును. నేతిలో ముంచిన దూదిని భగమార్గమున నుంచుట ఆవశ్యకము. శ్లేష్మప్రకోపజనితయోని వ్యాపత్తులయందు ఆర్ద్రమును నుష్ణమును పుట్టించు మందుల నుపయోగింపవలయును.

చికిత్సలు.

1. తులసివేరును మెత్తగనూరి నీటియందు కలిపి త్రాగిన యోనిశూలలు హరించును.
2. పుట్టమీద పుత్తరేణివేరును తెచ్చి మెత్తగానూరి మేకనెయ్యి కలిపియిచ్చిన యోనిశూలలు హరించును.
3. నేపాళరసం, వేపగింజలలోనిపప్పు, ఆముదపుగింజలలోనిపప్పు వీనిని ఘుటికలుచేసి యోనియందు వుంచుకొనగా యోనిశూలలు హరించును.
4. పొగాకు రసమును యోనికి లేపనముచేయగా యోనిశూలలు హరించును.
5. వెర్రిపుచ్చవేరును మేక నేతితో పక్వముగ వండి యోనిపై లేపనముచేయగా యోనిశూలలు హరించును.

6. శిలాజిత్తు 1 చిన్నం, రెండవమారు కడిగిన కడుగు రెండు డబ్బులయెత్తు, చక్కెర పంచదార, వీనిని కలిపి లోనికిచ్చిన యోనియందలి దురద హరించును.

7. తిప్పతీగె, కరక, తాడి, ఉసిరిక, నేపాళపువేరు వీనిని కషాయము పెట్టి ఆ కషాయమును యోనిపైన ధారగా విడిచి ప్రక్షాళమును గావించిన యోనియందలి దురద మానును.

8. సైంధవలవణము, తగరము, చెక్కర. వెంపలి, దేవదారు వీనికషాయములో నూనెను జేర్చి తైలమును గాచి ఈతైలములో దూదినితడిపి యోనిలోనునిచిన విప్లుతమను యోనిరోగము హరించును.

9. గుంటగలగరరసములో బియ్యముగడిగిన నీటినిజేర్చి శర్కరతో బుచ్చుకొనిన ఎల్లప్పుడు చీముస్రవించెడి యోనిరోగము హరించును.

10. ఉసిరికాయరసముతో శర్కరను జేర్చి 10 దినములు పుచ్చుకొనిన యోనియందుండు దాహము హరించుటయేగాక యోనిని చల్లబడజేయును.

11. నువ్వులనూనెలో వేపకలుకలను వేయించి బీజములను పారవైచి వెచ్చగానుండు నూనెచే యోనిని గాచిన శైత్యసంబంధమగు యోనివ్యాధిహరించును.

12. తామరతూడులను వానిపుష్పములను తుండించి ఆవుపాలచేతను ఆవునెయ్యిచేతను చక్కగా మర్దించి ఉండలనుజేసి యోనియందు 10 పర్యాయములు ఉంచిన కన్యయొక్క యోనివలెనుండును.

13. మోదుగుపువ్వులు, మేడిఫలములు, తిలతైలము తేనె, యివి సమభాగములు. వీనిని చక్కగానూరి యోనియందు లేపనంబొనరించిన గాఢీకరముగానుండును.

14. మామిడివేరు, తేనె, సాకతికర్పూరము, వీనిని చక్కగానూరి భగమునకు లేపనంబొనరించిన నది కఠినముగా నుండును.

15. మునగపుష్పములు, కాచు, కరకకాయలు, జాజికాయలు, మాయుఫలములు, (మాజూఫలములు) వగరుపోకలు, వీనిని చూర్ణించి యోనియందుంచిన యోని గాఢీకరముగా నుండును.

16. మామిడి, నేరేడు, మారేడు, మాదీఫలము, వీనిచిగుళ్లు, వెలగాకు, అతిమధురము, జాజిపూవులు, వీనిని ఘృతమునందువేసి యెండలో కాగబెట్టి యోనియందుచరిమిన అందలి దుర్గంధము మానును.

17. పొంగించినపటిక, అవిశపువ్వు, మాయఫలములు వీనిని చూర్ణించి వస్త్రములో పొట్లముకట్టి యోనియందుంచిన భగము కఠినమగును.

18. ప్రత్తిచెట్టువేరును మందాగ్నిచే కషాయముగాగాచి ప్రక్షాళన మొనర్చిన యోని గాఢీకరముగా నుండును.

19. బూరుగబంకను గాని, గంజాయినిగాని, పొట్లము కట్టి యోనియందుంచినను లేక పెరుగుతో కడిగినను యోని గాఢీకరము జెందును.

20. పిప్పళ్ళు, మిరియాలు, మినుములు, చల్లగడ్డ, చెంగల్వకోష్టు, సైంధవలవణము వీనినినీళ్ళతో నూరి వస్త్ర

మునకు లేపనము జేసి బొటనవ్రేలంత వత్తి చేసి యోనియందుంచిన శ్లేష్మముచే గలిగిన యోనిరోగములు శమించును.'

21. న్యగ్రోధాది కషాయము.—జువ్వి, మఱ్ఱి, తుమ్మ, రేగు, ప్రబ్బలి, నందివర్ధనము, మామిడి, మొరలి, అతిమధురము, తెల్లలొద్దుగ, యెఱ్ఱలొద్దుగ, యిప్ప, అత్తి, రావి, గంగరావి, అందుగ, కరక, కడిమి, మద్ది వీనిపట్టలు, జీడిగింజలు వీనిని కషాయముపెట్టి పుచ్చుకొనిన స్త్రీకి మలనిరోధము, యోనిదోషము, తాపము, వ్రణము, మేదోరోగము, అస్థిభంగము, మేహరోగము, విషదోషములు, శమించును.

22. బావంచివిత్తులు, దేవదారు, మంచిపసుపు, వేపాకు వీనిని సమభాగములుగ నూరి యోనియందు లేపనము చేసిన యోనిశూలలు హరించునని అశ్వినీకల్పము నందు వ్రాయబడియెను.

23. వెలుల్లిపాయలు, కరుదూతము, పాపర, వాయువిడంగములు, వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి నేలవాలకపండ్ల రసముతో నూరి యోనియం దేడుపర్యాయములు లేపనము జేసిన యోనియందు క్రిమిశూల నిస్సంశయముగ హరించును.

24. లఘుఫలఘృతము.—వచ్చనిపూలుగల ములుగోరింట నల్లనిపూలుగల ములుగోరింట, కరక, తాని, ఉసిరికలు, తిప్పతీగె, గలిజేరు, దంతిలపువేళ్లు, పసుపు, మానిపసుపు, సన్నరాష్ట్రము మోద (అతి

మధురము), చల్లపిల్లిగడ్డలు వీనిని కల్కము జేసియుం దొక ప్రస్థము నెయ్యి నేతికి నాలుగింతలు ఆవుపాలు, నేతికి నాలుగింతలు నీళ్లు, పోసి ఘృతపక్వముగా కాచి వడియగట్టి యోనిశూలగల స్త్రీలును, మైథునాదులచే పీడితమగు యోనిగల స్త్రీలును, పిత్తయోని, విభ్రాంతయోని, షండయోని గల స్త్రీలును, గర్భధారణము గాక యుండెడి స్త్రీలును, సేవించిన వారికి కల యోనిరోగములన్నియు నశించి యోని స్వస్థానమున జేరి యతిశీఘ్రముగ గర్భధారణమును గలుగ చేయునని శార్ఙ్గధరసంహితయందు వ్రాయబడియెను.

యోనిశూల హరములు.

దుస్తుపుచెట్టు, మందారపుష్పం, కురాసాని వాము, ప్రత్తిచెట్టు, కర్పూరము మొదలగునవి.

అస్థిస్రావము.

లక్షణము:—రక్తము తెల్లగగాని లేక పొచ్చగు పచ్చని రంగుగల నీలవర్ణముగగాని లేక తేటగగాని గలదై దుర్గంధముగ యోనిమార్గముగ వెడలిన అస్థిస్రావమనబడును. ఇది అస్థులయందలి మజ్జనాకర్షించి ప్రేగులయందు శోషనుశూలను కలుగజేయునని మాధవనిదానమున వ్రాయబడియెను.

[illegible] ఈ వ్యాధిసంభవించినప్పుడు జ్వరముగాని, లేక యుపద్రవములుగాని, లేక శ్వాసగాని, లేక మహోపద్రవములు కలిగియుండిన అసాధ్యము, లేకుండిన సాధ్యము.

శతావరీఘృతము:-ఆవునెయ్యి 8 ప్రస్థ, పిల్లిపీచరవేళ్లరసము 2 అఢకములు, బర్రెపాలు అఢకము, పల్లేరురసము 1 ప్రస్థము, మినుపకట్టు 1 ప్రస్థము, ఇటుల వీనినెల్లగట్టి బావలో బోసి అందు గూడపాల, యష్టిమధుకము, ద్రాక్షపండు, శ్రీగంధము, వట్టివేరు, కొడిసెపాల, తుంగముస్తలు, తామరతూండ్లు, కాకోల్యాది గణములో జెప్పబడిన ద్రవ్యములు, ఖర్జూరపండు, తామరకేసరములు, మంజిష్ఠ, నల్లకలువదుంపలు, అనువానికల్కమును దినుసుకొక్కొక్క కర్షము చొప్పున గలిపి పక్వముగ గాచి వడియగట్టి అందు పంచదారగాని, తేనెగాని, యొక ప్రస్థముగలిపి సేవించిన ప్రదరము, అస్థిస్రావము, అంతర్దాహము, రక్తపిత్తము, క్షీణరేతోదోషము, పిత్తరోగము, మూత్రకృచ్ఛ్రము, క్షయ, ఉన్మాదము, దప్పి, వీనిని హరింపజేయుటయేగాక శరీరపుష్టినిబహు గలుగజేయును.

ముసల్యాదికషాయము.—నేలతాటిగడ్డలు, చంద్రచెక్క, ఉసిరికపప్పు, పల్లేరు, నేరేడుచెక్క, పిల్లిపీచరవేరు, వీనిని సమభాగములుగ దంచి కషాయముగాచి త్రాగిన అస్థిస్రావము, ప్రదరము, ప్రవాహిక, రక్తపిత్తము శీఘ్రముగ హరించును. (ప్రదరరోగము చూడుము)

యోనిదోషహరములు.

నేలతాటి, పచ్చకర్పూరము, తాళకము, ఉసిరిక, చల్లగడ్డలు, బిల్లగింజలు, పినుగుపల్లేరు, చక్కెర, ఏలకులు, ద్రాక్ష, విప్పతీగె, తామరగడ్డ, తామరకేసరములు, వట్టివేరు, దానిమ్మచెట్టు, పన్నాబాలు, గంటుభారంగి, అశోక

వృక్షము, కానుగచెట్టు, దర్భ, నవాసాగరము, సదాపచెట్టు, సొండిచెట్టు, పాతనెయ్యి, వెలిగారము. ఇందులో పాతనెయ్యి పురాణయోనిరోగమును హరించును.

యోనిలోనిమంట తాపమును హరించునవి.

దర్భ, మందారపుష్పము, కురాసానివామము, వెలిగారము మొదలగునవి.

రక్తస్రావము.

1. మొగలిచన్నులరసం, పసుపుచూర్ణం గ 11, రాతిసున్నం గ 5, నూనె గ 1, మిరియాలు గ $1\frac{1}{2}$, వీనిని కలిపి ప్రాతఃకాలమున బుచ్చుకొనిన స్త్రీలకు రక్తస్రావము మానును.
2. సిరుల్లిగడ్డలు (పుట్టమట్టితో పురంబెట్టినవి,) శొంఠిపొడి, మిరియపుపొడ, పోకంత కలిపి పుచ్చుకొనిన రక్తస్రావము మానును.
3. గద్దచిగుళ్ళు 7 పుల్లిపాయలు, 10 మిరియపుగింజలు, వీనిని నూరి నూనెతోయిచ్చిన రక్తస్రావము మానును.
4. తాళిసపత్రి, ఉసిరికపప్పు, తుంగముస్తలు, వీనిని కషాయము కాచి పంచదారతో పుచ్చుకొనిన రక్తస్రావము మానును.
5. తెల్లగన్నేరు వేరు పాలతో త్రాగిన యోనిరక్తముకట్టును. యోనిమీద చల్లనినీటిని ధారగాబోయవలయును.
6. మామిడిటెంకలోని జీడిపప్పు, పిప్పళ్ళు వీనిని కలిపి త్రాగిన రక్తస్రావము కట్టును.

7. నేరేడుచెక్కను మేకపాలుపోసి చితుకగొట్టి రసము తీసి అందు పంచదార, తేనె, నెయ్యి కలిపి రెండు పూటలు యిచ్చిన విస్తారముగనగు రక్తస్రావము మానును.

8. కాకరాకు, వెల్లుల్లి, శొంఠి, మిరియాలు, బెల్లం, సమభాగములుగనూరి లోపలికి యిచ్చిన రక్తశూలలు మానును.

9. దూలగొండివేరుచు కషాయముపెట్టి దానితో కడిగిన రక్తస్రావము హరించును.

10. పెసరపూవులు, చంద్రచెక్క, కరకకాయ, జాజికాయ, అగరుశొంఠి, పోకలు వీనిని ప్రత్యేక ప్రత్యేకముగా చూర్ణించి వస్త్రఘాలితము పట్టి ఆ చూర్ణమును యోనియందుంచి కొనిన యోనిస్రావము మానును.

యోనిరక్తస్రావహారములు.

నేరేడుచెక్క, మఱ్ఱి, రావి, చంద్ర, అత్తి, వీనిచెక్కలను, తుంగముస్తలు, చల్లగడ్డలు, లక్క, దాసాని, శ్రీగంధము, అరటిపువ్వు, టెంకాయపువ్వు, నేలయుసిరిక, తామరకేసరములు, చెఱుకు, సైంధవలవణము, పసుపు, కలువదుంప, బూడిదగుమ్మడికాయ, కురువేరు, అరటిచెట్టు జనపచెట్టు, చామ, నీటిప్రబ్బలి, నేలగుమ్మడు, పగడపుతీగచెట్టు, మేడిచెట్టు, గంధకర్పూరి, చింతగింజలు, మదనానబండు, మామిడిటెంక, పటిక, నాగజెముడు, నల్లకలువగడ్డ, సర్పాక్షిచెట్టు, పులుగుడుచెట్టు, దర్భ, సౌవీరాంజ

నము, నల్లమందు, ముత్యములు. లోనగునవి

యోనికందకము.

నిదానము.—పగలునిదురించుట, కడుక్రోధమును, శ్రమనుజెందుట, అతిమైథునమందు ప్రవర్తించుట, నఖదంతాదులవలన యోనియందు గాయముతగులుట, యీకారణములవలన యోనియందు వాతాదిదోషములు ప్రకోపించి చీము, రక్తము అనువానితో సమానమగు వర్ణము నిమ్మపండుయొక్క ప్రమాణముగలదై గుండ్రముగనుండు మాంసపు యుంటలను గలుగ జేసిన యోనికంద మనబడునని మాధవ నిదానమున వ్రాయబడియెను.

ఇది నాలుగు విధములు.

1. వాతజయోనికందము.— రూక్ష విపర్ణముగలిగి పగిలియుండును.
2. పైత్తికయోనికందకము.— దాహయుక్తముగ ఎఱ్ఱగ తాపయుక్తముగ నుండును.
3. కఫజయోనికందకము — నీలపుష్పవర్ణముగ కండూయుక్తముగ నుండును.
4. సన్నిపాతజయోనికందము.— వాత పిత్త శ్లేష్మ లక్షణయుక్తముగ నుండును.

చికిత్సలు.

1. మాహిసాక్షి, చింతపండు వీనిని నూరి ఉడికించి యోనికి రాచిన యోనికందములు మానును.
2. కావిరాయి, వాయువిడంగములు, పసుపు, కాచు

ఫలము వీనిచూర్ణములను తేనెతో మర్దించి యోనియందుంచిన యోనికందరోగము హరించును.

3. ఎలుకమాంసమును సన్ననితునుకలజేసి వానిని నూనెలోవైచి, ద్రవించి తైలములో గలియువఱకు గాచి, దానిలో వస్త్రమునుతడిపి యోనియందు ధరించిన లజ్జాకర యోనికందము హరించును.

4. నక్కచేదు, లొద్దుగుచెక్క, చింతపండు, వీనిని నూరి యుడికించి రాచిన కందరోగము మానును.

5. తిప్పతీగె, త్రిఫలములు, దంతివేరు, వీనికషాయముతో పిప్పళ్ళు, మిరియాలు, మినుములు, పిల్లిపీసర, చెంగల్వకోష్టు, సైంధవలవణము, వీనినినూరి వస్త్రమునకు బట్టించి బొటనవ్రేలిలావంత వత్తిజేసి యోనియందు ధరించిన యోనికందకము హరించిపోను స్వచ్ఛముగ నగును.

వంధ్యారోగము,

నిదానము.—స్త్రీపురుషులకురక్తదోషము, పైత్యదోషము, వాతదోషము, శ్లేష్మదోషము, సన్నిపాతదోషము, అభిచారదోషము, దేవద్రోహదోషము, గ్రహకోపదోషము అను నీయెనిమిది దోషములుసహజముగ జనించును. అందువలన స్త్రీ గొడ్రాలగును.

ఇది నాలుగువిధములు.

(1) జన్మవంధ్య.—సంతానమే గలుగకుండుస్త్రీ.

(2) కాకవంధ్య.—ఇద్దరు సంతానములం బడసి గొడ్రాలగుస్త్రీ.

(3) కదళీవంధ్య.—ఒక సంతానమునుబడసి గొడ్రాలగుస్త్రీ.

(4) మృతవంధ్య.—మృతశిశువులగనుస్త్రీ.

N. B. ఈవ్యాధివిషయమయి అనేక సుప్రసిద్ధులగు వైద్యుల అభిప్రాయములను యీక్రింద వ్రాయుచున్నాము. స్త్రీవంధ్యయగుటకు అనేక కారణములుకలవు. గర్భకోశము ముందునకుగాని వెనుకకుగాని ప్రక్కలకుగాని తొలగుటచేతను, దానియందుండుబలము క్షీణించుటవలనను, అందు దుర్మాంసము పెరుగుట గర్భముఖద్వారము ఎక్కువగా తెరువబడి వెడల్పుగలిగియుండుట స్త్రీపురుషుల శుక్లశోణితములు పలుచనగా నుండుట అతిసంభోగము ప్రదరరోగము లోనగువ్యాధులు గలిగియుండుట, గర్భకమలము శుష్కించిగాని స్థూలముగాగానియుండుట, కర్పూరమును నెక్కువగా వాడుట, వీనివలన సంతానము గలుగకుండుట సంభవించుచున్నది. మఱియు వయఃకాలము పూర్తిగానుండనట్టియు, అతిత్రాగుబోతు లయినట్టియు, అజీర్ణముచేత చిరకాలమునుండి మిగుల బాధపడుచున్నట్టియు శరీరారోగ్యము బాగుగాలేనట్టియు పురుషునివీర్యమునందు సంతతిని కలుగజేయుశక్తియుండనేరదు. ఇంతియేగాక వీర్యపతన తరుణమున స్త్రీఇటు అటు పొరలుట, లేచిదుముకుట, తటాలున లేచుట, లోనగు కారణములవలనకూడ వంధ్యాత్వము సంభవించుచున్నది. మఱియుస్త్రీపురుషులిరువురిలో నెవరిలోపములవలన సంతానము కలుగకుండునో యీక్రింది విధమున దెలిసికొనవచ్చునని కొందరు చెప్పెదరు.

1. సమానబలముగల మట్టియందు మంచిసెనగలనువిత్తి ఆయాచోట్లయందు స్త్రీపురుషుల మూత్రములవిడిచి నయెడల నెవరిమూత్రమువలన మొక్కలు మొలవకుండునో వారిబీజమందే లోపమున్నదని యెంచనగును.

2. ఆనపచెట్టు మొదటను మూత్రములవిడిచిన యెవరి మూత్రమువలన చెట్టుచచ్చునో వారియందు లోపమున్నట్లు పరిగణింపవలెను.

N. B. ముట్టుఅయి స్నానము చేసిన తరువాతకొందరు స్త్రీలకు యోనియందు ద్రవము కానుపించును. వారికి గర్భమునందు పురుషబీజము పడినవెంటనే ఆబీజము అందు నిలువజాలక వెలికిజారును. దానంజేసి సంతతి గలుగ నేరదు.

చికిత్సలు.

1. యోనినుండి పుల్లనివాసన గలద్రవము స్రవించిన యెడల సంభోగమునకు పూర్వము 25 తు॥ నీటియందు 1 తు॥ సముద్రపుఉప్పును కలిపి యోనియందు పిచికారి చేయవలయును. కొవ్వు విశేషముగా పెరిగి సంతానము కలుగనియెడల శరీర పరిశ్రమ చేయవలయును.

2. ఏనుగుమూత్రమును లోపలకు పుచ్చుకొనినయెడల వంధ్యాత్వముపోవును.

3. కుందేలుమొక్కగాని, పోకమొక్కగాని, చేతకట్టులో గుడ్డనుతడిపి యోనియందుంచిన దానియందలి పుల్లని వాసనగల ద్రవము కూర్చుడి పురుషేంద్రియ

ము పడినపుడు నిలువక జారిపోవుటవలన నేర్పడు వంధ్యాత్వము నశించును.

4. ఏనుగుదంతపుచూర్ణమును వస్త్రఘాళితము చేసి దానికి సమముగ పటిక బెల్లమును కలిపి పూటకు $\frac{3}{4}$ తులం చొ॥ 7 దినములు పుచ్చుకొనవలయును. 3 దినములు పురుషసంభోగమును విడువరాదు.

5. మంచికస్తూరి గుంజయెత్తు, నల్లమందు జాజికాయ, కుంకుమపువ్వు, ఇవి దిన్సు ఒకటింటికి రెండుమాషములయెత్తు, గంజాయిఆకు 4 మాషములు, బెల్లము 10మాషములు, 8 పాకచక్కలు, లవంగములు వీనిని చూర్ణించి మాత్రలకట్టి బహిష్టయి స్నానమయిన తరువాత మూడుదినములు తినిపించవలయును. ఇంతియగాక గంజాయిఆకు పొడుమును మూటగట్టి యోనియందు గర్భకమలసమీపమున నుంచవలయును. రాత్రియందు తీసి పురుషసంభోగమును చేయవలయును. 3 దినములు ఈవిధముగా నాచరింపవలయును. ప్రథమమున జేసినపుడు గర్భిణికానియడల రెండవపర్యాయము బహిష్టయి స్నానము చేసినతరువాత విరేచనౌషధమునిచ్చి పైనచెప్పిన చొప్పున జరుపవలయును.

6. వెలుపలనున్న మూడుదినములు రోజు 1 కితులంచొ॥ నాగకేసరములునూరిఆవునేతితో కలిపితినవలయును.

7. స్నానముజేసినరోజుఉదయమున, గొడ్డుఆగాకర దుంపను, ఆవునేతిలో వేయించి సేవించవలయును.

8. అరటిచెట్టులోరసము శే $\frac{1}{4}$; పంచదార తు 2; సురేకారం చి 2; వీనిని కలిపి 2 రోజులుమాత్రముయిచ్చేది.

9. కాకరాకుపసరు గుంటగలగరరసం 1 కి తులంచొ॥ మిరియాలు పదినూరినూనెలోకలిపియియ్యవలయును.

10. తెల్లగజ్జెరువేరు నూరి 3 రోజులు సేవించవలయును.

11. నేలఉసిరిక, రెడ్డివారినానుబాల ఆకునూరి ఆవుపాలతో సేవించవలయును.

12. నేలఉశిరిక, మంచితులసి, నల్లకాంచన చిగుళ్లు, నేలవేమాకు, వీనిరసము సమముగచేర్చి స్నానమయిన రోజున ఉదయమున యియ్యవలెను.

13. దినము 1 కి సాంబ్రాణిఆకురసం తు 4; మిరియాలు తు $\frac{1}{2}$; దిగువాయినూనె తు 2, కలిపి వీనిని 3 రో॥ ఉదయము ఈయవలెను. ఉప్పు, పులుసు వర్జితం. మధురాన్న భోజనము. ఈ ప్రకారం 3 ముట్లవరకుయియ్యవలెను.

14. జీలకర్ర, పంచదార, మిరియాలు, తంగేడుచిగుళ్ళు, పూతురుబుడమాకు, ఇవి 1 కి రెండుతులంచొ॥ చూర్ణించి దిగువాయినూనెలోకలిపి స్నానమయినరోజుమొదలు పదిరోజులు ఈయవలయును.

15. గర్భాముకలుగక నుండునట్టిస్త్రీ, ఆముదపువిత్తులు, మాదీఫలపువిత్తులు, వీనినినూరి, నేతిలోమిళితము చేసి పుచ్చుకొనిన, గర్భామునుధరించును.

16. నల్లనువ్వులు, త్రికటుకములు, గంటుబారంగి వీని కషాయముగాచి బెల్లముతో 14 రోజులుపుచ్చుకొనిన రజోదర్శనము కలిగి, వంధ్యాదోషము పోవును.

17. త్రికటుకములు, నాగకేసరములు, వీటిని సమానములుగా చూర్ణించి ఋతుకాలమునందు ఆవునేతితో 3 దినములు పుచ్చుకొనిన స్త్రీలకు గర్భధారణము గలుగును.

18. గర్భిణీస్త్రీలు ప్రతిదినము, లేతైన మోదుగు పత్రములను ఆవుపాలతో నూరిపుచ్చుకునిన అతిపరాక్రమవంతుడగు పుత్రుడుజనించును, అని భావప్రకాశలో వ్రాయబడియెను

19. లేత రావిపూడలు, తెల్లజీలకర్ర, మయూరశిఖి వీటిని చూర్ణించి, ఋతుకాలమునందు ఆవుపాలతో పుచ్చుకునిన పుత్రోత్పత్తిగలుగును.

20. నక్కెరగింజలు, ఆవాలు, గంజాయి, వన వీటిని నుదకముతో నూరి 5 దినములు పుచ్చుకునిన స్త్రీలకు రజోదర్శమయి వంధ్యారోగము శమించును.

21 నీరుగొంతిమిడిగింజలు, చేదుఆనగపుకాయ, రావిచెట్టుచెక్క, బెల్లము, మణిశిల, యవక్షారము, వీటినన్నిటిని సారాయితోనుడికెంచి, బట్టలోపొదిగి వత్తినిగావించి యోనిలోనుంచిన తత్కాలమునందే రజోదర్శమయిపిమ్మట వంధ్యాదోషము శమించును.

22. తెల్లవెంపలివేయను చూర్ణించి 1 తులమును అవుపాలతో మూడురోజులుపుచ్చుకొనిన గర్భధారణమగును.

23. పెన్నేరుగడ్డ కషాయమునందు ఘృతము, పాలుకలిపి పక్వముచేసి ఋతుస్నానదినమున స్త్రీపుచ్చుకొ

నిన గర్భమును ధరించును.

24. పిప్పళ్లు, అల్లము, మిరియాలు, నాగకేసరములు, వీటిని ఘృతమునందు వేసి పక్వము చేసి స్త్రీ పానము చేసిన గర్భమును ధరించును.

25. విష్ణుక్రాంతయోగము:— విష్ణుక్రాంత సమూలమును నీడనెండించి చూర్ణము చేసి బర్రెపాలతో భావన జేసి బర్రెవెన్నతో 7 దినములు ఋతుకాలమునందు కాక వంధ్య సేవించిన శుభప్రదమగు సంతానము గలుగును. మఱియును పలుమారు గర్భమును ధరించుచుండును.

26. మంజిష్ఠాది ఘృతము:— మంజిష్ఠ, యష్టిమధుకము, నల్లకలువ, చిన్నములక, పెద్దములక, రేణుకలు, పెన్నేరుగడ్డ, తిప్పతీగ, చేదిపొట్లు, వెలగ, ఇంగువ, గ్రంథితగరము, చంగల్వకోష్టు, పసుపు, తామరతూండ్లు, జీలకర, గచ్చపలుకులు, నారికేళము, అడ్డసరము, నేలగుమ్ముడు, కాకిదొండ, వీటిని సమభాగములుగ రసముదీసి, నేతిలో వైచి ఘృతపక్వముగ గాచి సేవించిన వంధ్యాత్వము, మృతవంధ్యాత్వము హరించి గర్భము కలుగును.

కల్యాణఘృతము:— పెద్దపాపర, త్రిఫలములు, మామిడివిత్తులు, దేవదారు, మారేడు బుడము, మయాల్యకుపొన్న, కురదగోండి, పసుపు, మ్రానిపసుపు, సుగంధిపాల, నల్లసుగంధిపాల, త్రికటుము,

నల్లకలువగడ్డలు, ఏలకులు మంజిష్ఠ, దంతివేరు, దాడిమచిగుళ్ళు, వాయువిడంగములు, కోలపొన్న, చంగల్వకోష్టు, శ్రీగంధము, లవంగపత్రి, తాళిసపత్రి, పెద్దములక, చిన్నములక, జాజిపువ్వులు, అను నీ 26 ద్రవ్యముల సమభాగములుగ నూరి కల్కము జేసి నాలుగింతలు నీళ్లు, ఘృతము 1 ప్రస్థముగలిపి ఘృతావశేషముగ గాచి పంచదార తేనె, గలిపి, సేవించిన అపస్మారము, జ్వరము, కాసము, శోష, అగ్నిమాంద్యము, క్షయము, వాతరక్తము, పీనసు, త్ర్యాహిక, చాతుర్థిక జ్వరములు, సర్వమూత్రకృచ్ఛ్రములు, విసర్ప తాపము, దురద, పాండురోగము, ఉన్మాదము, ఇరువది మేహములు, జ్వరములు, భూతావేశము, చింత, స్వరభంగము, కామము వలన గలిగిన రోగములు హరింపబడును. దీని సేవన వలన ఆయుర్వృద్ధి, బలము గలుగుటయేగాక అభాగ్యము పాపము, బ్రహ్మరక్షస్సుసహ సర్వగ్రహములు నా... గును. మఱియు వంధ్యాస్త్రీ గర్భమును ధర

వంధ్యాదోషహారములు:— కాకిదొండ రచెట్టు, కోలపాలకూర, గొడ్డుఆగాకరచెట్టు, కష్టుపుచెట్టు, నాగకేసరాలు, పద్మకము, పెద్దకల్లేరు, పొగడచెట్టు, కద్రిజడచెట్టు

గర్భిణీవ్యాధులు

సామాన్య వికృతులు

N. B.—గర్భధారణము సహజధర్మమగుట వలన నాసమయమున సంభవించు సామాన్య వికృతులు భయజనకములగు వ్యాధులు కావు. అనుదినము స్త్రీదేహమున నెదుగుచున్న గర్భగోళము, అందలి పిండము, లోపలనుండు అవయవములను, నరములను, రక్తనాళములను, అదుముచుండుటవలన నిట్టిలోపములు కలుగుచున్నవిగాని మరియొకటి కాదు. ప్రసవానంతరము అదుముట తగ్గిన వెంటనే యట్టిలోపములు నివారించును గాన గాఢమగు ఔషధముల వానికి వాడ జనదు.

1. వమనములు.

నిదానము:—ప్రాతఃకాలమునందలి జబ్బు అనగా నోరు రుచితప్పియుండుట, ఓకరవచ్చినట్లుండుట, దీనిని
గర్భముతో గూడ గలుగు లక్షణమని తలచెదరు. ఇది గర్భ
వ మరునాడు ప్రారంభించుచున్నది. అనేకచో
ర్భధారణమైన 4, 5 వారములలో ఉదయ
జనానంతరమున గాని యీ అరుచి పొడ
పిండచలన మారంభించిన తరువాత నిది
దేశములలో నీ అరుచి మొదట గలిగి
రమాసములలో కానుపించును. గర్భ
ఎనపుడును, మిక్కిలి పెద్దదిగ గర్భము

న్నపుడును, గర్భజలము (Liquor Amnis)తో గర్భ మిక్కిలిగ పెరిగినపుడును, చివరమాసములయందలి
కష్టముగనుండును. గర్భమునకును, జీర్ణకోశమున
కరసము దాయమునకును గల యన్యోన్య సంబంధ
న నిట్టిది కలుగుచున్నదని వృద్ధవైద్యులు అభి
పడిరి.

మరియు, ఆహారము, వస్త్రములు ధరించుకొనుట పరిశ్రమ మొదలగు శరీరధర్మముల గర్భవతి అతిక్ర
టచేత గర్భాశయమందలి నాడులు క్రమము తప్పియుం
రమున కదంతటను మెదడునుండియు, వెన్నెముక
నరములు వ్యాపించి అవియొకదానితో నొకటి
గలసికొని తపాలతంతుల సమూహములవలెనుం
గాక గర్భాశయమునందును కడుపునందును అవి
యుండుట వలన నీరెంటిలో దేనికి తొందరకలిగినప్పటి
రెండవదానికి లోపము తటస్థించును. కనుక నే
యమునందు మంట మొదలగునవి కలిగినపుడును.
మలబద్ధమైనపుడును, తలనొప్పులు, అజీర్ణము, వాతశూల
లగు వ్యాధులు కలుగుచున్నవి.

నురుగుదబ్బ (Bile duct) జబ్బుగానుండుటచేత పిత్తోద్రేకమును కలిగించు వస్తువులను భుజించుటచేత పైత్యరోగములు కలుగును. పైత్యము అతిశయించుటవల
కరింత, ఎక్కుడు బాధ, మాటిమాటికి తలనొప్పుట,
ము వెగటుగనుండుట, నరములయందు నొప్పికలుగు

ట, నిద్ర, బడలిక, యివి సంభవించును.

గర్భధారణ కాలమున పలుమారు సంభోగము చే
ట ప్రాతఃకాలపు జబ్బునకొక ప్రబలమగు హేతువు.
వలన జననేంద్రియములయందు నెత్తురు మితిమీఱి చేర
నుటయు, నరములయందుండు సత్తువ తగ్గుటయు, కలు
అందువలన ఓకరింతవచ్చినట్లు మనస్సునకుదోచును. గ
శయము చాలదినములనుండి కదలి ముందుకొత్తుచుండిన
లేక అందువ్రణము లేచినపుడును సంభవించు ఓకరింత క
నుటకు కష్టము. పిత్తముచేత కలిగినపుడు సులువుగ జీర్ణింపద
గిన ఆహారములను పుచ్చుకొనవలయును. మాధుర్యము క
ప్వ్రగల పదార్థములను, పుల్లని పండ్లదినుసులను తినుటస
ము. తెల్లవారుఝామున తోచు కడుపుబీదరకు ఒ
టు వేడినీటినిగాని, కాగినపాలనుగాని పుచ్చుకొన
ను. సులువుగజీర్ణించునట్టియు, ద్రవరూపమైనట్టియు,
రముల కొంతకాలమువరకు తీసుకొనుచుండవలయు
నిమ్మపండ్లరసమునుగాని, ఇతర పుల్లనిపండ్లనుగాని, భు
చినయెడల నవిరుచ్యముగానుండుటయేగాక లోపలజీర్ణ
గాక నిలువయుండు ఆహారముల జీర్ణింపజేయుటకు
ప్రయోజనకారులుగనుండును.

చికిత్సలు.

వమనము కొద్దిగానున్నయెడల ఔషధము నీయరాదు.
ఎక్కువగానున్నను త్వరగా ఔషధము నీయతగదు.
మిగుల బాధగానున్న దుర్బలమైకడుపునకు ఆహారపట్టనపు వే

వలయును. లేక నల్లమందును నీటితోగాని, ద్రాక్షసారా యితోగాని కలిపిరాయవలయును. నల్లమందును బొత్తిగా లోపలకీయరాదుగాని తగుమాత్రను వాసన జూపవచ్చును. ఉదయమున తేయాకునీళ్లలోగాని, పాలలోగాని, సున్నపుతేట నీరును కలిపి త్రాగించుటమంచిది. నిమ్మకాయపులుసును కూడ నీళ్లలోవేసి త్రాగించవచ్చును. తేలికగా జీర్ణించువస్తువుల నీయవలయును. వమనమును అరాత్తుగా కట్టించుట మంచిదికాదు.

1. మారేడువేరు, పేలాలు, కురువేరు, వట్టివేరు, వీనినుండి కల్కముదీసి త్రాగించిన గర్భిణిస్త్రీలకు వాంతులు హరించును.
2. ద్రాక్షపండు, అతిమధురము, వట్టివేళ్లు, మారేడువేళ్లు, పేలాలు, వీనికషాయమును త్రాగించిన వాంతులుహరించును.
3. ధనియాలను బియ్యపుకడుగుతో నూరి కల్కముజేసి అందు శర్కరనుకలిపి త్రాగించిన గర్భిణీస్త్రీలకు చర్దిరోగము మానును.
4. సిందూరభూషణము —శుద్ధిచేసిన రస గంధకములు, అభ్రకం, వెలిగారం వీటిని సమభాగములుగ వేసి నల్లవుమ్మెత్తరసముతోను, అల్లపురసముతోను, 1రోజు మర్దించి పూటకు చిం4 చొప్పున జీలకర్ర పంచదార, ఆవునెయ్యతో కలిపి యిచ్చిన వైకల్యములు పోవును. జీలకర్రతో నిచ్చిన వాంతులు కట్టును.

అరటిపండు, నల్లమందుతో కలిపియిచ్చిన గ్రాహణి కట్టును.

5. కార్బొనేట్ ఆఫ్ మెగ్నీషియా (Carbonate of Magnesia) 15 గ్రేయిన్సు, లాడినం (Laudinum) 10 బొట్లు, వీనిని ఒక ఔన్సునీళ్లలో కలిపి రోజుకు 3 పర్యాయములు నీయవలయును.
6. బిస్మతు (Bismuth) 5 లేక 9, 10 గ్రైయినులు నీళ్లలో కలిపి రోజుకు 3 పర్యాయములీయవలయును.
7. సోడావాటరును యిప్పించిన లాభముకల్గును.
8. ఇపికాక్వినావైన్ (Ipecacuanha wine) ఒక చుక్కను కొంచెము నీటిలో వేసి గంటకొకమారుగాని లేక దినమునకు మూడుమారులుగాని బాధ ఎక్కువగలేనపుడు పుచ్చుకొనినయెడల మంచిగుణమిచ్చును. అందువలన మేలొందినవెంటనే నీ వ్యాధి కనుపించినయెడల ఇటు అటు తిరుగకముందే యీమందును ఒకపర్యాయము పుచ్చుకొనిన చర్ది, అరోచకము మానును.

9. ఉప్పనిమందు.

బైకార్బనేటుఆఫ్సోడా (Bicarbonate of soda) 2 ఔన్సులు (oz), టార్టారిక్ ఆసిడ్ (Tartaric Acid) 1½ ఔన్సు (oz), పంచదార Powdered suger) ½ ఔన్సు (oz), రొకేల్ సాల్టు Rochelle Salts) ½ ఔన్సు వీనిబాగుగా కలుపవలయును.

డోసు.— 1, 2 చెంచాల (Tea Spoonfuls) ను ఒకటుంబ్లరు నీడి లేక చన్నీళ్ళను. లెమన్ జూస్ (Lemon Juice) ఒక చెంచాతోగాని లేకుండాగాని పొంగుచుండగా పుచ్చుకొనవలయును.

(2) గుండెలలోమంట.

నిదానము.—గర్భమును దాల్చిన మొదటి నెలలోగాని, కడపటిమాసములయందుగాని భోజనము వీలుగానుండనిహేతువుచేతను, సుఖమార్గములకు దిగులువలనను, మలబద్ధమువలనను, కడుపులో మంటకలుగును. అరుచి వాడమును. తేపుగాని, డోకుగాని వచ్చినప్పుడు [illegible] లేక పుల్లనినీరువచ్చును. భోజనసమయమున కడుపునొప్పివచ్చును. వ్యాధి బలముగనున్న యెడల చేతులు కాళ్లు గట్టిగనుండును. ఒడలువణకును. చెమటపోయుచుండును. [illegible]గముండదు. మరియు గర్భస్థ శిశువు జీర్ణావయవములను నొక్కినపుడు తిరుచుగ నీమంట మొదలగునవి కలుగును.

చికిత్స.

మొదటి మాసమున మంట కలిగినయెడల భోజన పదార్థముల మార్చుచుండవలయును.

సున్నపుతేటనీరు 1 తులమును, నీరు [illegible] తులములను కలిపి పూటకు 2 తులముల చొప్పున దినమునకు మూడుమారులిచ్చిన నోటవెంబడివచ్చు పుల్లనినీరుతగ్గి, గుండెలలో మంట శమించును.

[illegible] 48వ పేజీలో వమనములకు చెప్పబడిన 9వ నెంబరు

ఉప్పని మందును వాడవచ్చును.

2. ఫ్లూయిడ్ మెగ్నీషియా (Fluid Magnesia), ఆసిడ్యులేటెడ్ సిరప్ ఆఫ్ రోజెస్ (Acidulated Syrrup of Roses) 1 గరిటెడు; వీనిని కలిపి పుచ్చుకొనిన యెడల రుచిగా నుండి గుండెలలో మంట మొదలగు వానికి నుపశమించును.

(3) పులితేపులు, వాతము.

1. మారేడుకందము, మారేడునల్లి లేక పాదిరిపట్ట, శొంఠి యీ రెండింటిలో దేనిమైన కషాయము పెట్టి చల్లారిన పిదప పుచ్చుకొనిన గర్భిణీవాతము పోవును.
2. ఆరోమాటిక్ స్పిరిట్సు ఆఫ్ అమ్మోనియా (Aromatic Spirits of Ammonia) 20 చుక్కలను కొంచెము నీటితో పుచ్చుకొనినను.
3. బుద్ధిమైన సుదాహరింపబడిన ప్రకారము భోజనమునకుపూర్వము పెప్సిన్ (Pepsin) పుచ్చుకొనినను,
4. బైకార్బనేటు ఆఫ్ సోడా (Bicarbonate of Soda) ⅓ చిన్న టీస్పూనులు, పౌడర్డు రూబర్బు (Powdered Rhubarb) ⅓ చిన్న స్పూనులు శొంఠి పొడి (Powdered Ginger) చిటికెడు, ఉదకము 1 వైనుగ్లాసు, వీనిని కలిపి పుచ్చుకొనినను,
5. ఉదకము 1 వైను గ్లాసు, బైకార్బనేటు ఆఫ్ సోడా (Bicarbonate of Soda) ¼ టీ స్పూనులు,

వీనిని కలిపి పుచ్చుకొనినను,

పులితేపులు వాతము హరించును.

4. నోటిలో మిక్కిలిగ నీరూరుట. (Salivation)

ఇది అజీర్ణమునకు సూచన. 3-4 మాసములవరకుగాని లేక కొన్నియెడల ప్రసవపర్యంతమువరకుగాని యుండును. మిక్కిలివేడినీటిచేగాని, మిక్కిలిచల్లని నీటిచేగాని మంచుగడ్డల ముక్కలచేగాని ఉపశాంతి కలుగును. ఇది పథ్యము భుజించుచు వచ్చినయెడల తప్పక నివారించును. భోజనానంతరము కొన్ని బాదంగింజలను తినినయెడల మంచిగుణ మిచ్చును. మసాలా మొదలగు ఉమ్మిని కలుగజేసెడి వస్తువుల తినిపింపగూడదు.

చికిత్సలు.

1. నాల్గుగురిగింజలయెత్తు శుద్ధిచేసిన సూరేకారమును 5 తులముల నీళ్ళలో కలిపి 4 గంటల కొక పర్యాయము యియ్యవలయును.
2. నీరుచేమంతిపువ్వు (గులేబాబునా) అరతుల పావుశేరును తుమ్మికగురు నీళ్లలో వేసి 5 తులములకర్పూర తైలము కలిపిపుక్కిలించిఉమ్మివేయుట కీయనగును.

5 అజీర్ణము.

నిదానము.—సుకర ద్రవ్యములను, గంజి, క్రొవ్వుగల పదార్థములను భుజించుటచేత అజీర్ణము కల్గును. అందువలన శరీరమునకు చాలినంతసత్తువ కల్గుట తప్పును. గర్భధారణమయియున్న స్త్రీదేహము అతి సున్నితముగా

అజీర్ణము వెక్కుర సంకటముల పాలుజేయును. ఇంతియేగాక పిండముగలగర్భకోశమునకును జీర్ణవ్యాపారముల నడుము నాడులకును సంబంధముండుటచేత ననేక రోగములు కలుగుచున్నవి.

చికిత్సలు.

1. ఓమము, శొంఠి, పిప్పళ్లు, జీలకఱ్ఱ, వీనిని సమభాగములుగ చూర్ణము చేసి బెల్లము నైచి పుచ్చుకొనిన గర్భిణికి, అగ్నిదీపనము కలుగును.

2. గర్భవిలాసరసము.—శుద్ధిచేసిన పాదరసము, గంధకము, నీలతుత్తము, వీనిని కల్వమునందు వేసి నిమ్మపండ్లరసముచే మూడు దినముల నూరి పిదప శొంఠి, పిప్పళ్లి, మిరియాలు వీనికషాయములో మూడుదినములు భావన చేసి పిదప వానిని వాముగురుగింజయెత్తునంతేసి మాత్రలజేసి గర్భిణీ స్త్రీ పుచ్చుకొనిన శూలలు మలబద్ధము, అజీర్ణము జ్వరములు, హరించును.

3. పౌడర్డు రూబర్బు (Powdered Rhubarb) రెండు స్క్రూపిల్సు (Scruples) బైకార్బనేటు ఆఫ్ సోడా (Bicarbonate of Soda) 1½ డ్రాములు, (Drachms), కార్బనేటు ఆఫ్ మెగ్నిసియా (Carbonate of Magnesia) 1 డ్రాము (Drachm), శొంఠిపొడుము (Powdered Ginger) 2 స్క్రూపిల్సు (Scruples), ఎస్సెన్సు ఆఫ్ పిప్పరమెంటు (Essence of Peppermint) 20 చుక్కలు

(Drops) కాంపౌండు టింక్చరు ఆఫ్ క్లోరోఫారము (Compound Tincture of chloroform) 3 డ్రాములు (Drachms) 8 ఔన్సులు అగునట్లు ఉదకము కలిపి బాగుగా గలబరిచి వలయును,

మోతాదు.—అజీర్ణము ప్రకోపించినపుడు 1 2 టేబిలు స్పూనులు దినమునకు 3 4 మారు తీయవలయును. ఇది అజీర్ణమును, మలబద్ధమును పోగొట్టును. విష్ఠ రెంటను యసెన్న వాడుక అవసరమైనయెడల కలుపవచ్చును.

4. బైకార్బనేటు ఆఫ్ సోడా (Bicarbonate of Soda) 1 డ్రాము, కాంపౌండు స్పిరిట్సు ఆఫ్ అమోనియా (Compound Spirits of Ammonia) 1 డ్రాము, క్లోరిక్ ఈథర్ (Chloric Ether) 1½ డ్రాము, కాంపౌండు టింక్చరు ఆఫ్ కార్డమమ్సు 2 డ్రాములు, టింక్చరు ఆఫ్ కాప్సికం (Tincture of Copsicum) 10 చుక్కలు, 6 ఔన్సులు అగునట్లు ఉదకము కలుపవలెను.

మోతాదు.— ½ వైనుగ్లాసు నీటిలో 2 టేబిలుస్పూనులు ఎప్పుడయినను పుచ్చుకొనిన దేహమునకు వెట్టకలిగించియునిచ్చి పేగులయందలి వాతమును పోగొట్టును.

5. బైకార్బనేట్ ఆఫ్ సోడా (Bicarbonate of Soda) 1 డ్రాము, పౌడర్డు రూబర్బు (Powdered Rhuburb) ½ డ్రాము (Drachm), టింక్చర్ ఆఫ్ జింజరు (Tincture of ginger) 1 డ్రాము (Drachm),

సాల్ వాలటైల్ 1½ డ్రాములు, టింక్చర్ ఆఫ్ జెంషి యానా 2 డ్రాములు, ఆరుఅవున్సులు అగునట్లుగా పెప్ప రుమెంటు వాటరును కలుపవలయును.

డోసు.—భోజనమునకు ముందు 1 గంట అగు మాదున 2 టేబిలు స్పూనులు దినమునకు రెండుమూడు సా ర్లు పుచ్చుకొనిన అజీర్ణము మారించి, విరేచనమగును.

7. బైకార్బనేటు ఆఫ్ సోడా 1½ డ్రాము, కార్బనేట్ ఆఫ్ బిస్మత్ 1 డ్రాము, ఆరొమాటిక్ స్పిరిట్సుఆఫ్ అమోనియా 2 డ్రాములు, సిరప్ ఆఫ్ ఆరింజిపీల్ 1½ అవున్సు 8 అవున్సులు అగునట్లు ఉదకమును కలు పవలయును. డోసు—భోజనమునకు పూర్వము దిన మునకు మూడుమారులు ⅛ వంతున మందునుగలబరిం చి పుచ్చుకొనిన అజీర్ణము గుండెలలో మంట శమించును.

6 మలబద్ధము.

ఇది గర్భిణులకు పలుమారు సంభవించుచుండును. ప్రతివారికిని భుజించు పదార్థములు బాగుగా జీర్ణించి మలని వృత్తి క్రమముగ తృప్తికరముగ కావలయును. అట్లు కా నిచో ననేక వ్యాధులు పుట్టును. లోపల ఆమము పేరుకు న్నప్పుడు అది మిగిలిన అవయవములయందలి బలమును కూడ తగ్గించును. ఉదరమునను మాత్రము చిక్కగను, ముద్దగను కలకబారియుండును. చర్మము కంపుకొట్టుట యేగాక నొందినట్లుండును. దేహమునందలి రోమకూప ములు రక్తనాడులను అడ్డపెట్టబడుటచే శరీరము ఒకప్పుడు

చల్లగను మరియొకప్పుడు వేడిగను ఉండుటయేగాక గాలి చల్లగనుండినను, వేడిగనుండినను, సహింపజాలదు. శ్వాసకోశములకు కూడ పని హెచ్చింపగును. శ్వాసము దుర్గంధ ముగ వెడలును. అనేకవ్యాధులు కలుగును. వేయేల అన్ని రోగములకును మలబద్ధమే మూలము. మూలాలునకు గర్భశ యము కమిలి నొప్పియెత్తుటచేత కడుపు మొదలగువానికి తొందర, మలబద్ధము కలుగును. గర్భాశయమునందలి పిండము మలనాళమును అదుముటచే మలబద్ధము కల్గును. మి తిమీరిన శరీరపరిశ్రమ, కోపము, శోకము, సంభోగము, అకాలభోజనములోనగునవి విరేచనబద్ధమును కల్గించును.

చికిత్సలు.

1. తెల్లవారిభోజనమునకు ముందు రెండుమూడుగిన్నెల చల్లని తేటనీటిని పుచ్చుకొనిన కొందరికి బాగుగ విరేచనమగును.
2. పచ్చిరేగుపండునుగాని కిచ్చిలిపండునుగాని తెల్ల వారి భోజనమునకు పూర్వము తినిన విరేచనమగును.
3. వారమునకు రెండుపర్యాయములు చిట్టాముదమును సంగతిసందర్భమునుబట్టి 1, 2 డబ్బులయెత్తువంతు లోపలకు పుచ్చుకొనిన మలబద్ధము పోవును.

N· B. ఆముదము పుచ్చుకొనుటకు అసహ్యము గనున్నయెడల అప్పుడుపితికిన పాలయందుగాని పం చదారవేసిన కాఫీనీటియందుగాని వేసి ఉదయము నందు పుచ్చుకొనవలయును. కాఫీ విరేచనకారి

యగుటచే అందువేయు ఆముదపు మోతాదునుతగ్గించవచ్చును.

4. గుగ్గిలపు రేకులు 5 తులములను 50 తులముల వేడి నీటియందు కొంతసేపుంచి వడియగట్టి చాచి మిగిలిన దానికి 75 తులములు తెలుపంచదార వేసి పాకముగా చేయవలయును. పిమ్మట పావుతులము మొదలు అరతులము వరకు మోతాదు నీయవచ్చును.

7 అతిసారము.

నిదానము.—కొందరు గర్భిణీ స్త్రీలకు విరేచనబద్ధముండునట్లే కొందరికి విరేచనములు కూడ నగును. ప్రతిమాసములో రజోదర్శనమగు దినములు విరేచనములగును. విరేచనము పచ్చగను, ఎఱ్ఱగను, నల్లగను, ఒక్కొక్కప్పుడు దుర్వాసనలతో గూడియుండుటయు కలదు.

చికిత్సలు.

N. B. ప్రేగులయందు మలము నిలువయున్నయెడల విసర్జనీయపదార్థములు బయటకు వెళ్లుట బహుముఖ్యము గనుక. అధికముగ విరేచనబద్ధముండి నీళ్లవిరేచనములగుచుండిన వానిని ఆపగూడదు. చాలకాలము వ్యాధియున్నయెడల గర్భస్రావము కూడ సంభవించును.

చికిత్సలు.

1. కొంతి, వాకుడుపండు, వీనిని కషాయముపెట్టి అందు యవజీలకఱ్ఱపిండి చేర్చి కలిపిపుచ్చుకొనిన గర్భిణీస్త్రీకి

గలిగెడిచర్ది, అతిసారము మానును.

2. కచోరములు, శింగాడికాయలు, తామర తూండ్లు నల్లకలువలు, పిల్లపీచర; యష్టిమధుకము. వీట్లనుకషాయముపెట్టి అందు పాలు, శర్కరవేసి పుచ్చుకొని పాలుఅన్నము భుజించిన గర్భిణీస్త్రీకిగల శూల అతిసారములు మానును.

3. నీళ్లవిరేచముతోకూడ కడుపునొప్పి యున్నయెడల ఫ్లానెల్ గుడ్డసంచిలో వేడివుప్పుపోసి కడుపునకు కాచవలెను. అప్పుడు కాళ్లను చేతులను పొడిగానుంచి కడుపుమీద ఫ్లానెలును వేయవలెను.

4. మోదుగబంక. కొంచెము దాచినచెక్క, వీనినిచూర్ణించి కలపి, 10 మొదలు 30 వడ్లగింజల యెత్తు వరకుయిచ్చిన, విరేచనముకట్టును.

5. మాచికాయ చూర్ణమును (దాచినచెక్క పొడుమును కూడ కొంచెముగాచేర్పవచ్చును). 15 వడ్లగింజలయెత్తును తేనెతోకలిపి దినమునకు 3 పర్యాయములు యిచ్చిన విరేచనములుకట్టును.

N. B. విరేచనములు అధికముగనున్నయెడల ప్రతి పర్యాయము మాచికాయపొడుము నందు సగము ధాన్యపు గింజయెత్తు నల్లమందును చేర్చుచుండవలయును.

6. చిట్లాముదము 1 టేబిలు స్పూను, లాడనం (Laudanum) 15, 20 చుక్కలు లేక బ్రాంది 1.2 టేబిలుస్పూనులుయిచ్చిన లోపలనిలవయున్నమల

ము బయటకు వెడలి విరేచనములు కట్టును.

N. B. సామాన్యముగ వాడుకకు చిట్లాముదమును, గ్లిసరయిన్‌ను సమానభాగములుగ పుచ్చుకొనిన బాగుగ విరేచనములగును. పుచ్చుకొనుటకు అసహ్యముగనుండదు.

7. అరోమేటిక్ చాక్ పౌడర్ 2 డ్రాములు, లాడనం 30 చుక్కలు, క్లోరిక్ ఈథర్ 2 డ్రాములు, టింక్చర్ ఆఫ్ కాటిచు 2 డ్రాములు, 8 ఔన్సులు అగునట్లు పిప్పరిమెంటు వాటరును చేర్చవలెను.

డోసు — ప్రతి మూడుగంటలకు రెండు టేబిలు స్పూనులు, మందును కలబరించి పుచ్చుకొనిన నీళ్ల విరేచనములు బాగుగ కట్టుటయేగాక గర్భస్రావముకూడ నివారించును. N. B. దీనిని పిల్లలకు నీయరాదు.

మూలవ్యాధి.

నిదానము — గర్భకాలమున మలనాళము కందియుండుటచేతగాని, పిండముగలగర్భాశయముఅదుముటచేతగాని, మూలవ్యాధికల్గును. సాధారణముగా బలహీనముగాను, సోమరితనముగానుండు స్త్రీలకు విరేచనబద్ధము వల్ల నీవ్యాధికలుగును. ఆసనముచుట్టు మొలకలుండును. బహిర్భూమికి వెళ్ళినపుడు నొప్పిగానుండును. నెత్తురు పడును.

చికిత్సలు.

☞ మలబద్ధకారకపథ్యములు దీనికిని అవశ్యకమే. లంఘనము దీనికి వరమౌషధమనియు, దీనివలన మిగు

ల బాధకల్గినపుడు 1, 2దినములు చల్లని తేటనీటినిపుచ్చుకొనియుండుట శ్రేయోదాయకమనియు, ఒకానొక సుప్రసిద్ధ వైద్యుడు వ్రాయుచున్నాడు. వేడినీటిని, కొన్ని దినముల పర్యంతము ద్రవరూప ఆహారమును కొనుట యొక్కువ మలుస కల్గించును. వేడినీటి ఎనిమా వలన నొప్పిశాంతించును. చాలాదినములు కానియెడల రెండు ఔన్సుల అవిసెనూనెను నీటితో కలిపి రెండు, మూడు పర్యాయములు చరుముచు వచ్చినను ఆసనములో పిచ్చికారుతో చిమ్ముచు వచ్చినను చాలాగుణ మగుపడును.

1. శుద్ధిగంధము, ½ తు॥ నారింజచర్మముపర్చుపు 4 తు॥ బాదంజిగురు, 1 మాషం॥ వీనిని బాగుగకల్పి ½ తు॥ చొ॥ ఈయవలయును.

2. లెనిమెంటు ఒపై (Liniment opie), లెనిమెంటు క్యాంఫరు (Liniment camphor), లెనిమెంటు క్లోరొఫారము (Liniment Chlorofoim), లెనిమెంటు సోప్ (Liniment soap), ఒక్కొక్కటి 4 డ్రాములు చొ॥ తెచ్చి ఒకజౌన్సు ఆలివ్ ఆయిల్ (Olive Oil), లో కలిపి పగలు సాయంకాలము లేపనము చేయవలయును.

3. టానిక్ ఆసిడ్ 10 గ్రయినులు, సబ్ నైట్రేటు ఆఫ్ బిస్మత్ 30 గ్రయినులు, లిక్విడ్ కార్బాలిక్ ఆసిడ్ 10 చుక్కలు, లిక్విడ్ ఆఫ్ మార్ఫియా 8 గ్రయినులు, వేసెలైనుఒక ఔన్సు వీనిఅన్నిటిని

మలాం చేసి రాయవలయును.

నిద్రలేకుండుట.

నిదానము.—కడుపునకుగాని, గర్భాశయమునకుగాని, తొందరకలిగినయెడల దానినుండి వ్యాపించునరముల వ్యాపారమువలన నిదురలేకుండుట కలుగుచున్నది.

చికిత్సలు.

కాలుసేతులను చన్నీటిలో తడుపుటవలనను, కూర్చుండిజేయు స్నానము (Sitz baths) గావించుచుశరీరమును బాగుగారుద్దుకుని స్నానమాడుచుండుటవలన బాగుగానిదురపట్టును. శిరస్సున నుష్ణముండినయెడల మెడకువెనుక గట్టిగా గుడ్డతో ఒకకట్టుకట్టుకొనినయెడలహాయిగానుండును. కాఫీని, తేయాకును వాడరాదు. రాత్రిభోజనమునకు బదులు ఒకగిన్నెడు వేడినీటిని త్రాగవలయును. దీనివలనను కుదరనియెడల లంఘనము పరమౌషధము. నల్లమందు మొదలగు నిషాను కల్గించు వస్తువులు కలిసిన మందులవాడుట తగదు.

1. పడకకుబోయినపిమ్మట వేడినీటిని, పాలను సమభాగములుగ కలిపిఒకగిన్నెడును మెల్లగ త్రాగవలయును.
2. నేత్రములబాగుగా తెఱచుకుని తలకుమీదుగాగాని, వెనుకప్రక్కగాగాని ఉండు ఏవస్తువునైనను దృష్టిచలింపక నిలుకడగా చూడవలయును. ఆపదార్థము తలకుమీదుగాను వెనుకప్రక్కగాను ఉండుట

చేత నేత్రములు క్రిందికిమీదకు తిరుగులాడును. ఇట్లు చూడినంతపర్యంతము కన్నుల తెఱచుకొనియే యుండవలయును. ఆకన్నులు తమంతటతాము మూసుకొన్నప్పటికిని ఆవస్తువును మనస్సున భావించుచునే యుండవలయును. అందువలన నిద్రపట్టును.

3. నిద్రతో పనిలేదనుకొని, భూతభవిష్యద్వ్యాపారముల గూర్చి యోచించుచుగాని, పుస్తకమును చదువుచుగాని, వచ్చినయెడల త్వరలో నిద్రవచ్చును.
4. డోవర్సు పౌడరు (Dovers' Power) 3 గ్రయిన్సు, పంచదార నాలుగుడ్రాములు వీనిని కలిపినాల్గు పొట్లములగట్టి పరుండబోవునప్పుడు ఒకపొట్లము ఇచ్చిన బాగుగా నిద్రపట్టును.
5. క్లోరల్ హైడ్రేట్సు (Chloral Hydrates) బ్రోమైడ్ ఆఫ్ పొటాషియమ్ (Bromide of Potassium) ఒక్కొక్కటి 10 గ్రయిన్సు చొ॥ 25 ఔన్సుల మంచినీటిలో కలిపి పరుండబోవునపు డిచ్చిన బాగుగానిద్రపట్టును.

N. B.—త్వరితముగ జీర్ణించు, పుష్టికరపదార్థము లనిప్పించవలెను.

10. తలనొప్పి.

నిదానము.—ప్రథమమాసమున బలము క్షీణించుటచేతను, కడపటి మాసములలో రక్తాధిక్యము మొదలగు హేతువుల బట్టి గర్భిణులకు తలయందుగాని కణతల

యందుగాని, ముఖముననుపైభాగమందుగాని, శిరస్సునకు వెనుకభాగముననైనను, నొప్పికల్గి భోజనానంతరము అది ఎక్కుడగును.

చికిత్సలు.

1. జటామాంసి చూర్ణమును 2/3 తు॥ను బాగుగా కాచిన వేడినీటిలో కలిపి ఒక గంటసేపుంచి వడియకట్టి 2½ మొదలు 5 తులములవరకు పుచ్చుకొనవలయును.
2. శొంఠి, 1 తు॥ సునాముఖి 1 తు॥ అతిమధురము, ½ తు॥ అమరశిలగంధకము ½ తు॥ పటికబెల్లం 3 తులములు, వీనిని బాగుగచూర్ణించి కల్వముని పూటకు ½ తులం చొప్పున నీయవలయును.
3. క్లోరల్ హైడ్రేట్లును, హారతి కర్పూరమును సమభాగములుగ కలిపి తలకు రాయవలెను.

11. గుండెలు కొట్టుకొనుట.

నిదానము:—ప్రథమప్రసవ కష్టవార్తల వినుటచేతగాని, ఇతరకారణముల వలనగాని, మనోవైకల్యత జెందినపుడును నాలుగుమాసములలో శిశువు చలించినప్పుడును మరియు కొన్నితరుణములయందు గర్భము విశేషముగా పెరుగునప్పుడు గుండెలు కొట్టుకొనును.

చికిత్సలు.

[illegible] జబ్బుకలుగుటకు హేతువును కనుపెట్టి రోగిని ఒక్కప్రక్కకు పరుండబెట్టవలయును. దిండుమీద అను

కొనసీయవలయును. ధైర్యము కలిగించునట్టియు సంతోషమును కలిగించునట్టియు మాటలనాడవలయును.

1. ఆరోమాటిక్ స్పిరిట్సు ఆఫ్ అమ్మోనియా (Aromtic Spirits of Ammonia) 1 డ్రాము, క్లోరిక్ ఈథర్ (Chloric Ether) 1 డ్రాము, లాడినం (Laudinum) 45 బొట్లు, హారతికర్పూరపు నీళ్ళు 8 అవున్సులు కలిపి పూటకు అవున్సు చొప్పున 3 పూటలీయవలయును.
2. గుండెలవద్ద బెలడోనా లేక నల్లమందు పట్టువేయవలయును.

N. B.—ఈజబ్బు శమించునతోడనే పుష్టికర పదార్థము నీయవలయును. ఉక్కుద్రావకము 1 చుక్కను ఒక అవున్సు నీటియందు కలిపి పూటకు భోజనాదు చొప్పున 3 పూటల నీయవలయును. విరేచనబద్ధమును కలుగనీయక జీర్ణశక్తిని కాపాడవలెను.

12. వాపులు,

నిదానము.—పైత్యాధిక్యతచేతను, రక్తముమందముగా ప్రసరించుటచేతను ఈవ్యాధి కల్గును. నల్లగను, పచ్చగను, ఉబ్బునరములు అనేకమారులు రక్తనాడులయందలి రక్తము మిక్కిలి తక్కువగా పారుటవలన నేర్పడుచున్నవి. కొన్నితరుణములయందు ఇవి మిక్కిలిగా ఉబ్బి పెద్దకరుళ్లుగాను, ముళ్ళుగాను అగుచున్నవి. ఈయుళ్ళవలెనుండు

వరములవలన ఎక్కుడు వేదన సంప్రాప్తమగును. శరీరారోగ్యనియమముల గమనించిన వారికి ఇవి కలుగవు.

చికిత్సలు.

☞ చన్నీటను కాళ్ళను చేతులను ముంచుచు 1½ లేక 2 అంగుళముల వెడల్పుగల రబ్బరుతునకలచే కూర్చి చేయబడిన పొడవగు సన్ననికట్టుచుట్టను తెచ్చి మృదువుగను హెచ్చు తగ్గు లేకుండునట్లుగను చుట్టుచుండవలయును. ముందు కాలివేళ్ళకు చుట్టి తరువాత దానిఅంచులను సుమారు ½ అంగుళము చుట్టి అది జారకుండునట్లు కడను చోట్లను అనికగాచుట్టి పిమ్మట ఉబ్బిన రక్తనాడులమీద చుట్టవలయును.

1. నల్లజీలకర్ర, తెల్లజీలకర్ర, కటుకరోహిణి, వీట్లను కషాయముపెట్టి పుచ్చుకొనిన గర్భిణీ స్త్రీకిగల వాపులు మానును.
2. చందనము, యష్టిమధుకం, వట్టివేళ్లు, నాగకేసరములు, నువ్వులు, లొద్దిపట్ట, మంజిష్ట, జిల్లేడువేరు, గలిజేరువేరు, వీటినినూరి, లేపనముచేసిన గర్భిణీ స్త్రీకి శరీరమునందుండెడు వాపులు హరించును.
3. తెల్లగజ్జెరువేరు, అల్లము, వీటిని కషాయము పెట్టి దీనిలో పాలుగలిపి సదా సేవించుచుండిన గర్భిణీశోఫలు, ఉదావర్తములు, గుల్మములు, అర్శమలలు, ఇవి శాంతించునని రసేంద్రచింతామణిలో వ్రాయబడెను.
4. తెల్లగలిజేరువేరును కషాయముగాచి ఘృతగుడము

క్తముగాబుచ్చుకొనిన శోఫోదావర్తములు శమించును.

13. వాయురోగము

ఆంత్రముల (Intestines) యందు జీర్ణశక్తిక్షీణించుటచేత వాయువు ప్రకోపమునుజెంది కడుపునొప్పిని, కడుపుబ్బరమును, కలిగించును. చిక్కుడుకాయ, చిక్కుడుపప్పు, చిలగడదుంపలు, కోసుకూర, ఇవితరుచుగా వాయువును పుట్టించును. ధాన్యాహారములు, గోధుమరొట్టెలు, ఇవిబాగుగా వుడకనిచో వాతముజేయును. గనుకవీనిని సాధారణముగా పచనమగు కాలముకంటె ఎక్కువకాలము వండవలయును. ఉష్ణోదకపానము వాయువువలన సంభవించు ఉబ్బరమును నివారింపజేయును. వేడినీటితో ఎనిమాను చేసికొననగును. కడుపుపైన ఒత్తడములను ఈయవలయును.

14. వేవిళ్లు.

అనేకులు గర్భవతులైయున్నపుడు మన్ను, బలపములు, సుద్ద, లవంగములు, మొదలగువానిని భుజించుచు వచ్చెదరు. అందువలన వేవిళ్ళుకలుగును. ఇవిస్త్రీలయందు లోపములున్నపుడేగాని ఆరోగ్యావస్థయందు సంభవింపవు. గర్భవతి యుచితాహారముల గైకొనినయెడల వేవిళ్ళుకలుగవు. కానతన బుద్ధిని ఇతరవ్యాపారములయందు జొనుపుట వలనగాని వినోదకరములగు వస్తువుల జూచుటచేతగాని, గర్భవతికైననుదాహరింపబడిన పదార్థములతినకుండుటకు సర్వవిధముల ప్రయత్నింపవలయును. నిమ్మపండ్లరసమును

వేడినీటను కల్పి తత్సానుగుణ్యముగ బుచ్చుకొనుట యుక్తము.

16. వాతపు పోట్లు.

నిదానము.—పలుమారు భుజించుట, మిక్కుటముగా తినుట, బొగ్గుసారము (Carbon) మాత్రము కలిగిన ఆహారముల గైకొనుటజేత నీవ్యాధి కలుగుచున్నది. బొగ్గుసారము కలిగిన వస్తువులయందు ప్రాణవాయువు (Oxygen) మిక్కిలి తక్కువగా నుండును. మఱియు నరములకు పుష్టి నిచ్చు పదార్థముల భుజింపకుండుటయు, ఎక్కువ సంతానము కలుగుటవలన ఎక్కువగ పీడింపబడి కుటుంబనిర్వాహక భారముచేత మిక్కిలి అలసటజెంది ఆయాసపడుచు సంభోగమును మాత్రము మానకుండుటచేతను, రోగబాధితులగు మగనికొఱకుగాని బిడ్డలకొఱకుగాని రాత్రులయందు మిక్కిలిగ మేల్కొనుట మొదలగు కారణములచేతను, నీవ్యాధి పొడమును.

చికిత్సలు.

☞ దీనికి విశ్రాంతియే పరమౌషధము. ఈ వ్యాధికి వేడిమొత్తడమూ, వేడినీటిస్నానము, మిక్కిలిమంచిది.

1. ముఖమున సీజాడ్యము కలిగినపుడు నవాసాగరమును కలిపిన వేడినీటితో స్త్రీ చర్మమునంతయు బాగుగా కడిగి నాల్గు యిటుకలను కాల్చి తడిగుడ్డలతో చుట్టి ఆమె ముఖమునకు రెండుప్రక్కలనుంచి ముంజేతులను, మీగాళ్లను రుద్దిన నొప్పి శాంతించి నిదురపట్టును.

16 పండ్లతీపు.

మొదటిమాసములో దంతములు తీపుగనుండుటయు బాధతగ్గుటయు కలదు. కొందరికి ప్రసవించు పర్యంతమట్లుండును జ్వరముకూడ తగులుటయు కలదు. కొన్నివేళలయందు గర్భస్రావముకూడ కలుగును.

చికిత్సలు.

☞ దంతము తీసిన కొన్నియెడల గర్భస్రావము సంభవించునుగాన నిట్లు జేయదగదు.

1. నొప్పియున్నచోటకి క్రియాసూసూట్, దాచిన అరఖు, లేక లవంగముల అరఖు, పండ్లకు నొప్పియున్న చోట రాచి వేడినీళ్ళలో గుడ్డతడిపి కాచవలయును. ఏదంతమందు పురుగు కలుగునో దానికి ఈక్రింది ఔషధమును తయారుచేసి వేయవలయును.
2. నల్లమందు 1 తులము, పిల్లికండగుగ్గిలము $\frac{3}{4}$ తు॥ బాల్సంటూల్ $\frac{1}{2}$ తులము, కర్పూరం $\frac{1}{2}$ తులం, రెక్టిఫైడ్ స్పిరిట్ 6 తులాలు, బాదమునూనె 2 చుక్కలు కలిపి నొప్పియున్నచోట రాచిన తక్షణమే నొప్పి నివారించును.

17 కాళ్ళమంట.

ఇది సంభవించునపుడు కాళ్లను ఉష్ణోదకమున కడుగనైనను కడుగవలయును. లేక ముంచనయినను ముంచవలయును. తడిఇసుకను ఒక పెట్టెలోపోసి సుమారు అర

గంటపైగా అందు కాళ్లనుంచిన ఎక్కువ గుణముకల్గును.

18 తీవ్రమగు ఆకలి.

ఎంతభుజించినను ఆకలిగానున్నట్టుతోచును. అనేక పర్యాయములు భుజించుటచేత శరీరమున క్రొవ్వు ఎక్కుడై విషపదార్థములు వృద్ధిగాంచి జయించుట కశక్యముగ నుండును. అయినను పట్టుదలయుండి జయింపవచ్చును. తనకు కలుగు సంతానము శ్రేయోభివృద్ధినిపొందదలచిన యెడల కొన్నివిషయముల పాటించవలయును. కాయగూరలను పండ్లను ఎక్కువగా కైకొనవలయును. మామూలుభోజనములకు మధ్య అన్నమునుతినరాదు. మంచిగాలియందుతిరుగులాడవలయును. ఆకలయినపుడు వేడినీటిని వేడినిమ్మపండ్లగసపు పానకమును పుచ్చుకొనవలయును. శరీరపాటవము దేహస్థితిని బాగుచేయుమార్గమును ఎఱుగక భుజింపకుండిన బలముక్షీణించునని తలచి బలవంతముగాభుజింపరాదు. ఆకలిలేనపుడు భుజించుటతగదు.

19 అంగములోని తిమ్మిరిపట్లు.

పిక్కలనుండు నరములను తుంట్లయందలి నరములను గర్భాశయము అదుముటవలనను, బట్టలనుపలుమారు గట్టిగా ధరించుకొనుచుండుటచేతను, ఇవిసంభవించును.

చికిత్స.

1. వెల్లకిల పరుండి తలను భుజములను క్రిందుగా నునిచి పిరుదలను పైకెత్తి చేతితో అవయవములను,

వీపును, రుద్దవలయును. ఇందువలన కొంతతాత్కాలిక ఉపశాంతికలుగును. మఱియు గర్భమునందలి పిండమునకు ఎక్కువవీలుగా నుండుటకై బొడ్డుప్రక్కలను, ప్రక్కనరములను ఎక్కువగా నెడుగజేయునట్టి శరీరపరిశ్రమ యీ వికృతిని మొదలంట మానుపజాలును.

20 ప్రక్క నొప్పులు.

ఇవి కుడివైపునగాని ఎడమవైపునగానిసంభవించును. ఇవి కలుగుటకు హేతువులు చాలమట్టుకు తిమ్మిరిపట్లను అంగములందలి నొప్పులనుకలుగుజేయునవియేఅని ఊహింపవచ్చును. ఇవి కొన్నియెడల బొడ్డువఱకు వ్యాపించి వాతశూల ననుకరించి యుండుటయుకలదు. మఱికొన్ని వేళల ఆగి ఆగి వచ్చుచుండుటచేత ప్రసవనొప్పులని భ్రమించుటకవకాశముండును. నొప్పి కలిగినపుడు బొడ్డుపైన చేయినునిచి చూచినయెడల గర్భకోశము ముడుచుకున్నట్లు చేతికి దోచిన నిజముగునొప్పులనియు, దానిప్రక్కలుముడుచుకొని యుండునట్టు తోచిన ప్రసవనొప్పులు కావనియు, గ్రహింపనగును. కూర్చుండిచేయు స్నానముల (Sitz baths) నుపలుమారు జేయనగును.

21 బొడ్డుపైదోలు బిరుసెక్కుట.

అపుడు వేడినీటితో బిరుసుబారిన ప్రదేశమును తడిపి ఆలీవునూనెను (Olive oil) పోసిరుద్దవలయును.

22 స్తనములలో కలిగెడినొప్పి.

గర్భమును ధరించినపుడు బలముక్షీణించిన కొందఱు స్త్రీలకు ఒకటి, రెండుస్తనములయందు నొప్పి, దురద కలుగును. జ్వరమువచ్చును. నెత్తురుగడ్డకట్టినచో కురుపుగానగును.

చికిత్సలు.

1. ఉష్ణోదకముతో కాపవలయును.
2. సబ్బును నూనెలోఉడికెంచి కొంచెము నల్లమందును వేసి వేడివేడిది 4, 5 నిమిషముల పర్యంతము తోమవలయును.
3. కురుపైనయెడల పిండికట్టును కట్టవలయును. దానివలన కుదరనియెడల శస్త్రవైద్యమును చేయింపనగును.

23 గర్భిణీస్త్రీ బహిష్టగుట.

కొన్నియెడల గర్భవతులు బహిష్టగుటయు కలదు. దీనికి చికిత్స అగత్యములేదు. కాని కొంచెము జాగ్రత్తగానుండుట యుక్తము.

చికిత్సలు.

☞ స్త్రీని ఇటు అటు తిరుగనీయక పరుండబెట్టి త్వరితముగ జీర్ణించు పదార్థముల భోజనముగా వాడవలయును.

1. వడ్లగింజయెత్తు నల్లమందు 2, 3 గంటలకొకమారు

జబ్బుయొక్క స్థితినిబట్టి వాడవలయును.

2. ఒకగ్లాసు ద్రాక్షసారాయి నిచ్చిన విశేషించి రజోరక్తము వెడలుట మానును.

24 యోనినుండు వెడలునీరు.

నిదానము:—గర్భాశయమును, భగమును, శం[illegible] మంటలెత్తుటవలనను, మలకోశమునందలి మలము గట్టిబ[illegible] చుఱచుఱ కలిగించుటబట్టియు స్త్రీలకు కొన్నియెడల గర్భవతులైనపుడు పాలవంటి పలచనైన ఒకపచ్చని ద్రవము స్రవించును. అందువలన శరీర పాటవము చెడుచున్నది.

చికిత్సలు.

☞ కొద్దిగావెడలిన చికిత్సింపననవసరము. వెంటనే కట్టించుట యుక్తముకాదు. ప్రసవించుపర్యంతము చికిత్సించినను కుదరదు. కాని మిక్కిలిగ స్రవించినచో దానిని అవశ్యముతగ్గించవలెను. అపుడు వెచ్చవెచ్చని వేపచెక్క కషాయముతో యోనినికడుగవలెను.

1. కార్బాలిక్కుసబ్బు కలిపిననీటిని భగముద్వార చిమ్మిన ఎక్కుడు గుణముకలుగును.
2. గ్లిసరైన్‌తో దూదినితడిపి భగమున నుంచుకొనిన తత్కాలమున ద్రవమును హెచ్చించినను క్రమముగా చుఱచుఱమాని మిక్కిలిగుణము కలుగును.

అప్పుడప్పుడు సంభవించు వ్యాధులు.

జ్వరము.

(a) కషాయములు:—

1. ఆముదపువేళ్లు, తిప్పతీగె, మంజిష్ఠి, రక్తచందనము, దేవదారు, పద్మకము వీనికషాయము గర్భిణీ జ్వరమును హరింపజేయును.
2. పంచమూలములను వేసి కాచినపాలను త్రాగిన గర్భిణీ జ్వరము పోవును.
3. వోమము, గుంటగలగరవేళ్ళు, వస, శొంఠి, వెల్లుల్లిపాయలు వీనికషాయమును బుచ్చుకునిన గర్భిణీ జ్వరము శాంతించును.
4. విష్ణుమోదకము, రక్తచందనము, గోరోజనము, వట్టివేళ్లు, తామరవిత్తనములు, వీనినికషాయము బెట్టి పంచదారతో బుచ్చుకునిన గర్భిణీజ్వరము శాంతించును.
5. ఇప్పపట్ట, చందనము, వట్టివేరు, సుగంధపాల అతిమధురము, తామర తూండ్లు, వీనిని కషాయము పెట్టి శర్కరను, తేనె చేర్చి పుచ్చుకొనిన గర్భిణీస్త్రీకిగల జ్వరము నివర్తించును.
6. చందనము, సుగంధపాల, లొద్దుగపట్ట, ద్రాక్ష వీనిని కషాయము పెట్టి శర్కరను, తేనెను వేసిపుచ్చుకొనినయెడల గర్భిణీస్త్రీకిగలిగెడి జ్వరము హరించును.

7. సుగంధపాల, అగరుశొంఠి, వట్టివేళ్ళు, తుంగముస్తెలు, శొంఠి, వీటిని కషాయము పెట్టి పుచ్చుకొనిన గర్భిణీ స్త్రీకిగల జ్వరము నివర్తించును.
8. ద్రాక్ష, తామరతూండ్లు, వట్టివేరు, గుమ్ముడు వేరు, చందనము, యష్టిమధుకము, సుగంధపాల, ఉసిరిక, వీట్లను కషాయము పెట్టి కొంచెము పాలు పైచి పుచ్చుకొనిన గర్భిణీస్త్రీకిగల పిత్తజ్వరము మానును.
9. శొంఠి మేకపాలతో నూరి పుచ్చుకొనిన గర్భిణీస్త్రీలకు గలిగెడి విషమజ్వరము హరించును.

మఱికొన్ని కషాయములు మాసాను క్రమణికగా నీక్రింద వివరించుచున్నాము:—

మొదటిమాసమున.—

1. తుంగముస్తలు, దానిమ్మవేళ్లపైచెక్క, దానిమ్మగింజలు, శొంఠి, దిన్నకుయాగానియెత్తుచొ॥ శేరునీటియందు వైచి కషాయము పెట్టి ¼ మిగులునట్లు కాచి పూట 1కి గిద్దెడులోపుగా రెండుపూటలనిచ్చిన దాహజ్వరము మానును. N. B. దానిమ్మగింజలు వేయకయే వాడనగును.
2. యష్టిమధుకం, ధనియాలు, పాలచెట్టువేరు, దేవదారు, శొంఠి సమభాగములుగ పైవిధమున కషాయము కాచి యీయవలయును.

రెండవమాసమున.—

1. తుంగముస్తెలు, పర్పాటకం, వట్టివేళ్లు, మంచిగంధం, శొంఠి, పిప్పలీమూలం, వీటిని యాగానియెత్తుచొ॥ సమానముగ శేరునీటిలోవైచి అష్టభాగావశేషముగ మరగనిచ్చి పూట 1 కి గిద్దెడుకు లోపుగా రెండుపూటలందు నీయవలయును.
2. తుంగదుంపలు, పర్పాటకం, దానిమ్మవిత్తులు, మంచిగంధం, పిప్పళ్లు, పైవిధమున కషాయము కాచిపుచ్చుకొనవలయును.
3. ఆరెచెట్టువేళ్లు, నల్లనువ్వులు, తమలపాకు తీగెలు, పిల్లిపీసరవేళ్ళు, శొంఠి, వీనిని పైవిధమున కషాయము కాచి యీయవలయును.

మూడవ మాసమున.—

1. పిల్లిపీసరవేళ్ళు, సహదేవి, చెంగలువకోష్టు, శొంఠి, నేలవేము, గ్రంథితగరము, పాలవేళ్లు, యాగానియెత్తుచొప్పున శేరునీటియందు పైవిధమున కషాయము కాచి యీయవలెను.
2. పిల్లితేగలు, సహదేవి, చెంగలువకోష్టు, చేదుపొట్లు, తామరతూండ్లు, నేలవేము, గ్రంథితగరము, శొంఠి, తుంగముస్తెలు పైవిధమున కషాయము కాచిపుచ్చుకొనవలయును.
3. తిప్పతీగె, పాలవేళ్లు, కలువదుంప, గ్రంథితగరము, మంజిష్ట, కోష్టు, పసుపు, దేవదారు, సాగనారవేళ్లు,

వేము, అడ్డసరం వీటిని పైవిధమున కషాయము కాచి యీయవలయును.

నాలుగవమాసమున:—

1. ద్రాక్షపండ్లు, కాకోళి, చెంగలువకోష్టు, అతివస, వేపచెక్క, పైవిధమున కషాయముకాచి పుచ్చుకొనవలయును. అతివస వేముకయే వాడుచున్నారు.
2. ముళ్లవెంపలివేళ్లు, విష్ణుక్రాంత, వాము, నల్లజీలకర్ర, తుంగముస్తలు, చాగనారదుంప పైచొప్పున కషాయము కాచి పుచ్చుకొనవలయును.
3. పాలవేళ్లు, కచ్చూరాలు, త్రిఫలాలు, వెంపలివేళ్లు, తుంగకాడలు దూలగొండ, మహీసాక్షి, మాదీఫలం కషాయము కాచి పైవిధమున యీయవలయును

అయిదవమాసమున.—

1. ఖర్జూరపుకాయలు, గోరోజనం. ద్రాక్షపండ్లు, కన్యకోమలి, శొంఠి, వెదురుఆకు, నేలవేము, వీనిని పైచొప్పున కషాయముకాచి పుచ్చుకొనవలయును.
N. B. కన్యకోమలికి బదులు సహదేవినిగాని తామరతూండ్లనుగాని వాడనగును.
2. తుంగముస్తలు, పర్పాటకము, వట్టివేళ్లు, మంచిగంధము, శొంఠి, పిప్పలీమూలము, వీనిని కషాయముపెట్టి పుచ్చుకున్నయెడల రెండవ, అయిదవ నెలల గర్భిణీ జ్వరములు మానును.
3. కటుకరోహిణి, పసుపు, కొడిశపాలు, నాగకేసర

ములు వీటి కషాయము తేనెలో కలిపి యీయవలయును.

ఆరవ మాసమున.—

1. ద్రాక్షపండ్లు, తేలుమణిచెట్టువేళ్లు, చెంగలువకోష్టు, దిరిశనపువేరు, చెక్క, వేపచెక్క, వీనినికషాయము బెట్టియిచ్చిన ఆరవమాసమునగల్గు మహాదారుణమైన గర్భిణిజ్వరములు, సన్నిపాతములు మానును.
2. నేలవేము, వాము, ములగ, వాకుడు, శొంఠి వీనిని పయివిధమున కషాయముకాచి యీయవలయును.

ఏడవ మాసమున.—

1. తుంగముస్తలు, చెంగల్వకోష్టు, కాకోళి, వట్టివేళ్ళు, శొంఠి, నల్లకలువదుంప, కటుకరోహిణి, మారేడు వేరు వీటిని కషాయము బెట్టి యీయవలయును.

   N.B.—కాకోళికిబదులు అలసుగంధివేళ్లు, మారేడు వేరుకు బదులుగా కురువేరును వాడవలెను.
2. తుంగముస్తలు, చెంగల్వకోష్టు, మనఃశాల, కురువేరు, శొంఠి, నల్లకలువదుంపలు, కటుకరోహిణి, మారేడువేళ్లు కషాయము బెట్టి యీయవలయును.
3. తుంగముస్తలు, చెంగల్వకోష్టు, తేలుమణిచెట్టువేళ్లు, కురువేళ్ళు, శొంఠి, నల్లకలువదుంపలు, కటుకరోహిణి, మారేడువేళ్ళు వీటిని కషాయము బెట్టి యీయవలయును.
4. రేలవళ్ళు, తుంగకాయలు, చేదుపొట్లతీగె కషాయ

ముకాచి యీయవలయును.

ఎనిమిదవ మాసమున.—

1. శొంఠి, పల్లేరు, ద్రాక్షపండ్లు, ఖర్జూరపండ్లు, తిప్పతీగె వీటిని కషాయము బెట్టి యీయవలయును.
2. తామరదుంప, కురువేరు, దూలగొండవేళ్ళు కషాయము పెట్టి పంచదారకలిపి యీయవలయును.

తొమ్మిదవ మాసమున.—

1. ఇప్పపువ్వు, యష్టిమధుకము, మారేడువేళ్లు, శొంఠి, పుష్కరమూలము వీటిని కషాయము బెట్టి యీయవలయును.
2. ఇప్పపువ్వు, యిప్పవేరుచెక్క, యష్టిమధుకము, మారేడువేరుచెక్క, శొంఠి, వెదురాకు తామరతూండ్లు, వీటిని కషాయము బెట్టి యీయవలెను.

   N.B.—ఇప్పపువ్వుబదులుపిప్పలిదుంప వాడనగును.
3. వట్టివేళ్ళు, ధనియాలు, తుంగకాయలు శ్రీగంధం, పర్పాటకం కషాయంకాచి తేనె, పంచదారకలిపి పుచ్చుకొనవలెను.

వరుసజ్వరములకు.

1 వ మాసమున.—

తెల్లతామరపువ్వులోపల మిద్దెచుట్టువుండు రేకులు, మంచిగంధం, గ్రంధితగరం, వంగభస్మం, వట్టివేళ్ళు, సమభాగములుగనూరిపచ్చిఆవుపాలలో కలిపి సేవించవలయును.

2 వ మాసమున.—

నేలతంగేడుచెక్క రసం, సైంధవలవణం, నూరి చనుబాలతో యీయవలయును.

3 వ మాసమున.—

తక్కోలపువ్వు, తామరమిద్దెరేకులు, నీళ్ళతోనూరి ఆవుపాలతో సేవించవలెను.

4 వ మాసమున.—

పల్లేరుసమూలం, తక్కోలపువ్వు, మంచిగంధం, కలిపి చనుబాలతోగాని ఆవుపాలతోగాని యిచ్చేది.

5 వ మాసమున.—

పిప్పళ్ళు, ఋస్త్రిపళ్లు, కలువదుంప, నాగకేసరములు, సమభాగములుగ ఆవుపాలతో యిచ్చేది.

6 వ మాసమున.—

వెలగవేరు, వాము, పేలపిండి, తెలగపిండివేరు, యివి నూరి ఆవుపాలు పంచదార కలిపియిచ్చేది.

7 వ మాసమున.—

మాదీఫలరసం, నాగకేసరములు, యేనుగదంతపుగంధం, ఆవుపాలతో పుచ్చుకొనవలెను.

8 వ మాసమున.—

తిప్పతీగెవేరు, గుమ్మ్రుడువేరు, కషాయంపెట్టి తేనెగాని పంచదారగాని కలిపి యిచ్చేది.

(b) <u>రసయోగములు.</u>

1. గర్భచింతామణిరసము.—శుద్ధిచేసిన పాదరసము-

శుద్ధిచేసిన తాళకము-శుద్ధిచేసిన లోహము-ఇవిదినుసుకు ౧ తులము అభ్రకము ౨ తు॥ కర్పూరము-వంగము-తామ్రభస్మము- జాజికాయలు - తక్కోలాలు- పల్లేరు - చల్లపిల్లిగడ్డలు - ముత్తవపులగము పెద్దముత్తవపులగము - ఇవిదినుసుకు ౧ తు॥ చొ॥ జలముతో మర్ధించి రెండు గురిగింజలంత మాత్రలు చేసి యొసంగిన సన్నిపాతములు గర్భిణికి గలిగిన జ్వరము- తాపము - కుసుమరోగము - బాలింతరోగములు మొదలగునవి హరించును.

2. ఇందుశేఖరరసము.—

శిలాజిత్తు - అభ్రకసింధూరము - పగడభస్మము - మండూరము - స్వర్ణమాక్షికము - హరిదళము - వీనిని సమభాగములుగ మర్ధించి గుంటకలగర - మద్ది - వావిలి - అడ్డసరము - మెట్టదామర - తామర - కొడిసెపట్ట - వీనిరసములయందు భావన చేసి బోడశనగలంత మాత్రలు చేసి దోషమునకు తగిన అనుపానముతో నొసంగిన గర్భిణీస్త్రీకి గలిగెడు జ్వరము - కాస - శ్వాస - తలనొప్పి- రక్తాతిసారము - గ్రహణి - వాంతి - అగ్నిమాద్యము, దౌర్బల్యము మొదలగునవి పోవును.

3. గర్భవిలాసరసము.— 52 వ పేజీ చూడుము.

(c) <u>తొమ్మిదిమాసములకు దివ్యయోగము.—</u>

తొలినాడు ఒక్క మిరియపుగింజను న్నూ. తులసి ఆకును న్నూ నూరి సువ్వగింజలంత తొమ్మిదిమాత్రలు చేసి పొద్దుట నొక అరటిపండును ఒలిచి మూడుతునకలు చేసి మొదటితునకయందు నొకమాత్రయుంచి మింగించవలెను. ఆతరువాత రెండవతునకలో ఒకమాత్ర పెట్టి మింగించవలెను. మూడవ తునకలో ఒకమాత్ర బెట్టి మింగించవలెను. ఆమరునాడు ఆలాగుననే అరటిపండు నాలుగు తునకలు చేసి మొదటితునక మింగించవలెను. ఆతరువాత మూడుమాత్రలు మూడుతునకలతోను యీయవలెను. మూడవనాడు అరటిపండు అయిదుతునకలు చేసి మొదటి తునకను మింగించవలెను. నాలుగుమాత్రలు నాలుగుతునకలతో యీయవలయును. ఇచ్ఛాపథ్యం. నెలలు యెన్ని అయితే అన్నిగింజలు. నెలఒక్కటయిన ఒక్కటి, నెలలు రెండయిన రెండుచొప్పున నెలకొక్కొక్క మాత్రను హెచ్చించవలెను. ఈప్రకారమే తులసిఆకుతో తొమ్మిది మాత్రలు చేసి తొలినెలకు బందుబస్తుగానే యిచ్చినగర్భిణీ జ్వరములు మానుదు.

జ్వరశూలలు.

మొదటిమాసమున.—

వద్మకం - మంచిగంధం - వట్టివేళ్ళు-శొంఠి - మరాటిమొగ్గలు - లక్కయివి సమాంశము కషాయము కాచి యీయవలయును.

రెండవమాసము:—

నేలతంగేడు - కల్లువుష్వ - వీటిని చన్నీళ్ళతో నూరి పాలతో పుచ్చుకొనవలెను.

మూడవమాసము.—

వట్టివేళ్ళు - మంచిగంధం - పద్మకం - గ్రంధితగరము - గుంతిపారు - లేతమారేడుకాయ సమాంశము కషాయము కాచి పాలతో యీయవలయును.

నాల్గవమాసము.—

ఆవుపాలు - అరటిదుంప - నల్లకలువదుంప - లేతమారేడుకాయ- సమాంశము కషాయము బెట్టి యీయవలయును.

అయిదవమాసము.—

నల్లకలువదుంప, మంచిగంధం, అరటిదుంప, లేతమారేడుకాయ సమాంశము కషాయము బెట్టి యీయవలయును.

ఆరవమాసము.—

1. వెలగగింజలు, దానిమ్మవిత్తులు, నల్లకలువదుంప, నాగకేసరాలు, సమాంశములుగ కషాయము కాచి పాలతోగాని, నీళ్లతోగాని యీయవలయును.
2. నాగకేసరాలు- మిరియాలు- సమభాగములుగ కుంచెడునీళ్లతో కషాయము బెట్టి సోలెడగునట్లు మరగ కాచి యీయవలయును.

ఏడవమాసము.—

1. నల్లకలువదుంప- తామరతూండ్లు- నగసావాలు సమాంశములుగ కషాయము కాచి మరగనిచ్చి యీయవలయును.
2. వెలగవేరుచెక్క- వస- వాము - పంచదార - వరి పేలాలు పాలతో నూరి పాలుకలిపి త్రాగవలెను.

ఎనిమిదవమాసము.—

శొంఠి- వల్లేరు- ద్రాక్ష- ఖర్జూరం- తిప్పతీగె యివి కషాయము బెట్టి యీయవలయును.

పదివమాసము.—

నల్లకలువదుంప తామరతూండ్లు యీరెండు సమాంశములుగ కషాయము కాచి పాలతోగాని, చన్నీళ్లతోగాని యీయవలయును. అనుపానమునకు ముందుగా పాలు త్రాగించవలెను.

జ్వరాతిసారము.

1. మామిడిపట్ట, నేరేడుపట్ట, వీటి కషాయమునందు వరి పేలాలపిండివైచి పుచ్చుకొనిన గర్భిణీస్త్రీకి కలిగెడి జ్వరాతిసారము మానును.
2. మంజిష్టి, యష్టిమధుకము, లొద్దుగచెక్క, వీటిని చూర్ణము చేసి శర్కరపాకముపట్టి ఆచూర్ణము నా పాకములోవేచి లేహ్యపక్వముగ తినిపుచ్చుకొనిన గర్భిణీస్త్రీకిగలుగు జ్వరాతిసారము, రక్తాతిసారములు మానును.

3. మామిపట్ట, నేరేడుపట్ట వీటికషాయమునందు వరిపేలాలపిండివైచి, కలిపిపుచ్చుకొనిన, గర్భిణీస్త్రీకి గలిగెడి జ్వరాతిసారము మానును.

శూలలకు.

1. వెంపలివేళ్ల కషాయమిచ్చిన గర్భిణీశూలలు మానును.
2. శొంఠి, మారేడు, చిట్టాముట్టి, యీకషాయములో నేతినికలిపి త్రాగిన బహూపద్రవశూలలు మారించుటయేగాక గర్భస్రావముకూడ మానును. ప్రసవించు స్త్రీకి చనుపాలుపడును
3. తామరదుంపరసం, పాలు, పంచదార, పసుపు, కలిపియిచ్చేది.
4. ముత్తువపులగం, శొంఠి, నూరి నేతితో ఉడికించి యీయవలెను
5. శొంఠి, మారేడువేరు, ముత్తువపులగం, యివిసమముగ కషాయంకాచి అందులో వేయించిన సైంధవ లవణం, యింగువ, కలిపి, నేతితో యిచ్చేది.
6. అల్లపురసము, పాలు, కాచి, నెయ్యి, బెల్లం, పిప్పలి చూర్ణంకలిపి యీయవలెను
7. శొంఠి, జీలకర్ర, పుప్పు, వీటినివేయించి చూర్ణించి 4 తు, చూర్ణమును గంజిలోగలిపి బుచ్చుకొనిన గర్భిణీస్త్రీలకు గలిగిన శూలలుమారించును.
8. గర్భిణీస్త్రీకి దాహము జనించెనేని కోమలమైన శ

తోపచారములు జేయవలయును. కుశ, కాశ, అముదపువేరు పెద్దపల్లేరు, వీటియొక్క వేళ్లను పాలలో వేసి కాచి అందు శర్కరవేసి పుచ్చుకొనిన గర్భిణీస్త్రీకి శూల మానును.

2. పెద్దపల్లేరు, అతిమధురము, ద్రాక్ష, వీటిని పాలలో నూరి శర్కర, తేనెవేసి పుచ్చుకొనిన గర్భవేదన మానును.

గర్భిణీకామిల.

పిప్పళ్లు, పూడుగవేరు, చెన్నేరుదుంప, వీటిని పెరుగుతో యిచ్చిన గర్భిణీ కామిలలు మానును.

గర్భిణీగ్రహణి.

1. మామిడిపట్ట, నేరేడుపట్ట కషాయముకాచి వరిపేలాలపిండివేసి సేవింపవలయును.
2. ధనియాలు కలితో నూరి పంచదారకలిపి యియ్యవలయును.
3. శొంఠి, మారేడుపండుగుజ్జు కషాయంబెట్టి వరిపేలాలపిండి కలిపియియ్యవలయును.
4. బియ్యముతో చేయబడిన సత్తు (పేల) పిండి, మామిడి, జీడి, నేరేడుచక్క వీటిని చూర్ణించి తేనెతో బుచ్చుకొనిన గర్భిణీస్త్రీలకుగలిగెడుసంగ్రహణిశమించును
5. శొంఠికొమ్ము తెచ్చి దానిని నీటితో మెత్తగానూరి రొట్టెజేసి దానిపైన నొకరావిఆకును, క్రిందనొకరా-

విఆకును నునిచి రెండు కాలుచున్న పిడకల మధ్యను ఆకులు కాలువరకు నుంచి పిదప దానినితీసి మరల యుదకముతో నూరి పైవిధమున 8 మారులు రొట్టెను కాల్చితొమ్మిదవపర్యాయము నూరిన ముద్దలో మిరియపుగింజలంత మాత్రలజేసివాడిన గ్రహణినివారించును.

N B. సామాన్యముగా శీతులముల శొంఠికంటె హెచ్చుగా వాడక అవసరము వెంబడి తాజాగా తయారు చేసికొననగును. ఇది ప్రశస్తమగు యోగము.

శ్వాసకాసలు.

1. గంటుభారంగి, త్రికటుకములు వీటిచూర్ణంసమభాగములు చేసి బెల్లముతో యియ్యవలయును.
2. మారేడుగుజ్జు, వరిపేలాలు నీళ్లతో పిసికి యియ్యవలయును.
3. కోలపొన్న, చిట్టాముట్టి, అడ్డసరము, వీటిరసమును గర్భిణీస్త్రీ పానముచేసిన రక్తపిత్తము, కామిల, శోఫ కాసశ్వాస, జ్వరములు మానును.
4. మిరియాలచూర్ణము, శర్కర, తేనె, ఘృతము వీటినన్నిటిని లేహరూపముగావించిబుచ్చుకొనిన గర్భిస్త్రీలకు గలిగెడి దగ్గులుశమించును.
5. మారేడుపండు గుజరు, వరిపేలాలు, నీటిలోవేసి పిసికిభక్షించినను లేక గంటుభారంగి, శొంఠి, పిప్పళ్లు వీట్లను చూర్ణించి బెల్లము వేసి పిసికి పుచ్చుకొనినను, గర్భిణీస్త్రీలకు గలిగెడి శ్వాసకాసలు మానును.

6. కర్కాటకశృంగి, గంటుభారంగి, పిప్ప, త్రికటుకములు, కావిరాయి, కటుకరోహిణి, కరక్కాయలు వీటిని సమభాగములుగ నూరి కల్కముతీసి అందు నెయ్యిగాని లేక తేనెగాని కలిపి సేవించిన గర్భిణీ శ్వాసకాసలు మానును.

మూత్రావకోధము.

తృణపంచమూలమును నూరి కల్కముచేసి పాలలో వైచి కాచి గర్భిణీస్త్రీ పానముచేసెనేని మూత్రావరోధము మాని సుఖమును జెందును.

N. B.—తృణపంచమూలమనగా వరి, చెరుకు, కుశ, కాశ, శరతృణ, వీటిమూలములు. ఇవి తాపము, రక్తపిత్తము, మూత్రబంధములను పోగొట్టును.

అతిమూత్రము.

పూట 1 కి అడ్డిగెత్తు కాంతమును తేనెతో కలిపి యీయవలయును.

గర్భచలనము కాకుండుటకు.

ప్రథమమాసమున.—

ద్రాక్షు, యష్టిమధుకము, చందనము, రక్తచందనము వీట్లను నూరి, ఆవుపాలలో కలిపిపుచ్చుకొనిన గర్భచలనము ఆగి గర్భము స్థైర్యమును జెందును.

రెండవమాసమున.—

తామరతూండ్లు, నాగకేసరములు, వీటిని శీతోద

కముతో నూరి పాలలో కలిపిపుచ్చుకొనిన, గర్భచలనము ఆగి గర్భము స్థైర్యము జెందును.

మూడవమాసమున.—

నాగకేసరములను పాలతో నూరి, ఆవుపాలయందు శర్కరవేసిపుచ్చుకొనిన గర్భచలనముఆగిగర్భము స్థైర్యము జెందును.

నాలుగవమాసమున.—

గర్భచలనమువలన దప్పి, శూల, తాపము, జ్వరములు కలిగినయెడల అరటిగడ్డ, నల్లకలువ, వట్టివేళ్లు వీటిని సమభాగములుగా పాలతో నూరి పానము జేసిన గర్భము స్థైర్యము జెందును.

అయిదవమాసమున:—

గర్భచలనము, శూల, యివి కలిగెనేని దాళింబ చిగురు, చందనము, వీటిని నూరి పెరుగులో కలిపి తేనెవేసి పుచ్చుకొనినను, లేక నల్లకలువలు తామరతూండ్లు, రేగుఆకులు, నాగకేసరములు వీట్లను శీతోదకముతో నూరి పాలలో కలిపి పుచ్చుకొనినను గర్భచలనము, కలగకపోవుటయేగాక గర్భశూలలు సహితము నివర్తించును.

ఆరవమాసమున.—

గర్భము చలించెనేని కావిరాయి, ఆవుపేడకొయిక్క—బూడిదె, కృష్ణరేగడ, వీట్లను కషాయము బెట్టించ

ల్లారిన పిదప పాలు, చందనము, శర్కర యివి వేసి కలిపి పుచ్చుకొనిన గర్భము చలింపదు.

ఏడవమాసమున:—

గర్భచలనము గలిగినేని వట్టివేళ్లు, ఏనుగపల్లేరు, తుంగగడ్డలు, మంజిష్ట, నాగకేసరములు, తామర తూండ్లు, వీటిని కషాయముపెట్టి శర్కరవేసి పుచ్చుకొనిన గర్భము స్థిరముగనుండును.

ఎనిమిదవమాసమున:—

గర్భము చలనము గలిగెనేని లొద్దుగచెక్క, పిప్పళ్లు, వీటిని చూర్ణముచేసి తేనెవేసి, కలిపి పుచ్చుకొనిన గర్భము స్థైర్యమును జెందును.

తొమ్మిదవమాసమున.—

ప్రథమమాసము మొదలు గర్భచలనాదులయందు పై చెప్పబడిన చికిత్సలు చేసిన తొమ్మిదవమాసము నందు సుఖప్రసవమగునుగాన యీరీతిగ గర్భపోషణ చేయవలయును.

గర్భిణీవ్యాధి నివారక ఘృతము.

మంజిష్ట, అతిమధురము, త్రిఫలములు, కటుకరోహిణి, ఖండశర్కర, కొమరబిండి, కన్యకమారి అజామోదము, రెండుపసుపులు, పేంకణపుష్పము తామర దుంపలు, రక్తచందనము. లక్క, వీనిని దినుసొకటింటికి ఒక్క ½ తులము చొప్పున చూర్ణించి గోశేరు

గోఘృతము 3 శేర్లు శతావరి రసము, వీటినన్నిటి నేకముచేసి ఘృతమునుగాచి ప్రతిదినము నొక తులము ఘృతమును బుచ్చుకొనిన సమస్త యోని రోగములు శమించుటయుగాక, పురుషులు బుచ్చుకొనిన నపుంసకత్వముకూడా నివారించును. గొప్ప కామియగును. ఈ ఘృతమును బుచ్చుకొనిన స్త్రీ పురుషులకు శిశువుజనించిన మహాపరాక్రమవంతుడు. బహుపరాక్రమశాలి అగునని యోగతరంగిణిలో చెప్పబడియెను.

కడుపుబ్బుటకు బిగబట్టుటకు.

రెండుడబ్బులయెత్తు వేడినీటిలో ¼ తు॥ యెత్తుగాని ½ తు॥ యెత్తుగాని పల్చగా వెచ్చచేసిన ఆవునెయ్యి వేసి రెంటినిబాగుగా కలిపి గోరువెచ్చగానుండగా నిచ్చిన గర్భవతులకు కడుపుబ్బినను కడుపు బిగ బట్టినను బాధనివారించును.

పిండము కదులుచుండుటకు.

1. ఖర్జూరకాయలు, దానిమ్మపండ్లు, వీనిని సమభాగముల గైకొని నీళ్లుపోసిపిసికి ఒకగిద్దెడురసంతీసి అది గ్రాహిచేసి ఆరసములో గచ్చకాయంత ఆవు వెన్నను ఒకదమ్మిడీయెత్తు తేనెయును కలిపి యిచ్చిన పిండము తిరిగి సుఖముకలుగును.
2. మెత్తనిదూది తలచని పింజగావట్టి, నాభిమీదనుంచి

ఆవునెయ్యి ఆరారగా వేయుచుండవలయును. ఈ పరిహారము వేసిన వక ఘంటకు పిండము కదలి ఖులాసాగా నుండును.

గర్భిణుల ఉబ్బు మొదలగువాటిని హరించునవి — పెద్దముత్తువపులగము, సహదేవి, నాగముత్తువ, ముత్తవపులగము మొదలగునవి.

గర్భాశయమునకు సత్తువ చేయునవి.— ఆవుపాలు, వెన్నెరు, తెల్లచండ్రచెట్టు, ఇంగువ, కలువదుంప, లవంగములు మొదలగునవి.

గర్భాశయమందు నొప్పి నివారింపజేయునవి.—మెంతికూర కర్పూరము, మొమ్మాయి, కలబంద మొదలగునవి.

గర్భాశయముపైన పనిచేయునవి.—వెర్రిపుచ్చచెట్టు, [illegible] పిప్పలిమూలము, మెంతికూర నవాసాగరము లోనగునవి.

గర్భిణీస్త్రీలకు పథ్యము.

పెసలు, గోధుమలు 60 దినములకు ఫలించెడివడ్లు, జాంగలమాంసరసము, మారేడుకాయ, ముదురు గుమ్మడికాయ, పొన్నగంటికూర, పొట్లకాయ, లేతముల్లంగిగడ్డలు, కాకరకాయ, వంకాయ, మనుబాలకూర, చిర్రికూర, ద్రాక్షపండు, దాడింబపండు, ఖర్జూరపండు, ఆవుపాలు చల్ల నెయ్యి, లఘుకరద్రవ్యములు మొదలగునవి.

గర్భిణీస్త్రీల అపథ్యము.

మిక్కుటముగ సంచారము చేయుట, పగలునిద్రించుట, కడుభారమును మోయుట, జాగరణము సేయుట, క

ఠినాసనమున నిద్రించుట. గొంతుకూర్చుండుట, ఏడ్చుట, కోపమును జెందుట, భయపడుట, మలమూత్రవేగమునడ్డగించుట, పీడజెందుట. వమనరేచములకు సేవించుట, ఉపవాసముచేయుట, ఎండలోదిరుగుట, నిప్పుసెగయందుండుట గురుకరద్రవ్యములు, మలబద్ధకరద్రవ్యముల సేవించుట, రక్తమునుదీయుట, నిట్టూర్పువాతమును విడుచుట, పల్లములో కూర్చుండుట, నేలవాయిబరుండుట, బరిపెసుగు దాగుట, వెల్లకిలబరుండుట మొదలగునవి.

సుఖప్రసవచిహ్నములు.

కడుపునందు గర్భము బాగుగా వృద్ధిబొంది రేపో మాపో ప్రసవింప నున్నప్పుడు బడలిక, కడుపుజారుట, కన్నులు గుంటలుపడుట, అలసటజెందుట, క్రిందికడుపుబరువగుట, అరుచి, నోటనీరు గలుగుట, ప్రతిక్షణమందును దిరుగుట, తొడలు, కడుపు, నడుము, వీపు, ఆరొమ్ము, పొత్తికడుపు, గజ్జలు, వీనియందు నొప్పిపుట్టుట యోనియందు అదరుట, నొప్పి, పోట్లు, గలుగుట, యోని వికసించుట జలము స్రవించుట, పెద్దనొప్పులువచ్చుట, పిమ్మట గర్భజలము పడుట ఈలక్షణములు కలుగును.

చికిత్సలు.

1. ప్రత్తిగింజలు, మద్దిచెక్క, జటామాంసి, వెన్న, నెయ్యినూరి యోనికిపూసిన సుఖప్రసవముకల్గును.
2. మరిపిత్తులు, మేకపాలతోనూరి త్రాగిన సుఖప్రసవముకల్గును.

3. ప్రత్తిగింజలు, గుమ్మడు ఆకు మరివేళ్లరసముతో నూరి అరికాళ్లకు రాచిన సుఖప్రసవము కల్గును.
4. చంగల్వకోష్టు తేనె, చనుబాలతో నూరి యోనికి పూసిన సుఖప్రసవము కల్గును.
5. పెద్దకల్లేరు, యష్టిమధుకం, ద్రాక్షపండు, పాలతో నూరి పంచదార తేనె, కలిపియిచ్చిన సుఖప్రసవము కల్గును
6. పెద్దదూసు వేరుచెక్క, ఇంగువ, సైంధవలవణము, కలితో నూరిలోపలికియిచ్చిన సుఖప్రసవము కల్గును.
7. కాకిదొండచెక్క రసం యిచ్చిన సుఖప్రసవము కలుగును
8. విషబొద్దివేళ్లు. చెన్న చెర్లగడ్డ అడ్డసరము, తెల్ల ఉత్తరేణి, జటామాంసి వీనిని నూరి గర్భిణియొక్క నాభి, పొత్తికడుపు. భగము వీనియందు లేపనము చేసిన సుఖప్రసవము కల్గును.
9. మంచినూనె, చంగల్వకోష్టు, వెలిగారం జాజిఆకు, తులసి చెట్టుసమూలం, పెరుగుతో నూరి యోనికి రాచిన సుఖప్రసవము కలుగును.
10. పిప్పళ్లు, వస, వీటిని ఉదకముతో నూరి ఆముదము గలిపి బొడ్డుపై లేపనము చేసిన కడు ప్రమాదము వలన మిక్కుటముగ పీడజెందుస్త్రీ సుఖముగ ప్రసవించును.
11. మాదీఫలపువేరు, అతిమధురము, అనువాటి చూర్ణము ను నేతిలో కలిపి త్రాగిన స్త్రీ సుఖముగ ప్రసవించును

12. పాముకుబుసము, మకావము వీటిని పొగవేసిన స్త్రీలకు సుఖప్రసవము గలుగును.
13. తాటిచెట్టుయొక్క ఉత్తరపువేరునుగాని, లేక చెరకుయొక్క ఉత్తరపు వేరునుగాని, ప్రసవించుస్త్రీయంత పొడవుగల నూలుతో బంధించి నడుమునకు కట్టినను, తెల్లయుత్తరేణివేరు వేపవేరు, వెలమసంధివేరు, అనువాటిలో దేనినైనను శుభకారనక్షత్రయోగములయందు దెచ్చికట్టికొనినను స్త్రీ సుఖముగ బ్రసవించును.
14. మన్నదూడగల గేదెపాలవెన్న, వెదురాకు వీటిని మెత్తగానూరి గర్భిణీ స్త్రీ నాభికిపట్టువేసిన సుఖప్రసవము కలుగును.
15. ఉత్తరేణివేరును యోనియందుంచినను ఉత్తరేణివేరును తెచ్చి ఆస్త్రీ అపానస్థలముమీద అడ్డముగా నుంచిన ప్రసవముగును. ప్రసవమైనతరువాత తీయవలయును. ఉత్తరేణివేరును పూడదీయునప్పుడు తెగకుండా వచ్చిన మగశిశువును, తెగినయెడల ఆడుశిశువును, కలుగును.
17. మారేడువేరుత్రవ్వితెచ్చి వుంగరమువలెచుట్టి దానిని గర్భిణీ స్త్రీ యెడమకాలి బొటనవ్రేలికుంచిన ప్రసవించును.

18. పుష్యోత్త చెట్టును వేళ్లతో పెల్లగించి తెచ్చి దానినిగాని దుష్టుపువేరునుగాని, ఆస్త్రీ తలకడ దిక్కున పెట్టిన ప్రసవించును.

సుఖప్రసవద్రవ్యములు:— శ్రీగంధము, యష్టిమధుకము, బిత్తై నెయ్యి, సైంధవలవణము, ఇంగువ, కొబ్బరికాయనీరు, వీనిని పానముచేయుట. నాభివేసి కాచిననూనెను బూయుట, ఉత్తరేణివేరును యోనియందుంచుట, వీటిచే సుఖప్రసవము కలుగును.

గర్భజరోగములు.

ఇవి ఎనిమిది విధములు.—

1. ఉపవిష్టకగర్భము.— స్త్రీకి గర్భము నిలిచినపిదప క్షారము, ఉష్ణపదార్థములు మొదలగువానిని విశేషముగ భక్షించుటచే నుష్ణాధిక్యమై రక్తముస్రవించును. అందుచే గర్భము వృద్ధిచెందక స్తబ్ధమై కదలుచుండును.
2. నాగోదరము.— శుక్రధాతువు రక్తముతో సంయోగమగు కాలమున వాయువు సర్పాకారముగ నుదరముజొచ్చి, దానినుబ్బించుటచే గర్భము కానుకసమయమున స్వేచ్ఛగ సకనముగాని లేక లోననే జీర్ణముగాని అగును.
3. మక్కల్లము.— గర్భముండగనేనియు, ప్రసవమైన పిదపనేనియు, గలిగెడు నొకశూలచే మరణము ప్రాప్తించును.

4. మూఢగర్భము.— వాయువుగతి వైకల్యముగలిగి గర్భమును జడత్వమును బొందించి యోనియందును ఉదరమునందును శూల పుట్టించును.
5. విష్టంభగర్భము.— అకాలభోజనమునను, రూక్షాదిపదార్థ సేవనమునను, వాయువు ప్రకోపించి గర్భము శోషింపజేసి వృద్ధిచెందనివ్వకుండుటచే తల్లికి ప్రకృతులందు దార్ఢ్యము తప్పి యీగర్భము పతనమైనను తగినప్రమాణహీనమై వాతవేదనా యుక్తమై యుండును.
6. గూఢగర్భము.—గర్భము వృద్ధిజెందక కొన్నిదినములలో జీర్ణమగును.
7. జరాయుదోషము.—గర్భాశయమున శిశువును బుట్టుకొనియందు జరాయువుచెడి యాశిశువునకు వికారమును గలుగజేయును.
8. గర్భపాతము.—భయము, దెబ్బ, ఉష్ణము, మొదలగువాటిచేనేని, అత్యుష్ణపదార్థములగు చిత్రాన్నము మొదలగువానిని భక్షించుటచేనేని విషభక్షణచేనేని గర్భపిండము పడిపోవును.

మక్కల్లము.

నిదానము.—స్త్రీప్రసవించిన తక్షణమే యోనిని బాగుగపిసికి ఆయోనియందు బాహ్యవాయువు ప్రవేశించనటుల వస్త్రాదులచే బంధించి సంరక్షణచేయవలయు. అటులచేయక పోయిన యోనిగలవాయువు ప్రకుపితమై ప్ర

వించునట్టి రజస్సును నిరోధించి స్త్రీలయొక్క హృదయము, శిరస్సు, పొత్తికడుపు, వీటియందు మక్కల్లమను శూలను జనింపజేయును.

N.B. ఈపై గర్భదోషములలో మక్కల్లమనునది గర్భమక్కల్లము సూతిమక్కల్లము అని రెండువిధములు. అందుగర్భముండగనే మసూరికల్పమున వాతప్రకోపముగలిగి శూలపుట్టి గర్భముచచ్చుట గర్భమక్కల్లమనియు ప్రసవించినపిదప వాయువు స్వకీయకారణోద్రేకమును జెంది గర్భరక్తమును మరికీ నీళ్లను నశింపజేయుచు నూర్ధ్వగామియై బాలింతయొక్క శిరస్సునందును, ప్రక్కలందును, వస్తి హృదయములందును శూలను బుట్టించి యోనిని సంకుచితముగజేసి యూర్ధ్వాధ శ్వాసములను బెంచి యాబాలింతను జంపుట ప్రసూతిమక్కల్ల (యోనిసంసరణ) మని శార్ఙ్గధరసంహిత యందును, మఱియు నీయోని సంసరణము మృత్యుతుల్యమగుటచే చికిత్సకసర్వమని మాధవనిదానమందును, చెప్పబడియెను.

చికిత్సలు.

1. పొంగించిన ఇంగువ, నేతితో చేర్చి, పుచ్చుకొనిన మక్కల్లశూలనివర్తించును
2. యవక్షారమును, చూర్ణము చేసి ఉష్ణోదకముతోగాని నేతితోగాని, పానము జేసిన, అది నివర్తియగును.
3. శొంఠి, పిప్పలి, మిరియాలు, దాల్చిన్ని, లవంగపత్రి, నాగకేసరములు, ఏలకులు, ధనియాలు, వీనిని చూర్ణము చేసి, పాతబెల్లముతో మిశ్రమముచేసి స్త్రీ భక్షించిన, మక్కల్లశూలనివర్తించును.
4. పిప్పళ్లు, మోడి, మిరియాలు, గజపిప్పళ్లు, శొంఠి, చిత్రమూలము, చవ్యము, రేణుకబీజములు, లవంగపట్ట, వోమము, ఆవాలు, వేల్చినఇంగువ, గంటుభారంగి, అగరుశొంఠి, కొడిశపాలవిత్తులు, జీలకఱ్ఱ, తురకవేప, చాగ, అతివస, కటుకరోహిణి, వాయువిడంగములు (పిప్పల్యాదిగణము) వీనికి కషాయముపెట్టి పుష్పవైచి పుచ్చుకొనిన కఫరోగము, వాతరోగము, గుల్మము, శూల, జ్వరము, మక్కల్లశూల, ఇవి నివర్తించుటయే గాక అగ్నిదీపనము ఆమపాచనము వీటిని గలుగజేయును.

వజ్రకాంజికము.—పిప్పళ్లు మోడి, చవ్యము, శొంఠి ఓమము, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, పసుపు, మానిపసుపు, బిడాలవణము, సౌవర్చలవణము, వీనినినూరి పులికడుగు పోసి పాలుకాచునట్లు కాచి యునంగిన ఆమము, కఫము నశించును. వీర్యవృద్ధి, జఠరాగ్నిదీపనము కలుగును. మక్కల్లశూల హరించును. పాలుకలుగును.

మూఢగర్భము.

అసాధ్యమూఢగర్భలక్షణము:—గర్భిణికి మెడనిలువక శరీరము చల్లగను, ప్రజ్ఞతెలియకను పక్కల

యందు శిరలు నీలవర్ణముగ నుండిన యెడల గర్భిణీ స్త్రీయును ఆగర్భపిండమును, అన్యోన్యముగ నొకరి నొకరు నశింపజేసికొందురు.

చికిత్స.

N.B.—ఇందు చికిత్సలు ఎక్కువగా శస్త్రవైద్యముతో సంబంధించినవి గాన మంచి నిపుణులగు శస్త్రవైద్యుల రప్పించి చికిత్సల జేయించవలయును.

ఫాలసాచెట్టుయొక్క వేరును గాని, ముయ్యాకుపొన్న వేరును గాని జలముతో నూరి పొత్తికడుపు, నాభి, భగము, వీట్లయందు లేపనము జేసిన మూఢగర్భము బయలు వెడలును

ప్రసవానంతర యోని చికిత్సలు.

1. మోదుగుగింజలు, పరిపక్వమయిన మేడిఫలములు, వీటిని నూనెతో మర్దించి ౨౧ రోజులు లేపన మొనరించిన భిన్నమయిన యోని గాఢీకరముగ నుండును.

2 పాముకుబుసము, కటుకరోహిణి, ఆవాలు వీటిని ఆవనూనెతో నూరి భగమునకు ధూపమేసిన భగమునందుండు సర్వబాధలు శమించి పీడారహితముగా నుండును.

3 చన్నచర్లగడ్డలను కషాయము బెట్టి పాదములను హస్తములను ప్రక్షాళనం బొనరించిన మృతశిశువును దీయబడిన యోనిబాధ శమించును.

గర్భస్రావపాతములు.

నిదానము:—నాలుగు మాసముల వరకు గర్భము ద్రవముగ నుండును. ఇది స్రవించిన గర్భస్రావమనబడును. ఐదు లేక ఆరవ మాసమున గర్భము కఠినముగ నుండును అది పడిన గర్భపాతమనబడును. ఆరు నెలల తరువాత ప్రసవింపదగిన కాలమునకు ముందుగ పతనము కలిగిన యెడల నెలలు తక్కువ ప్రసవమని అందురు, స్రావము మిక్కిలి తరుచుగా మూడవ నెల ప్రారంభముననే కలుగుచున్నది. ఇది సంభవించుటకు పూర్వము రక్తము స్రవించును. ఈరక్తస్రావము మొదట యెక్కువగా నుండదు కాని స్రవించుట మూడు దినములు మొదలు మూడు వారములలోపల హెచ్చుచువచ్చి చివరకు మిక్కుటముగ స్రవించుట మొదలిడును. కొన్ని వేళలయందు ఈపతనమునకు మొట్టమొదటిగుర్తు చలి' ఒణుకు, అట్టిసమయములందు క్రీగడుపు మంటగను పుండుగను పోట్లుపొడిచినట్లుగను కానుపించి కొన్నిదినముల పర్యంతము రక్తము స్రవించుట ఆగును. కొందరికి పతనము అగుపర్యంతము యీనొప్పి ఎప్పుడును బాధించుచుండును. మఱికొందరికీనొప్పి రెండు మూడు వారముల పర్యంతము అప్పుడప్పుడు ఆగిఆగి తిరిగి వచ్చుచుండును. మధ్యఆగినపుడు తిరిగి సంభవించదను నట్లు మనస్సునకుతోచును. కాని చివరకు అదిపాతముసంభవించునట్లు చేసితీరును. మఱియు పిండము క్రిందపడక

పూర్వము రక్తము మిక్కుటముగ స్రవించినను పతనానం
తరము దానిని చుట్టియుండు పల్చని తోలుపొర గర్భకోశ
మున నిలచినను ఉపద్రవము సంఘటిల్లును. ఈ చర్మపు
పొరలు గర్భకోశమునుండి అందుకొన్న విషప్రాయమయి
దేహమున నిల్వయుండి అనేకకీడుల మూడజేయును.

లక్షణములు:—గర్భము విచ్ఛిత్తగునపుడు కల్గుబా
ధ చెప్పుటకు వీలులేకున్నను వణుకు, రొమ్ములలో నొప్పి
రొమ్ములుజారుట, కాలుసేతులు పొత్తికడుపు యివి చలు
వలు గమ్ముట, తలనొప్పి, తలతిరుగుట, గర్భకమలము
నుండి హెచ్చు తగ్గుగ వచ్చుట, శిశువు కల్గునపుడు వచ్చు
నొప్పి కనుపించుట, బలహీనత, ముఖము వెల్లబారుట మొ
దలగునవి సంభవించునని చెప్పనగును గర్భపాతమున
దాహము పార్శ్వము, పృష్టము, నడుము వీనియందలి
నొల, ప్రదరము, ఆనాహవాతము, మూత్రబద్ధము కల్గును.
గర్భము* స్వస్థానము విడిచి స్థానాంతరమునకుబోయెనేని
ఆమ పక్వాశయాదులయందు వేదన, పైన చెప్పబడిన దాహా
ద్యుపద్రవములు కల్గును.

కారణములు:— వ్యాధుల బలీయము గర్భ
కోశముయొక్క సత్తువను చెరిపి గర్భము విరివి జెందుటకు
భంగము కల్గించును. అందువలన పిండము చచ్చును. సా
ధారణముగ సంభవించు యేవ్యాధియైన దేహదార్ఢ్యమును
క్షీణింప జేసినయెడల గర్భస్థపిండము జీవింపజాలదు.

మొదటి గర్భధారణమున క్రీకడుపు, బొడ్డు వీనియందుండ
వలసినంత యెడముండకుండుటచేత తరుచుగా పతనము
సంభవించుచుండును. దుస్తులు బరువుగా దాల్చుటయు,
కావలసినంత దేహపరిశ్రమ లేకుండుటయు, అట్లు యెడ
ముండకుండుటకు హేతువులు. సంభోగ మర్యాతిక్రమణము
ఈపతనమునకు మూలము. అతిసంభోగము తల్లిజీవశక్తు
లను మఱియొక విధముగ వ్యయపఱచి పిండముయొక్క
జీవమునకు దౌర్బల్యము కల్గించును. గర్భపతనమొకమారు
సంభవించిన స్త్రీకి తిరిగి గర్భమును ధరించునపుడు
సంభోగింపరాదు. అందువలన గొప్పకీడుమూడును. బరువు
నెత్తుట, పడుట, దెబ్బ, మిక్కిలిచలి, ఏమయిన నొక
వ్యాధి చెడుగాతగులుట. అరాత్తుగా శోకము కోపముసం
భవించుట, లోనగునవి గర్భపతనమునకు సమీపకారణ
ములుగ భావింపనగును. ఒకపర్యాయము గర్భపాతము
సంభవించినయెడల మరల గర్భమును దాల్చినపుడు నాద
టికాలముననే పతనము సంభవించుట సహజము. కాబట్టి
గర్భవతి గర్భపతనము కలుగకుండుటకు ఆరోగ్యవిధాయక
ములననుష్టింపవలయును. గర్భధారణ తరుణమున సంభో
గమును వర్జింపవలయును. ఇట్లుచేయుట బహుముఖ్యము.

వేయేల మిక్కిలిగ బలము క్షీణించుట, మామూలు
నకుభిన్నముగ రక్తము స్రవించుట, శ్వాస, కాస, రాచ
కురుపు, విషమజ్వరము, స్ఫోటకము, సవాయి, గర్భకమల
ముయొక్క మూలిగట్టిపడుట, లేక మెత్తగుట, అదివరకు 1,2

మారులు గర్భపాతము కల్గుట, గర్భస్థపిండమునకు రుగ్మత సంభవించుట, విశేషదుఃఖము లేక ఎక్కుడు సంతోషము భయము కల్గుట, శరీరము కదలుట, అతిసంభోగము, యోనికైన దెబ్బతగులుట, మిక్కిలిగ బరువెత్తుట, గుడ్డలబిగించి కట్టుట, మూత్రనాళమునందుగాని, పురీషనాళములయందు గాని కల్గువ్యాధి, విరేచనములకు మందు, దుర్వాసనల నాఘ్రాణించుట, మొదలగు హేతువులవలన గర్భస్రావమైనను, గర్భపాతమైనను కల్గును.

గమనింపవలసినవిధులు:—ఒక పర్యాయము పతనము సంభవించి అందువలన మనసునకు భయము సంభవించినయెడల తిరిగిగర్భమును దాల్చునపుడు రక్తస్రావము కొంచెముగ కన్పడినతోడనే చూలాలు తానుచేయు పనుల గట్టిపెట్టి పరుండి సంపూర్ణమగు విశ్రాంతిని గైకొనవలయును. అప్పుడు పలుమారు వెచ్చనినీటియందు కూర్చుండి చేయుస్నానముల జేయవలయును. తేలికను, చలువజేయు పదార్థముల భుజింపవలయును. పులుసు వస్తువులను వర్జింపవలయును. వరుసగా గర్భముపోవుట రివాజయిన వారికి గర్భధారణము మొదలు దినమునకు 2 బియ్యపుగింజల యెత్తు ఇంగువమాత్రలను రెండేసి యిచ్చుట ఆరంభించి క్రమముగా పదిమాత్రలవరకు హెచ్చించుచు ప్రసవించుపర్యంతము ఈవిధముగానిచ్చుచుండవలయును. ప్రసవానంతరము నీమాత్రలనిచ్చుట తగ్గించుచు చివరకు మానివేయవలయును.

గర్భధారణ తరుణమున స్త్రీలు తీసుకొనవలసిన జాగ్రత్తయు, చికిత్సయు పతనమైనపిమ్మట కూడమిక్కిలిఅవసరము. నియమితకాలమయిన తరువాత ప్రసవించుట స్వాభావికము. దానికిపూర్వమయినయెడల స్వాభావికముకాదు. ఇట్టియెడల శరీరము తేరుటకు తరుచుగా యెక్కువకాలము పట్టును.

N. B. లోపలనుండు పిండమును బలవంతముగా జంపుటనే భ్రూణహత్య అని అందురు. అట్లు జంపగలుగుటకు మందులు మొదలగు వానిని గైకొనుట మహాపాతకమేగాక మిక్కిలిఅపాయకరము. కాబట్టి యిట్టివానినెప్పుడు నుపయోగింపతగదు.

చికిత్సలు.

గర్భస్రావ చిహ్నములగుపడినపుడు బాగుగా గాలి వచ్చు యింటిలో స్త్రీనిపనినిచేయనీయక పరుండబెట్టవలెను. యోనియందు చన్నీళ్లతో పిచికారిచేయువలయు, 1, 2 మాగులు 4-8 బియ్యపు గింజలయెత్తునల్లమందును నీటిలోకల్పి పిచికారీ చేయవలయును. 20 బియ్యపుగింజలయెత్తు శుద్ధిసూరేకారమును నీటిలో కల్పి 2 ఘంటలకొక పర్యాయము త్రాగించవలెను. డోకుకలిగిన మానవలయును. 1 బియ్యపుగింజయెత్తు నల్లమందును నాలుగుగంటలకొక మారీయవలయును. త్వరితముగ జీర్ణించెడు చల్లారిన అన్నమును పెట్టవలయును. బ్రాంది, తేయాకు, కాఫీలనీయరాదు. విశేషించి నెత్తురు వచ్చినయెడల చన్నీళ్లను గర్భ

ముపై జల్లవలెను. మంచుముక్కలను యోనియం దుంచవలెను. చన్నీళ్లను యోనియందు పిచికారి చేయవలెను. ఈచికిత్సలకు ఆగక రక్తస్రావము యింకను ఆగుచున్నయెడల యీక్రింద నుదాహరింపబడు చికిత్సల జేయవలయును. మఱియు గర్భమున మావిగాని, బొడ్డుగాని ఎంతమాత్రము నిల్చినట్టుతోచినను శస్త్రవైద్యమున నారితేరినవారిచేత చికిత్సచేయించి కొద్దిదినములు ఆస్త్రీని పనిచేయకుండునట్లు జేయవలయును.

1. అంతరదామర, ఆరెపువ్వు, నల్లకలువ, యష్టిమధుకము, లొద్దుగచెక్క, వీటిని కషాయముపెట్టిస్త్రీని, రొమ్ములలోతు నీళ్లలోకూర్చుండబెట్టి యీకషాయమును త్రాగించిన గర్భపాతము నివర్తించును.
2. అకాలమునందు స్త్రీలగర్భము అభిఘాతాదులచే పతనాభిముఖమయ్యెనేని మేకపాలయందు కుమ్మరవానిచేతిమన్ను వేసికాచి తేనివైచి పుచ్చుకొనినను లేక తెల్లనేలగుమ్ముడును మేకపాలలోవైచి కాచి పుచ్చుకొనినను పతనమగునట్టి గర్భము స్థిరముగనుండును.
3. గర్భిణీస్త్రీలకు గర్భపాతశంకగలిగినేని తామరగడ్డలు,నువ్వులు వీనినిసమభాగములుగనూరి శర్కరతేనె, వైచి పుచ్చుకొనిన గర్భపాతనమువలన గలిగెడు భయము నివర్తించును.

4. తామరతూండ్లు, తామరపుష్పములు, విష్ణుమోదకము వీటినికషాయముపెట్టి పుచ్చుకొనిన గర్భస్రావము శమించుటయేగాక దాహము దప్పి మూర్ఛ ఛర్ది అరుచి ఈ మొదలయిన సర్వ వికారములు శమించును.
5. పల్లేరుగాయలు, విష్ణుమోదకము కలువపువ్వులువీటిని ఆవుపాలతో వుడికించి ఆపాలనుపుచ్చుకొనిన గర్భపతనభయము మొదలగునవిశమించుటయేగాక అందువలన కలిగెడు వేదనాదులు సర్వముశమించును.
6. తుమ్మెదగూటి మృత్తిక, మంజిష్ఠి, అత్తిపత్తిచెట్టు, చాగవేళ్లు, తామరతూడులు, వీటిని ఆవుపాలతో నుడికించి పుచ్చుకొనిన గర్భపతనమాగును.
7. శర్కర–తామరతూండ్లు–నువ్వులు– వీటిని సమభాగములుగ నూరి తేనెతో భక్షించిన గర్భపాతభీతి కలుగకుండునని మాధవనిదానమునందు చెప్పబడెను.

☞ ఇకమఱికొన్ని చికిత్సల మాసానుక్రమణికగ నీక్రింద వివరించుచున్నాము.

ప్రథమమాసమున.—

యష్టిమధుకము, శాకబీజము, క్షీరకాకోళి, దేవదారు

రెండవమాసమున.—

అశ్మంతక, నల్లనువ్వులు, తామ్రవల్లి, పిల్లిపీచర.

మూడవమాసమున.—

ముయ్యాకుపొన్న, క్షీరకాకోళి, నల్లకలువ, సుగంధపాల.

నాలవమాసమున.—

తీటకసింద, నల్లసుగంధపాల, సన్నరాష్ట్రము, తామరపూలు, యష్టిమధుకము.

ఐదవమాసమున.—

పెద్దవాకుడు, చిన్నవాకుడు, గుమ్మడు, క్షీరకాకోళి, నేలగుమ్మడు, లవంగపత్రి, నెయ్యి.

ఆరవమాసమున.—

కోలపొన్న, చిట్టాముట్టి, మునగపట్ట, యేనుగపల్లేరు, గుమ్ముడు.

ఏడవమాసమున.—

శింగాడికాయలు, తామరగడ్డ, ద్రాక్షపండు, తుంగముస్తెలు, యష్టిమధుకము, శర్కర,

వీట్లను ఆయా నెలలకు క్రమముగ నొకటొకటి కర్ష ప్రమాణము చొప్పున చేర్చి శీతోదకముతో నూరి నాలుగుతులముల పాలలో కలిపి పుచ్చుకొనిన గర్భశూలలు నివర్తించునని నిత్యనాదీయమునందు జెప్పబడియెను.

ఎనిమిదవమాసమున.—

వెలగ, బిల్వము, వాకుడు, చేతిపొట్లు, చెరుకు, పెద్దములుక. వీటి వేళ్లను పాలయందువైచి పాలతో సమముగ వుదకముపోసి పాలుమిగులునట్లు కాచి స్త్రీ పుచ్చుకొనిన శూలాదులుమానును.

తొమ్మిదవమాసమున.—

యష్టిమధుకము దూలగొండివేరు కాకోళి, సుగం

ధపాల వీనిని పాలలోవేసి కాచి పుచ్చుకొనిన గర్భశూలలు మొదలగునవి మానును.

గర్భస్రావ వారద్రవ్యములు.— సుగంధపాల, శ్రీగంధము, ద్రాక్ష, లొద్దుగ, నేరేడుచిగురు, మొదలగునవి.

గర్భస్రావకరములు.— అడవికంద, ఆడాలు, ఇరుగుడుచెట్టు, ఈశ్వరిచెట్టు, చన్నచెర్లగడ్డ, పొత్తిదుంపలు పిప్పళ్లు, ప్రత్తిచెట్టు, మదనాసబచెట్టు, శీతాఫలపుచెట్టు వెలిగారము, వెల్లుల్లి, నదాపాకు సీమగోరింటగింజలులోనగునవి.

గర్భపాతానంతర రక్తస్రావము.

1. ఉలిమిరిఆకును నీటితో నూరి నెయ్యికలిపి నలుగుబెట్టినను లేపనముజేసినను, గర్భపాతముతరువాత స్రవించు రక్తము కట్టును.
2. యర్రకలువ, నల్లకలువ, కొంచెము యెరుపుగను వాసనయునుగలకలువ, తెల్లకలువ, తెల్లతామర వీనిపూలు, యష్టిమధుకము. (ఇదిఉత్పలాదిగణము,) వీనినిపాలలోవైచి పుచ్చుకొనిన దాహము, తాపము, కడుపునొప్పి, రక్తపిత్తము, మూర్ఛ, వాంతి అరోచకము ఇవిశాంతించి జరాయువువలన పలుమారు స్రవించురక్తము కూడకట్టును.

గర్భస్థపిండమరణము.

నిదానము.—గర్భవతియొక్క మానసిక, ఆగంతుక, ఉపతాపములచేగాని లేక వ్యాధులచేతగాని పీడింపబడిన పిండము గర్భమునందే మృతిజెందును.

లోపలపిండము చచ్చిన గుర్తులు:—

కడుపులో పిండము చచ్చిన యెడల కడుపుచల్లనై గట్టిపడి ప్పరించును. మిక్కిలి బాధకలుగును. పిండము కదలక యుండును. మిక్కిలి దాహము కలుగును. ప్రసవవేదనలు అణగును.

చికిత్సలు.

1. గర్భాశయమునందు శిశువు మృతిజెందెనేని నల్లఆవాలు, ఇంగువ, వీటిని చూర్ణము జేసి కాంజికమునందు నూరి స్త్రీపుచ్చుకొనిన మృతమైనశిశువు బయలు వెడలును.
2. మోదుగవిత్తులను నీటితో నూరి లోపలకుయిచ్చిన చచ్చిన పిండము క్రిందపడును.
3. సంబరేణుకు సైంధవలవణము నూరి త్రాగించిన చచ్చిన పిండము క్రిందపడును.
4. యష్టిమధుకం, ఆవునేతిని కలిపి తినిపించిన చచ్చిన పిండము వూడిపడును.
5. శొంఠి, వెల్లుల్లి నూరి నీళ్లలో కల్పుకుని లోపలకు పుచ్చుకొనినను ప్రత్తి ఆకురసం పాలలో కలిపి యిచ్చినను చచ్చినపిండము వెలికిజారును.
6. మిరియపు గింజలను తమలపాకుతో నూరి లోపలకి యిచ్చిన మృతపిండము క్రిందికిపడును.
7. వెంపలివేరు, గలిజేరువేరు వీనినినూరి లోపలకు పుచ్చుకొనిన చచ్చిన పిండమయినను పడిపోవును.
8. మోదుగఆకులు 7 తెచ్చి మంగలమున వేయించిఆవుని కొనిదెడు నూనెతో కలిపి స్త్రీకి యిచ్చినయెడల కడుపులో చచ్చిన పిండము ఘడియలో పడును.
9. ములకవేళ్ళు, చిత్రమూలము, వీనిని నీళ్లతో నూరిపానము చేయించిన లోపలగర్భము మృతమైగాని జీవించిగాని యుండినను గర్భము వెలికి వచ్చును.
10. చెన్నచర్లగడ్డవేరును నూరి హస్తపాదములయందు లేపనము చేసిన గర్భస్థపిండము బైటికివచ్చును.
11. పిప్పలిచూర్ణము, నల్లజీలకర్ర, సౌవర్చలవణము, వీనిని మద్యమునందుకలిపి త్రాగించిన యోనిశూల శమించును. పిండము బైటికివచ్చును.

మావిపడుటకు.

☞ స్త్రీప్రసవించు కాలమునందు మావి బయలు వెడలకపోయెనేని అది యుదరమునందు శూల, ఆధ్మానము అగ్నిమాంద్యము వీట్లను కలుగజేయును. గాన హస్తము నందుండు గోళ్లనుతీసి తైలమును పూసికొనిప్రసవించిన స్త్రీ యొక్క యోనియందు దానినితిన్నగ ప్రవేశింపజేసి ఆమావిని సుతారముగా తీసివేయవలయును. అట్టిపని అనుభవజ్ఞురాలగు మంత్రసానిచేగాని సద్వైద్యునిచేగాని నిర్వర్తింపబడవలయును.

చికిత్సలు.

1. కేశములను చేతి వేళ్లకు జుట్టుకొని స్త్రీయొక్క నోటియందు ఘర్షణచేసినను, లేక పాముకుబుసము

చేదుపార, తుంగముస్తెలు, తెల్లఆవాలు, వీటిని చూర్ణము చేసి ఆవనూనెతో కలిపి భగమునకు ధూపము వేసినను మావి బయలు వెడలును

2. నీటిపిప్పలివేళ్లను ఉదకముతో నూరి కల్కము చేసి ప్రసవించిన స్త్రీ పాదములకును హస్తములకును లేపనము జేసిన మావి బయలు వెడలును.

3 తెల్లజిల్లేడుపువ్వుయొక్క మధ్యమిద్దె చుట్టునుండు రేకులు యాగానియెత్తు మిరియాలు యాగానియెత్తు మంచిఇంగువ యాగానియెత్తు వేసి నూరి అదియంతయు రెండుమోతాదులు చేసి ముందు ఒక మోతాదీయవలయును. అట్లు పడనియెడల ఒకఝామునకు గాని రెండవ ఝాములోగాని రెండవమోతాదు నిచ్చిన మావిపడును. అక్కడికి పడనియెడల తిరిగి యీప్రకారమే ఔషధము జేయుచు ప్రొద్దుటపూట సాయంత్రము పూటకు వక మోతాదుచొప్పున యిచ్చిన మావి పడిపోవును. లేక ముక్కలుగానైన పడిపోవును. సామాన్యమగు జిల్లేడుపువ్వులు పనికి వచ్చునుగాని తెల్లజిల్లేడు శ్రేష్ఠము. యేమాత్రము మావి లోపల దిగబడినను లోపల ఎండినను కుళ్ళినను ఏడాదిలోపుగా చంపును గనుక యీ చికిత్సను జేయవలయును.

4. నల్లమందు పావుతులం- తాటిబెల్లము రెండుడబ్బుల యెత్తు, పిప్పలికట్టె డబ్బుయెత్తు, ముసాంబ్రము డబ్బు

యెత్తు, ఇంగువ డబ్బుయెత్తు - బాలింతబోలు డబ్బు యెత్తు, వీటిని సారాయితో మెత్తగానూరి గిద్దెడుసారాయిలో వుడకబెట్టి దానిని కడుపుకు పట్టు వేయవలయును.

5. అరిచేతెడు పొట్టులోనున్న చేమపువ్వులు చేతిలో వేసి నలిపి అరపలమెడనుపువ్వులనమిలించిమింగించవలెను. పిదప కాచును గాతిసున్నమును రాచిన తమలపాకులను కలిపి తాంబూలము వేయించవలయును. నాలుగు గడియల తరువాత మావిపడును. దిగువ అపాయస్థలము గాయము విస్తారమయిన పక్షముకు అందు ఆబాధకూడా అధికముగా నున్నయెడల ప్రశస్తమగు బ్రాందిని - ప్రాత బెల్లమును కలిపి మర్దించి బిళ చేసి అపాయస్థలమున గాయముమీద వేసి కట్టుకట్టవలెను. తరువాత రావిచెక్క, కరక పెచ్చులు, బెల్లము, నూనె, తుమ్మచెక్క, వీనిని సమభాగములుగ కుండలోవేసి నీళ్ళుపోసి మరగనిచ్చి ఆనీటిలో గుడ్డతడిపి దానితో తుడిచివేయవలయును,

యోనిసంకుచితమునకు.

మోదుగవిత్తులు, అత్తిపండ్లు, వీటిని నూరి తిలతైలమునందు కలిపి యోనికి లేపనము జేసిన ప్రసవించిన స్త్రీయొక్క యోని సంకుచితమగును.

యోనియందలి గాయమునకు.

సాలాకు, లొద్దుగపట్ట, ఇవి ఉదకముచే నూరి యో

నికి లేపనము జేసిన ప్రసవ కాలమందు పుట్టిన గాయములు మానును.

పుష్పావరోధము.

నిదానము:— వాతము ప్రకోపించి యోని గతమై పుష్పస్థానమును తొలగించి నొప్పిని కలుగజేసిన పుష్పావరోధము అని ఋషులు పలుకుదురు.

చికిత్సలు.

1 నువ్వులకషాయములో బెల్లము, శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు, అనువానినిగాని, లేక నువ్వులు, గంటుభారంగి, అనువానిలో బెల్లమును త్రికటుకచూర్ణమునుగాని, కలిపి సేవించిన గర్భపాతము, రక్తస్రావము, గుల్మము, పుష్పావరోధము నివర్తించును.

2. బ్రహ్మదండివేళ్లను, నువ్వులవేళ్ల కషాయముతో నూరి పుష్పావరోధము నందు లేపనము చేయుటయే గాక నువ్వులవేళ్ల కషాయములో యష్టిమధుకము, త్రికటుకములు, అనువానిచూర్ణమును కలిపి సేవించిన పుష్పావరోధము, రక్తగుల్మము హరించును.

3. పెసరకట్టుతో పాలు, నెయ్యి, కలిపికాచి పంచదారగాని, తేనెగాని, కలిపి సేవించిన రక్తదోషము, పుష్పావరోధము హరించును.

4. ఈగలు 30, గండుచీమలు, 30, వీనిని నూరిమూడు దినములు పుష్పమునకు పట్టించినను, లేకనిమ్మ

ఉనుగాని ఉమ్మెత్తాకునుగాని వెచ్చచేసి కట్టినను తొలగిన పుష్పము యథాస్థానమునకు వచ్చును.

సూతికారోగము.

నిదానము:— ఒడలునొప్పి, జ్వరము వణుకు, దప్పి, శరీరమున బలుపు, వాపు, శూల, విరేచనములు, ఈలక్షణములుగలిగిన సూతికా (బాలింత) రోగమని తెలియవలయును. మఱియు బాలింతయగు స్త్రీకిఅన్యథోపచారములను జేయించుటవలనగాని. క్లేశమువలనగాని, లేక దుష్టాన్నపానమువలనగాని, విషమాశనము అజీర్ణభోజనము మొదలగు వాని సేవనవలనగాని, కడుభయంకరమైన సూతికారోగము జనించును. మఱియు నీసూతికారోగమున వాతము ప్రకోపించి స్వస్థానమువలన విడువబడిన రక్తము నడ్డగించి బాలింతయొక్క హృదయము. మస్తకము, పొత్తికడుపు, అనువానియందు శూలను గలుగజేయును, ఈశూల మక్కల్లకమను పేరంబరగును. మఱియు జ్వరము, విరేచనములు, వాపు, శూల, కడుపుబ్బరము, అశక్తత, కఫవాతరోగములవలనగలిగిన తంద్రి, అన్నద్వేషము నోటిలోనీరూరుట, ఇట్టివికారములు గలిగినను కఫవాతములుగలిగినను సూతికారోగమని తెలియవలయును. అందు మాంసము, బలము, అగ్ని క్షీణించియుండిన కష్టసాధ్యము. ఇవియన్నియు, సూతికారోగములనియు, సూతికోపద్రవములనియు, మాధవనిదానమున వ్రాయబడియెను.

చికిత్స.

☞ సూతికారోగము శమించుటకై వాతనాశకర చికిత్సల జేయవలయును.

1. తిప్పతీగె, శొంఠి, ములుగోరింట, వావిలి, లవంగపట్ట, పంచమూలములు, తుంగముస్తెలు వీటిని కషాయముగాచి చల్లార్చి యొకింత తేనెగలిపి త్రాగిన తత్క్షణమున సూతికారోగము హరించును.
2. పంచమూలములను కషాయముబెట్టి ఇనుమునుకాచి ఆ కషాయమునందు వైచి, దానిని బాలింతపుచ్చుకొనిన సూతికారోగములు నివర్తించును.
3. నీలిఆకు, దాల్చినచెక్క, చిత్రమూలము, తుంగకాయలు, వీటికషాయములో తేనెకలిపి యిచ్చిన సూతికారోగము మానును.
4. పచ్చిగోరింటాకు, ఉలవలు, ఆముదపువేరు, దేవదారు, వీనినిసమభాగములుగకషాయముగాచి యింగువపుష్పకలిపి యిచ్చిన శూల, జ్వరము, మానును.
5. తిప్పతీగె, శొంఠి, ములుగోరింట సుగంధి, యివి సమభాగములుగకషాయముగాచి, తేనెకలిపి.యిచ్చేది.
6. మయ్యాకుపొన్న, కోలపొన్న, పెద్దములక, చిన్నములక, వల్లేరు, గోరింట, గొంతెమగోమరు, శొంఠి, తిప్పతీగె, నాగరముస్తెలు వీనికషాయము సూతికాజ్వరమును- తాపమును శమింపజేయును.
7. మారేడు, తక్కలి, దుందిలము, గుమ్మడు, కలిగొట్టు

కోలపొన్న, నేలపొన్న, పెద్దములక, చిన్నములక, వల్లేరు వీటిని దశమూలములనియెదరు. వీనికషాయమును పుచ్చుకునిన సూతికారోగము శమించును.

8. సుప్రసిద్ధయోగము.— మసాంబరము ౧ పలము బాలింతబోలు ప ౦।౦ శేవలచిన్న వ ౧ వీనిని వేడినీళ్లతో నూరి గురిగింజంత మాత్రలుచేసి పెట్టుకుని రాత్రి భోజనమయిన పిదప రెండు జాములవేళ పళ్లు తగలకుండా ఒకమాత్రను మ్రింగి వేడినీటినిపుచ్చుకొనిన మోహము సూతికావాతము హరించును. బాలింతలకు మైల బాగుగా వెడలును. అట్లు వెడలనియెడల కొంచము కుంకుమపువ్వుతో నొకమాత్ర నీయవలయును. ఇచ్ఛాపథ్యం.
9. దేవదారు, వస, చెంగల్వకోష్టు, పిప్పళ్లు, శొంఠి, గుమ్మడుతేకు, తుంగముస్తెలు, నేలవేము, కటుకరోహిణి, ధనియాలు, కరక్కాయ, గజపిప్పలి, రేగటిమూల, వల్లేరు, దురదగొండి, నేలములక, అతివస, తిప్పతీగె, కర్కాటకశృంగి, నల్లజీలకర్ర వీనినిసమభాగములుగ దంచి, అష్టావశేషముగ కషాయముగాచి అందు సైంధవలవణము నేతిలోపొంగించబడిన ఇంగువగలిపి బాలింత త్రాగిన, శూల, కాసము, జ్వరము, శ్వాసము, మూర్ఛ, వణుకు, తలనొప్పి, వదరుట, దప్పి, దాహము, తంద్రి, అతిసారము,

వాంతులు. అనువాటితో గూడయుండు సూతికారోగమును. త్రిదోషజనిత సూతికారోగమును హరింపజేయును.

10. వేపవిత్తులు వేయించి త్రికటుక రసమున నూరించి రేగుగింజలంత మాత్రలజేసి జీరయం వెల్లుల్లితో యిచ్చిన బాలింతదోషములు మానును.

11. బ్రహ్మజెముడును చెక్కలు చేసి అందులో పిప్పళ్లనుంచి అగ్నిలో నుడికించి పిపప అందలి పిప్పళ్లను తీసి నీళ్లతో నూరి లోపలికి యిచ్చినను లేక తమలపాకులు, కసపోకలు, సున్నము, తెల్లజిల్లేడువేరు చెక్క, గురటవేరు చెక్క, వీటిని తాంబూలముతో యిచ్చినను బాలింత జ్వరములు మానును.

12. బాలింతల దాహమునకు బహుగొప్ప కషాయము:— వచ్చిబొంకెర్రనాకు సమూలం, వస, వాము, వేపవిత్తుల పప్పు, మిరియాలు యీనాలుగు వస్తువులు కాల్చి భస్మము చేసి మిరియాలు పగలుగొట్టి వానినన్నిటిని నీళ్లలో బోసి దిగ కాచి దాహమయిన బాలింతలకు కొద్దికొద్దిగా అప్పుడప్పుడు ఇచ్చుచువచ్చిన యెడలవారి దాహము నివారించును సూతికావాతము హరించును. మైల చీదాగా వచును. మరిన్ని కొంచెము శరీరమునకు కాకపోనికొని సుగుణముగానుండును. ఈ దాహమునకు నిల్వకపోయిన యెడల అడ్డసరపాకు, పర్పాటకము, కొట్టుపసుపు ఈ

మూడు వస్తువులను నీళ్లలో వేసి బాగుగా కాచి అడిగినప్పుడెల్ల దాహముగా కొంచము కొంచమిచ్చుచుండవలయును.

13. మిరియాలు నేక వెల్లుల్లిపాయలు, తెల్లపుప్పి ఆకు నూరి యిందుపగింజంత మాత్ర చేస్పసయిచ్చిన సూతికారోగములు మానును. పథ్యం వేయించిన ఉప్పు, వేడినీళ్లు, అన్నము పెట్టవలెను.

14. తిప్పతీగె, శొంఠి, కారుమునుగ, పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, వీటిని కషాయము పెట్టి పుచ్చుకొనిన సూతికారోగము శమించును.

15. తెల్లపుప్పి, నల్లపుప్పి ఆకులు, రోటకొట్టి రసంతీసి అందులో మిరియాలపొడి కలిపి పూటకు తు 4 చొ॥ పక పూటమాత్రం యిచ్చిన సూతికలు మానును. చప్పిడి పథ్యం.

16. వాముము, గుంటగలగరవేళ్లు, వస, శొంఠి, వెల్లిపాయలు. వీటిని కషాయము కాచి పుచ్చుకొనిన సూతికారోగము శమించును.

17. తెల్లపుప్పి, నల్లపుప్పి, ఆరుదొండ, పరికికంద వీని ఆకులు, చిత్రమూలము, యివి 1 కి తు 4 చొ॥తు 20 నలగగొట్టి కుండలోవుంచి శే 4 నీళ్లుపోసి $\frac{1}{4}$ వంతు కుదించి అందులో త్రిఫలచూర్ణం తు 4 వేసి పాత అచ్చుబెల్లముతో పాకంబట్టి పూటకు తు $\frac{1}{4}$ చొ॥ రోగమననుసరించి యీయవలయును.

18. అజామోదము, జీలకఱ్ఱ, తవాక్షీరి, చంద్రశూర సోపు, ధనియాలు, బూరుగుబంక. వీటిని చూర్ణించి యయినను లేక కషాయము గాచియైనను పుచ్చుకొనిన సూతికాజ్వరము శమించును.

19. బాలింతజాడ్యము ఆపాదించినట్లు దాహము, ఆవేదన కనుపడినయెడల దానికి ఔషధము.— వేఁచి చేసిన పిప్పళ్లువరహాయెత్తు, వేఁచి చేసిన అక్కలకఱ్ఱ 1½ వరహాయెత్తు ఇంగువ, 1½ వరహాయెత్తు బాలింతబోలు 1½ వరహాయెత్తు వొలిచిన వెల్లుల్లిపాయలు, 1½ వరహాయెత్తు గోరోజనము పావలాయెత్తు రెడ్డివారినానబాలాకు పెద్దపిడికెడు, వీనినన్నిటిని ఖల్వమున వేసి బాగుగామర్దించి కొద్దిపాటి గచ్చకాయంత మాత్రలు తొమ్మిదిచేసి ఝామునకు ఒక్కమాత్ర చొ॥ మ్రింగింపవలెను. దాహము అడిగినప్పుడెల్ల ముడిరిగా కొఱ్ఱగింజలు వేసికాచిన వెచ్చవెచ్చనినీరు నిచ్చుచుండవలయును. ఒకవేళ గర్భమునందు వాత పిత్తమున్నయెడల వరహాయెత్తు రసకర్పూరమును తెచ్చి ఒక్కముక్క వేడినీటిబొట్టువేసి బాగుగానూరి మాత్రచేసి పిప్పళ్లు 20 వేఁచి చేసి మెత్తగానూరి వేసి నీళ్ళచుక్కబోసి మాత్రకట్టుచేసి అందులో నడుమ రసకర్పూరము మాత్రపెట్టి మాటుగా చుట్టగా ఎ ముంతుడు విత్తనములంత రెండుగాని మూడుగాని చేసి ఆముదములో ముంచి అంగిటవేసి మ్రింగించిన

యెడల గర్భములోనున్న వాతము,మలము, వెళ్లిపోవును. ఇదిసాధారణముగా నీళ్ళాడిన రెండవ రోజునగాని మూడవరోజునగాని బాలింతలకు ఇచ్చిన మంచిది. మూడవరోజున యీమందును ఇచ్చిమలశోధన అయినపిదప, బాగుగా ఆకలైనయెడల అన్నము పెట్టవలెను. లేదా యీమందునిచ్చి పైనచెప్పిన మాత్రలను కొఱసటిని ఇచ్చుచుండవలయును.

20 నాగరాదిలేహ్యము.— ఆవునెయ్యి తు॥ 80, ఆవుపాలు తు॥ 256, కలకండ తు॥ 200, వీటిని పాకము పెట్టి శొంఠిచూర్ణము తు॥ 32, పైచెకలియబెట్టి పిదప చల్లగడ్డ, జీలకఱ్ఱ, శొంఠి, మిరియాలు,పిప్పళ్లు, లవంగపట్ట ఏలకులు, లవంగపత్రి, వోమము, పెద్దసోపు, బాలింతసోపు, చవ్యము, చిత్రమూలము, తుంగముస్తెలు, ఇవి ప్రత్యేక ప్రత్యేకముగ 4 తులముల యెత్తున చూర్ణము చేసి,పైపాకములోవైచి లేహ్యముగా వండిదించుకొని నేతితోమాగిన కుండయందునించి అగ్నిపుష్టినెరిగి బాలింతపుచ్చుకొనిన బలము, వర్ణము, పుష్టియు, గలుగుటయేగాక సమస్తమైన సూతికారోగములు మొదలగువానిని దొలగజేయును.

21. పంచజీరకావలేహము.—జీలకఱ్ఱ, షాజీర,చిన్నసోపు, పెద్దసోపు, వోమము, అజామోదము, ధనియాలు, మెంతులు, శొంఠి, పిప్పళ్ళు, మోడి, చిత్రమూలము, తెల్లనేలగుమ్మడుచూర్ణము, కోష్టు, కంది

ల్లకము, వీట్లను దినుసు 1 కి ఒక ఫలము చొప్పున చూర్ణము చేసి, (100) ఫలముల బెల్లము, రెండు ప్రస్థముల ఆవుపాలు, నెయ్యి ఒక కుడపము, వీటిని లేహపక్వముగా వండి, దించుకొని, సూతికాస్త్రీ పూటకు తులము చొప్పున భక్షించిన సకలమైన సూతికా వాయువులు నివర్తించును.

22. నాగరఖండము.— నెయ్యి తులములు 32, ఆవుపాలు తు॥ 512, చక్కెర తు॥ 200, వీటిని పాకము పట్టుకొని, అందులో ఇన్నూరు తు॥ శొంఠి చూర్ణము వేసి బాగుగ కలియపెట్టి అందు ధనియాలు తు॥ 12, పెద్దసోపు తు॥ 20, వాయువిడంగములు తు॥ 4, వోమము తు॥ 4, జీలకర్ర తు॥ 4, శొంఠి తు॥ 4, పిప్పళ్ళు తు॥ 4, మిరియాలు తు॥ 4, తుంగగడ్డలు తు॥ 4, లవంగపత్రి తు॥ 4, నాగకేసరములు తు॥ 4, సన్నయేలకులు తు॥ 4, వీట్లను చూర్ణము చేసి పైపాకములో వైచి లేహపక్వముగ దించుకొని సూతికాస్త్రీలు పుచ్చుకొనిన, దప్పి, భ్రాంతి, జ్వరము శోష, దగ్గు, ప్లీహ అగుల్మములు, క్రిమి, మందాగ్ని వీటిని పోగొట్టును.

23. సౌభాగ్యశుంఠిమోదకము.— శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాడి, ఉసిరిక, జీలకర్ర, ఏలకులు నాగకేసరములు దాల్చిని ఆకుపత్రి, నాగరముస్తెలు, జాజికాయ, ధనియాలు, లవంగాలు, పెద్దసదాప, తక్కోలములు, ఓమము, కురసాని ఓ

మము, ఆరెపువ్వు చల్లపిల్లిగడ్డలు, నల్లనేలతాడిగడ్డలు, లొద్దుగపట్ట, గజపిప్పళ్ళు, మురలివిత్తులు, తిప్పతీగె, కర్పూరము, చందనము, రక్తచందనము ఇవి దినుసుకు 1 తు॥ వీనిని చూర్ణము చేసి అందు శొంఠి చూర్ణము 2 ప్రస్థములు కలిపి మట్టిపాత్రమున వేసి మెల్లనిమంటతో వండి నేయి 8 పలములు, పాలు 2 ప్రస్థములు, శర్కర $2\frac{3}{4}$ ప్రస్థములు కలిపి ఉండలు చేసి ప్రాతఃకాలమున భక్షించి మేకపాలు అనుపానముతో పుచ్చుకొనిన ఆమవాతము, శ్వాస, కాస, పీనస, గ్రహణి అమ్లపిత్తము, రక్తపిత్తము, క్షయము, స్త్రీరోగములు మొదలగునవి మానును. స్తనములు దృఢములగును. పుష్టి, ధాతువృద్ధి కలుగును.

24. గర్భవిలాసరసము.—52 పేజీ చూడుడు.

25. గర్భవినోదరసము.— త్రికటములు 3 భా॥ శుద్ధిచేసిన ఇంగిలీకము 4 భా॥, జాజిమొగ్గలు, లవంగములు, ఇవి దినుసుకు 3 కర్షములు, శుద్ధిచేసిన స్వర్ణమాక్షికము $\frac{1}{2}$ పలము, ఇటుల వీని నెల్ల ఖల్వములో నునిచి ఉష్ణోదకముతో మర్దించి సెనగగింజలంత మాత్రలచేసి సేవించిన సూతికారోగము హరించును

26. బృహత్సూతివినోదరసము.— శొంఠి 1 భా॥ మిరియాలు 2 భా॥ పిప్పలి 4 భా॥ పాదరలవణము $\frac{1}{2}$ భా॥ జాజిమొగ్గలు 2 భా॥ శుద్ధిచేసిన హైలతుత్థము 2 భా॥ ఇటుల వీనిని పారిజాతరసముతో నొకఝాము మ

ర్దించి మాత్రిలజేసి తేనెతో సేవించిన సూతికా రోగములు వారించును.

27. సింధూరభూషణము.—ముత్యముల భస్మము, సువర్ణభస్మము, పగడభస్మము, అభ్రకభస్మము, రససింధూరము, గంధకము, వెలిగారభస్మము ఇవి సమానములు. వీటిని నల్లవుమ్మెత్తరసముచే 4 యామములుమర్దించి మినుపగింజల ప్రమాణము మాత్రలను చేసి పుచ్చుకొనిన కుష్ఠువులు, కామిలలు, వింశతిమేహములు, చతుర్వింశతి శైత్యములు, 80 వాతములు జ్వరము, షండగుణము, ఉదరములు, గ్రంధుగళరోగము, సూతికారోగములు శమించునని రోగసారావళిలో వ్రాయబడియెను.

28. సూతికారోగములకు సన్నిపాతములకు బ్రహ్మాస్త్రము.— శు॥ రసము, అభ్రకభస్మము, శు॥ గంధకం శు॥ ఇంగిలీకం, శు॥ తాళకభస్మము మిరియాలు వెలిగారం, సైంధవలవణం ప్రతిది 1కు చొ॥ శు॥ నేపాళములు కు 8 కలిపి అడవిపంది, పందుమీను, దున్నపోతు, నెమలి, చెవులపిల్లి, వీటిచేదు కట్టెచేత 1 కి 2 జాములు చొ॥ ప్రత్యేకం మర్దించు పెసలంత మాత్ర చొ॥ ఈయవలెను. సన్నిపాతదోషములకు బ్రహ్మరంధ్రమున గొరిగించికత్తివాట్లుచేసి తెల్లజిల్లేడుపాలతో నూరి పట్టించిన అవి నివారించును.

29. సూతికావల్లభరసము.—పాదరసము, గంధకము, స్వర్ణమాక్షికము, అభ్రకము, స్వర్ణము, తాళకము, రజితము, అఫిని, జాజికాయ, తుంగముస్తెలు, వీనిని ముత్తవపులగము, బూరుగుస్వరసము వీనియందు భావన చేసి రెండు గురిగింజలంత మాత్రలజేసియొసంగిన సూతికారోగములు, గ్రహిణి, అతిసారము, అగ్నిమాంద్యము, ఇవియన్నియు వారించును.

30. సూతికారిరసము — శుద్ధిచేసిన రసము, శుద్ధిచేసిన గంధకము, శుద్ధిచేసిన కృష్ణాభ్రకము, ఇవి దినుసు కొక్కొక భాగము. తామ్రభస్మము ½ భా॥ ఇటుల వీటిని చూర్ణముజేసి మండూకపర్ణి రసముతో మర్దించి గురిగింజలంత మాత్రలజేసినీడ నెండించి యందొక దానిని త్రికటుకముల పాలతో నూరి యీయనుపానముతోడ సేవించిన అసాధ్యమైన సూతికారోగములు, జ్వరము, దప్పి, అరుచి, శోఫ, ఇవిఅన్నియు వారించును.

31. స్నపాతాది వాతములకు సూతికాముఖం.— మణిశిల, తాళకం, మైలతుత్తం, పాలతుత్తం, నేపాళం, సైంధవలవణం, సౌవర్చలవణం, గంధకం అభ్రకభస్మము యింగిలీకం వెలిగారం నాభి వీనిని శుద్ధులజేసి దినుసు 1 కి కు 1 చొ॥ శు॥ రసంకు 12 కలిపి వేపగింజలనూనెతో 8 రో మర్దించి త్రికటుక కషాయమున డోలాయంత్రమున 1 రోజు వండితీసి నల్ల

త్రికటుకాము చేదుకట్టెతో 2 రోజులు మర్దించి చి¼ మాత్రను అనుపానములతో నీయవలయును.

32.—సూతికాభరణము.—రసభస్మము, పాముడిషము వత్సనాభి యివి పమానములు వీటిని పుష్కర వేరు రసముచే చక్కగ మర్దించి సూదిమొనతో (వక్క) తిని కనిపెట్టియిచ్చిన సమస్త సూతికారోగములు, సన్నిపాతములు శమించును.

33. సూతికాభరణము (మరియొకవిధము).—సువర్ణ, భస్మము అభ్రక, లోహ, తామ్ర నాగ, వంగ, రజిత, వైక్రాంతభస్మములు శు॥ రసం, శు॥ గంధకం, శు॥ నాభి వీనిని సమభాగములుగ తెచ్చి తమలపాకు, కాకరాకు, నిమ్మ, తెల్లగలిజేరు, గుంటగలగర, చిత్రమూలనిజరసం, తులసి జిల్లేడాకు, కలబంద, బోడతరం, చిరిబొద్ది పొత్తిదుంప వీటిరసముల చేమర్దించి గాజుబుడ్డిలో నుంచి వాలుకాయంత్రమున 4 ఝాములుంపండి సాంగశీతలమున దించి నెమలి, కోడి, త్రాచుపాము, అడివిపంది, దున్నపోతు, గుర్రము, కప్ప, వీని చేదుకట్టెలతో మర్దించి అనుపానవిశేషములతోచి ¼ మాత్ర చొ॥ యీయవలయును.

34. సూతికా వాతములకు వాతవిధ్వంసిని.—శు॥ రసం, శు॥ గంధకం, వంగ, నాగ, లోహ, తామ్ర, అభ్రకభస్మములు, శొంఠి, పిప్పలి, మిరియాలు, పొంగించిన వెలిగారం, వీనిని దినుసు 1 కి తులం చొ॥ శు॥ నాభి

తు 4½ వీనిని ఖల్వమునవుంచి త్రికటుక కషాయమున ను. నేలతాడి, చిత్రమూలం, గుంటగలగర, యీరసముల చేతను చంగల్వకోష్టు కషాయం, తమలపాకు, అల్లం, అడ్డసరం, గంజాయిఆకు, నిమ్మకాయ యీరసములచే 1 కి ఒకరోజు చొ॥ మర్దించిచి ¼ మాత్ర చొ॥ అనుపానవిశేషములతో యీయవలయును.

35. గర్భచింతామణిరసము.— జాజికాయ, వెలిగారము, త్రికటుములు, బలురక్కసి, కొడిసె, కుంకుమపువ్వు, వీని చూర్ణములను సమభాగములుగ ఖల్వములోనునిచి రెండుయామములు నిమ్మపండ్లరసముతో మర్దించి రెండుగురిగింజలంత మాత్రలజేసి అల్లపు రసముతో గాని, వేడినీటితో గాని పుచ్చుకొనిన సూతికారోగము తొలగును.

36. సూతికాహరరసము —లవంగములు, శుద్ధిరసము, శుద్ధిగంధకము. యవక్షారము, అభ్రకభస్మము, లోహభస్మము, తామ్రభస్మము, గుగ్గులు, యివి దినుసు 1 కి 1 పలము, జాజికాయ, మాదీఫలము, లవంగపుచెక్క, కూతురుబుడము, తుంగముస్తెలు, ఆరెపువ్వు, కొడిసెపాల, చిరుబొద్ది, కరక్కటకశృంగి, మారేడువేరు, కురువేరు, ఇవిదినుసుకు కర్షప్రమాణము తెచ్చివీనిననిన్నిటిని ఏకము చేసి ఉష్ణోదకముతో నూరి రేగుగింజలంత మాత్రలజేసి తృణకుంకుమరసముతో సేవించిన సర్వాతిసారములు, సమస్తశూలలు,

బాలింతరోగము, వాపు పాండువు సర్వజ్వరములు, మొదలగునవి హరించునని ఆయుర్వేదములో వ్రాయబడియెను.

బృహద్గర్భచింతామణిరసము:—శుద్ధిరసము, శుద్ధిగంధకము, స్వర్ణభస్మము లోహభస్మము, రజతభస్మము, శు॥స్వర్ణమాక్షికము, శు॥ తాళకము, తగరభస్మము అభ్రకభస్మము, వీనిని సమభాగములుగ, మండూకబ్రహ్మి, అడ్డసరము, గుంటగలగర, పర్పాటకము, దశమూలము, అనువాని రసములతో, ప్రతి దానిచే ఏడేసిపర్యాయములు భావనజేసి గురిగింజలంత మాత్రలనిచ్చిన విశేషముగ స్త్రీలకుగల సన్నిపాతము, గర్భిణీస్త్రీ జ్వరదాహములు, ప్రదరము, సూతికారోగములు హరించునని మాధవనిదానమున వ్రాయబడియె,

బాలింతలకుపడే చీముకట్టుటకు మందు.

కుంకుమపువ్వు గ 1, బాలింతబోలు గ 2 మసాంబరము గ 3 వీనిని నూరి మాత్రిల నీయవలయును. ఇచ్చాపథ్యము. (గ. అనగా) వరాహాయెత్తు

హీనసూతిక.

లక్షణము:—ఒకటిన్నర మాసములయిన పిదప బాలింత రజస్వల అయినయెడల అది హీనసూతికయని పిలువబడును.

N, B, బాలింతకు పైననుదాహరింపబడిన చికిత్సలచే రోగ

నివృత్తి అయినదని తెలిసికొని, నాల్గుమాసముల వరకుచికి ఏలకూని తగుమాత్రోపచారము చేయవలయును.

సూతికావాతహరములు:—ఇంగిలీకము దీసిభస్మము, ఇంగువ ఏనుపంది గాడిదలద్ది, జాజు, తెల్లపుప్పి, నల్లవుప్పి, నేలతిప్పటచెట్టు పిప్పళ్ళు, పెద్దవాయింటచెట్టు, పెన్నేరు, మొసలిచేడుకట్టు, లవంగాలు, వరగోగు, వెల్లుల్లి, శ్వేతాభ్రకము, సంపెంగచెట్టు మొదలగునవి.

పథ్యము.

మిక్కిలి పాతబియ్యపుఅన్నము, కారము, కందికట్టు, వేడు ఎండుచేపలు. కాల్చినమాంసము, నూనె, తెలకపిండి, మదనానబకాయ, మునగకూర, వెల్లుల్లిపాయలు, ఇంగువ, పాతబెల్లము, ఎండు మెంతుళ్లు, యినుపముక్క కాల్చి ముంచిన వేడినీళ్లు, 15 లేక 21 దినములవరకు ఒకపూట అన్నము భుజించవలయును.

అపథ్యము.

క్రొత్తబియ్యపుఅన్నము, చద్దిఅన్నము పచ్చిచేపలు, పులుసు. మజ్జిగ, పెరుగు మొదలగు శీతలపదార్థములు, గాలిలోనుండడము, తడిప్రదేశమున తిరగడము, చల్లనినీళ్ళను అంటడము, త్రాగడము, వాటితో స్నానము చేయడము, పనిచేయడము, మొదలగునవి.

స్తనరోగములు.

నిదానము.— స్త్రీలస్తనములయందు పాలుండినను, ఉండకుండినను, వాతాదిదోష ప్రకోపముచే మాంసరక్తములు చెడి వాపును, ఎరదను, వేదనను, గలిగి రక్తవిద్రధియొక్కయు, బాహ్య విద్రధియొక్కయు, లక్షణయుక్తమై పండి పగులుటయు, లేక పండకనే శమించుటయు మొదలగు లక్షణములుగలదియు స్తనరోగములనబడును.

ఇది ఐదువిధములు.

1. వాతదుష్టదుగ్ధములు.— ఒగరుగనుండి నీటియందు వేసిన తేలును.
2. పిత్తదుష్టదుగ్ధములు.— కారముగ, పుల్లగ, ఉప్పగ, పైనపచ్చని రేఖలుగలిగి యుండును.
3. కఫదుష్టదుగ్ధములు.— గట్టిగ నీటియందు వేసిన మునుగును. చిక్కగనుండును.
4. ద్వంద్వదుష్టదుగ్ధములు.— రెండుదోషలక్షణములు గలిగియుండును.
5. త్రిదోషదుష్టదుగ్ధములు.— త్రిదోషలక్షణములు గలిగియుండును.

N. B. పరిశుద్ధదుగ్ధలక్షణము.— పాలను నీటియందు వైచిన నీటితో గలసి తెల్లగ, మధురరసము గలదియై వివర్ణము జెందకుండును.

చికిత్సలు.

వాతపిత్తశ్లేష్మములవలన స్త్రీల స్తనములయందు

వాపుగలిగి అదిపండక తాపముగలిగి వ్రణములు పుట్టినయెడల విద్రధి చికిత్సల జేయవలయును. స్తనములయందు గడ్డలు కట్టిన పిత్తనాశకరమగు ద్రవ్యములచే లేపనము మొదలగు వాని నుపయోగ పరుపవలయును. మఱియు వాతరక్తాదులయందు జలగల నంటించి రక్తమును తీయుటయేగాక, గానుకపిండిని కట్టవలయును.

1. వాతదోషమువలన స్తన్యము దుష్టమైనపుడు మూడు దినములు దశమూలకషాయమును పానము జేయించుటయేగాక వాతహర ఘృతపానమువలన లఘువుగ విరేచనమును చేయింపవలెను.
2. పిత్తమువలన స్తన్యముదుష్టమయిన, తిప్పతీగె, పిల్లిపీచర, చేదుపొట్ల, వేప, చందనము, అనువానిని కషాయముగాచి అందు శర్కరను కలిపి, స్త్రీశిశువులిరువురచేత పానము చేయించవలయును.
3. కఫమువలన స్తన్యము దుష్టమైన, అతిమధురచూర్ణము, సైంధవలవణ చూర్ణమును, నేతిలో కలపి త్రాగించుటయేగాక, అశోకపుష్పమును నూరి స్తనములయందును, శిశువుయొక్క పెదవియందును లేపనము జేసిన శిశువునకు సుఖముగ వమనమై కఫప్రకోపము హరించును.
4. వెర్రిపుచ్చవేరును నీటితో గంధమునుతీసి లేపనము చేసినను, పసుపు, పుష్మోత్తవేరు, వీటిని నీటితో నూరి లేపనము జేసినను, చేదుబీరవేరును గంధముతీసి

లేతనము చేసినను స్తనరోగములు తొలగించునని భా. ప్రకాశయందు వ్రాయబడియెను.

5. అగరుశొంఠి, చాగ, సీమనేలవేము, దేవదారు, శొంఠి, కొడిశపాలవిత్తులు, సుగంధపాలవేరు, గంధితగరము, కటుకరోహిణి వీనిని కషాయము కాచి పుచ్చుకొనిన, స్తన్యదోషము నివర్తియగును.

పాలసలువు.

లక్షణములు.—పురిటింటనుకొని పోయుట, మనస్స్వస్థిమితము లేకుండుట, శీతము, అలసట వీనివలన ప్రసవానంతరము మూడవదినమున చలిజ్వరము వచ్చును. ముఖము కందును. కనుబొమలు చిన్నవిగనుండును. నాలుక పైలగ, ఎండుగానుండును. దాహము, తలనొప్పి, రొమ్ములలోను నొప్పిగలుగును. పాలు క్షీణించును. పైజ ఆగును. తరువాత 1, 2, దినములలో జ్వరము తగ్గును.

ఉపచారములు.

చలివేసిన, వస్త్రములగప్పవలయు. శేయాకును ఉంచవలెను. గాలి ధారాళముగా వచ్చునట్లు చేయవలయును, మెల్లమెల్లగా రొమ్ములలో పాలనుపిండవలయును రొమ్ములను వెచ్చ చేయవలయును. శిశువునకు పాలనీయవలయును. జీర్ణమగు పదార్థముల నీయవలయును. రొమ్ములలో చీముండిన శస్త్రవైద్యునకు జూపవలయును.

పాలుపడుటకు.

1. నంబరేణిఆకునునూరి నేతితో కలుపుకొని తినిన పాలుగల్గును.
2. పిల్లిపీసర వేళ్లరసం అరసోలెడు త్రాగిన పాలుపడును
3. మునగపువ్వులు ఆవుపాలతో నుడికించి లోపలకు ఇచ్చిన పాలుపడును.
4. మర్రిచిగుళ్ళు, రావిచిగుళ్ళు, శొంఠి, ఆవాలు ఇవి నాలుగున్ను ఆవుపాలతోనూరి ఇచ్చిన పాలుపడును.
5. కలబంద, పసుపు, నూరి చన్నులకు పూసిన బాలింతలకు పాలుచేపును.
6. పిల్లితేగలను పాలతోనూరి సేవించిన పాలుపడును.
7. నేలగుమ్ముడువేరును పాలతోనూరి రసముదీసి అందు పంచదార కలిపి త్రాగిన పాలుపడును.
8. మదనానబకాయ (బొప్పాయకాయి) తెలకపిండి కలిపి కూరవండుకుని తినిన పాలుపడును.
9. మర్లమాతంగిచెట్టు సమూలమును చూర్ణముజేసి ఆవుపాలు పంచదారకలిపి ఇచ్చిన పాలుపడును.

పాలువృద్ధిజెందుట.

స్త్రీకి తొలిచూరు గర్భిణి యేర్పడి ప్రసవించిన తరువాత 1, 2 దినములు పాలురాకుండిన భయములేమి యుండదు. కాని స్తనములలో నెత్తురు కూడుటవలన గాని

నీరసము మొదలగు హేతువులవలన గాని శిశువునకు మాస వృద్ధి అయినప్పటికిని పాలుతక్కువగా పడును.

చికిత్సలు.

☞ ఉదయమునను సాయంకాలము నందునను చల్లగాలియందు తిరుగుచు ఆరోగ్యముగా నుండవలయును దుఃఖము జెందదగదు. స్తనములకు వేడినీటిలో ఫ్లానెలు గుడ్డనుముంచి దానినీరు పిండివేసి అద్దవలయును.

1. రాత్రిపూట పచ్చపెసలను ఆవుపాలతో నానబెట్టి ఉదయమున పొట్టుదీసి రొట్టెజేసి భుజించి పాలను త్రాగుచు ఏదినమునాటి వెన్నపూసను ఆదినముననే భక్షించుచు వచ్చినయెడల క్షీరములు వృద్ధియగును.
2. తెల్లజీలకర్రను నీటిలోకలిపినూరి దానిలో పంచదారనుకలిపి త్రాగినయెడల నీరసమువలన పాలు తగ్గినయెడల నవి వృద్ధిజెందును.
3. గోధుమలను నీటిలో నానవేసి రుబ్బిపాలుతీసి వస్త్రములోనుంచి ఎండనెండించిన పొడియగును ఇట్టిచూర్ణమును రెండుతులములుగొని దానిని అర్ధసేరుఆవుపాలలోకలిపియర్రబియ్యము, తెల్లజీలకర్ర, బాదముపప్పు, పిస్తపప్పు, చిలుకూజావప్పు, సోయకూరవిత్తనములు, వీనినిడనుసు1కి ఒక్కొక్కతులముచొప్పున తీసికొని నీటిలోకలిపి దానిరసమునూరి తీసి పాలలోకలిపి వంటచేయవలయును. దానిని కొద్దికాలముననిప్పు

నెగమీద వంటజేసి కొంచెము గట్టిపడినతోడనే అందు పటికబెల్లమును చేర్చి వేడిగనుండునపుడు భుజించినపాలువృద్ధిజెందును.

4. పిల్లిపీచరవేళ్లను పాలతోనూరి త్రాగినను లేక మందోష్ణముగనుండు పాలలోపిప్పలిచూర్ణమునుకలిపి త్రాగినను పాలువృద్ధిజెందును.
5. నేలగుమ్ముడుగడ్డను పాలతోనూరి దానిరసమును పిండుకొనిఅందు శర్కరనుగలిపి త్రాగిన పాలు వృద్ధిజెందును.
6. అడవిపత్తివేరు, చెరుకువేరువీటిని కాంజికముతోనూరిపుచ్చుకొనినను లేక నేలగుమ్ముడు చూర్ణముసురయందునూరి పుచ్చుకొనినను క్షీరవృద్ధియగును.
7 గోధుమరవ, అక్రోటుఆకులు, వీనిని సమభాగములుగ చేర్చి పిసికి ఆవునేతితో పూరీలుగాల్చి ఏడుదినములు పుచ్చుకొనిన స్తన్యవృద్ధిగలుగును.

పాలుయెండుటకు.

శిశువు త్రాగుట మానినపుడు గాని, చనుమొనలు పుండయినపుడుగాని, తల్లికి జబ్బు తటస్థించినపుడు గాని, శిశువుమృతిజెందినపుడుగాని, తల్లిపాలుశిశువునకుపయోగింపనియెడల స్తనములకు నొప్పియేర్పడి జ్వరమువచ్చును.

చికిత్సలు.

☞ సాధారణ భోజనము పెట్టుచు జరూరయినయెడల భేదులకౌషధము నీయవలయును. పాలను. మాంసా

ములను ఉపయోగింపరాదు. నీళ్ళను తక్కువగా త్రాగింపవలయును. పాలు మయినయెడల 2 కను లాభలపు తొనల తీయనగును. స్తనములు గట్టిఅయి బాధగానుండినయెడల ఆవుపువ్వులనూనెను రాగబెట్టి దానితో వానిని మెల్ల మెల్లగా మర్దన చేయవలెను.

1. కొంచము పసుపును, తుమ్మాకును, నీటితోనూరి బిళ్ళగాజేసి కట్టినయెడల పాలుయెండును.
2. హారతికర్పూరము 5 తులములను, 7½ తులముల కర్పూరతైలములో కలిపి స్తనములకు రాచిన పాలు యెండును.
3. నాముసుద్ద ½తు॥ హారతికర్పూరం 1/12 తు॥ వీనిని నీటితో కలిపి రాచిన పాలెండును.
4. తమలపాకులను రొమ్ములపైన వేసినను, మల్లెపువ్వులను రెండుమూడుగుప్పెళ్ళను చితుకగొట్టి చన్నులపైవేసికట్టినను, వేపాకునునూరి రొమ్ములకుపూసినను, వేపాకును రొమ్ములకుగట్టినను స్త్రీలకుపాలు హరించును.

స్త్రీలపాలు హరించునవి:—తమలపాకులు, తుంగముస్తెలు, నల్లఉమ్మెత్త, మల్లెపువ్వులు వేపాకు.

స్తనములు గట్టిపడుటకు.

1. చిట్టాముట్టి నీటితోనూరి స్తనములకు లేపనముచేసి రుద్దిన స్తనమండలము కఠినమగును.
2. తామరకాయలు, పాలయందునూరి శర్కరచేర్చి

నొకమాసము పుచ్చుకొనిన స్తనములుదృఢపడును.

3. మారనెల్లి, అందుగ వీటియొక్క కల్కములోను పువ్వులనూనె వైచి తైలపక్వముగకాచి నాతైలమునందు ప్రత్తినితడిపి స్తనములమీద కట్టిన నవిగట్టిపడును.

స్త్రీలకు పాలు పడజేయునవి:—అనపకట్టు అకుపత్రికము, అనుములు. ఆవుపాలు ఓమము, కానిని గింజలు, కర్బూజాపండు, కోలపాలకూర, గుగ్గిలము, చిట్టాముదము, జీలకర్ర, పెద్దజీలకర్ర, పెద్దపిల్లిపీచర, పిల్లిపీచర, బొబ్బర్లు సెనగలు, మదనానబచెట్టు, ముండ్లతోటకూర, మునగకూర, సోపు, సీమగోరింటవిత్తులు మొదలగునవి.

స్తనముల ఉబ్బరము.

నిదానము:—ప్రసవానంతరము శీతలముతల్లగాని ఉష్ణమువలనగాని, పాలుచేరుటవలన గాని, దెబ్బ తగులుటవలనగాని, గర్భకమలము, ఆంత్రములు మొదలగువానియందలి తాపమువలన 1, 2 స్తనముల యావత్తుభాగమునందుగాని, కొంతభాగములోగాని, ఎరద కలుగుటవలన బలహీనమైన స్త్రీకి స్తనములయందు నొప్పి, వుబ్బరముకలుగును. దీనితోపాటు జ్వరము, కొన్నిసమయములయందు సంధికూడకలుగును. మరికొందరుస్త్రీలకు ప్రసవించినదినములగాయతు స్వల్పమైన నొప్పియును, స్తనములయందు గట్టితనమును యేర్పడును. రోగికి బలముతగ్గును. చివరకు స్తనములనుండి చీముపచ్చి వుండగును.

ఉపచారములు.

వుండైన స్తనములను గుడ్డతో పైకినెత్తి కట్టవలెను గసగసాలగింజల పైబెరడు నీళ్ళలో వేసి కాచి యానీటితో నద్దవలెను. శిశువునకు పాలు గుడిపించవలయును. రోగి బలముగలదియైనయెడల జెలగల బట్టించవలయును. అయిదుఅణాలయెత్తు నవాసాగరము నీళ్లలోగాని లేక తన్నీటిలోగాని కలిపి దానిలో గుడ్డతడిపి యాస్థలమందు బెట్టవలయును. వుబ్బరము తీసేవరకు దడుపుతునుండవలెను. మేకనీరుడు వుండెడి తిత్తిలో మంచుగడ్డ వేసి తరుచుగనుబ్బరించిన స్తనముపై బెట్టవలయును. చీముపట్టకముందు ఈయుపాయము జేసినయెడల త్వరితముగ నివారణయగును. చీముపట్టినయెడల శస్త్రము చేయించవలయును.

స్తనములు గాయమగుట.

కొందరికి ప్రథమ ప్రసవమునందును, మరికొందరికి ప్రసవించిపుడెల్లను, స్తనములకు గాయములు కలుగును. పాలగుడిపిన 2, 3, దినములతరువాత స్తనములచుట్టు గట్టిగను, ఎండుగను, గరుకుగనుండి కొనలుపగిలి నీరుస్రవించును. క్రక్రమముగ పాయును.

చికిత్సలు.

☞ చికిత్సించునపుడు చనుమొనలను నబ్బునీటితో కడిగి తరువాత మందును వేయవలయును. పిదపమందునుపరిశుభ్రముగ కడిగి తుడిచినగాని శిశువులకు పాలనీయరాదు. అప్పుడుదాదులచేతనైన పాలనిప్పించవలెను.

1. కవిరినీటిలో నానవేసి ఆనీటిచే చనుమొనలనుకడిగి ఆముదమును రాచిన చనుమొనలు పగులుట మానును. బట్టను తగలనీయరాదు.
2. మొదటి తరగతి బ్రాందిలో నీరు కలిపి ఆరగా ఆరగా రాచినను, లేక మైనమునుగాని వెన్ననుగాని నిప్పుమీద పొంగించిన పటికనుగాని రాచినను చనుమొనల గాయములుమానును.
3. అన్నభేది $\frac{1}{3}$ తులమును పావుసేరునీటిలో కలిపి చనుమొనలను తడిపిన పుండుమానును.
4. వెలిగారము ½ తు॥ సీమసున్నము 2½ తు॥ పన్నీరు 7½ తు॥ మొదటితరగతిబ్రాంది 7½ తు॥ వీనినికలిపి అందు ఒకగుడ్డనుతడిపి చనుమొనలపయిన వేయవలెను. మధ్యమధ్య తడుపుచుండిన చనుమొనలు పగులుట మానును.
5. తుమ్మజిగురుచూర్ణము ½ తులము. పటికచూర్ణము 2 గురిగింజలయెత్తు కలిపి గాయమునకు రాయవలెను
6. ఇంగువను వెన్నతో కలిపి రెండు మండలములు భక్షించిన స్తనవ్రణములు మానును.
7. దుష్టుపువేరును నూరి ఆవువెన్నతో కలిపి వ్రణము మీద పూసిన స్తనబాధలు మానును.
8. తంగేడుచెక్క చిగుళ్లునూరి స్త్రీల స్తనముమీద నుండు పుంటికి పాలతోగాని నేతితోగాని పూసిన ఆపుండు మానును.

9. సాపరవేరును గంధముదీసిగాని, సారవిత్తులను గోధుమ గంజితో నూరిగాని లేపనముచేసిన స్తనసంబంధమగుపీడ హరించును.

10. వాయింటవేరును, కలితో నూరి లోపలకుయిచ్చినను మునగపువ్వు నూనెతో వండి లోపలకు యిచ్చినను వాకుడువేరు కలితో అరగదీసి లోపలకు యిచ్చినను కలబందరసం నూరి పట్టించినను దుష్టసాకు నూరి ఆవునేతితో పూసినను చంటిమీదను చాతరాసిమూక తూటిఆకు కట్టినను పూడుగువేరును ఆవునేతితో నూరి పూసినను చనుకుదురుమానును.

సోమరోగము.

నిదానము:—శోకము, శ్రమ, అతిమైథునము, విషదోషము అనువానివలన శరీరమంతట వ్యాపించియుండు నుదకము క్షోభనుజెంది స్రవించి వస్తిగతమై వేదనతోగూడి గంధవర్ణరహితమై నిర్మలమై చల్లగ మూత్రద్వారము వలన బైలువెడలును. అందుముఖము పెదవి, దవడలుయెండుట, తలలో సూదులతో బొడచినటుల నుచ్చుట, సత్వము లేకుండుట నాలుకబంకగానుండుట, పలువిధభక్ష్యముల సేవించినను తృప్తిలేకుండుట, మూర్ఛ, ఆవలింతలు, దప్పి, గలుగుట, శరీరమున నోర్పులేకుండుట, చేష్టావిహీనమగుట అనునీలక్షణములు గలుగును. ఇదియే సోమరోగమనబడును. ఇది కష్టసాధ్యము. దీనివలన శరీరమునందుండు బలము తగ్గిపోవును.

N. B. ఇటుల శరీరమంతయు వ్యాపించి సోమమని పిలువబడు ఉదకము క్షయించుటవలన దేహము యెల్లపుడు నిశ్చేష్టితముగనుండును. ఆసోమరోగము వ్యధతోగూడినదై మూత్రముతోగలసి పలుమారు స్రవించుచుండును. మరియు ఈసోమరోగమే కొన్ని దినములకు పిదప సోమరోగ లక్షణములు గలదై కాంజిక స్వరూపముజెంది మాటిమాటికి మూత్రముతోగలిసి స్రవించెనేని నది మిగుల దౌర్బల్యమును కల్గించు మూత్రాతిసారమని చెప్పబడును.

చికిత్సలు.

1. పక్వముగపండిన అరటిపండు ఉశిరికాయలరసము తేనె, శర్కర వీటినియేకముగ పిసికి స్త్రీభక్షించిన సోమరోగము మానును.
2. పక్వమయిన కదళీఫలమును, ఖండశర్కరతో బుచ్చుకొనిన సోమరోగము హరించును.
3. మినుపపిండి, నేలతాటిగడ్డలచూర్ణము, వీనికిసమానముశర్కర, వీనిని ఏకముజేసి తగుమాత్రము పాలలో జేర్చి 10దినములుబుచ్చుకొనినయెడల సోమరోగము హరించును.
4. ఉసిరికపండురసముతో, అరటిపండు, ఇప్పపువ్వు, పంచదార కలిపిత్రాగినను లేక యిప్పపువ్వు యష్టిమధుకము నేలగుమ్మడు అనువానియొక్క మాషపర్ణిచూర్ణమును పాలలోగలిపి త్రాగినను, సోమ

రోగము హరించును అని భేషజకల్పమునందు వ్రాయ్య బడియెను.

5. అరటిగుంపలరసం 1 ద్రోణ. ముదిరిన అరటిపూలకేసరములు 100 పలములు వైచి కషాయము కాచి నాల్గవభాగము మిగులునటుల దించుకొని అందు నెయ్యి 1 పడి, పాలు 1 పడి, పిప్పళ్లు, ఏలకులు, లవంగములు, వెలగపండు, జటామాంసి, అరటిదుంప, చందనము, మర్రి, మామిడి, జువ్వి, రావి, అత్తి వీనివట్టలను ప్రత్యేక ప్రత్యేకముగ కల్కము జేసి పైజెప్పిన కషాయమునందు కలిపి అగ్నియందునిచి ఘృతపక్వముగ కాచి దించుకొని దానిని ప్రతిదినము ప్రాతఃకాలమునందు కర్షమాత్రము పుచ్చుకొనిన స్త్రీలకు సోమరోగము హరించును. మఱియు దాహము, మూత్రకృచ్ఛము, అశ్మరి, యిరువైవిధములగు ప్రమేహములు మూత్రాతిసారము మాన్పును. ఇది కదళీకందఘృతమని పిలువబడును.

6. ఉసిరికకాయలరసము, నేలగుమ్ముడుగడ్డరసము, పాలు, చల్లపిల్లిగడ్డలరసము, పంచతృణములరసము ఘృతము, యివిదినుసులు ౪ తులములచొప్పున అన్నిటిని కలిపి మెల్లనిమంటచేవండి పాకమును గుర్తెరిగి ఏలకులు లవంగాలు త్రిఫలములు వెలగపండు కురువేరు సరళదేవదారు జటామాంసి అరటిగడ్డ కలువదుంపలు వీనిని సమభాగములుగ కల్కముదీసి కపిలి

పిమ్మట అతిమధురము తెగడ యవక్షారము వృద్ధదారు ఇవిదినుసులు ౪ తులములచొప్పున చూర్ణము చేసి వేసి కలిపి శర్కర 3½ తులములు తేనె 3½ తులములు కలిపి నేయిచరిమిన భాండమునందునిచి భక్షించుచుండిన సోమరోగము దప్పి తాపము అరోచకము మూత్రాఘాతము మూత్రకృచ్ఛము బహుమూత్రము పిత్తరోగములు వాతరోగములు ఇతరవికారములు నశించును. వీర్యము వృద్ధియగును. బలము గలుగును దీనినే బృహద్ధాత్రీఘృతమందురు.

7. ఈవ్యాధియందు వేదనకలిగి పలుమారు మూత్రము బయలు వెడలిన ఏలకులు, లవంగపత్రి, వీనిని చూర్ణముజేసి మద్యముతోగలిపి స్త్రీపానముజేసినను సోమరోగము నివృత్తియగును.

8. వట్టివేరు, కురువేరు, ఆకుపత్రిక, చెంగల్వకోష్టు, ఉశిరికవరుగు, నేలతాటిగడ్డలు, ఏలకకులు, రేణుకలు, ద్రాక్ష, కుంకుమపువ్వు, నాగకేసరములు, తామరకేసరములు, తామరగడ్డలు, కర్పూరము, చందనము, రక్తచందనము, త్రికటుకములు, ఇప్పపువ్వు పేరాలు, పెన్నేరుగడ్డ, పిల్లిపీచర, వల్లేరు కర్కాటకశృంగి, జాజిమొగ్గలు, తక్కోలపుష్పు వీనిసమభాగములుగ గ్రహించి రెండింతలు తిప్పసత్తుకలిపి తేనె, నెయ్యి, పంచదార, వీనిఅనుపానములతో ప్రాతఃకాలమున సేవించిన క్షయము, రక్తపిత్తము, కా

ళ్లమండుట, అసృగ్ధరము, మూత్రాఘాతము, మూత్ర దోషము కృచ్ఛ్రమూత్రము, వాతకుండలి, ప్రమేహము, సోమరోగము, హాలీమకము, సర్వాంగవాతము, రక్తస్రావరోగములు, ఇవి హరించునని సిద్ధరసార్ణవమున వ్రాయబడియెను.

9. గుమ్మడిఆకు, స్వరసముతో శుద్ధిచేసిన పాదరసము పాకనిష్కము వైచి పచనము చేసి అందుండు పాదరసమును తీసి గంధకము రెండునిష్కములు వేసి వీటిని పక్వముగా కజ్జలి జేసి అందుమిరియాల చూర్ణమును మిశ్రమము జేసి దేహప్రకృతిని యెరిగి స్త్రీపుచ్చుకొనిన సోమరోగము, అతిసారము నశించును.

10. వైక్రాంతభస్మము ౧ భాగము స్వర్ణభస్మము అభ్రకభస్మము, ముత్తెపుభస్మము, పగడభస్మము, ఇవి దినుసునకు రెండుభాగములు. వంగభస్మము, 3 భా॥ రసభస్మము ౪ భా॥ వీని నన్నిటినేకము చేసి మర్దించి నిమ్మపండ్లరసము ఆవుపాలు వట్టివేళ్లరసము అడ్డసరపురసము చెరకురసము వీనిచే ప్రత్యేకముగ నేడుమార్లు భావన చేసిమర్దించవలయును. ఈరసమును గురిగింజ యెత్తు చొ॥ తేనెతో భక్షించిన సోమరోగము, బహుమూత్రము, మేహములు. మూత్రాఘాతము, అశ్మరి, దప్పి, తాపము, దౌడలెండుట, అజీర్ణజ్వరము, శ్వాసక్షయము, దేహముకృశియించుట మొదలగు సమస్తరోగములు నశించును; బలము,

పుష్టి, వృద్ధికలుగును. రసాయనములలో ఇది శ్రేష్ఠమయినది. ఇదియే వసంతకుసుమాకర రసము.

అపస్మారము (Hysteria.)

పూర్వరూపము:— గుండెలలో బరువు, డోకుట, కడుపుబ్బరము, ఆవలింతలు, శరీరము విరుచుకొనుట, నేత్రములనుండినీరుస్రవించుట, కాకగాగాని, శీతలముగాగాని యుండుట, శ్వాస, గుండెలు కొట్టుకొనుట, కడుపులోనెడతముట్టున నుండచుట్టుకొని పైకెక్కి కంఠమువరకు వచ్చినట్లుతోచుట మొదలగునవి.

లక్షణములు:— శ్వాసబిగించినట్లుండుట, ముఖము కెందుట, కడుపుబ్బరించుట, నాశికారంధ్రము వెడల్పగుట, శిరస్సు వెనుకకువాలుట, కాలు సేతులు తన్నుకొనుట, నవ్వుట, ఏడ్చుట, కొన్నిసమయములయందు పిచ్చిగామాట్లాడుట, తేపులువచ్చుట, నీరుడుఅయి నివారణ అగుట, కొంచము సేపు తలనొప్పియుండుట, యీ మొదలగునవి కానుపించును.

చికిత్సలు.

ఈవ్యాధి కలిగినరోగికి వస్త్రములు ఆభరణములు వదులుచేయవలయును, దిండుతీసి వెల్లికిల పరుండబెట్టవలయును. నోటిలో ఉప్పునువేసి చన్నీళ్లను ముఖముమీద చిమ్మవలయును. మిక్కిలి జాలిపడువారిని దగ్గరకు జేరనీయతగదు. పిక్కమ ఆవాలపట్టీ వేయవలయును. రోగికి స్పృహ

వున్నయెడల 2 గురిగింజల ఇంగువను నీటిలోకలిపి త్రాగించవలెను. పండ్లుకరచినయెడల కాళ్ళనునీటిలోముంచవలయును. రొమ్మిమీద మంచుగడ్డ నుంచవలెను రెండుచేతులతో కడుపునొత్తిన కొన్ని సమయములందు నివారించును. ఉష్ణప్రదేశములందుండుటగాని చాలాసేపునిద్రలేకుండుట, మేలుకొనుటగాని, దుర్మార్గస్త్రీల సాంగత్యమునుగాని, చేయించదగదు. పెండ్లికానియెడల పెండ్లిచేయింపవలెను. నీరుమార్పించవలయును. జీర్ణమగుపదార్థముల నీయవలెను. మలబద్ధకము తగ్గించవలెను. గర్భకమలమునందు యేదియైన వ్యాధివున్నయెడల బలము కలుగునట్లు ఔషధ మిప్పించవలెను. నాడిమందముగా నున్నయెడల ఒకటిరెండుచిన్నగురిగింజలయెత్తుకస్తూరినిగాని, లేక సీమచేమంతిపువ్వు (గులేబాబూనా) కషాయమునుగాని దినమునకు మూడుపర్యాయములిప్పించవలెను. లేదా ఒకగురిగింజయెత్తు ఇంగువనుదినమునకు మూడుపర్యాయములీయవలెను,

1. ఈవ్యాధి స్వల్పముగా సంభవించిన యెడలపెద్ద ఉల్లిపాయలను కొన్నిటినివాసనచూపించి చురుకులు వేసెదమనియు, తలగొరిగించెదమనియు, లేక మలిన పదార్థమును వాసన చూపెదమనియు భయపెట్టవలయును.
2. సున్నము, నవాసాగరము కలిపి కొంచెము కాలము వాసనచూపవలయును.
3. ఇంగువ $\frac{1}{4}$ తులము, కోడిగుడ్డులోని పచ్చనిసొనను తెచ్చి కేరునీటిలో కలిపిగాని 2 తులముల కర్పూరతైలమును ఒక కోడిగ్రుడ్డులోని పచ్చనిసొనను కేరునీటిలో కలిపిగానిపిచికారి చేయవలెను. రోగము తగ్గినతరువాత నీరుడు కట్టియున్నచో కడ్డీవేసి తీయించవలెను. విరేచనము సాఫీగానుండనియెడల నీ ఔషధమును యీయవలయును.
4. ఇంగువ $\frac{1}{12}$ తు, జటామాంసి $\frac{1}{6}$ తు, గులెబాబూనా 1 తు, వీనిని మెత్తగాచూర్ణించి శనగగింజలంత మాత్రిలజేసి దినమునకు మూడుపర్యాయములు తీయవలయును.
5. జాన్ను $\frac{2}{3}$ తు, జటామాంసి $1\frac{1}{3}$ తు, వీనిని చూర్ణించి 5 అణాలయెత్తు హారతికర్పూరమును కలిపి షర్బత్‌తో 24 బియ్యపుగింజలయెత్తు మాత్రనుచేసి ప్రతి దినము సేవించవలయును.

బాలరోగములు.

పసివారికికలుగు రోగములు బాలరోగములనబడును. బాలురకు పెద్దవారికి వలెనే సమస్తరోగములు కలుగును గాని మరికొన్ని వ్యాధులు గ్రహదోషముల వలనను. మాతృకా దోషములవలనను కూడ కలుగుచున్నవి. గ్రహదోషములవలన కలుగువ్యాధులుగాక సామాన్యముగా కలుగు రోగములు ఇరువదిరెండువిధములని శాస్త్రజ్ఞులు నుడివెను, వానిని యీక్రింద వివరించుచున్నాము.

1. వాతజము.—వాతప్రకోపముచే దేహమున పాలుపెడి

యీపాలను ద్రావుటచే శిశువుయొక్క కంఠస్వర శరీరముల క్షీణత్వమును, మలమూత్ర పానావాయువుల నిరోధమును గలుగుట.

2. పిత్తజము.—పిత్తప్రకోపముచే చంటిపాలు చెడి శిశువు శరీరమునకు సర్వదా చెమటపట్టుట, మలము బురదవలె వెడలుట, కన్నులకుఉబ్బు, సర్వాంగములకు నుష్ణము మొదలగువానిని గలిగియుండుట.

3. శ్లేష్మజము.—శ్లేష్మవికారముచే చంటిపాలుచెడి దానిద్రావుటచే జొల్లుకారుట, అతినిద్ర, ఒడలు బరువు, మొదలగువానిని గలిగియుండుట.

4. దంతోద్భేదము.—శిశువులకు క్రొత్తగా పండ్లు మొలచునపుడు జ్వరము, భేదులు, వాంతులు, దగ్గు, తలనొప్పి, యివి గలిగియుండుట.

5. దంతఘాతము (దంతపాతము).—5, 7, 8 సంవత్సరములవయస్సున దంతములు రాలుటచే జ్వరాద్యుపద్రవములు గలుగుట.

6. దంతశబ్దము (దంతహర్షము).—శిశువులునిద్రలో పండ్లుకొరుకుట.

7. అకాలదంతము.—శిశువులకుపండ్లాడు కాలమునకుపూర్వమే పండ్లూటచే జ్వరాద్యుపద్రవములు గలుగుట.

8. అహిపూతనము(క్షుద్రరోగము)—శిశువులు నిద్రించునపుడు పక్కమీదనే మలమూత్రముల విసర్జించ

గా ముడ్డినితుడవకనేని, కడుగకనేని ఉపేక్ష చేయుటచే ముడ్డియందు దురదగలిగి దానిబరుకుటచే వ్రణమవుట.

9. ముఖపాకము.—శిశువులనోరు పండినట్లుబ్బుట.

10. ముఖస్రావము.—శిశువులనోట జొల్లుకారుట.

11. గుదపాకము.—శిశువుల ముడ్డి పండి వాచి వ్రణమవుట.

12. ఉపశీర్షకము.—శిశువుల కపాలస్థానమున వ్రణమయి జ్వరాద్యుపద్రవములు కలుగుట.

13. సార్వ్యారుణము(మహాపద్మవిసర్పి).—శిశువుల శరీరమునందు వాతాదిదోష వికారముచే మహాపద్మనామక విసర్పియొకటిపుట్టి అదివస్తిజము, శీర్షజము అని ద్వివిధమై యందు శంఖము మొదలు హృదయము వరకు వేదనాయుక్తమయి వస్తియును, గుదస్థానమును నెర్రమామరవలె నుండునది వస్తిజమనియు, హృదయము మొదలు శిరస్సువరకు వ్యాపించి వేదనాయుక్తమై ముఖముక్కములకు నెరుపునిచ్చుచు నుండునది శీర్షజమనియు పిలువబడుచు కడునంకటము గలుగజేయునది.

14. తాలుకంటకము —శిశువుల దవడలయందు శ్లేష్మప్రకోపముచేముండ్లవలె గరగరలాడుచుండి పల్లము పడుట.

15. విచ్ఛిన్నము (తాలుపాకము)—శిశువుల దవడల

యందు పల్లనుపడుటచే శిశువు పాలుద్రాగక నీళ్లవలె మలము విసర్జింపుచు కడుపుబ్బియు, నేత్రకంఠములందు వికారమును, గొంతునిలువక త్రాగిన పాలను గ్రక్కుటను కలిగియుండుట.

16. పారిగర్భికము.—తల్లి గర్భిణిగానుండ నామెపాలను ద్రాపుటచే శిశువునకు నాదోషమున దగ్గు, అగ్నిమాంద్యము, వాంతులు, కండ్లుబ్బు, అరుచి, భ్రమ, కాళ్లు, చేతులు సన్నమగుట కడుపుపెరుగుట మొదలగువానిని గలుగుట (ఈరోగము తల్లిగర్భముతో నుండకుండినను కొందరు శిశువులకు గలుగును.)

17. దౌర్బల్యము.—శిశువుల శరీరమునకు దుర్బలత్వము గలుగుట,

18. గాత్రశోషము.—యేదోషముననైని శిశువుల శరీరము కృశించుట.

19. శయ్యామూత్రము.— వాతవికారముచే శిశువు రాత్రియందుగాని పగటియందుగాని పక్కపై మూత్రమును పలుమారు విడుచుట.

20. కుకూనకము.— చంటి పాలదోషముచే శిశువుల కనురెప్పయందు దురదగలిగి వానినలుచుటచే సూర్యుని తేజస్సును చూడనీయక పలుమారు కన్నీరు కార్చుచుండుట.

21. రోదనము.—పిల్లలు సదా యేడ్చుచుండుట.

22. అజగల్లి.—శ్లేష్మవాత ప్రకోపముచే శిశువుల శరీ

రమున పెసగింజలవంటి పొక్కులుగలిగి వేదనాయుక్తమై శరీర వైవర్ణ్యము గలిగియుండుట.

శిశువుల రోగముల నెరుగు సాధనములు.

శిశువుల తమకుగల రోగముల చెప్పుటకసమర్థులుగ నుందురుగాన కొన్ని కొన్ని గురుతులబట్టి అనుభవజ్ఞుడగు వైద్యుడు రోగముల నిశ్చయింపవలయును. రోగముల హెచ్చుతగ్గులను ఎక్కువ, తక్కువ రోదనములచేత తెలిసికొనవలయును. శిశువు యేయే అవయవమును మిక్కిలిగ తాకుచుండునో అట్టిచోటను, యేయే అవయవము తాకనీయకుండునో అట్టిప్రదేశమందును, రోగమున్నట్లు గ్రహింపవలయును. శిశువులు నేత్రముల దెరువక కనులమూయుచు దెరుచుచు కనుబొమ్మలు బిగబట్టుచు ఏడ్చుచుండిన మస్తకమందు పీడజనించినదనియును లేక నొప్పి కలిగినదనియును భావింపవలయును. నాలుక, పెదవులు వీటిని బిగబట్టి దంతములు కొరుకుచు శ్వాసనుదీయుచు పిడికిళ్లబట్టిన శిశువు హృదయమునందు పీడజనించినదనియును, మలమూత్రములుబిగించి వమనము కలిగి పలువిధములుగ నదురుచుండినను, వెన్నుబ్బినను, లేక బొట్టుబ్బినను, తల్లిస్తనముల గొరికినను, యిట్టి లక్షణములుగల శిశువుయొక్క గర్భమున పీడయున్నదనియును, మలమూత్రములు బిగింపబడి బెదరి నలుదిక్కులు చూచుచుండిన అట్టిశిశువు పొత్తికడుపునందుగాని మూత్రాశయమునందుగాని ఇంద్రియ స్థానమునందుగాని లేక గుదాదిగుహ్య స్థానములయందుగాని

పీడ గలిగియున్నదనియును, యెరుగవలయును. ఇంతియగాక శిశువుయొక్క ఇంద్రియములను హస్త పాదములు మొదలగు అంగములను సమస్తమగు సంధులను వీనిని అధికయత్నముచే మాటిమాటికి జూచుచు పరీక్షించుచు శిశువులకు సంభవించిన రోగముల నిశ్చయింపవలయును.

చికిత్సలు.

పసివాండ్రు, పాలుద్రాగువారు, అన్నమునుతినువారు పాలనుద్రాగుచు అన్నమును తినువారు, అని మూడువిధములు. పాలద్రాగువారికి ఔషధమును పాలనిచ్చువారికి నొసగవలయును. అన్నముతిను శిశువునకు అన్నముతోగాని, పాలతోగాని, ఔషధము నీయవలయును. తల్లులుగాని దాదులుగాని, వెట్టను బుట్టించు పదార్థముల భుజింపవలయును. గాని చలువజేయు వస్తువుల సామాన్యముగా గైకొనతగదు. తల్లులు, దాదులు స్నానపానాదుల యుక్తముగా నాచరించుచు శిశువుయొక్క స్థితిగతుల బట్టి భుజించుచుండవలయును. సాధారణముగా శిశువులకు 8 దినములకొకమారు స్నానమును చేయించవలయు. 4 దినములకొకపర్యాయము వారికితగుమాత్రము విరేచనమగుచుండవలయును. బాలురకు మొదటి మాసమునందు ఒక గుంజయెత్తు ఔషధమును తేనె, పాలు, శర్కర, నెయ్యి, వీనితోకలిపి ఒక సంవత్సరము వరకు నీయవలయును. ప్రతిమాసము

ఒక్కొక్క గురిగింజయెత్తు హెచ్చించవలయును. ఒక సంవత్సరమునకు పిదప 16 సంవత్సరముల వరకు ప్రతిసంవత్సరమునకు ఒక్కొక్క మాషమెత్తు హెచ్చింపవలయును. పదియారవ సంవత్సరమునకు నియమించిన మాత్రనే డెబ్బది సంవత్సరములవరకు నీయదగును. పిదప క్రమముగ తగ్గించుచు రావలయును. కేవలము స్తన్యపానము చేయు బాలురకు ఔషధమును పాలు, నెయ్యి వీనితో నీయవలయును. తల్లికి ఔషధము నొసగు నెడల పాలు, నెయ్యి వీనితో నీయరాదు. క్షీరము, అన్నము వీనిని భక్షించెడు బాలునకు పైనొసగు చందమున నీయవలయును. వృద్ధులకువాడు మందులనుకూడ వైద్యుడు యుక్తాయుక్తముగ బిడ్డలకు తగ్గించి వాడనగును. ఈవిషయమై మాచే బ్రచురింపబడిన ధన్వంతరియను గ్రంథమును చూడనగును.

1. దంతములు జనించు కాలమున శిశువులకు యేరోగము జనించినను, తూర్పుదిక్కునందుండు తెల్లవావిలివేరును బాలుర కంఠమునందు రక్షగట్టిన అవి మానుటయేగాక, ఏకపార్శ్వపు బీజదోషము సహితము నివృత్తియగును.

2. ఆరెపువ్వు, పిప్పళ్లు, వీనినిచూర్ణముజేసి ఉసిరికాయ రసముతోజేర్చి అందుతేనెనైచి బాలుని దంతము

లకు పైనుండు చిగుళ్లకు లేపనము చేసిన దంతరోగము మానును.

N. B. దంతములువచ్చిన వెంటనే కలుగువ్యాధులు పోవును గాన, బాలురకు దంతములు మొలచునపుడు వానికి చికిత్సింప ననవసరము.

3. జాజిఆకులు, ధాత్రు, అగరుశొంఠి, కరక, తాడి, ఉసిరికలు, వీనిని కషాయము బెట్టి చల్లార్చి అందు పాలు, తేనెవైచి వెల్లికిలపరుండి నూరు లేక యేబది మాత్రల కాలము నోటియందుంచుకొనిన బాలురకు ముఖపాకము మానును.

4. రావిపట్ట, రావియిగుళ్లు వీటిని తేనె కలిపి నాకించిన బాలురకు నోరుపుండుకుటయూని ఆరోగ్యము కలుగును.

5. సుగంధపాల, నేలవేము, లొద్దుగచెక్క, అతిమధురము, వీనినికషాయముబెట్టి బాలునినోటియందు పైచికడిగిన ముఖస్రావము మానును.

6. సుగంధపాలవేరు, జవ్వ్యలు, లొద్దుగు, వీనికషాయమున తేనెను చేర్చి నాకించిన ముఖస్రావము మానును.

7. మామిడిబంక, లోధ్రభస్మము, కావిరాయి. రసాంజనము, వీనిని చూర్ణముచేసి తేనెతోకలిపి బాలుర నోటికి లేపనముచేసిన ముఖస్రావము మానును.

8. మానిపసుపు, అతిమధురము, కరక, జాజిఆకులు,

వీనిని చూర్ణముజేసి తేనెవైచి బాలునినోటియందు ఘర్షణజేసిన నోటియందు కారెడిజొల్లులు మానును.

9. రసాంజనమును నీటితో గంధముదీసి శిశువుల గుదమునకు లేపనంబొనరించిన పచ్చిబారిన గుదరోగము శమించును.

10. శంఖము, అతిమధురము, రసాంజనము, వీటిని నీటితో గంధముదీసి లేపనం బొనరించిన పచ్చిబారిన గుదరోగము శమించును.

N. B.—గుదపాకమున పిత్తనాశకర చికిత్సల జేయవలయును.

11. చేదుపొట్ల, కరక, తాడి, ఉసిరికలు, వేప, పసుపు వీనిని కషాయముబెట్టి బాలురకు పానము చేయించిన గాయము, కురుపులు, జ్వరము ఇవి శాంతిని జెందును.

12. శరధూమము, పసుపు, చెంగల్వకోష్టు, పెసలు, కొడిశపాలవిత్తులు, వీనిని మజ్జిగతోనూరి బాలురకు లేపనము జేసిన శిబ్బెము తీట, తుష్టుపు యివి మానును.

13. తుంగముస్తెలు, బూడిదెగుమ్మడు విత్తులు, దేవదారు, కొడిశపాల విత్తులు. వీటిని సమముగ ఉదకముతోనూరి బాలురశరీరమునకు లేపనముజేసిన వాపులు మానును.

14. తుంటిపుండును అగ్నియందువైచి కాచివాటిపై గా

లు చిలికించి హితోష్ణముగ నుండునపుడు బాలుని నాభియందు పొత్తడమిచ్చిన బాపులు మానును.

15. కాచిన పాలను వేడివేడిగా శరీరమునకు తగినట్టు లుండువానిని శిశువులయొక్క నాభియందు జలించిన తాణము మీద వెచ్చ వెచ్చగ కాపుచుండిన నది నివారించును.

16. శిశువునాభియందు వ్రణము కలిగెనేని పసుపు, లొద్దుగ చెక్క, (ప్రియాంగు) గొట్టలు, అతిమధురము, వీనిని కషాయమును బెట్టి అందు నువ్వులనూనె వైచి తైలము సిద్ధపరిచి. బాలునకు అభ్యంగనము జేయించుటయేగాక పైజెప్పిన ఔషధములయొక్క చూర్ణము గాని. లేక వెలితికలను పాలతో నూరిగాని లేక లవంగపట్ట. చందనము. క్షీరవృక్షము వీనిని నూరిగాని నాభికి లేపనము జేసిన నాభివ్రణములు మానును.

17. కరక్కాయ పసు, చెంగల్వకోష్టు, వీనిని కల్కము జేసి అందు తేనె వేసి చనుబాలయందు కలిపి ప్రాగించిన బాలుకంటక రోగము మానును.

18. యవక్షారము తేనెతో కలిపి వ్రేలితో లోదవడలయందు లేపనము జేసిన బాలునకు కలిగియుండిన తాలుపాకము మానును.

19. పారిగర్భికమునకు అగ్నిదీపనౌషధమీయవలయును.

20. పిప్పలి, శర్కర, తేనె, వీనిని మిశ్రమము జేసి భ

క్షింపజేసి పాలు అన్నము భుజింపజేసిన బాలునకు శరీరము పుష్టిజెందుటయేగాక శక్తియు సహితము తొల్గును

21. పెన్నేరుగడ్డ కల్కము, ఒకభాగము, పాలు, యెనిమిదిభాగములు. వీనియందు తగుమాత్రము నెయ్యి వైచికాచి, ఘృతమును సిద్ధపరిచి బాలునకు పానము చేయించిన బలము, పుష్టిని కలుగును.

22. లాక్షాదితైలము.—కల్కకషాయము నంత సమముగ తిలతైలము వైచి దానికి నాలుగిరతలు మజ్జిగ జేట, సన్నరాష్ట్రము, చందనము, చెంగల్వకోష్టు, తుంగముస్తెలు, పెన్నేరుగడ్డ, పసుపు, పిల్లిపీచర దేవదారు, అతిమధురము, వాగ, కటుకరోహిణి రేణుకబీజములు, వీట్లను సమభాగములుగ చూర్ణము జేసి అందు వైచి తైలము సిద్ధపరిచి బాలునకు అభ్యంగనము చేయించిన జ్వరము, రాక్షసబాధ, ఇవి తొలుగుటయేగాక బలము, కాంతి మొదలగునవి సహితము గలుగును.

23. బాలుని యొంటఆహారమును తినినను మిక్కిలి దుర్బలుడుగనుండెనేని నేలగుమ్మడు. గోధుమలు, యవలు, వీనిని చూర్ణముజేసి నేతితో కలిపి దానికిప్పు తక్షణము పాలలో శర్కర తేనె వైచి పానము జేయించవలయును. లేక అత్తిపండ్లచూర్ణము, చెంగల్వకోష్టు వస, వీనిని చూర్ణము జేసి తేనె నెయ్యి వైచి మిశ్రమము జేసి తినిపించవలయును. లేక పొన్నగంటి, వెలకుసంత

అత్తిపండు వీనిని చూర్ణము జేసి తేనె నెయ్యి వైచి ఈయవలయును. లేక అత్తిపండు, కాయఫలము, తెల్లగరిక, వీనిచూర్ణమును తేనె, నెయ్యి వీనితో మిశ్రమము జేసి ఈయవలయును. ఈ అయిదువిధములలో నేదైన నొక చికిత్స జేసిన బాలురకు శరీర పుష్టి, బుద్ధి, బలము మొదలగునవి కలుగును.

24. కుమారకల్యాణఘృతము.— బ్రాహ్మి, శర్కర, శొంఠి, ముసాకాల, జీలకర్ర, ముత్తవపులగము, కచోరాలు, పిన్నరేగటి, దూలగోవెల, మారేడుగుజ్జు, దానిమ్మగింజలు, తులసి, మాయాకృపొన్న, తుంగముస్తెలు, పుష్కరమూలము, సన్నయేలకులు, గజపిప్పళ్లు, ఇవి దినుసుకు 1 తులం చొప్పున వేసి 1 ప్రస్థము ఘృతము పోసి పక్వము చేసి పిదప వాకుడువేళ్లను కషాయము పెట్టి అందుకు నాలుగింతలు పాలుపోసి ఆఘృతమును సిద్ధము చేయవలయును. ఇది బాలురకు బలము, వర్ణము, పుష్టి, అగ్నిదీపనమును గల్గించి గ్రహపీడ మొదలగు సకలరోగములను హరింపజేయును.

25. అష్టమంగళఘృతము.—వస, కోష్టువు, సరస్వతీ ఆకు, ఆవాలు, సుగంధిపాల, సైంధవలవణము, పిప్పళ్లు, వీనియందు ఘృతము పోసి పక్వము చేసి నిత్యము బాలులకొసంగిన బుద్ధి, జ్ఞాపకశక్తి గలుగును. పిశాచాది భయము తొలగును.

26. కరక, తాడి, వుసిరికలు, లొద్దుగచెక్క, తెల్లగలిజేరు, అల్లము, చన్నములుక, వీట్లనుసూరి యుడికించి సుఖోష్ణముగ శరీరమునకు లేపనము జేసిన శ్లేష్మము హరించి కుమారకరోగము తొలగును.

27. పిప్పళ్లు, కరక, తాడి, ఉసిరికలు, వీనిని చూర్ణము చేసి అందు తేనె, నెయ్యివైచి కలిపి బాలురచే నాకించిన రోదనము మాని సుఖము కలుగును.

అజీర్ణము.

28. పిప్పళ్లు, సూరతువల్లకుప్ప, కరక, వీనిని చూర్ణము జేసి పెరుగుతేటయందు వైచి బాలురచే త్రాగించిన సర్వాజీర్ణములు, శూల, గుల్మము, ఆనాహవాతము అగ్నిమాంద్యము, హరించును.

29. లవంగపట్ట, లవంగపత్రి, సన్నరాష్ట్రిము, అగరు, మునగపట్ట, చెంగల్వకోష్టు, చిట్టాముట్టి, వీనిని నిమ్మపండ్లరసము చేమూరి, శర్కర వైచి యిచ్చినను లేక వీనిని తైలము కాచి బాలురకిచ్చినను, అజీర్ణము, విషూచి, హరించును.

అతిసారము.

30. తేలుకొండిచెట్టు (కాకోళి), గజపిప్పలి, లొద్దుగచెక్క వీనిని సమభాగములుగ కషాయము బెట్టి, బాలురచే త్రాగించిన అతిసారము మానును.

31. వరిపేలాలు, సైంధవలవణము, మామిడిపప్పు, వీనిని సమభాగములుగ చూర్ణము జేసి, తేనెలో కలిపిబాలు

రచే నాకించిన, క్రిములు, అతిసారము, మానును.

32. మామిడిపప్పు, లొద్దుగచెక్క రసము, ఉసిరికకాయలరసము, వీనిని సమభాగములుగ చేర్చి, గేదెమజ్జిగలో కలిపి, బాలునిచే పానము చేయించిన అతిసారము హరించును.

33. కాసుగ, రసాంజనము, తుంగముస్తెలు, వీని చూర్ణములో తేనెవైచి బాలురచే నాకించిన, దప్పి, వాంతులు, అతిసారము ఇవి మానును.

34. పిప్పళ్లు, రసాంజనము, మామిడిపప్పు, వీనిని సమభాగములుగ చూర్ణము చేసి, తేనె చేర్చి బాలుల కిచ్చిన అతిసారము, మానును.

35. ఆరెపువ్వు, మారేడువండు, ధనియాలు, లొద్దుగచెక్క, కొడిశపాలవిత్తులు, వట్టివేరు, వీనిని కషాయము చేసి, అందు తేనెవేసి బాలుర కిచ్చిన, జ్వరము, అతిసారము, ఇవి మానును.

36. లొద్దుగచెక్క, పిప్పళ్లు, వట్టివేరు వీని చూర్ణములో తేనెవైచి, బాలురకు యిచ్చినను, లేక ఆరెపువ్వుకషాయము వేసినను, అతిసారము మానును.

37. వాయువిడంగములు, వోమము, పిప్పళ్లు, బియ్యము వీనిని చూర్ణము చేసి ఉష్ణోదకములో కలిపి బాలుర కిచ్చిన ఆమాతిసారము మానును.

38. బూరగబంక, మామిడిచిగురు, ఆరెపువ్వు, తామరకేసరములు, వీనిని చూర్ణము చేసి ఉదకములో వైచి

కాచి బాలురచే పానము చేయించిన రక్తాతిసారము మానును.

39. వట్టివేరును, బియ్యపుకడుగుతో నూరి తేనె, శర్కర వైచి త్రాగించిన రక్తాతిసారము, దగ్గు, ఉబ్బసము వాంతి నశించును.

40. శొంఠి, అతివస, తుంగముస్తెలు, వట్టివేరు, కొడిశపాలవిత్తులు, వీనినికషాయము పెట్టి బాలురచే పానము చేయించిన సర్వాతిసారములు నశించును.

41. ఆరెపువ్వు, మారేడుపిందెలు, లొద్దుగపట్ట, అగరు, శొంఠి, అంతరతామర, కొడిశవ్రేళ్ళు, ధనియాలు, అతివస, తుంగగడ్డలు, వట్టివేళ్లు, గజపిప్పలి, వీనిని కషాయము పెట్టి సాంగశీతలమునందు తేనెకలిపియైనను, లేక నైవస్తువులను, అవలేహ్యము చేసియైనను శిశువులకొసంగిన వారికిగల సర్వాతిసారములు హరించును.

అపస్మారము.

42. బూడిదగుమ్మడికాయ రసమునందు అతిమధుర చూర్ణము వైచి యేడుదినములు బాలురచే పానము చేయించిన అపస్మార జాడ్యము తొలగును.

43. అశ్వగంధిలో పెరుగు, పాలు, నేదరసము, వీనిని చేర్చి ఘృతపక్వముగ కాచి వడియగట్టి బాలురచే పానము చేయించిన చాతుర్థిక జ్వరము, ఉన్మాదము, సర్వాపస్మారములు హరించును.

అర్శస్సు. (మూలవ్యాధి)

44. ఓమము, శొంఠి, అగరుశొంఠి, దానిమ్మతోలు, కొడిశపాలవిత్తులు, వీనిచూర్ణమును బెల్లము, మజ్జిగలో కలిపి బాలురచే పానముచేయించిన అర్శస్సు మానును.

45. ఓమము, చిట్టాముదపువేరు, అగరుశొంఠి మిరియాలు, పిప్పళ్ళు, చిత్రమూలము, కరక్కాయలు, వీనిని చూర్ణముచేసి బెల్లముతో కలిపి గుటికలచేసి బాలురకిచ్చిన అర్శస్సుమానును.

46. వెన్న, నువ్వులు, వీనిని భక్షించినను లేక నాగకేసరములు శర్కర, వెన్న వీనిని భక్షించినను, లేక పెరుగులో నీరువేయకనే చిలికిన మజ్జిగ ప్రతిదినము మాటిమాటికి బాలురు పానముజేసినను, రక్తము స్రవించెడి మూలముయొక్క మొలకలు నశించును.

47. కొడిశపాలవిత్తులను చూర్ణముచేసి తేనెవైచి బాలురచేత నాకించినను లేక తుంగముస్తెలు, బూరుగబంక, మాలగొండి వీనిచూర్ణములో తేనెవైచిపుచ్చుకొనినను రక్తార్శస్సుమానును.

అరోచకము.

48. వెన్నపూస, సైంధవలవణము వీనిని మెత్తగామర్దించి స్తనములకుబూసి శిశువులచే పాలనుత్రాగించిన అరోచకములు మానును.

49. తేనె, నెయ్యి, కరక్కాయ, వీనినికలిపి నాలుకకు

రాచిన అరోచకము మానును.

50. యష్టిమధుకమును చనుబాలలో నూరి స్తనములకు రాచినబాలురకు అరోచకము మానును.

అశ్మరీ.

51. అర్ధశేరు పెసరపప్పును రెండుశేర్లనీళ్లలో పోసి కాచి తగుమాత్రముయిచ్చిన అంగములోని రాళ్ళుపడిపోవును.

52. తెల్లగారవేరు ప్రత్తిగింజలు ఆవుపాలతో నూరి దినమునకు 3 పాళ్లుతగుమాత్రము త్రాగవలయును చల్లఅన్నం, తియ్యనికూరలు తినదగును. నీచుకూడదు.

53. ప్రత్తికాయలు కుమ్ములో వుడికించి ఆరసం నీళ్లలో కలిపి యిచ్చిన అంగములోని రాళ్లుపడును.

54. పల్లేరు కాయలచూర్ణములో తేనే, మేకపాలుకలిపి సేవించిన అంగములోని రాళ్ళుపడును.

55. జిల్లేడుపువ్వు ఆవుపాలతో నూరి అవుపాలతో కలిపి 3 రోజులు వుదయము యిచ్చిన అంగములోని రాళ్లుపడును.

ఉన్మాదము.

56. దిరిశనపువిత్తులు, కానుగవిత్తులు వీనిని చాది బాలుర కన్నుల కంజనము వేసిన చిత్తోన్మాదను, అపస్మారము నశించును.

కడుపునొప్పి.

57. ఉత్తరేణిఆకు, మిరియాలు, పాచినీళ్ళతో నూరి తగు

మాత్రను యిచ్చిన కడుపునొప్పులు మానును.

58. వాముపువ్వుగాని, ఆవాలుపువ్వుగాని కలిపి నమిలి నీటిని త్రాగిన కడుపునొప్పి మానును.

కర్ణరోగములు.

(a) కర్ణవాతము.—

59. ఆముదము, మంచినూనె, కలబందపలుకులు వీనిని వండి చెవులోపోసిన కర్ణవాతము మానును.

చెవులో చీము, పోటు.—

60. మర్రివూడల చిగుళ్లరసం, తాటికమ్మలరసం, జిల్లేడాకురసం, తెల్లకవిరి చూర్ణించి కాచిపోసిన చెవులో చీము, పోటు మానును.

61. వెలిగారచూర్ణమును నూనెతో కాచి చెవులోపోసిన చెవులో చీము, పోటు మానును.

62. కాకరాకుపసరు పోసినను నల్లవుమ్మెత్తాకు పసరు వుప్పుకలిపిపోసినను చెవులోపోటు, చీము మానును.

63. తమలపాకులకు సున్నంరాచి కాచిపోసిన చెవులో పోటు, చీము మానును.

64. కందదుంప- సున్నమునూరి గుడ్డలో నుంచి రసం పిండిన చెవులో పోటు- చీము మానును.

65. రసకర్పూరము నూనెలోవేసి కాచి వడపోసి పోసిన చెవిలో పోటుచీము మానును;

66. వెల్లుల్లి- నూనె- కుంకుమకల్పి కాచి పోసిన చెవులో చీము పోటు మానును.

67. వావింటవేళ్ల నలగగొట్టి నూనెలోవేసికాచి 8 రోజులు శిరస్సున మర్దించిన చెవులో పోటు చీము మానును.

68. కుక్కవావింటాకు లేక పచ్చిపాకాకు రసముపోసిన చెవులోనిపోటు చీము మానును.

(c) చెవుడుకు.—

69. వెల్లుల్లి, అల్లము, ములగ, పులిమిడివేరు, ముల్లంగిదుంప అరటిదుంప యీరసములు ఆవనూనెలో కలిపి కాచిపోసిన చెవుడుమానును.

70. పండుజిల్లేడాకులకు నేతిని రాచి నివ్వమీద చేతులతో కాచి కొద్దివేడితో ఆరసమును పోసిన చెవుడు మానును.

71. శొంఠి, పిప్పళ్లు, సైంధవలవణం, తుంగకాయలు, ఇంగువ, వస, వెల్లుల్లి వీనినినూరి మంచినూనె, మోదుగచెక్క రసం, జిల్లేడాకు రసం, కలిపికాచి చెవులోపోసిన చెవుడుమానును.

72. మారేడుకాయలను ఆవుపంచకముతోనూరి నీళ్ళు, మేకపాలు నూనెకలిపి పోసిన చెవుడుమానును.

73. నీరుపిప్పలిఆకు రసమును పోసిన చెవుడుమానును.

74. మాదీఫలరసములో సద్యక్షారమును కలిపిపోసినను ప్రత్తికాయలరసం,గుగ్గిలము, తేనె కలిపిపోసినను చెన్నచెర్లగడ్డ గుంటగలగర, త్రికటుకములు వీనిని నూరి బట్టతో వడపోసి పోసినను మామిడి, నేరేడు చప్ప, మర్రి, యీచిగుళ్ళను నూరిమంచినూనెతో,

కాచి పోసినను సైంధవలవణముతో మేకమూత్రం కలిపి కాచిపోసినను చెవుడుమానును.

కామిలా (కామెర్లు)

(a) యెండుకామెర్లు.—

75. గుంటగలగరాకు, మిరియాలు, దిన్సు 1 కి నూరి దున్నపోతు దూడగల గేదె పెరుగుతో యెండుకామెర్లుమానును. పథ్యం.—మూడుదినములు చప్పిడి వేయించిన వుప్పు, కందికట్టు, కందిపప్పు,

(b) ఉబ్బుకామెర్లు.—

76. తెల్లగలిజేరువేరు, మిరియాలు, నూరి 3 దినములీయవలయును.

77. కటుకరోహిణిచూర్ణము, పంచదారకలిపి వేడినీళ్లతో యియ్యవలయును.

78. యాలకులు జీలకర్ర, నేలవుసిరికవీనిని సమభాగములుగచూర్ణించి ఆవుపాలు పంచదారకలిపి యియ్యవలయును.

79. కరక్కాయచూర్ణము తేనెకలిపి యియ్యవలయును

80. శొంఠిచూర్ణమును, ఆవుపాలతో వుడికించి యియ్యవలయును.

81. సున్నము, చింతపండు దిన్సు 1 కి $\frac{1}{4}$ తు॥ చొ॥నూరి3 రో॥యియ్యవలయును. పథ్యం.—చప్పిడి

(c) పచ్చకామెర్లు.

82. ఆముదపుఆకురసం, ఆవుపాలు, వీనినికలిపిఉదయం

పూట 3 రోజులుయిచ్చిన పచ్చకామెర్లు మానును. పథ్యం ఆవుపాలదాహము. ఆవుపాలఅన్నము.

83. ఆదొండదుంప మిరియాలు నూరి 3 రోజులు యియ్యవలయును.

84. నావింటాకు $\frac{1}{4}$ తు॥మిరియాలు$\frac{1}{4}$ తు నూరి3 రోజులు రెండుపూటలు యివ్వవలయును. పథ్యం వేయించిన ఉప్పు, అన్నం.

85. గేదెమజ్జిగలో దున్నపోతు పేడకలిపి 7 సార్లు వడపోసి అందుపంచదారకలిపి యియ్యవలయును.

(d) యర్ర కామెర్లు.—

86. మూరొక్కండాకు పసరు నూనెకలిపి యియ్యవలయును. యిచ్ఛాపథ్యం.

87. త్రిఫలములు తిప్పతీగె, అడ్డసరం, కటుకరోహిణి, వేపయీనెలు, నేలవేము. దిన్సు 1 కి 1 తు॥ చొ॥ శేరునీళ్లలో కషాయముకాచి $\frac{1}{4}$ వంతుకు దించిపూటకు తగుమాత్రం 2 రో॥ యియ్యవలయును.

(e) తెల్లకామెర్లు.—

88. తెల్లములకవేరు మిరియాలువీనిని నూరి 3 రోజులు వుదయంపూట యియ్యవలయును.

(f) అన్నివిధములగు కామెర్లు.—

89. త్రిఫలకషాయములోగాని, మ్రానిపసుపుకషాయములోగాని, వేపచెక్కకషాయములోగాని, తిప్పతీగెకషాయములోగాని తేనెనుకల్పి యియ్యవలయును.

90. తుమ్మిపూవుల రసంతో గోరోజనమును మర్దించి కళ్ల లో వేసినను, దొండాకు పసరును దున్నపోతుకుడి చేగేదె పెరుగుతో యిచ్చినను కామెర్లుమానును.

కాలిన పుండ్లు.

91. త్రిఫలములను కాల్చిన మసిని నూరి నూనెలో కలిపి రాయవలెయును.

92. పాతసున్నమును పెరుగుమీది నీటితో నూరి రాయవలయును.

93. శుద్ధమజ్జిగతో అరగతీసిగాని, తడిమన్నునుగాని, రాయవలయును.

94. నరమూత్రమును ఆరాగగా చల్లుచుండవలయును.

95, సున్నపునీటిలో కొబ్బరినూనె వేసి చిలకగా వెన్నవలెనగును. దానిలో గుగ్గిలంపొడుము కలిపి పాకముగవండి రాయవలయును.

కాసరోగము.

96. పుస్తివంమును ఆముదము వేసి కాచిపోయవలయును.

97. నల్లవుమ్మెత్తాకులను, కాడలను యొండించి హుక్కా త్రాగవలయును.

98. చెంగల్వకోష్టు అతివస, కర్కాటకశృంగి, పిప్పళ్లు, దురదగొండి వేరు వీనిని చూర్ణము చేసి తేనితో కలిపి బాలురకిచ్చిన అయిదువిధములగు కాసలుమానును.

99. తుంగముస్తెలు, అతివస, అడ్డసరము, పిప్పళ్లు, కర్కాటకశృంగి వీనిని చూర్ణము చేసి తేనెతో కలిపి బాలు

రచే నాకించిన అయిదువిధములగు కాసలు మానునని నవనాథ సిద్ధగ్రంథములో చెప్పబడియెను.

100. బెల్లము పాకముబట్టి అందు శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, సైంధవలవణము వీనిని చూర్ణము చేసి సుఖోష్ణముగ కాచి బాలురచే పానము చేయించిన కాసరోగము మానును.

101. ధనియాలను బియ్యపుకడుగుతో నూరి శర్కరవైచి బాలురచే పానము చేయించిన వుబ్బసము, దగ్గులు హరించును.

102, చిత్రమూలము, అల్లము, నేపాళపువేళ్ళు, పిన్నపాపర వీనిని చూర్ణము చేసి సుఖోష్ణముగా నొసగిన బాలురకు గలుగు కాస, శ్వాస, వెక్కిళ్ళు ఇవి హరించును.

103. ద్రాక్ష, రేగటిమూలగోవెల, కరక్కాయ, పిప్పళ్ళు, వీనిని చూర్ణము చేసి, తేనె, నెయ్యి కలిపి నాకించిన కాసలు హరించును.

104. పిప్పళ్లు, దురదగొండివేరు, ద్రాక్ష, కర్కాటక శృంగి, గజపిప్పలి, వీనిని చూర్ణము చేసి తేనె శేర, నెయ్యి, వీనితో కలిపి బాలురచే నాకించిన ఉబ్బసము, కాస, తమకము, జ్వరము, ఇవి హరించును.

105. అడ్డసరము, శొంఠి, ములక, తిప్పతీగ, వీనిని కషాయము బెట్టి బాలురచే పానము చేయించిన శ్వాస, దగ్గు ఇవిమానును.

106. కర్కాటకశృంగి, తుంగముస్తెలు, అతివస, వీనిని చూర్ణముచేసి తేనెతోకలిపి లేహ్యపక్వముగా వండిగాని, లేక అతివస, తేనెతోచేర్చిగాని బాలురకునిచ్చిన దగ్గు జ్వరము వాంతి, హరించును.

107. యవక్షారాదిచూర్ణము.— యవక్షారము అతివసకరకపువ్వు, పిప్పళ్లు, పుష్కరమూలము వీనిని చూర్ణముచేసి యందు తేనెను కలిపి శిశువుల కొసగిన వారికిగల పంచకాసలు నశించును.

108. శృంగ్యాదిచూర్ణము.—కరకపువ్వు, అతివస, పిప్పళ్ళు, వీనిచూర్ణమునైనను లేక అతివసచూర్ణమునైనను తేనెకలిపి శిశువుల కొసగిన వారికిగలదగ్గు, జ్వరము, వాంతులు ఇవినశించును.

109. కత్తిమంచును కరిగించి కొబ్బరిచిప్పలమసిపోసినూరి వుండలుచేసి తేనె కళింగరాష్ట్రం దుంపరాష్ట్రం యీ అనుపానములతో నిచ్చిన కఫదగ్గులుపోవును.

110. వాము, మాఫలకాయ, త్రికటుకం, దానిమ్మగింజలు, సైంధవలవణం, వాయువిళంగాలు, జీలకర్ర, దినుసు 1 కి చూర్ణంచేసి పూటకు $\frac{1}{4}$ చొ॥ యిచ్చిన కాసశ్వాసలు, జిహ్వాదోషములు మానును.

111. ములక,లవంగములు, నాగకేసరములు, వీనినిచూర్ణముచేసి తేనెలోకలిపి లేహపక్వముగ వండి బాలురకిచ్చిన అయిదువిధములగు కాసలుహరించును.

112. కర్కాటకశృంగి, ముల్లంగివిత్తులు వీనిని చూర్ణము

చేసి తేనె లేక నెయ్యి వీనితోకలిపి బాలురకిచ్చిన దుస్తరమగు కాసలుమానును.

113. దుంపరాష్ట్రం 3తు॥ అక్కలకర్ర, 2తు॥ మిరియాలు 1 తు॥ చిత్రమూలం 1 పిప్పలికట్టె, శొంఠి $\frac{1}{4}$ తు॥ లవంగాలు $\frac{1}{4}$ తు॥ రసచిందూరం $\frac{1}{4}$తు॥ వీనినికలియనూరి తేనెతో లేహ్యపాకముగావండి సేవించవలెను. పులుసు చల్ల విడువవలయును.

క్రిమిరోగము.

114. మదనానబికాయ (బొప్పాయకాయ) పాలనుఒకటి మొదలు మూడువరహాలయెత్తువరకు వేడినీటితోగాని ఆవుపాలతోగాని ఇచ్చిమూడుగంటలపర్యంతమాగి ఒక గరిటెడు చిట్లాముదము నిచ్చిన కడుపులోనిక్రిములుపడును.

115. వాయువిడంగముల చూర్ణమును తేనెతోనిచ్చినను, లేక చంగల్వకోష్టు, మునగవిత్తులు, వీనిని చూర్ణముచేసి,తేనెలో కలిపి యిచ్చినను, లేక మొలుకచెవిఆకురసము యిచ్చినను, బాలునికడుపుయందుండెడి క్రిములు నశించును.

116. తుంగముస్తెలు, వాయువిడంగములు, పిప్పళ్లు, మొలికచెవిఆకు. కంపిల్లకము దాడిమపూలువు, మారేడుపండు వీనిని చూర్ణముచేసి తేనెచేర్చి బాలురకిచ్చిన గాఢమగు క్రిములు నశించును.

117. మోదుగుమాడలు, వేపచెక్క, మునగవేరు,తుంగ

ముస్తలు, దేవదారు, వాయువిడంగములు, వీటిని చూర్ణించి శరీరబలము నెరిగి తేనెతో నాకించినను లేక కషాయము కాచి త్రాగించినను శిశువులకుజనించిన క్రిమిరోగము శమించుటయే గాక జ్వరము కూడ నివారించునని భావప్రకాశలో వ్రాయబడియెను.

118. కంటకమర్దనీరసము.—శుద్ధిచేసిన రసము 1 భాగము, గంధకము 2భా॥ వాము 3 భా॥ వాయువిడంగములు 4భా॥, శు॥ ముషిణిచెక్క 5భా॥ మోదుగగింజలు 6భా॥ వీనిని నూరి తేనెతో పాకంపట్టి పూటకు 3చి॥ తుంగముస్తల కషాయముతో పిల్లలకిచ్చిన యెలికపాములు మొదలగు క్రిములుపడును.

కురుపులు.

119. మయిలతుత్తమును, దొండాకు పసరున అరగదీసి రాయవలెను.

120. చనుపాలు, ఆముదము, వెలిబూడిద, కలిపి రాయవలెను

121. తెలగపిండిని మజ్జిగలోనుడికించి కట్టవలయును.

122. నల్లవుమ్మెత్తవేరు, వాము, బెల్లం వీనిని నేతితో వుడికించి కట్టవలయును.

123. కలబందగుజ్జును కట్టినను లేక పెరుగుమీద మీగడను కట్టినను కురుపులు మానును.

124. వాయువిడంగములు, త్రిఫలములు, పిప్పళ్లు, వీనిని

సమభాగములుగ నూరి తేనె, నూనెకలిపి రాచిన కురుపులలోని క్రిములు పడును.

కుష్టువు.

(a) లోపలికి మందులు.

125. మారేడుపత్రిని నీడనుయెండించిచూర్ణము చేసి సేవించినను నేలతంగేడాకుగుండను తేనెలో కలిపి వుదయంపూట సేవించినను కుష్టువులుమానును. పాలు, బెల్లం అవగుమ్మడి వీనిని విడువవలెను.

126. తెల్లకవిరి, లవంగాలు, యాలకులు, దాల్చినిచెక్క వీనిని దినుసు 1 కి తు॥ ½ చొ॥ కలియనూరి తగుమాత్రము తేనెతో 15 రోజులు యియ్యవలయును.

127. అవునెయ్యి, ½ శే॥ సుగంధిపొడుం శే॥ ¼ కల్పిపాకం గావండి 15 రోజులురెండుపూటలా యియ్యవలయును. పులుసువర్జితము, కఠినమైనపథ్యం.

128. తిప్పతీగె, కరక్కాయ, తాడికాయ, నెల్లివరుగు మ్రానిపసుపు, వీనిని సమభాగములుగ కషాయము కాచి యియ్యవలయును.

(b) లేపనములు.

129. వసను బ్రహ్మదండిఆకు రసమున మర్దనచేసి రాయవలయును,

130. హారతి కర్పూరము, యాలకులు, దాల్చినచెక్క, చింతబెరడు బూడిద, వీనిని అవునేతితో కలిపి వంటికిరాచి సాయంత్రముంచి సీకాయతో శుద్ధి

స్నానము చేయవలయును.

131. మైడిప్రత్తిఆకురసం తే ¼ దిరశనాకురసం తే ¼, వావిలాకురసం తే ¼ గాడిదగడపాకురసం తే ¼, చట్రామూదం తే ¼, అమరశిలగంధకం తు॥ 2 గుగ్గిలం తు॥ 2, వీనినినూరి యీపసరు కాగుచుండగా ఆముదంపోసి యీపొడుమునుపోసి వుడికించితీసి రాయవలయును.

132. నల్లనువ్వులు సైంధవలవణము, పిస్స 1 తు॥ ½ చో॥ వుమ్మెత్తగింజలు అయిదు గేదెవెన్నతో నూరిపుట్టు వున్నచోట ఏడుదినములు మేకపాలతో కడిగి రాయవలయును.

గవదబిళ్లలు.

133. అవిశఆకుపసరును, దూదితో తడిపి వేసినను, లేక కత్తి మందును వెచ్చచేసిరాచినను గవదబిళ్లలు మానును.

134. యంత్రచంద్రాతదుంప, నరమామిడిచెక్క, హారతికర్పూరము, ఐచ్చలిఆకు వీనినినూరి రాయవలెను.

135. నల్లమందు తు॥ ¼ హారతికర్పూరం తు॥ ¼ కలిపి నూరి కొబ్బరినూనెతో రాయవలయును.

గండమాలలు.

136. అడవి ప్రత్తి వేరు, బియ్యము వీనిని కలియనూరిరొట్టె కాల్చి భుజించిన గండమాలలు మానును.

137. కలబందరసములో పసుపుకలిపియిచ్చినను తులవలు, మిరియాలు, ఇంగువ వీనికషాయంయిచ్చినను గండమాలలు హరించును.

138. తెల్లావాలు, ములగవిత్తులు, మినుములు, యవలు, ముల్లంగివిత్తులు, వీనిని సమభాగములుగ పులిచల్లతో నూరి రాయవలెను.

గ్రహణి.

139. నేరేడుచిగురురసము లేక మామిడిచిగురురసం, తేనె నెయ్యి పాలుకలిపి యిచ్చిన గ్రహణులుకుదురును.

140. మెంతులు రాత్రిపెరుగులో నానవేసి వుదయము నూరి పెరుగుతో యీయవలయును.

141. కవిరి, కరకపువ్వు, పెరుగుతో నూరి యీయవలయును.

142. నీరుల్లినివలచి నూనెతో వేయించి పెరుగులో కలిపియీయవలయును.

143. వేపచిగురు, మిరియాలునూరి గేదెవెన్నతో యీయవలయును.

144. శొంఠి, కరక్కాయలోనిపప్పు, వెచ్చచేసి తేనెతో నూరియీయవలయును.

145. దాల్చినచెక్క, జీలకర్ర, శొంఠి, గసగసాలు, వునిరికపట్ట వీనిని సమభాగముగనూరి వుడికించి యీయవలయును. ఆవుచల్ల అన్నం పథ్యము.

146. వునిరిక చిగురురసము, నల్లతుమ్మాకు కషాయం, కొడిశపాల కషాయం యిందులో దేనిలోనైనను, తేనె, నెయ్యి, పాలుకలిపి యీయవలయును.

147. దుందిలపు చెక్క నుపచ్చి దానిని తెచ్చి నూరి పుటం బెట్టి
రసంతీసి తేనె బాగుగు బంక కలిపి యియ్యవలయును
148. నేరేడుగింజల పప్పు, మామిడిజీడి, కరక పెచ్చులు,
ఆవునేతితో వేయించి నేతితో నూరి చి $\frac{1}{4}$ మాత్ర
చొప్పున యియ్యవలయును.
149. ధనియాలు, శొంఠి, పిప్పలి, కరకాయ మనీ వీనిని
సమభాగములుగ చూర్ణము చేసి పులిచల్లలో కలిపి
యియ్యవలయును.
150. రేగుజిగురు, సైంధవలవణం, తుంగకాయలు, పిప్ప
ళ్ళు, జీలకర్ర, వాము, అతివస వీనిని సమముగ
కలిపి నూరి, మజ్జిగతో యియ్యవలయును
151. చాయపసపు తు 1 మిరియాలు తు $\frac{1}{2}$ జీలకర్ర తు $\frac{1}{2}$
బెల్లం తు 2 వీనిని నూరి పూటకు తు $\frac{1}{4}$ చొ॥ యిచ్చిన
మహాచిక గ్రహణులు మానును.
152. కొడిశపాల, ధనియాలు, పర్పాటకం, కషాయము
కాచియిచ్చినను, వస తు 1 ధనియాలు తు॥ $\frac{1}{4}$ మిరి
యాలు తు $\frac{1}{2}$ వీనిని నూరి కషాయము కాచి యిచ్చి
నను గ్రహణులు కుదురును.
153. పిప్పలి, బంగిఆకు శొంఠి, వీనిని చూర్ణము చేసి తేనె
కలిపి బాలురకిచ్చిన గ్రహణిరోగము తొలగును.
154. ఓమము, జీలకర్ర, మిరియాలు, పిప్పళ్లు, కొడిశపాల
విత్తులు, శొంఠి, వీని చూర్ణమును తేనెలో కలిపి బాలు
రకిచ్చిన సంగ్రహణి రోగము నశించును.

155. పిప్పలి, అతివస, మారేడుపండు, శొంఠి ఓమము,
వీనిని చూర్ణము చేసి తేనె నెయ్యితో కలిపి బాలు
రచే నాకించిన గ్రహణిమానును.
156. శొంఠి, తుంగముస్తెలు మారేడుపండు, చిత్రమూల
ము, మోడి, కరకాయ వీనిని చూర్ణము చేసి తేనె
తో కలిపి బాలురచే నాకించిన శ్లేష్మమువలన జ
నించిన సంగ్రహణి మానును.
157. శొంఠి, మారేడుపండు, వీనిని చూర్ణము చేసి బెల్లములో
కలిపి బాలురచే భక్షింపజేసినను త్రిదోషమువలన
జనించిన సంగ్రహణి మానును.
158. తుంగముస్తెలు, అతివస, మారేడుపండు, కొడిశపాల
విత్తులు, వీనిని చూర్ణము చేసి తేనెపై చిబాలురకు యి
చ్చిన సన్నిపాతాత్మక సంగ్రహణి నశించును.
159. పసుపు, సరళదేవదారు, ములుక, గజపిప్పలి, కోల
పొన్న, చల్లగడ్డ వీనిని చూర్ణము చేసి తేనె లేక
నేతితో బాలురచే నాకించిన సంగ్రహణి, వాయు
వు, కామిల, జ్వరము, అతిసారము, పాండురో
గము, అగ్నిదీపనము, ఇవి హరించును.
160. పుస్త్రికాయనలుగగొట్టి యెండించిన చూర్ణము కర
కాయ, సొంఠి, సోపు, వీనికి సమం పటిక బెల్లం,
కలిపి పూటకు తు॥ $\frac{1}{2}$ భా॥ సేవించవలెను.

గ్రంధులు.

161. గలిజేరు వేరు, జిల్లేడు వేరు, కరకాయ, ములగవే

రు, కానుగువేరు, సైంధవలవణం, శొంఠి, వీనిని సమభాగముగ ఆవుపంచితంతో నూరి రాయవలెను.

162. మునగవేళ్లు చిత్రమూలము, నేలములకవేళ్ళు, పిప్పళ్ళు, తెల్లఆవాలునూరి నూనెతో కలిపి వండి కట్టుకట్టవలయును.

గాయములు.

163. పంచదారను కూరినను, రాక్షసిబొగ్గు. గుడ్డమసి వీనినికలిపి కూరినను, పటిక, పాతగుడ్డవీనిని చూర్ణించి కూరినను, ఉప్పులేని కారమును కూరినను గాయము కట్టును.

164. అటికమామిడిఆకునుగాని గాయపాకునుగాని నూరి కట్టవలెను.

165. ఆకాకరకాయను నూరి నూనెతో వుడికించి కట్టవలెను.

166. తుత్తురుబెండాకును నూరకట్టవలెను.

167. కసిందాకు, శీతాఫలంఆకు, మాఫలకాయచూర్ణం, పచ్చిపటిక, వీనినినూరి కొబ్బరినూనెలో వుడికించి కట్టవలయును.

168. దూదిఆముదానతడిపి కూరిపైన ముగ్గువేసికట్టవలయును.

169. వస, నీరుల్లి, పాముపొట్టు, కరక్కాయ, వీనిని నూరి నూనెలో వుడికించి కట్టవలయును.

ఛర్ది రోగము.

170. కరకచూర్ణమును తేనెతో నాకించిన, వాంతులు అధోభాగ వేదనలు హరించును. ఎండు రావిపట్టను కాల్చిన బూడిదను ఉదకమున కలిపి త్రాగించిన వాంతులు హరించును.

171. మామిడిపవ్వు, తరిపేలాలు, సైంధవలవణము వీనిని చూర్ణించి తేనెలో నాకించిన వాంతులు మానును.

172. తుంగముస్తెలు, కర్కాటకశృంగి, అతివస వీని చూర్ణమునుగాని, లేక అతివస చూర్ణమునుగాని తేనెతో నాకించిన వాంతులు జ్వరము హరించును.

173. మోడి, పిప్పళ్లు, చవ్యము, చిత్రమూలము, శొంఠి, వీనిని చూర్ణించి అందు చిన్నములుకు పెద్దములుకు వీని పండ్లరసముల జేర్చి తేనెకలిపి బాలురకిచ్చిన పిల్లలు పాలను త్రాగి కక్కుటమానును.

జ్వరములు.

(అ) కషాయములు.—

174. తాళిసపత్రి, ఆకుపత్రి లవంగాలు దాల్చినచెక్క ధనియాలు. శొంఠి, త్రిఫలములు, వట్టివేళ్ళు తుంగకాయలు వీనికషాయమును తగుమాత్రము యిచ్చిన జ్వరములు మానును.

175. తిప్పతీగె పిప్పలికట్టె శొంఠి వీనికషాయము 7 దినములిచ్చిన వాతజ్వరములు మానును.

176. పర్పాటకం త్రిఫలములు దాల్చినిచెక్క వేపవేరు

అతిసెవేరు వీనికషాయమున తేనె కలిపియిచ్చిన విషమజ్వరములు మానును.

177. దాల్చినిచెక్క తుంగకాయలు కరక్కాయ కటుకరోహిణి పర్పాటకము వీనికషాయము పైత్యజ్వరములు వారింపజేయును.

178. రావిచెక్కకషాయమున మిరియాలపొడి చేర్చియిచ్చిన యేకాహిక జ్వరము మానును.

179. తుంగముస్తెలు పర్పాటకము వట్టివేరు కురువేరు తామరతూండ్లు వీనిని కషాయముపెట్టి బాలురచే పానముజేయించిన దాహము వాంతి జ్వరము ఇవి నశించును.

180. చేదుతిప్పతీగె తీటకనింద చేదుపొట్ల కొడిశపాలవిత్తులు వీటిని కషాయముబెట్టి పిల్లలచే పానముచేయించిన సతత జ్వరము నివర్తియగుటయే గాక ప్రిమూత్రవలన గలిగిన జాడ్యముసహా నివర్తియగును.

181. తుంగముస్తెలు పర్పాటకము తిప్పతీగె శీమనేలవేము శొంఠి వీనిని కషాయముబెట్టి బాలురచే పానముచేయించిన వాతపిత్తజ్వరము నివర్తియగును.

182. ధనియాలు చందనము తామరతూండ్లు తుంగముస్తెలు కొడిశపాల విత్తులు వుసిరిక వొలుపు చేదుపొట్ల వీనిని కషాయముబెట్టి బాలురచే పానముజేయించిన పిత్తకఫజ్వరము నివర్తియగును.

183. బిల్వఫలము ఆరెపువ్వు వట్టివేరు లొద్దుగ చెక్క గజపిప్పలి వీటిని కషాయముబెట్టి తేనెచేర్చి బాలురచే పానముజేయించిన వాతపిత్తజ్వరము నశించును.

184. కరక, వుసిరికవొలుపు, పిప్పళ్ళు, చిత్రమూలము వీనిని కషాయముబెట్టి బాలురచే ద్రావించిన నతిశ్లేష్మజ్వరమును నశింపచేయుటయే గాక దీపన పాచనములనుకూడ గలుగ జేయును.

185. కటుకరోహిణి కషాయముబెట్టి అందు పిప్పలి చూర్ణము వైచి బాలురచే ద్రావించిన దగ్గు, ఉబ్బసముతో గూడిన ఏకాహిక జ్వరములు తొలగును.

186. తిప్పతీగ, చందనము, వట్టివేరు, ధనియాలు, శొంఠి వీనిని కషాయముబెట్టి అందు తేనె, శర్కరవైచి బాలురచే పానముచేయించిన త్ర్యాహిక జ్వరము మానును.

187. తుంగముస్తెలు, కరక, వేప, చేదుపొట్ల, అతిమధురము, వీనిని కషాయముబెట్టి బాలురచే కించిదుష్ణముగ పానముచేయించిన సర్వజ్వరములుతొలగును.

188. రక్తచందనము, అడ్డసరము, తుంగముస్తెలు, తిప్పతీగ, ద్రాక్ష, వీనికషాయమును చల్లార్చి త్రాగించిన స్ఫోటకమువలన జనించిన జ్వరముతొలగును.

189. తుంగముస్తెలు, రక్తచందనము, అడ్డసరము, కురువేరు, అతిమధురము, తిప్పతీగె వీని కషాయము పిత్తము, దాహము, తాపము, జ్వరము వీనిని పో

రింపజేయును.

190. దశమూలముల కషాయమున పిప్పలి చూర్ణము కలిపి త్రాగించిన మోహము, తంద్ర వీనితో గూడిన సన్నిపాతము శమించును.

191. రేలగిజర, అతివస, తుంగముస్తెలు, కటుకరోహిణి, వీనికషాయము అతిశూల, వాంతి, కామిలా, రక్తపిత్తము వీని తోగూడిన జ్వరము హరించును.

192. మామిడి, నేరేడుచిగుళ్లు, మర్రిమొగ్గలు, లేత మర్రియూడలకొనలు, వట్టివేళ్ళు, వీని ఫాంటము జ్వరము దప్పి, వాంతులు, అతిసారము, ప్రబలమగుమూర్ఛ హరింపజేయును.

(b) చూర్ణములు.—

193. త్రిఫలములు, వేప, చేదుపొట్ల, అతిమధురము, చిట్టాముట్టి వీనిని కషాయముబెట్టి తిప్పతీగె, కొడిశపాల విత్తులు, వస, చేదుపొట్ల, కటుకరోహిణి శొంఠి చందనము, తుంగముస్తెలు, పిప్పళ్లు వీనిని చూర్ణించి పైకషాయమున కలిపి బాలురచే పానము చేయించిన పిత్తశ్లేష్మ జ్వరము, అరుచి, వాంతి, దప్పి, తాపము యివి హరించును.

194. కరకపువ్వు, అతివస, పిప్పళ్లు వీని చూర్ణమునందు గాని, అతివసచూర్ణమునందుగాని తేనెకలిపియిచ్చిన దగ్గు, జ్వరము, వాంతులు యివి హరించును.

(c) మాత్రలు, లేహ్యములు.

195. కస్తూరిమాత్రలు.—కస్తూరి, కర్పూరము, పచ్చకర్పూరము మిరియాలు, ఏలకులు, గోరోజనము జాపత్రి తోకమిరియాలు కుంకుమపువ్వు, జాజికాయ, లవంగాలు పిప్పళ్ళు వీనిలో కస్తూరి మాత్రము 2 వరహాలయెత్తు. మిగిలిన దినుసులను దినుసు 1 కి వరహాయెత్తు గైకొని లవంగ కషాయమున నూరి పెసల ప్రమాణము మాత్రలజేసి నీడనెండనిచ్చి చనుబాలతో నీయగా జ్వరదోషములు హరించును.

196. బాలసంజీవి మాత్రలు.—గోరోజనం, పొంగించిన వెలిగారము, కటుకరోహిణి, శుద్ధనేపాళం వీనిని సమభాగములుగ గైకొని చనుబాలతో మర్దించి ఆవగింజలంత మాత్రలజేసి అనుపాన విశేషములతో నిచ్చిన సకలజ్వరములు అగ్నిమాంద్యము మొదలగునవి మానును. యిచ్ఛాపథ్యం.

197. అడ్డసరము, ములుక, పిప్పళ్లు, వీని లేహ్యము గాని, ములుక, తిప్పతీగె, తీటకసింద, కటుకరోహిణి, నేలవేము, వీని లేహ్యము గాని శీతజ్వరముల తొలగించును.

198. కాయఫలము, చిట్టాముదపువేరు, కర్కాటకశృంగి, పిప్పళ్లు, వీనిచే చేయబడిన లేహ్యములో తేనెను కలిపి యిచ్చిన జ్వరము, ఉబ్బసము, దగ్గు, అగ్నిమాంద్యము, హరించును.

(d) రసయోగములు. భస్మము.—

199. బాలరోగాంతకరసము.—పాదరసము, గంధకము,

స్వర్ణమాక్షికము, యివిదినుసులు 1 శాణమెత్తు, వీనిని చేర్చి కజ్జలిగ, జేసి లోహపాత్రమున వేసి మర్దించి గుంటగలగర, నల్లగుంటగలగర, వావిలి, కాచిఅకు సరస్వతిఆకు, సూర్యావర్తపుఆకు, తెల్లవిష్ణుక్రాంతము వీని రసములయందు భావన చేసి $\frac{1}{2}$ భాగము మిరియాల చూర్ణము గలిపి యెండ నెండించి ఆవాలంత మాత్రలజేసియొసంగిన బాలురకుగలుగు దారుణ జ్వరము మొదలగునవి హరించును.

200. స్వచ్ఛన్దము,—నాభి, రసం, గంధకం (శుద్ధచేసినవి) దిన్సు 8 తు॥ 4 చొ॥ జాజికాయ తు॥ 2, పిప్పళ్ళు 7, యివి తమలపాకురసమున 1 రోజు మర్ధించి మాత్రలజేసి పిల్లలకు చనుబాలతోడను పెద్దలకు అల్లపురసంతోడను యిచ్చిన సమస్త జ్వరములు శీఘ్రాచి నివర్తించును.

201. కుక్కుటాండ భస్మము.— కోడిగుడ్లు పిల్లలు చేయగా మిగిలిన గుల్లలు తెచ్చి లోపలి పొరలు తీసి చూర్ణం చేసి దానిని మూడువడ్లు,తు॥ యింగిలీకం ఒక పాలు, తమలపాకు రసముతో నూరి బిళ్ళచేసి 25 పిడకలతో పుటంవేసితీసి నిమ్మపండ్లరసముతో కలిపి నూరిపుటంవేసిననీ దూరించును. చంటిపిల్లలకు అనుపానవిశేషములతో నిచ్చిన కఫవాతము, దగ్గు, జ్వరములు నశించును.

☞ సన్నిపాత భైరవి మొదలగు ఔషధములను హాడవ్యా

ధులబలీయము బట్టియు బాలురవయస్సునుబట్టియు, బాలురకు వాడనగును. మాచేగచియింపబడిన ధన్వంతరిలో జ్వర ప్రకరణమును చూడుడు.

తాపము.

202. తామరతూండ్లు, చందనము, వట్టివేరు, కురువేరు, వీనిచూర్ణమును పాలలో కలిపి బాలురకిచ్చిన తాపము మానును.

203. పచ్చకర్పూరము, వట్టివేరు, చందనము, కాయఫలము వీనిని ఉదకముచే నూరి శరీరమునకు లేపనముచేసి చిగురుటాకుల పరుపునందు బాలుని శయనింపజేసిన తాపము మానును.

తామర.

204. నల్లమందు, ఆవాలు నీళ్లతో నూరి రాయవలయును.

205. పటికబెల్లం, గుగ్గిలం అమరశిలగంధకం, వెలిగారం సమం, మయిలతుత్తం కొంచెము, వీనిని నిమ్మరసముతో నూరి రాయవలయును.

206. రేలచిగురు, మిరియాలు, వెల్లుల్లి, నూరి పులికలితో రాయవలయును.

207. చవుడు, ఉప్పు, శరకాయ, ఆముదపుగింజలు, వెదురుచిగుళ్లు యివిసమం. పులిచల్ల మూకుండాకు పసరు పోసి నూరి రాయవలయును.

దాహము.

208. పిప్పళ్లు, అతిమధురము నేరేడుచిగుళ్లు, మామిడి, చిగుళ్లు, వీనిని చూర్ణించి తేనెలోకలిపి బాలుర కిచ్చిన దాహము మానును.

209. ఇంగువ, సైంధవలవణము, పొగడపట్ట, వీనిచూర్ణములో తేనెవైచి బాలురకిచ్చిన దాహము మానును.

210. పర్పాటకము, శొంఠి, మిరియాలు, వాము, వీనికషాయమును యీయనగును.

నాసారోగములు.

211. ఘృతము, మహిసాక్షి, మెత్తగా ఖైనము వీని దంచి ముక్కుదగ్గర పొగవేసిన మిక్కిలిగ తుట మానును.

212. జీలకర్రను చూర్ణించి శర్కరతో బుచ్చుకొనిన పీనస మానును.

నేత్రరోగములు.

213. నల్లతుమ్మచెక్క గంధమును పుడికించి నేత్రములపైనను చుట్టునుకించగుష్పగవేసిన కండ్లవాపులు మానును

214. నందివర్ధనంఆకు పసరు, కండ్లలోపోసినను, సిరుల్లి రసంపోసినను, బ్రహ్మదండి సొన తీసివుంచినను కండ్లకలక, మెరుపులు మొదలగునవి మానును.

215. పిప్పళ్లు, మిరియాలు. తేనెతో అరగతీసి కండ్లలోవేసినను, ఈశ్వరవేరును గోమూత్రాన గంధంతీసివుంచినను, తెల్లగలిజేరువేరును శుద్ధిచేసిన ఆవునేతితో అరగతీసివుంచినను, తాడికాయలోనిపప్పు తేనెతో అరగతీసి వుంచినను కండ్లపువ్వులు మానును.

216. కవిరి, పటికనీరు, కొబ్బరినూనె కలిపి రాగిపళ్లెంమీద రాగిపాత్రతో ఆవువెన్న కలిపి మర్దించికండ్లయందు వేసిన దుర్మాంసము తగ్గును.

217. ఇంగువపుగింజలు కలబందరసంలో పదిదినములు నానిచ్చి తీసి నీడను యెండించి నీళ్లను అరగతీసి కండ్లయందుంచిన కండ్లపొరలు మానును.

218. పటికచూర్ణమును కోడిగ్రుడ్డుసొనతో నూరి పట్టువేసిన కంటిదెబ్బ మానును.

219. అవిశెపువ్వులరసమును కండ్లలో పిండిన మందదృష్టి మసకలు మానును

పిట్టపారుటకు.

220. బాలురమీదనుంచి పులుగుబారిన కన్నులు గుంటలుబడును. దీనికిరక్తకలువ పుష్పమును నూరి పట్టించిన నదిమానును. మొగపులుగుబారిన మూడుదినములు బూసిన నది శమించును. ఆడపులుగుబారిన పెడతల గుంటబడును. దీనికి రక్తకమలమును బూసిన నదిశమించును. గొడ్డుపులుగు బారిన నెత్తి గుంటబడును. దీనికి గలిజేరుఆకు రసము బోసిన నది నివారించును. కన్నెపులుగుబారిన, శిశువులు చిక్కియుండును. దీనికి కోష్టుగంధము బూసిన నది

నివారించును. ఎటువంటి పులుగుబారినను చప్పిడి చెట్టుపుష్పములను వెన్నతో నూరి శిశువుల శరీరమునకు బూసిన వత్తులుబారిన దోషము నివారించి దృఢశరీరులై యుందురని నవనాథ సిద్ధ గ్రంథమునందు చెప్పబడియె.

పాండురోగము.

221. తెల్లగలిజేరువ్రేళ్లు, వేపపట్ట, చేదుపొట్ల, శొంఠి, కటుకరోహిణి, తిప్పతీగె మూసిపసుపు వీనికషాయమును పుచ్చుకొనిన పాండువు నశించును.

222. చింతాకును దంచి యినుపతునకలనుగాని లేక చిట్టెపు చూర్ణమునుగాని వైచి కషాయము కాచి వడియగట్టి దానిలో పిప్పలిచూర్ణమునుగలిపి సేవించిన ముదిరిన పాండువులు వాపులు, కామిలలు లోనగునవి హరించునని అశ్వనీకల్పమునందు వ్రాయబడియెను.

పైత్యరోగము.

223. పిప్పలీఘృతము.—నెయ్యి 8 భాగములు, తేనె 8 భాగములు, పాలు 64 భాగములు వీనిని యేకము చేసి సూక్ష్మాగ్నితో వండి ఘృతము తేనె పక్వమగునపుడందు పిపలిచూర్ణము 1 భా॥ పంచదార 4భా॥ కలిపి దించుకొని ప్రాతఃకాలమున తగుమాత్రము సేవించిన ఉన్మాదపైత్యము, విదాహము సర్వపయిత్యములు హరించును.

224. పచ్చకూతురుబుడమకాను హారవండి పుచ్చుకొనినను

చారులో వేసి కాచిపుచ్చుకొనినను పయిత్యశాంతి, మహాశాంతి కలుగుటయేగాక విరేచనమగును.

225. నిమ్మపండ్లరసం తు 15, దానిమ్మపండురసము తు 15, పంచదార తు 30, కలిపి తేనెపాకముగావండి సీసాలోనుంచి ½తు॥ మించకుండా యిచ్చినను, కొబ్బరికాయనీళ్ళు, పటికబెల్లం, యాలకులపొడి, కలిపి యిచ్చినను, పులిచల్ల చీనాపంచదార, నిమ్మపండురసం, యాలకులు, కలిపివడపోసియిచ్చినను, పైత్యముహరించి, దాహశాంతి కలుగును.

226. పింగాణీగిన్నెలో నిమ్మపండ్లరసముపోసి గింజలుతీసిన ద్రాక్షపండ్లను అందు నానవేసి సైంధవలవణమును చేర్చి యిచ్చుచువచ్చిన పైత్యము హరించును.

227. నిమ్మకాయను 4 చెక్కలుగాకోసి గింజలుతీసిపుడికించి ఆరవిచ్చి తేనెపంచదార పాకంపట్టి సేవించిన పైత్యముహరించును.

బాలపాపచిహ్నములు.

228. రసకర్పూరం తు ¼ నూరి ఆముదములో కలిపియిచ్చినను, నవాసారమును సున్నమును తగుమాత్రము వాసనచూపినను, నీరుల్లిపాయలరసమును చెవిలో పోసినను, తరుచుగాపైకి ఉపమ్మెరిగి ఎగరవేసి పట్టుకొనినను నివారించును. పొగచుట్టనుకాల్చి నొసటను కొందరు రక్షను నుంచెదరు.

బుడ్డలు.

(a) లోపలికిమందులు.—

229. రేలచిగురును నేతితో వండి యీడునుబట్టి ¼ చింత తుండా తినిపించవలయును.

230. త్రిఫలచూర్ణమును గోమూత్రకషాయముతో తగుమాత్రం యీయవలయును.

(b) కట్లు.—

231. కొబ్బరిని దంచి వెచ్చచేసి కట్టవలెను.

232. పలుగుదళ్ళు, పత్తిగింజలు, వీనిని వేడినీటితో నూరి కట్టవలయును.

233. మానుగుతామర, అంతరతామర, హంసపాద ఆకులలో వేనైనను నూరి కట్టవచ్చును.

భగంధరము.

234. జిల్లేడాకులు, పసుపు, సైంధవలవణము గుగ్గిలము గన్నేరాకులు, వీనిని మెత్తగానూరి నూనెలో వేసి తైలమును కాచి లేపనము చేయవలయును.

235. వావిలాకులు మర్రిచిగురు తిప్పతీగె శొంఠి, సైంధవలవణము, వీనినన్నిటిని మజ్జిగతో నూరి లేపనము చేయవలయును.

మడమశూలం.

236. గేదెపేడను ఉడికించి కట్టవలెను.

237. చప్పుడు, నవాసారం, సున్నము, నూరి దానినికట్టవలెను. మంటగానున్న యెడల చన్నీళ్లను పోయవలయును,

మాదలు.

238. మర్రిఆకులమసి, మైలతుత్తం, ఆముదముతో నూరి రాయవలయును.

239. వెదురాకు వెన్న నూరి రాయవలయును.

240. తంగేడుచిగురు మిరియాలునూరి రాయవలయును.

241. నేలబేడాకు, పసుపునూరి 4 5 మార్లు కట్టవలయును.

242. కాకిదొండాకు, యాలకులునూరి రాయవలయును.

243. నల్లమందు, బెల్లం నూరి రాయవలయును.

244. కర్పూరం, శొంఠి, తెల్లకల్లెపు చెక్క నూరి ఆవు వెన్నతో రాయవలయును.

ముక్కునుండి రక్తముపడుట.

245. దానిమ్మపువ్వులరసముచే గాని లేక గరిక స్వరసముచే గాని నస్యము జేయించిన బాలునకు ముక్కునుండి స్రవించెడు రక్తము నిలుచును.

ముఖ (నోటియందలి) రోగములు.

246. మంచిగంధములో పచ్చకర్పూరం ¼ చి కలిపి సేవించినను పొట్టిపండు పిప్పళ్ళు కలిపి గండూషణము చేసినను, మాఘలకాయను తేనెతో అరగతీసి యాలకులగింజలపొడుమును కలిపియిచ్చినను, అతిమధురం, జీలకర్ర చంగల్వకోష్టు, యాలకులుచూర్ణించి అందు పంచదార తేనెకలిపియిచ్చినను, నీలఆకు నూరిబుగ్గనుంచినను, నోటిపూతలు మానును.

247. పొంగించిన వెలిగారములో తేనెకలిపి రాచియిచ్చినను,

పటికముక్కను పుక్కిటనుంచినను, కొబ్బరిముక్కను అరగతీసి రాచినను మాఫలకాయ, జాజికాయలు అరగతీసి రాచినను నీలిఆకును నములుచుండినను, నాలుకపగులుట మానును.

248. సుభ్యలు, ద్రాక్షపండ్లను రాచిన నాలుకబైటికి వచ్చుట, గొణుగుడు మానును.

249. అడవిశెపుష్పాలు, పిప్పళ్ళు వీనిని వుసిరికాయల రసముతోనూరి దంతములు వెడలకనుండు చిగుళ్లమీద లేపనంబొనరించిన దంతములు వంకరలేక బాగుగా పుట్టును.

ముట్టుదోషము తగులుట.

250. పాలచెట్టునొక్క తూర్పుదిశనుండు వేరును తెచ్చి కట్టనగును.

251. కన్నెగచ్చవేరును అమావాస్య ఆదివారమున తెచ్చి కట్టవలెను.

మూత్రకృచ్ఛ్రము.

252. వట్టివేరు, తిప్పతీగ, శొంఠి పెన్నేరుగడ్డ, ఉసిరిక పాలుపు పల్లేరు వీనిని కషాయముబెట్టి అందుతేనెవైచి బాలునిచే పానముచేయించిన మూత్రకృచ్ఛ్రము మానును.

253. యవక్షారము, పల్లేరు, వీనిని కషాయముబెట్టి శిశువుచే పానముచేయించిన శ్లేష్మమువలన జనించిన

మూత్రకృచ్ఛ్రము మానును.

254. సైంధవలవణమును నూరి వంటికిరాచి తంగేడుపువ్వునూరి చనుబాలలో కలిపి లోపలికి పోసిన, పిల్లలకు మూత్రం అడ్డుమానును.

మూర్ఛారోగము.

255. రేగువిత్తులు, తామరదుంప, వట్టివేరు, చందనము, నాగకేసరములు వీనిని చూర్ణముచేసి తేనెకలిపి బాలునకిచ్చిన మూర్ఛారోగము నశించును.

256. ద్రాక్ష, వుసిరికాయలు, వీనిని వుడికించి పిదపనూరి తేనెవైచి బాలునకిచ్చిన జ్వరయుక్తముగ నుండెడి మూర్ఛారోగము మానును.

మేహరోగము.

257. తిప్పతీగరసం తేనె కలిపియిచ్చినను, వుసిరికరసం పసుపు తేనె కలిపి, యిచ్చినను మేహరోగములు మానును.

రక్తపిత్తము.

258. అడ్డసరపు రసముతో తేనె, శర్కర, కలిపిగాని లేక మర్రిచిగుళ్ల కలకమునందు తేనె, శర్కర, కలిపిగాని, బాలునిచే పానము చేయించిన రక్తపిత్తము మానును.

259. మోదుగపువ్వు కషాయము నాలుగుభాగములు నెయ్యి వొకభాగము చేర్చిగాని లేక అడ్డసరపు స్వరసము నాలుగుభాగములు నెయ్యి వొకభాగము చేర్చి

గాని ఘృతపక్వముగా కాచి బాలునిచే పానము చేయించిన రక్తపిత్తము నశించును.

వరిబీజములకు.

(a) కట్లు.—

280. గచ్చాకును ఆముదమున వెచ్చచేసి కట్టినను వంకాయనుడికించి వేడితో కట్టినను, చింతపండు సున్నం నూరి కట్టినను గలిజేరాకునుడికించి కట్టినను నేరేడు చిగుళ్ళు, వేపచిగుళ్ళు వీనిని పాలతో నుడికించి కట్టినను వరిబీజములు మానును.

(b) పట్లు.—

261. కానుగవేరును కలితో గంధంతీసి పట్టువేసినను, గంటుభారంగిని కలితో నూరి పట్టువేసినను, రాతిసున్నం విభూతిని ఆముదంలో నూరి పట్టువేసినను, రాతిసున్నమును కోడిగుడ్డుసొనతో నూరి కట్టువేసినను, రేవలచిన్నిని మేకపాలతో గాని ఆవుపాలతో గాని నూరి ఆరగా ఆరగా 3 దినములు పట్టువేసినను వరిబీజములు మానును.

వాతరోగము.

62. జేగురును గుడ్డకురాచి యెండించి వస, మిరియాలు, వాము వీనిని దినుసు 1 క తులం చొ॥ 3 తులములను ఆ గుడ్డలో పోసి యుంటగట్టి చిలమున్నునిచ్చి గోతులో పిడకలతో పుటంవేసి తీసినూరి మంచినీళ్ళతో

పూటకు తు ¼ చొ॥ రెండుపూటలు యిచ్చిన వాతములు హరించును.

263 అర్కక్షీరతైలము.—జిల్లేడుపాలు, చింతాకురసం, వావిలాకురసము, మంచినూనె, మేకపాలు వీనిని సమానభాగములుగా నొకకుండలో పోసి నూనెమాత్రము మిగులునటుల వండి దించవలయును. పిదప ఆతైలముతో మర్దించిన కటివాతములు, చక్కువాతములులోనగు సర్వాంగవాతములు నివారించును.

264. పండిపత్తి ఆకు పసరు 4 తు॥ నూనె 4 తు॥ కలిపి సైనచెప్పిన చొ॥ కాచి శిరస్సునకు మర్దించిన శిరోవాతములు హరించును. కుంకుడుకాయను వాడరాదు

265. వాడిదవేళ్లరసమును మేకపాలతో కలిపి 3 దినములు తగుమాత్రము సేవింపజేసిన ముద్దవాతములు మానును. పాలుఅన్నం పథ్యం.

266 త్రిఫలములు, త్రికటుకములు, సమభాగములుగ చూర్ణించి తేనెను కల్పించిన ఊరుస్తంభవాతములు హరించును.

267. కసిందాకు పసరును వెన్నలో కలిపి మర్దించిన ఊరుస్తంభవాతము హరించును.

268. అడవిపావురముపిట్ట రెట్టను మర్దించిన, వక్షవాతము హరించును.

విరేచనములగుటకు.

(a) లోపలికి మందులు:—

269. బెల్లము, కోష్టు వీటిని చక్కగా దంచి శనగలవలె మాత్రలను జేసి యొక్కొక్క మాత్రను శరీరమునకు వెచ్చనీళ్ళతో రాచిన శిశువులకు గలిగిన మలబద్ధకము నుపశమించి, విరేచనములు చక్కగా నగుచుండును.

270. సన్నపిలకలు 1 భా॥ గంధకము 2 భా॥ ముదారశంఖు 3 భా॥ పెద్దనాప 3 భా॥ వీనిని చూర్ణించి రెండుమూడు మిలయెత్తు ఆవుపాలలో కలిపి 3 దినములు బాలురచే పానము చేయించిన కుక్షియందు జేరియుండిన మృత్తిక విరేచనము మూలమున బయలు వెడలును.

(b) లేపము:—

271. ఆముదపుపప్పు. యెలుక పెంటికలు వీనిని వేపాకు రసముచే బాగుగనూరి బాలుని గుదము బొడ్డు వీనియందు లేపనము జేసిన విరేచన మగును.

శ్వాసకాసలు.

272. అడ్డసరము, శొంఠి, ములక, తిప్పతీగ వీనికషాయము శ్వాసకాసలు మాన్పును.

స్వరభేద రోగము.

273. పిప్పళ్ళు, మోడి, శొంఠి, మిరియాలు వీనిని చూర్ణించి అందు తేనెకలిపి నాకించిన కఫమువలన కల్గిన

స్వరభేదము మానును.

274 అతిమధురము, చాగ, రేగు, మర్రిచిగుళ్ళు వీనికషాయము పిత్తమువలన జనించిన స్వరభేదమును హరింపజేయును.

హిక్కారోగము.

275. బంగారువన్నెగల కావిరాయిని చూర్ణముజేసి తేనెతో కలిపి బాలురచే నాకించవలయును.

276. పిప్పళ్ళు రేణుకవిత్తులు, వీటిని కషాయముపెట్టి దానిలో వేసిన యింగువచూర్ణము, తేనెవైచి బాలురచే పానము చేయించిన ఎక్కిళ్ళుమానును.

కటుకరోహిణిచూర్ణము తేనెతో కలిపి బాలురచే నాకించిన, శీఘ్రముగ ఎక్కిళ్ళు మానుటయే గాక బహుదినములుగ నుండెడి కక్కులు మానును.

హృద్రోగము.

278. శొంఠి, పిప్పలి పుష్కరమూలము, సోగిలి, వీనిచూర్ణములో గాని లేక అర్జునవృక్షపుపట్ట, పచ్చరాష్ట్రం వీనిచూర్ణములో గాని తేనెవైచి యియ్యవలయును.

క్షయరోగము.

279. శిలాజిత్తు, అభ్రక లోహ, స్వర్ణమాక్షిక, భస్మములు, కరకపిందెలు, వాయువిడంగములు వీనిని చూర్ణించి తేనె నెయ్యి కలిపి యిచ్చిన క్షయవ్యాధి మానును.

మంథజ్వరము.

ఈజ్వరము బాలురకే విశేషముగా కల్గుచున్న హేతువుచేత ఈసందర్భమున దీనిని గూర్చి వ్రాయడమైనది.

మంథజ్వరమును కొందరు మధురజ్వరమనియు మరికొందరు మోతీమాతాయనియు మరికొందరు మోతీఝరనియు పిలుతురు.

నిదానము.—తరుణజ్వరమునందు ఘృతమును త్రాగుటచేతను చెమటను అభ్యంతరపరచుటచేతను జ్వరము, దాహము, మోహము, అతిసారము, వాంతి, తృష, నిద్రానాశము, దాడలు, జిహ్వ ఎండుట, లోనగు లక్షణములు కలిగి కంఠమునకు క్రిందభాగమున ఆవాలవంటి సన్నముత్యములవలె పొక్కులుకనుపడునని క్షీరపాణియు, నిద్రకల్గుట దంతములు, ఓష్ఠములు నల్లనై కానుపించుట, జిహ్వనాసిక, మందమై యెఱ్ఱబారియుండుట నేత్రములు కర్బురవర్ణముగానుండుట యీమొదలగు లక్షణములు గల్గి కంఠమునందు ముత్యాలహారములవలె సన్నసన్నకురుపులు జనియించుననియు తగుచికిత్సలజేయక యుపేక్షించిన 21 దినములలో దేహమందంతట సన్నటికురుపులు జనించుననియు హారీతుడున్ను, అభిప్రాయపడెను.

చికిత్సలు.

☞ దీనికి రోగరాజని పేరుగలదు. ఈవ్యాధి అంకురించిన వెంటనే రోగినివసించుస్థలము తాల్చువస్త్రములు పరిశుభ్రముగాను ఉంచవలెను అపవిత్రముగనుండువారి నీడను

సోకనీయతగదు. సుగంధద్రవ్యాదుల పొగవేయవలయును. ముక్రిపట్టువస్త్రముల పరదాల కట్టనగును. రోగికి మెడల ముత్యముల, రత్నముల హారముల దాల్పవలెను. మనసునకు సంతుష్టినిచ్చు ఇతిహాసాదుల వినిపించవలయును.

(1) నేలవేము, శొంఠి వీని గంధమును సేవించినను, కాలాగరుగంధమును నాకినను తులసియొక్కగాని గోమయముయొక్కగాని రసమును సేవించినను హేమమాక్షికభస్మమును జిలకఱ్ఱరసముతో నిచ్చినను, దుప్పికొమ్ము జిలకఱ్ఱ వట్టివేళ్ళు తుంగముస్తెలు నేలవేము నల్లజిలకఱ్ఱ తిప్పతీగె యాలకులు తామరదూండ్లు వీనిలో దేనిగంధమునైనా త్రాగించినను, మధురజ్వరము హరించును.

(2) తుంగముస్తెలు కచ్చూరములు వస తులసి పర్పాటకము శొంఠి వీనికషాయము మంథజ్వరమును హరింపజేయును.

(3) శ్వేతచందనము రక్తచందనము వట్టివేళ్ళుపర్పాటకము తుంగముస్తెలు శొంఠి నేలవేము వీని కషాయము దాహము ఆయాసము ప్రలాపము వికలత్వము బధిరత్వము తిమిరము అతిశైత్యము వీనినిమాన్పును.

బాలగ్రహములు.

భేదములు.—జననించిన పదిదినములలో గ్రహములు సామాన్యగ్రహములు. మాతృకలు (ఒకటేసంవత్సరము, ఒకటేమాసము, ఒకటేదినమున కలుగునవి) అని మూడువిధములు.

ప్రసవదినములలోని గ్రహములు 10.

1 వదినమున నందినీసోకిన.—దద్దురులు జ్వరము, వాపు చెందుట స్తన్యమునందు యిచ్ఛలేకుండుట, కదులుట, మూర్ఛ, కంపము శరీరము ముడుచుకొనుట, హీనస్వరము, యిట్టిలక్షణములు శిశువులకు కలుగును.

2 వ దినమున సునందన సోకిన.—జ్వరము వచ్చుట, చేతులు కాళ్లు ముడుచుకొనుట. పండ్లుకొరుకుట, నిట్టూర్పులిడుట, కన్నులుమూసికొనుట, స్తన్యము నందిచ్ఛలేకపోవుట, రాత్రిపగలు యేడ్చుట నేత్ర రోగములు కలుగుట పలుమారు కదలుట, కృశించుట మొదలైన లక్షణములు శిశువులకు కలుగును.

3 వ దినమున ఘంటాలి సోకిన.—అరుచి వులికిపడుట, దగ్గు, శ్వాస కృశించుట, మొదలగు లక్షణములు శిశువులకు గలుగును.

చికిత్స.

ఏనుగదంతము, ఆవుదంతము, వెండ్రుకలు, అంజనీ, వీనిని మేకపాలతో నూరి శిశువు శరీరమునకు లేపనము చేసిన ఘంటాలీయను గ్రహము తొలగును.

4 వ దినమున కంటకాలీసోకిన.—అరుచి, వులికిపడుట ములుగుకొనుట, దిక్కులుచూచుట, మొదలైన లక్షణములు శిశువులకు కలుగును.

చికిత్స.

ఏనుగదంతము. పాముకుబుసము, తెల్లఆవాలవేళ్లు, వీనిని నూరి లేపనము చేయుటయే గాక ఆవాలు, వేపాకు, వెంట్రుకలు వీనిని శిశువులకు ధూపమిడిన కంటకాలీగ్రహము తొలగును.

5 వ దినమున అహంకారి సోకిన.—ఆవలింతలు, శ్వాస, చేతులుముడుచుట క్రీగంటితో చూచుట, మొదలైన లక్షణములు శిశువులకు కలుగును.

చికిత్స.

తెల్లహరిదళము, వస, లొద్దుగచెక్క, వొద్దిచెక్క వీటిని నూరి శిశువులకు లేపనము చేయుటయే గాక వెల్లుల్లి, వేపాకు, ఆవాలు, వీటిచే ధూపము వేసిన అహంకారీయను గ్రహము తొలగును.

6 వ దినమున షష్ఠి సోకిన.— వులికిపడుట, నవ్వుట, యేడ్చుట, మూర్ఛనొందుట యిట్టిలక్షణములు శిశువులకు కలుగును.

చికిత్స.

చెంగల్వకోష్టు, గుగ్గిలము, ఆవాలు, ఏనుగదంతము వీటిని నూరి శిశువు శరీరమునకు లేపనము చేయుటయే గాక వీటిచేతనే ధూపమిడిన షష్ఠికయనుగ్ర

హము తొలగును.

7 వ దినమున సింహికా సోకిన.—ఆవలింత, శ్వాస, వేళ్లు ముడుచుకొనుట, యిట్టిలక్షణములు శిశువులకు కలుగును.

చికిత్స.

తొడ్డిపట్ట వస, లొద్దుగ చెక్క, హరిదళము, మణిశిల. వీనిని నూరి శిశు శరీరమునకు లేపనము జేసిన సింహికయను గ్రహము తొలగును.

8 వ దినమున ఆర్యకా సోకిన.—కాస, శ్వాస, శరీరము సంకోచించుట, యిట్టిలక్షణములు శిశువులకు కలుగును.

చికిత్స.

ఉత్తరేణి, వట్టివేరు, పిప్పళ్లు, చిత్రమూలము వీనిని గోమూత్రముతో నూరి శిశువునకు శరీరమునకు లేపనము జేసిన ఆర్యకయను గ్రహము తొలగును.

9 వ దినమున భూషి సోకిన.— భయపడుట, ఉలికిపడుట, చేతివ్రేళ్లు కరచుకొనుట, యిట్టిలక్షణములు శిశువులకు కలుగును.

చికిత్స.

వస, చందనము, వెంగల్వకోష్టు, నల్లవస, ఆవాలు, వీనిని నూరి శిశువునకు లేపనము చేయుటయుగాక గోళ్ళు, కోతి, వెంట్రుకలు వీనిని ధూపమిడిన భూషియను గ్రహము తొలగును.

10 వ దినమున రోదని సోకిన.—దగ్గు, నేత్రములు మూసుకొనుట, యేడ్చుట యిట్టిలక్షణములు శిశువులకు కలుగును.

చికిత్సలు.

1. వెంగల్వకోష్టు, నల్లవస, గుగ్గిలము, ఆవాలు, వీనిని నూరి శిశువునకు లేపనము చేయవలయును.

2. ఉత్తరేణి, దర్భలు, వట్టివేళ్లు, చందనము, వీనిని నీటియందు వైచి కాచి శిశువునకు సాయంకాలమున స్నానము చేయించిన రోదని యను గ్రహము తొలగును.

సామాన్యగ్రహములు 9.

సామాన్యగ్రహలక్షణము:— ఉలికిపడుట, ఏడ్చుట, భయపడుట, గోళ్ళచేతఁ దనను గీరుకొనుట, పలుమారు పొడవుగ చూచుట, పండ్లు కొరుకుట, కేకలిడుట, ఆవులించుట, చనుబాలు పెదవులు వీని యెగరవేయుట, పలుమారు నాలుక చికిలిపోవుట, రాత్రులయందు నిద్రలేకయుండుట, వాపుగలుగుట, మలము పలచగ విడచుట, శరీరము గరగరలాడుట, మాంసము, రక్తము, వీని వాసన గలుగుట, ఆహారము నంగీకరింపలేకయుండుట ఇట్టిలక్షణములచే బాలురకు పూతనాది నవగ్రహములలో నేదోయొక గ్రహము సోకినదని యెరుగవలయును.

1. స్కందగ్రహము సోకిన.—ఒక నేత్రమునందు నీరుకారుట, శరీరము నొకకాలమున కొంచెముగ చలించుట, మఱియొక కాలమున కంపించుట అర్ధదృష్టితో చూచుట, నోరు, ముఖము, వీనియందు రక్తగంధము కలిగియుండుట, కండ్లు పటపట కొరు

కుట శరీరము శుష్కించుట, స్తన్యమునందిచ్ఛ లేకుండుట, ఇట్టిలక్షణములు కలుగును.

చికిత్సలు.

1. తెల్లకొడిశపాల, ఇంద్రివృక్షము, చిన్నములుక, బిల్వఫలము, జమ్మి, సివంగి, వీటివేళ్లను సరసముగా దారమునందుకట్టి మెడయందు ధారణచేసిన స్కందగ్రహము తొలగును.
2. వాతనాశకరమగు వృక్షములయొక్క ఆకులు, నుదకమునందువైచికాచి బాలుని స్నానముచేయించిన స్కందగ్రహము తొలగును.
3. తెల్లఆవాలు, పాముకూసము, వస, తెల్లగురిగింజ, ఒంటె- గొర్రె- మేక- ఆవు- వీనివెంట్రుకలు- నెయ్యి- వీనినన్నిటిని చేర్చి బాలురకు ధూపమిడిన సోకియుండెడి స్కందగ్రహము తొలగును.

2. స్కందాపస్మారగ్రహముసోకిన.—బాలునకు కొంతకాలము తెలివిలేకయుండుట కొంతకాలము తెలివిగనుండుట- మిగులరోదన మొనర్చుట- నోటియందునురుగు కక్కుట- శరీరమందు చీము రక్తము వీటివాసన యిట్టిలక్షణములు కలిగియుండును.

చికిత్సలు.

1. మారేడువేరు, దిరిశనపువేరు, తెల్లగరిక, తెల్లఆవాలు లొద్దుగ, మరుపము, ఆవాలు, తెల్లబావించాల్ల, కాయఫలము, కుసుంబపుష్పము, వాయువిడంగములు

వావిలి, మేడి, కృష్ణతులసి గంటుభారంగి, వీటిని కషాయముబెట్టి శిశువునకు స్నానము చేయించిన స్కందాపస్మారగ్రహ దోషముశమించును.

2. గోవు, బర్రె, గొర్రె, మేక, గుర్రము, గాడిద, ఒంటె. వీటిమూత్రములతో తైలమును జేర్చికాచిన నూనెను శిశువుల వొడలందుబూసిన స్కందాపస్మారగ్రహదోషములు శమించును.
3. తలవెంట్రుకలు-యేనుగునఖములు-వృషభములరోమములు- వీటిలో ఘృతమును జిలికించి శిశువులకు ధూపమేసిన స్కందాపస్మారదోషములు శాంతించును.
4. రేగడిదూల, మణిశిల కస్తూరి, దూలదుండిగింజలు- వీటినిచూర్ణించి శిశువులకు పొగవేసినను లేక శిశువుకు కంఠమునందు కట్టినను స్కందాపస్మార దోషము శమించును.
5 శిశువునకు 4 త్రోవలుగల స్థలములయందు స్నానము జేయించిన స్కందాపస్మారబాధలు శమించును.

3. శకునీగ్రహముసోకిన.—శరీరము శైథిల్యమును జెందుట, భయమువలన క్షణక్షణము పులికిపడుట, పక్షులశరీరమునందుండెడి వాసనగలుగుట, సర్వాంగములందు స్రావముతోగూడిన వ్రణములు గలుగుట శరీరముగతయాబొబ్బలతోనిండియుండుట, పొల్లపుదుడాహాపాక యుక్తమైన కురుపులు కలుగుట యిట్టిలక్షణములు గలిగియుండును.

చికిత్సలు.

1. స్కంద గ్రహమునందు జెప్పంబడిన ధూపము, ఘృతపానము, వీనిని బాలునకు చేసిన శకునీగ్రహము తొలగును.
2. చల్లగడ్డ- కస్తూరి- నాగదంతి- వాకుడు- లక్షణా మూలము- సహదేవి- పెద్దములుక- వీనిని బాలునకు రక్షకట్టిన శకునీగ్రహము నివర్తియగును.
3. శకునిగ్రహ పీడితుడైన బాలునకు కుశలవైద్యులు, ప్రబ్బలి, మామిడి, వెలగ, వీటను ఉదకమునందు వైచి కాచి బాలునిచే స్నానము చేయించిన శకునీగ్రహము తొలగును.
4. కురువేరు, అతిమధురము, వట్టివేరు, సుగంధపాల నల్లకలువ, పద్మకాష్ఠము, లొద్దుగచెక్క, కొర్రబియ్యము, మంజిష్ఠ, కావిరాయి వీనిని నూరి బాలుని శరీరమునకు లేపనము జేసిన శకునిగ్రహము తొలగును

4 రేవతీ గ్రహము సోకిన.— శరీరమంతయు కురుపులు బొబ్బలు విటిచే వ్యాప్తమై అందువెడలెడి రక్తము బురద వాసనగలిగి యుండుటయే గాక భేదులు జ్వరము తాపము యిట్టి లక్షణములు కూడ కలుగును.

చికిత్సలు.

1. పెన్నేరుగడ్డ, వొద్దిపట్ట, సుగంధపాల, గలిజేరు ముత్తవపులగము, నేలగుమ్ముడు, వీనిని నీటియందు వైచి శిశువునకు స్నానము చేయించిన రేవతీ గ్రహము

నివర్తియగును.

2. పులవలు, శంఖము వీని చూర్ణము చేసి శరీరమునకు ధూళితము జేసి, గద్ద, గూబ, వీటిమలము యివలు వీటిని సాయంత్ర ప్రాతఃకాలముల యందు బాలునికి ధూపమిడిన రేవతీగ్రహము తొలగును.

పూతనా గ్రహము సోకిన.— భేదులు, దప్పి, జ్వరము, ఓరచూపు, రోదనము, నిద్రలేక యుండుట, వ్యాకులము పొందుట కృశించుట యిట్టి లక్షణములు కలుగును.

చికిత్సలు.

1. వేపచెక్క, విష్ణుక్రాంత వత్తివేరు, వీటని కషాయము కాచి స్నానము జేయించిన పూతనాగ్రహదోషము శాంతించును.
2. విదారికంద, తెల్లచండ్ర హరితాళకము, కుంకిల గుగ్గిలము, వీటని కషాయము కాచి నూనెకలిపి కాచి శిశుదేహమునకు పూయవలయును.

అంధపూతనాగ్రహము సోకిన.— వాంతి, దగ్గు, జ్వరము, దప్పి, శరీరమునందు వాసన, స్తన్యద్వేషము భేదులు యివి కలుగును.

చికిత్సలు.

1. వేపాకు, చేదుపొట్ల, తిప్పతీగె, అడ్డసరము, వీని కషాయమున స్నానము చేయింపనగును.
2. కోడిమలము, కోడిపెంట్రుకలు, పాముకుబుసము, పాత

గుడ్డ వీనిని ధూపము వేయవలయును.

7 శీతపూతనా గ్రహముసోకిన.— వణుకు, దగ్గు, క్షీణించుట. నేత్రరోగము, శరీరమునందు వాసన వాంతి, అతిసారము యిట్టిలక్షణములు కలుగును.

చికిత్సలు.

1. గద్ద, గూబ, వీటిమలములు, అడవితులసి, పాముకూసము, వేపాకు, వీనిని ధూపము వేయవలయును.
2. గోవు మేక, వీని మూత్రములు, దేవదారు, తుంగముస్తెలు, చందనాది సుగంధ ద్రవ్యములు వీనినికషాయము కాచి అందు నూనెను చేర్చి తైలపక్వముగ వండి చల్లారిన వెనుక శిశుదేహమునకు చరమవలయును
3. కటుకరోహిణి, వేపచెక్క, చంద్రచెక్క, మోదుగచెక్క, వీనిని కషాయము కాచి నేతి చేర్చి ఘృతము మాత్రము మిగులునటుల కాచి దానిని తగుమాత్రము లోపలికి యివ్వవలయును లేక తొడలయందు చరమవలెను.

8 ముఖమండికా గ్రహము సోకిన.— ప్రసన్నమగు వర్ణము, ముఖము వీనిని కలిగియుండుట, దేహమున నరములు తేలుట, శరీరము మూత్రపువాసన గలిగియుండుట, భోజనమును మిక్కిలిగ కోరుట, యిట్టి లక్షణములు కలుగును.

చికిత్స.

1, గుంటగలగర, పెన్నేరుగడ్డ, వస వీటి స్వరసము

నందు నూనెవైచి కాచి శిశుశరీరమునకు చరమవలయును.

2. వెలగ, మారేడు, తక్కెడు, గచ్చ, అడ్డసరపు, ఆముదపు ఆకులను నీటిలోవయిచి కాచి స్నానము చేయింపనగును.
3. వస, గుగ్గిలము, నెయ్యి, కోష్టము వీనిని చేర్చి ధూపము వేయవలెను.

నైగమేయగ్రహముసోకిన.— వాంతి, వణుకు, కంఠశోష, మూర్ఛ, దుర్గంధము, ఊర్ధ్వదృష్టి, పండ్లు కొరుకుట యిట్టిలక్షణములు కలుగును.

చికిత్స.

మారేడు, కానుగ, మారనెల్లి, వీనితో కాచిన నీటిని స్నానము చేయింపనగును.

సర్వగ్రహధూపము.

కోడికి యిరుప్రక్కలయందుండెడి రెక్కలు, తోక, ఆవునెయ్యి, వీనిని యేకముచేసి శిశువుపుట్టిన దినము మొదలు యేడుదినములవరకు ధూపము వేయవలయును.

మాతృకలు 12.

1. నందామాతృక —శిశువుజనించిన ప్రథమ వత్సరము, ప్రథమమాసమున, ప్రథమ దివసంబున శిశువునకు సోకును. అప్పుడు జ్వరము జనించుటయేగాక అశుభశబ్దములు ఆకారములు వీటిని జేయుచు స్తన్యమును గ్రహించకయుండును.

౨. సునందామాతృక.—శిశువుజనించిన రెండవవత్సరము రెండవమాసము రెండవదివసంబున శిశువునకు సోకును. అప్పుడు జ్వరమువచ్చుటయేగాక మిడిగుడ్లిడి శరీరము వణకుచు నిద్రింపక రోదనము చేయుచు స్తన్యము నొల్లక అత్కార మొనర్చుచుండును.

౩. పూతనామాతృక.—శిశువుజనించిన మూడవవత్సరము మూడవమాసము మూడవ దివసమున శిశువునకు సోకును. అప్పుడు జ్వరమువచ్చుటయేగాక శరీరము వణకుచు స్తన్యము నొల్లక చేతివ్రేళ్ళుమడిచికొని యేడ్చుటయేగాక మిడిగుడ్లిడి చూచుచుండును.

౪. ముఖమండికామాతృక.—శిశువుద్భవిల్లిన నాలవవత్సరము నాలవమాసము నాలవదివసంబున శిశువునకు సోకును. అప్పుడు జ్వరమువచ్చుటయేగాక కొండ వ్రేలవేయుచు కండ్లు మిడిగుడ్లిడి చనుగుడువక యేడ్చుచు పనాసిద్రింపుచు హస్తముల వేళ్ళనుముడుచుకొనియుండును.

౫. కటపూతనామాతృక.—శిశువుజనించిన ఐదవసంవత్సరము ఐదవమాసము ఐదవదివసమున శిశువునకు సోకును. అప్పుడు జ్వరము వచ్చుటయేగాక శరీరము వణకుచు స్తన్యపానం బొనర్పక చేతులవ్రేళ్లు ముడుచుకొని యుండును.

౬. శకునీకామాతృక.—శిశువుజనించిన ఆరవ వత్సరము ఆరవమాసము ఆరవదివసమున శిశువునకు సోకును.

అప్పుడు జ్వరమువచ్చుటయేగాక ఒడలు వివర్ణము గనుండి దివారాత్రులయందు నిద్రింపక కన్నులు నిక్కబొడుచుకొని యుండును.

7. శుష్కరేవతీమాతృక.—బాలుడుద్భవించిన నేడవ వత్సరము నేడవమాసము నేడవదివసమున బాలునకు సోకును. అప్పుడు జ్వరము గలుగుటయేగాక ఒడలు వణకుచు వ్రేళ్లుముడుచుకొని యేడ్చుచుండును

8. ఆర్యకామాతృక.—శిశువు జనించిన ఎనిమిదవవత్సరము యెనిమిదవ మాసము యెనిమిదవ దివసమున బాలునకుసోకును. అప్పుడుజ్వరముగలుగుటయేగాక శరీరము గృధ్రగంధమైనను, దుర్గంధమైనను గలిగిఆహారమును భుజింపక దేహము వణకుచుండును.

9. భూసూతికామాతృక.—బాలుడుద్భవిల్లిన తొమ్మిదవ వత్సరము తొమ్మిదవమాసము తొమ్మిదవ దివసమున బాలునకుసోకినతోడనే జ్వరము,పలుమారు వాంతి ఇవి గలుగుటయేగాక శరీరము వివర్ణమై చేతులవ్రేళ్ళు ముడుచుకొని యుండును.

10. నిరృతికామాతృక.— బాలుడుజనించిన పదియవ సంవత్సరము, పదియవమాసము, పదియవ దివసమున సోకును. అప్పుడు జ్వరమువచ్చుటయేగాక శరీరము వణకుచు ఆత్కారము చేయుచు, ఏడ్చుచు, వికిలి మూత్రపురీషోత్సర్జనంబుల గావించుచుండును.

11. పిలిపిచ్చికా మాతృక:— బాలుడు జనించిన పదునొకొండవ వత్సరము పదునొకొండవమాసము పదునొకండవదినమున శిశువునకు సోకును. ఆహారము నొల్లక పైచూపుజూచుచు, ఒడలువిరుచుచుండును.

12. కామకామాతృక.— బాలుడుజనించిన పండ్రెండవ సంవత్సరము పండ్రెండవమాసము, పండ్రెండవ దివసంబున బాలునకుసోకును. అప్పుడు జ్వరముగలుగుటయేగాక, పిచ్చిపట్టినవానివలె నవ్వుచు, మాటలాడుచు, చేతులతో నేదైన నొకవస్తువును పట్టుచు, విడుచుచు, పరుగులిడుచు నిట్టూర్పువిడుచుచు ఆహారమునందిచ్ఛ లేకయుండును.

☞ ఈవిషయము రావణకృత కుమారతంత్రమునందును, చక్రదత్తాదిగ్రంథముల యందును వివరింపబడియున్నపైన వివరింపబడిన మాతృకాదోషములకు ఔషధయోగములు దొరకకుండుటచేతను, ప్రతిక్రియలు బలి, దానాదిక పూర్వకములుగ నుండుటచేతను, అందువలన నత్యాతిగుప్తముగానుంచదగిన మంత్రశాస్త్ర సంప్రదాయములగుటబట్టియు, వానిని యిట నుదహరించియుండలేదు.

సామాన్యగర్భమునకును మిథ్యాగర్భమునకును గల భేదములు.

(ప్రథమభాగమున 96 వ పేజీచూడుడు.)

(1.) చలనము.— మిథ్యాగర్భము 3 మాసములలో కదులుట మొదలిడినను కొంచెముగా చలించును. గర్భము మూడు మాసములలో కదలదు. గర్భచలనము స్పష్టముగా తెలియును.

(2.) వృద్ధి.— మిథ్యాగర్భమున ప్రథమమునుండి కడుపుపెద్దదిగానుండును. గర్భమైనచో క్రమక్రమముగానెదుగును.

(3) స్పర్శము.— మిథ్యాగర్భమును మెల్లగ చేతితో నదిమిన నది వెంటనే లోపలికిబోయి చేతిని తీసినతరువాత యథాస్థితికి వచ్చును. గర్భమయినచో నట్లుఅణుగక గడ్డవలెనుండక ముద్దరీతిగనుండును. అణిగినను ముందున్నచోట కనబడక అలక్ష్యముగా అగుపడును.

(4) కాలనియమము.— మిథ్యాగర్భము 4, 5 వత్సరములవరకుండును. గర్భమైనచో 11 మాసములకంటె ఎక్కువకాలము అది నిలువదు.

పరీక్ష.

(1) వానసీటిలోగాని లేక మంచిదేయితర పరిశుద్ధోదకమునగాని, పేరిననెయ్యి 1 పాలు తేనె 3 పాళ్లువీనిని కలిపి పరుండబోవునపుడు స్త్రీచేత త్రాగించిన నిద్రనుం

డికొలోనునప్పటికి కడుపున నొప్పియున్న గర్భమనియు, నొప్పిలేకుండిన గర్భము కాదనియు తెలియవలయును.

(2) వెల్లుల్లిగర్భమును పొట్టవలచి వరుండబోవునప్పుడు దానిని రోనియందుంచి ఉదయమున జూడవలయును. ఎవ్వటివాసన లేకుండిన గర్భమనియు వాసనయుండిన గర్భము కాదనియు ఎరుగవలయును.

చికిత్సలు.

1. త్రికటుకములు, గంటుబారంకి వీటిని సమభాగములుగ చూర్ణించి నువ్వులకషాయమున తగుమాత్రము బెల్లము నెయ్యి పైన చెప్పబడిన చూర్ణమును కలిపి పుచ్చుకొనిన స్త్రీరక్తగుల్మము హరించును.

2. గంటుబారంకి, పిప్పళ్ళు, కానుగచెక్క, మోడి, దేవదారుచెక్క వీనిని సమభాగములుగ చూర్ణము చేసి నువ్వులకషాయమున వయిచి పుచ్చుకొనిన రక్తగుల్మము నివారణమగును.

3. నేలదంతివేరు, ఇంగువ, యవక్షారము చేదు ఆముదపుగింజలు, పిప్పళ్లు వీటిని సమభాగములుగ చూర్ణించి యందు పాతబెల్లము వేసి బొంతజెముడు పాలుపోసి నూరి దేహతత్వము నెరిగి భక్షించిన రక్తగుల్మము నశించి రక్తము స్రవించును. జిల్లేడుపువ్వులను నూనెతో వేయించి తగుమాత్రము భక్షించిన గుల్మము నశించుటయే గాక రక్తము స్రవించును.

వినోద విషయములు.

1. ప్రశస్తమగు తలనూనె.—మంచిగంధపుపొడి, పొగడపువ్వు, దినుసు 1 కి పావుశేరు చొ॥ సున్న జటామాంసి, కృష్ణాగరు, తాళిశపత్రి, కచ్చూరములు దినుసుకు 8 తు॥ చొ॥ సున్నా, సాంబ్రాణి, వట్టివేళ్లు దినుసుకు 2 తు॥ చొ॥ సున్నా, పెన్నేరుగడ్డ విత్తులు 8 తు॥ సున్నా, తుంగముస్తెలు, 4 తు॥, సున్నా కర్పూరం, లవంగాలు దినుసు 1 కి తు॥ సున్నా, అంబర్ $\frac{1}{4}$ తు॥ సున్నా, వీని నన్నిటిని ముందు నీళ్ళతో తడిపి 1 దినము రేయింబవళ్ళు ఉంచి, మంచినూనె రెండుశేర్లతో కలిపి నీరిరుగు పర్యంతము కాచి దింపి చల్లార్చి వాడుకొనిన వెండ్రుకలు గుబురులు గుబురులు గా నల్లగా వృద్ధిజెందును

2. తలనూనె.—చిట్లాముదము, టింక్చర్ జిరాపీ దినుసు 1 కి 4 డ్రాములు లిక్కర్ అమోనియా 4 డ్రాములు, ఎస్సెన్సు ఆఫ్ లెమన్ 1 డ్రాము. వీని నన్నిటిని కలిపి, స్పిరిట్ ఆఫ్ వైన్ 8 ఔన్సులలో కలిపి తలకు రాచికొనిన వెండ్రుకలు తుమ్మెదరెక్కలవలె నల్లనై, పొడవుగ గుజ్జుగ, గుబురులు గుబురులుగ వృద్ధిజెందుటయే గాక అవి మిక్కిలి బాగుగా కానుపించును.

4. కురులు నల్లపుచేయుట.— మాచికాయలు పెద్దవిగను, రంధ్రములు లేనివిగను 8 తులములు ఆము

దములో వేయించి నలుపునకు వచ్చినవెంటనే గోనెపట్టలో వేసి అణగగొట్టి అటుతరువాత సంగరాసల్ 1 తులము నవాసాగరం పావుతులము పొడుము చేసి నీళ్ళతో కలిపి వెండ్రుకలకు రాయవలెను. తమలపాకులువేసి కట్టవలెను. షుమారు 3 గంటల పిమ్మట తీసి యుసిరికాయనీళ్ళతో రాయవలెను.

4. శిరోజములు వృద్ధిజెందుటకు.— గుంటగలరాకు పసరు, మంచినూనె, సమభాగములుగ కలిపి నూనె మిగులునటుల కాచి తలకురాచుకొనవలయును.

5. పేనుకొరుకుడుపోవుటకు దివ్యతరయోగములు.— ములకపండు, గురివిందవేరు, గురివిందగింజలు, తేనె కలిపిరాచినను, తెక్కలిఆకుపసరును రాచినను చేదుపొట్లఆకు రసమును మూడుదినములు రాచినను, త్రిఫలములు, నల్లకలువమంత, యష్టిమధుకం వీని చూర్ణమును గుంటగలగరాకు రసమున నూరి గుంటగలగర పసరుతో సైమాద్దను నూనెతోకలిపి కాచి, 4, 5 పర్యాయములు తలనంటుకొనిన పేనుకొరుకుడు మానును.

6. ముఖముమీది మొటిమలకు.— మండినమర్రిఆకులు, జాపత్రి, రక్తచందనం, చంగల్వకోష్టు, మ్రాని పసుపు, లొద్దుగచెక్క, వీటిని నీళ్ళతో నూరిగాని, గోరోజనం, మిరియాలు, పాలతో నూరిగాని, తేలుమణి

చెట్టుఆకు చూర్ణం, కలిపినూరిగాని, పుత్తదినూరిగాని, రాయవలయును.

7. గురిగింజాకు, వస, నాభి, లక్క, అతిమధురము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి పుల్లనికలితో నూరి యందధికముగ నువ్వులనూనె బోసి తైలపక్వముగాకాచి వెండ్రుకలు రాలిపోయిన బట్టతలకు లేపనముజేసిన నవీనముగ వెండ్రుకలుద్భవిల్లునని చికిత్సాసారమునందు వ్రాయబడియెను.

8. వెండ్రుకలు ఎదుగుటకు— కడిలవుఆకురసము, నూనెసమముగాచేర్చివండి తలంటుకొనిన శిరోజములుబాగా దట్టముగను నల్లగాను మొలుచును. లేక చెప్పుతట్టాకుపసరు నూనెకలిపి వండిపూయవచ్చును.

9. వెండ్రుకలు రాలిపోవుటకు.—ఉసిరికవిత్తులను, గంగరేగివిత్తులను, నీళ్లతో నూరి రాచినను, హరిదళమును నూరి సంపెంగ నూనెతోచేర్చి చమటపట్టినప్పుడు పట్టించినను రాలిపోవును.

10. ముఖము శుభ్రముగానుండుటకు.—సెనగపిండి 8 తు॥ పసుపు ½ తు॥ సోడా 1 తు॥ వీనిని మంచినూనెతో కలిపి ముఖమునకు నలుగుపెట్టి [illegible]తో కడుగవలయును.

...elanam Acc. No.

స్త్రీజనకల్పవల్లి.

అనుబంధము.

విషయములు

1వ ప్రకరణము.— ఉపకరణములు, అగ్నులు పుటాదులు I-V

2 వ ప్రకరణము.— శుద్ధులు, భస్మములు VI-XXIII

3 వ ప్రకరణము.—పరిభాషాపాదములు
(a) తులామానములు
(b) ఔషధభేదములు
(c) ఔషధసేవనాభేదములు
(d) ద్రవ్యసంకేతనామములు
XXV—XXXII

శ్రీమత్పరదేవతాయైనమః

స్త్రీజనకల్పవల్లి.

అనుబంధము.

మొదటి ప్రకరణము.

ఉపకరణములు, అగ్నులు, పుటాదులు.

ఉపకరణములు.

1. ఖల్వము,— తెల్లఖల్వమున మర్దించిన ఔషధము బలముతగ్గించును. ఎఱ్ఱఖల్వమున మర్దించిన ఔషధము త్రిదోషములును పసుపు ఖల్వమున మర్దించిన ఔషధము వ్యాధిని. నల్లనిఖల్వమున మర్దించిన ఔషధము ఆరోగ్యబలములను, వీనిని గలిగించును. మరియు పచ్చని ఖల్వమున మర్దించిన ఔషధము త్రిదోషముల నివారింపజేయును.
2. కుండలచేయురోలు.— చంద్ర, అగరు, చింత, దేవదారు చెట్లతో చేయవలయును.
3. ఔషధపాత్ర.—బంగారు, వెండి, మన్ను, కుపాత్రములలో దేనియందైనను కషాయాదులను బోసి కాచనగును.

అగ్నులు.

దీపాగ్ని.—ఒక ప్రమిదయందు తేరు చమురును చిటికెన వ్రేలెంత లావుగల దూదివత్తిని వెలిగించగా వెలిగిన దీపపుసెగ రెండంగుళముల పొడవునకు హెచ్చుగ నుండునటుల చేయుట, లేక కట్టెలు మండునపుడును యీదేవిధముగ నుండునటుల జేయుట.

కమలాగ్ని.—తామరమొగ్గలవలె అనగా అరంగుళముల పొడవుకంటె తగ్గకుండునటుల మంటను జేయుట.

మందాగ్ని.—బొగ్గులను నిప్పులనుగ జేసి మంటలేకుండ నుండనిచ్చుట.

గాఢాగ్ని.—పొయినిండా కట్టెలవైచి పైపాత్ర మూతి వరకు సెగ తగులునటుల మంటను జేయుట.

పురములు.

మహాపుటము.—రెండుమూరలు చదరముగను రెండుమూరలు లోతుగను ఉండుపల్లమును త్రవ్వి, దానియందు సగమువరకు ఏరుపిడకల బరచి దానిమధ్యను యౌషధశరావమునుగాని, మూసనుగాని యుంచి దానిపైన ఏరుపిడకల బరచుటచే నాపల్లమును నిండించి, నిప్పునునిచి పుటముపెట్టి స్వాంగశీతలమున నౌషధమును గ్రహించవలయును.

గజపుటము.—ఒకటిన్నరమూర చదరముగను, ఒకటిన్నర లోతును, గల పల్లమును త్రవ్వి దానియందు పైన చెప్పబడిన చొప్పున పుటమిడుటయే గజపుటమన

బడును. దీనికి మహిషపుటమనియు నామాంతరము కలదు.

వరాహపుటము.—మూర ప్రమాణముగల గోతిని త్రవ్వి దానియందు పైన చెప్పబడిన విధమున పుటమిడిన వరాహపుటమనబడును.

కుక్కుటపుటము.—జానెడు చదరము, జానెడు లోతు గల పల్లమును త్రవ్వి అందు పైన చెప్పిన ప్రకారం పుటమిడుటయే కుక్కుటపుటమనబడును.

కపోతపుటము.—జానెడు చదరము, జానెడు లోతుగల నొకపల్లమును త్రవ్వి అందు 7 లేక 8 పిడకలతో పుటమిడుటయే కపోతపుటమనబడును.

గోవరపుటము.—ఏరుపిడకల చూర్ణమును భూమిపైన పోసి దానిమధ్యను నౌషధమునుంచి చేతితో నదిమి అగ్నినుంచుటయే గోవరపుటమనబడును.

కుంభపుటము.—మంటికుండ నధోభాగమున ఒక అంగుళ ప్రమాణముగల నలుబది ఛిద్రములజేసి యాకుండను సగభాగమువరకు బొగ్గులనుపోసి, దానిపైన నౌషధమునుంచి యాకుండమూతిని ప్రమిదితో మూసి చీలమన్నును పట్టించి నీడనెండనిచ్చి పొయి మీదపెట్టి యాకుండ క్రమిదపైన నగ్నినునిచి మూడు రోజులు పొయికింద మంటవేయవలయును. మంట చల్లారిన తరువాత స్వాంగశీతమున యౌషధమును తీసికొనవలయును. దీనినే కుంభపుటమందురు.

దీపపుటము.—ఒక చిన్నపొయిలో దీపమునుంచి దానిపైన

నొక పాత్రనుంచి అందు మందునునిచి దీపము వెల్లారుపర్యంతము పాత్రను వుంచుటయే దీపపుటమన బడును.

సూర్యపుటము,—వస్తువులను ఒకపాత్రలోనునిచి ఎండయందుంచుట సూర్యపుటమందురు.

భూపుటము.—చీలమన్నుంచిన పాత్రను భూమియందు స్థాప్యము చేయుటనే భూపుటమందురు.

ధాన్యపుటము.—పక్వమైన తైల, లేహ్యములను, కొన్ని దినములు వడ్లపాతరలో నుంచుటనే ధాన్యపుటమందురు.

యంత్రములు.

వాలుకాయంత్రము.—జానెడు పొడుగు అంతే వెడల్పుగల కుండకు అడుగు మధ్యను దబ్బలముతో బెజ్జము చేసి దానిపైని ఔషధపుకుప్పెనునిచి దాని మూతికవరకు ఇసుకపోసి పొయిమీదనుంచి రోగప్రకారం మంటపెట్టవలయును.

డోలాయంత్రము.—ఔషధము గుడ్డలోనుంచి 8 మడతలుగా గట్టి కర్రకు తగిలించి కుండలో కషాయంగాని నీళ్లగాని, చెప్పినరసంగాని పోసి దానిలోనుంచిమూత వేసిమంటపెట్టి మంట కుండకు తగలకుండా వుండవలెను. తగిలిన యౌషధము మాడిపోవును.

వజ్రమూష.—నీళ్ళు 2 పాళ్ళు బూడిద పుట్టమన్ను పా॥ 1 ఒట్టం పా॥ 1 తెల్లరాయిచూర్ణం పా॥1 మనిషి తల

వెండ్రుకలు అరపాలు యివిఅన్ని కలిపి మేకపాలున నూడికించి 8 జాములునూరి గుండ్రముగా గోస్తనఆకారముగ పొడుగుగ మూసకట్టి పైమూతవేసి నీడను యెండించి ఉపయోగించుకొనవలయును.

☞ గ్రంథవిస్తరభీతిచే మిగిలిన యంత్రముల గూర్చి యిట వ్రాయలేదు. మాచే రచింపబడి ప్రకటింపబడిన ధన్వంతరి (రెండవకూర్పు) అనుబంధమున మొదటి ప్రకరణమును చూడుడు.

శ్రీమత్పరదేవతాయైనమః.

స్త్రీజనకల్పవల్లి.

అనుబంధము.

రెండవ ప్రకరణము.

శుద్ధులు, భస్మములు.

సువర్ణము.

శుద్ధి.—స్వర్ణమును పలుచనగా రేకులు జేసి యర్రి మన్ను పొదిగి ఎండించి పురము వేసినగాని, పుట్టమన్ను కరుదూపము జేగురురాయి యిటుకపొడుము పుచ్చు వీనిని నిమ్మపండ్లరసము కలిపి కలికో మర్దించి సన్నని బంగారు రేకులకు పట్టించి ఎండించి 20 పిడకలతో 1 పురం చొ॥ 7 పురములు వేసినగాని స్వర్ణము శుద్ధియగును.

భస్మము.— శుద్ధబంగారమునకు పావురపిట్ట మలం లేక కోడిమలం పట్టించి బంగారుకు సమం గంధకచూర్ణం మూకుడులో వేసి దానిమధ్య నీరేకులనుంచి పైని గంధకం పోసి మూకుడుమూసి చీలమన్ను నిచ్చి 9 పిడకలతో 9 పురములు వేయవలెను. 30 పిడకలతో 10 పురములు వేయవలయును.

2. శుద్ధిచేసిన సువర్ణమును సన్నని రేకులు చేసి హేమ మాక్షికము నిమ్మరసంతో నూరి రేకులకు పూసి మూకుటిలోనుంచి చీలమన్ను నిచ్చి గజపురం పెట్టవలెను.

3. ఎఱ్ఱముండ్లతోటకూరను నూరి యీముద్దలో శుద్ధిచేసిన సువర్ణరేకులను కవచమిచ్చి ఎండబెట్టి చీలమన్ను నిచ్చి గజపురము వేసిన భస్మమగును.

రజతం.

శుద్ధి.—వెండిరేకులను కాల్చి గొడ్డుఆగాకరదుంప రసమునగాని, చింతపండు పులుసులోగాని, ద్రాక్షపండ్ల రసములోగాని 7 పర్యాయములు ముంచి చల్లార్చవలయును.

భస్మము.—శుద్ధమైన రేకులకు చనుబాలు, కాకమాక్షికము, నూరి పూసి యెండించి గజపురము వేసినగాని లేక హేమమాక్షికము, ఇంగిలీకము, వీనిని చూర్ణించి రేకులనుంచి మూకిటిలో క్రింద పయిన పోసి మూడు గజపురములు వేసిన భస్మమగును.

తామ్రము.

శుద్ధి.—తామ్రపు రేకులను నిప్పులో కాచి పులిమజ్జిగ, మంచినూనె, గోమూత్రము, వీనిలో ప్రతిదానియందు యేడుమార్లు ముంచిన నందలి దాంతిదోషమును, ఉల్లికలి, ఉలవకట్టు, వీటిలో ప్రతిదానియందును నేడేడుమార్లు ముంచిన యందలి భ్రాంతి దోషమును, బొంతజెముడుపాలు ఆవుపాలు వీటిలో ప్రతిదానియందును నేడేడుమార్లు కాచి ముంచిన నందలి క్లమదోషమును, చింతపండుపులుసు.

నిమ్మపులుసు వీటిలో ప్రతిదానియందును నేడేడుమార్లు కాచిముంచిన అందలి తాపదోషమును, హరించును. మఱియు తామ్రపురేకులను కాచి ముంచి కలబంద, దిరిసెనపుపట్ట వీటిరసములలో నేడేడుమార్లు ముంచిన నందలి శూలదోషమును ఆవుపాలు, ఆవునెయ్యి వీటిలో నేడేడుమార్లు ముంచిన కండూదోషమును, అడవికందరసము, పెరుగుమీదినీళ్ళు వీటిలోముంచిన విరేచన దోషమును తేనె ద్రాక్షపండురసము వీటిలోముంచిన వీర్యహాని దోషమును నశించును.

భస్మము.— తామ్రము చింతాకంత పలచని రేకులుగ గొట్టి పొగాకునసమూలముదంచి రసముతీసి రేకులనుకాచి కాచి యందులో ముంచి ముంచి ఒకఫలము తామ్రరేకులకు ఆరుశేర్లు పొగాకురసము ఒకతొత్తలోబోసి పైనరేకులను మర్దించి పొయ్యిమీదనుంచి మంటవేయవలెను. రసముతో వుడికినతర్వాత తీసికొని వాగింటవేళ్ళపట్ట కాటుకవలెనూరి పెద్దవెలగకాయంత ముద్దచేసి ఆముద్దను మూసగాజేసి తామ్రరేకులనుదుంచి కొంచెముగా పైలతుత్తము పొడిచేసి మూసమూతమూసి చీలమన్ను గట్టిగాజేసి యెరుపిడకలతో పుటమువేసిన భస్మమగును.

వంగము.

శుద్ధి.— తగరం కరిగి, నూనె, ఆవు పంచితము, పులిచల్ల, ఉలవకట్టు, జిల్లేడుపాలు, మేకపాలు, యీచొప్పున ఒక్కొక్కదానిలో 7 మార్లు పోయవలయును.

భస్మం.— రేకులువేసి మోదుగరసమున హరిదళం నూరి కాచి పుటంవేయావలయును.

సీసము (నాగము)

శుద్ధి.— సీసపురేకులపై వావిలవేళ్ళ చూర్ణమును జిల్లేడుపాలతో బాగుగనూరి లేపనముజేసి యెండించి పిదప దానిని కరిగించి వావిలాకు రసములో బోయవలయును. యిట్లు 7 మార్లు సీసపురేకులకు లేపనము మొదలగు వాటిని చేసిన సీసము శుద్ధియగును.

భస్మము.— శుద్ధిచేసిన సీసపు రేకులకు సమముగ శుద్ధిచేసిన మణిశిలను గ్రహించి యామణిశిలను తమలపాకు రసముతో మర్ధించి సీసపురేకులకు లేపనముజేసిన ప్రమిదలయందుసిచి యెండనెండించి ఓలమన్నుపూసి అడవి యెరు పిడకలతో పుటమిడవలయును. యిటుల 32 పుటములనిడిన సీసము భస్మమగును (యిదియే నాగభస్మమనబడును.)

లోహము.

శుద్ధి.— లోహమునందు విషము క్లమ, శాంతి, వీర్యనాశకము మొదలగుదోషములు జనించునుగాన శుద్ధులు, పుటములు మొదలగువాటిని ఏకవిధిగా వచించెదరు. అదియెట్లనిన లోహపత్రములకు కుందేటినెత్తురును లేపనముజేసి కొలిమిలోకాచి త్రిఫలకషాయములో తడపవలయును. ఇటుల మూడుమార్లుజేసి పిదప చింతబెరడును జిల్లేడుపాలతో నూరి లేపనముజేసి కొలిమిలోగాచి త్రిఫలకషాయములో చల్లార్చవలయును. ఇటుల మూడుసార్లు చేసిన లోహము

శుద్ధమగును.

2. ఉక్కురాపొడినిగాని అనువరాపొడినిగాని నూనెలోవైచి యుడికించి నూనెపోవునటుల కడిగి కుమ్మచెక్కరసముతో నుడికించి ఎండించిన శుద్ధియగును.

భస్మము.—శుద్ధిచేసినలోహచూర్ణమునకు రెండవవభాగము శుద్ధిచేసిఇంగిలీకమును చేర్చి కలబందరసముతో రెండుఝాములుమర్దించి బిళ్లచేసి ఎండించి శరావములయందుంచి చీలజేసి 7 గజపుటములిడిన శుద్ధభస్మమగును.

కాంతము (సూదంటురాయి)

శుద్ధి —సూదంటిరాయిని నిమ్మపండ్లరసము, కలి, పులిచల్ల అనువాటిలో ప్రతిదానియందు నేడేసిమార్లువేసి వచేసిగడియలు యెండనెండించిన శుద్ధియగును.

భస్మము.—శుద్ధిచేసిన కాంతమునకు నాలవభాగము గంధకమును గ్రహించి జిల్లేడుపాలు, కొండపిండివేళ్ల రసము, అనుసీమూటిచే వేర్వేరుగ మర్దించి మూడుగజపుటములిడిన కాంతము భస్మమగును.

కిట్టము.

శుద్ధి.—చిట్టెమును కొలిమిలోనునిచి దానిబొగ్గుల నిప్పుతో యూది ఎర్రగ కాల్చి తాటితొట్టిలో గోమూత్రము పోసియుంచి నేడుమార్లు చల్లార్చిన చిట్టము శుద్ధియగును చిట్టముండు దానిని మరల కొలిమినయూది గోమూత్రములో వద్దిన చిట్టము శుద్ధియగు. దీనినే మండూరమనియెదరు. ఈమండూరము ఔషధములయందుపయోగింపవచ్చును.

కిట్టమండూరము.— పైప్రకారము శుద్ధిచేయబడిన చిట్టెమును గోమూత్రములోను త్రిఫలకషాయమున వైచి యాకషాయము శోషించునవరకు మెల్లమెల్లగ వండి దానిని తీసికొని రోటబోసి గోమూత్రముతో ఏబదిమార్లు రుబ్బి యుబ్బనిపుటములను త్రిఫలకషాయముతో నేబది మార్లురుబ్బి ఏబదిపుటములను వేసిన మండూరము సిద్ధమగును.

హేమమాక్షికము.

శుద్ధి.—నిప్పులో కాచి త్రిఫలకషాయములో నానవైచి తేనెలో మర్దించి గుడ్డమక్కట్టి గోమూత్రమున 4 ఝాములు దోలాయంత్రమున వండవలయును.

భస్మము.—శుద్ధిచేసిన సువర్ణమాక్షికములో తెల్లమిరియాలరసమును నిమ్మపండ్లరసమును అధికముగవైచి మర్దించి యెండనెండించి మూకుడులోవైచి అగ్నిమీదనుంచి ఇనపగరిటతో రెండుయామములు మర్దింపుచుండిన నది సుందరమగు రక్తవర్ణము గలదియై [illegible]ను. ఈభస్మములో మూడుగురిగింజ యెత్తును గ్రహించి యందుసమముగ పిప్పలిచూర్ణము, తేనె, కలిపి సేవించిన త్రిబలమును పాండువు కామిలా, పిత్తహలీమకములు మొదలగునవి నశించును.

తారమాక్షికము.

శుద్ధి.—తారమాక్షికమును మారేడురసము మద్దిచెట్టురసము, నిమ్మపండ్లరసము, వీనితో భావనచేసి యొకదినము తీవ్రమగు యెండనెండించిన నది శుద్ధియగును.

భస్మము.—స్వర్ణమాక్షికము వలెనే భస్మమును చేయనగును.

మైలతుత్తము.

శుద్ధి.—పిల్లిపిత్తము, పావురపిట్టమలము, వీటిని మైలతుత్తమునకు సమభాగముగను, వెలిగారమును, మైలతుత్తమునకు పదియవభాగముగను, గ్రహించి కల్వమున జక్కగ మర్దించి యెండ నెండించి క్రిమిదెలయందునిచి చీలమన్ను జేసి అడవియేరుపిడకలతో లఘుపుటంబిడి పిదప దానిని పెరుగుతో మర్దించి పైజెప్పిన ప్రకారము మరల లఘుపుటమిడవలయును. ఇదేప్రకారము తేనెతోనూరి పుటమిడవలయును. ఇటులజేసిన మైలతుత్తము శుద్ధియగును.

భస్మము.—సన్నపల్లేరు వేళ్లను కాటుకవలె నూరి మూసగాజేసి మైలతుత్తమునకు కవచమిచ్చి చీలమట్టినిచ్చి 3 లఘుపుటముల నిడవలయును, పిదప నాల్గవపుటమును పెద్దదిగా వేసిన భస్మమగును.

పాలతుత్తము.

శుద్ధి.—ఒకఫలము పాలతుత్తమునునూరి చూర్ణముజేసి జమిలిబట్టను మూటగట్టి సున్నపునీళ్లతో వండిన శుద్ధియగును.

భస్మము.—ఒకఫలము పాలతుత్థము కల్వములోనునిచి రుద్రజడఆకు పసరుతో మర్దించి బిళ్లచేసి యెండబెట్టి ప్రమిదలోబెట్టి చీలమన్ను జేసి ఐదు పిడకలతో పుటంబిడిన భస్మమగును.

శిలాజిత్తు.

శుద్ధి.—శిలాజిత్తునుసజ్జక్షారము, యవక్షారము, టంకణక్షారము, నిమ్మపండ్లరసము, గుగ్గిలచూర్ణము, వీనితో నొకదినముయెండను భావనజేసి యొకగడియ వండిన శుద్ధియగును.

భస్మము.—శిలాజిత్తు 1 ప॥ సురేకారము 1 ప వీటిని వేయించుకొని నిమ్మరసముతోనూరి బిళ్లజేసి యెండబెట్టి, 10 పిడకలయందు పుటమిడిన భస్మమగును. ఇది నీరుకట్టు, రాతికట్టు, కండకట్టు, ప్రమేహము, లోనగువాటిని వారింపజేయును. అనుపానము వెన్న. యిచ్ఛాపథ్యం.

కర్పూర శిలాజిత్తు.

శుద్ధి.—కర్పూర శిలాజిత్తును ఆవుపాలు, త్రిఫలకషాయము గుంటగలగరాకురసము, వీనితో నొకదినము యినుపకల్వమున మర్దించి యెండనెండించిన శుద్ధియగును.

2. ఒకఫలము శిలాజిత్తును కలువగడ్డరసముతో నేడు గడియలు భావనజేసి యెండనెండించిన శుద్ధియగును.

భస్మము.— కర్పూర శిలాజిత్తు తెచ్చి కలబంద రసముననూరిబిళ్లలుచేసి యెండించి భూపుటం వేయవలెను.

గవ్వలు, శంఖములు.

శుద్ధి.— గవ్వలు శంఖములు, వీనిని గోమూత్రము, గుమ్మడికాయరసము, నిమ్మపండ్లరసము, కలి. అనువానితో డోలాయంత్రమున వండిన శుద్ధియగును.

మస్తకి.

శుద్ధి.—దీనిని నిమ్మపండ్లరసము చేనేని నరమూత్రముచేనేని 1 యామము భావనచేసి యెండించిన శుద్ధియగును.

పాదరసము.

శుద్ధి.—పాదరసమును ఖల్వమునందుంచి కందగడ్డ రసము దొగ్గలియాకురసము, ఊడుగఆకురసము చిత్రమూల రసము, వాడికాయ, సున్నపునీరు పసుపు, కరుధూపము, బల్లిపెరుగు గలిజేరాకు రసము, కరకాయ, నిమ్మపులుసు, నల్లేరు, చిరిగాకురసము, కలబందరసము, జిల్లేడురసము, నెల్లికాయ, ఉమ్మెత్తఆకు రసములతో నొక్కొక్కఝాము చొప్పున మర్దించిన దివ్యరసమగును. ఇది ప్రశస్తమగు శుద్ధి,

2. పాదరసమును ఖల్వమునందునించి అందుపసుపు, మాంచిపత్తి, ఇటికరాయిపొడి, కరిధూమములు చేర్చి రెండు ఝాములు మర్దించి మంచిజలముచే కడిగిన శుద్ధిలఘువుగా నగును.

భస్మము.—పాదరసము తులం ఖల్వమునందుంచి చిర్రివేళ్లరసము పుత్తరేణిరసముపోసి నూరి బిళ్లచేసి యెండించి మూకుటియందుంచి దీనికిపైని 12 జాములు వండినగాని పొత్తుజెముడుపాలు తు॥ 40 పిడకలయందుంచి తు॥ 2 రసం అందుంచి 3 రోజులు పూరనిచ్చి బోడసరం సమూలందంచి వలముగాచేసి అందు యీరసమునుంచి పిడకతో చీలము న్ననిచ్చి పుటంవేయవలయును.

రసకర్పూరము.

శుద్ధి.—తామరతూండ్ల రసమునందు నూరియెండించవలెను.

రససింధూరము.

శుద్ధి.—నిమ్మకాయల రసమున నూరి యెండించవలయును.

గంధకము.

శుద్ధి.—నేతికుండలో పాలుపోసి దానిమూతికి వస్త్రముగట్టి దానిపై గంధకచూర్ణమును బఱచి యాకుండ మూతిని మూకుడుచేమూసి చీలమన్ను లేపనముజేసి యెండించి మూకుడువరకు నొకగుంటలో పాతిపెట్టి యేనుపిడకలతో లఘుపుటంబిడిన నందలి గంధకము కరిగి పాలలో స్రవించును. పిదపదానిని సాంగశీతలమున దీసి యౌషధములందు నుపయోగించవలయును.

2. ఉమ్మెత్తాకు మొగలిచన్ను, లింగపొట్ల, కలబంద, గలిజేరు, చిర్రి, వీని రసములతోను, ఆవునెయ్యి, వీనితోను, భూయంత్రమున పక్వముజేసిన సర్వరోగములయందు నుపయోగించును.

3. ఇనుపచిప్పయందు గంధకముపోసి ఆముదము పోసి వండిన శుద్ధియగును. లేక మేకపాలయందు ఉడికించినను శుద్ధియగును.

భస్మము.—వాయింటాకు గాని దుష్టపాకు గాని, చిత్రమూలపాకుగాని, అగ్నివేంద్రపాకుగాని మూర్ఛం

డాకుగాని వీనిపసరువల్ల 1 ఫ గంధకము సొకర్షూము నూరి ఆయా ఆకునేనూరి కవచమిచ్చి 2 బిళ్లలు జేసి వాలుకా యంత్రమున సొకర్షూము వండినగాని లేక భూధర పుటం బిడినగాని గంధకము భస్మమగును. గరుడగంధకమైనచో కుక్కుటపుటమిడ వచ్చును.

ఇంగిలీకము.

శుద్ధి.—ఇంగిలీకమును చనుబాల యందును, నిమ్మపండ్ల రసమునందును మర్దించిన శుద్ధియగును. పిదప దీనిని ఔషధములయందు నుపయోగింపనగును. లేక ఇంగిలీకమును దానికయందుంచి మణుగుదాపొర పసరునందు 4 యామములు చురుకిచ్చిన రెండల నుంచి శుద్ధియగును.

భస్మం.— కందగడ్డను బెజ్జము చేసి ఇంగిలీకమును అందుంచి ఆముక్కపైని కప్పి జములుగుడ్డచుట్టి మన్నుపూసి పుటం వేసినను, లేక వెర్రిపుచ్చకాయ రసమున నూరి అరనిచ్చి ఆకాయయందుంచి బిళ్లనిచ్చి పుటం వేసినను, భస్మము అగును.

అభ్రకము.

శుద్ధి.—వజ్రాభ్రకమును మూకుటిలోబోసి కాలిమిన నైరగనగునటకు యూది పాలలో చల్లార్చి రేకులుగ సొలిచి చింత్రియాకు, తిప్పాకు, చింతాకు, అనుపానిరసములలో నాని మిదిపాములు భావన చేసిన వజ్రాభ్రకము శుద్ధియగును.

(ధాన్యాభ్రకవిధి.—అభ్రకము రెండుభాగములు,

కుంగమూస్తైలో కభాగము, ఇటులరీన నేకము జేసి, యొకకాండములో వైచి, యందుదకముబోసి, కదిపనపులు నాన బెట్ట వెత్తిగరుబ్బి క్రొత్తబట్టలో కొంచెము కొంచెముగనుంచుచు చారదేసివట్లు వేయుచు కలిసబోయుచు దానికి క్రింద నొక కుండెనునంచి గరిజోన్నమును రుద్దుకటుల రుద్దిన అభ్రకము కరిగి మురికివలె క్రిందిపెరడలోదిగును. బట్టలోవడ్లుమాత్రము నిలుచును. బానలోదిగిన దానిని తేరనిచ్చిన తైన నల్లగా తేలును. ఆనల్లనినీళ్లనువడిపి కుండలోనుండు శుద్ధమైన ధాన్యాభ్రకమును విభూతివలె వడియగట్టిగాని, కలియనుగు కటులకాచిగాని, గ్రహింపవలయును.)

భస్మము.—ఇటులధాన్యాభ్రకమును చేసినపిదప దానిని దీని రొండించి ఖల్వములోబోసి జిల్లేడుపాలతో నొకదినము మర్దించి సన్నపుబిళ్లలుగా జేసి రొండింది మూకిటి కడుగ్గున జిల్లేడాకులపరచి యందభ్రకపు బిళ్లయములనునించి దానిపై జిల్లేడాకులు పరుసగపరచి మరియొక మూకుడును మూసి బిళ్లమన్ను చేసివ్వము జేసి గజపుటమిడి స్వాంగశీతలమునదీసి మరల మైరనక్షములచేతనే రుబ్బి బిళ్ళయములు జేసి రొండించి మునుపటివలెనే యాకులబరచి పైరకారను పదుగ జపుటములిడి స్వాంగశీతలమునదీసి మర్రియూడలకషాయముతో మరల మర్దించి బిళ్లయములు జేసి మునుపటివలెనే యాకులబరచి దానిపై మూకుడునుమూసి పదుగ జపుటములిడిన ధాన్యాభ్రకము భస్మమగును.

శతపుటాభ్రకసింధూరము.—ధాన్యాభ్రకమును

తుంగముస్తైలకషాయముతో మర్దించి ఇరువదియైదు పుటములును, గోమూత్రము త్రిఫలకషాయము, వీనితో మర్దించి ప్రత్యేకముగ ఇరువదియైదు పుటములును, కసివెందాకు రసముతో మర్దించి ఇరువదియైదు పుటములును, పాలతో మర్దించి పదిపుటములును, వేసి పిదప వెన్నగమర్దించి వడియములుచేసి యెండించి వానిని జిల్లేడాకులలోగట్టి మూకుడ్లలో నునిచి గజపుటములిడిన నిశ్చంద్రికముగ అభ్రకము సింధూరించును.

కృష్ణాభ్రకము.

శుద్ధి.—యెఱ్ఱగా కాల్చి గోమూత్రమున ఏడుమార్లు ముంచుచుండవలయును.

భస్మము.—అవునేతిని పులవకట్టు జిల్లేడుపాలు మఱ్ఱిపాలు పిన్నసర్పాక్షి పెద్దసర్పాక్షి ములుమోదుగుపొన్నగంటి సుగంధి గలిజేరు పిల్లిపీచర నేలతాడిపంప బోడతరం పావిలాకు అడ్డసరం పెన్నేరు వావుడు మోదుగుచెక్క నల్లకలువపంప మఱ్ఱిపూడలు అల్లము తుంగకాయలు నిమ్మకాయ పుచ్చింతాకు పసుపు వీనిచేనూరి 100 పుటములు వేసికొనవలయును.

మణిశిల.

శుద్ధి.—మణిశిలను సన్నమైన జమిలిబట్టను మూటగట్టి మేకపంచతముతో 3 దినములు డోలాయంత్రమున నుండినను, లేక అగిసియాకు, అల్లము, గుంటగలగర వీటి రసములతో నేడేసిమారులు భావన చేసినను శుద్ధియగును.

భస్మము.—మణిశిల, సహదేవివేళ్ళు, అట్లప్పు, యండ్రికాయ పెంకులు వీటిని సమభాగములుగ కల్వములో వేసి నిమ్మపండ్ల రసముతో మూడుఝాములు మర్దించి బిళ్ళచేసి యెండబెట్టి ప్రమిదెలో బెట్టి చీలమన్నునిచ్చి మయూర పుటమిడిన భస్మమగును.

తాళకము.

శుద్ధి.—హరితాళక చూర్ణమును డోలాయంత్రములో నునిచి కలి, తైలము గుమ్ముడురసము, త్రిఫలకషాయము వీనిచే ప్రత్యేక ప్రత్యేకముగ నొకఝాముంచిన నది శుద్ధియగును. యిట్టిదానిని సర్వకార్యములయం దుపయోగింపనగును.

భస్మము.—శుద్ధిచేయబడిన హరితాళకచూర్ణమును రావిపట్టరసమున 20 దినములు భావనచేసి ఖల్వమున మర్దించి బిళ్ళచేసి యెండించి యొకచిన్న కుంటికుండలో సగమువరకు రావిచెక్క భస్మముపోసి దానిపై నాబిళ్ళ నునిచి దానిమీద మరల రావిచెక్క భస్మమునుపోసి యా కుండపై మూకుడుమూసి చీలమన్నుచేసి యెండించి 1000 వరుపిడకలతో గజపుటమిడిన నాలుగుఝాములలో ద్రుతిజెందును. అంత పొగలేవకుండిన నది ద్రుతిజెందినదని ఎఱిగి దానిని పొంగశీతలమున దీసి యనుపహారిసక్తముచేసి యంతా శుక్లవర్ణ హరితాళక భస్మమును వుంచిన నది పరిశుద్ధమగును.

కాసీసము. (అన్నభేది.)

శుద్ధి.—దీనిని గుంటగలగరాకుతో డోలాయంత్రి

మున నుండవలయును.

భస్మము.—దీనిని నిమ్మపండ్లరసమున మర్దించి బిళ్ల జేసి పుటమిడవలయును. స్త్రీలవస్నిమిని పిల్లలజలబులు, మొదలగు వ్యాధులు అనుపానములతో యిచ్చిన కుదురును.

వెలిగారము.

శుద్ధి.—నీరిగురువరకు నిప్పులమీద కాల్చవలెను.

క్రైసికము.

శుద్ధి.—అవుపాలతో భావన చేయవలయును.

పటికారము.

శుద్ధి.—అవుపాలయందు పూరబెట్టవలయును.

ముదారసింగు.

శుద్ధి.—మేకమూత్రముతో రెండు ఘడియలు కాచవలయును.

మయిసాక్షి.

శుద్ధి.— గేదపెరుగులో పూరనియ్యవలయును.

గుగ్గిలము.

శుద్ధి.—గుడ్డలో మూటకట్టి త్రిఫలరసమున వండవలయును.

ముత్యములు.

శుద్ధి.—తెల్లపుచ్చపండ్ల రసమునగాని, చింతపండు పులుసునగాని, కుంకుడుపండ్ల రసమునగాని మూడు భావనలు చేయవలయును.

భస్మము.—తెల్లములకపండ్ల రసమున భావన చేసి మూకుళ్లలోనునిచి, చీలనిచ్చి భూపుటమిడవలయును.

పగడములు.

శుద్ధి.—1 ఝాముచు నిమ్మపండ్ల రసమున నానవిచ్చి వేడినీట కడగవలయును.

భస్మము.—జిల్లేడుపాలలో మూడుదినములు నానవిచ్చి మూకుళ్లలో బోసిచీలనిచ్చి గజపుట మిడవలయును.

ఆముదపు, నేలదంతి, విత్తులు.

శుద్ధి.—వీటిపై పొట్టుతీసి చింతాయసీటితో ఒక యామము వండవలయును.

ఉమ్మెత్త విత్తులు.

శుద్ధి.—నిమ్మపులుసుతో 1 యామము నానబెట్టవలయును.

సర్జక్షారము.

శుద్ధి.—కాంజికమున గాని, గోమూత్రమున గాని, 3 ఘడియలు నూరవలయును.

నల్లమందు.

శుద్ధి.—దీనిని బలురక్కసియాకులో నుంచి మూటకట్టి అవుపాలలో డోలాయంత్రమున 1 యామము వండవలయును.

ఇంగువ.

దీనిని తమలపాకురసమున గాని, తామరాకురసమున గాని 1 యామము రెండను భావన చేయవలయును.

జీలకఱ్ఱ.

జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ. వీటిని కలితో దడిపి 2 యామములు యెండనెండించి కొంచెము వేయించవలయును.

యవక్షారము.

శుద్ధి.—కడుగుతో 1 గడియమర్ధించి యెండనెండించవలయును.

పంచలవణములు.

శుద్ధి.—వుప్పునీటిలో కడిగి యెండనెండనీయవలయును.

వసనాభి.

శుద్ధి.— దీనిని తునకలుగ కత్తిరించి బట్టను మూటగట్టి కుండయందుంచి మునుగునటుల గోమూత్రమును బోసి 3 దినములు యెండయందుంచవలయును. మఱియు కుండయందుండు గోమూత్రమును ప్రతిదినము పారబోసి క్రొత్తగ గోమూత్రమును బోయుచుండవలయును. ఇటుల 3 దినములు చేసి 4 వ దినమున శైత్యమునదీని యెండించవలె

నేపాళము.

దీనిని పైపొట్టుదీసి యందలి పొలుకలను దీసి కలబందరసము, పానకము, ఆవుపాలు, ఆవునెయ్యి వీటితో ప్రత్యేక ప్రత్యేకముగ వండవలయును.

గంజాయి.

శుద్ధి.—కొబ్బరికాయ నీళ్లతో కడిగి యెండించవలెను.

బాలింతబోలు.

శుద్ధి—నిమ్మపండ్ల రసములో నానవిచ్చి యెండించేది.

త్రికటుకములు.

శుద్ధి.— శొంఠిపై పొట్టునదీసి క్రొత్తసున్నమును పట్టించి 1 ఝామునెండలో నెండించవలయును. పిప్పలిని చిత్రమూలరసముతో భావనచేసి యెండించవలయును. మిరియాలను పుల్లని మజ్జిగతో 3 ఘడియలు భావనచేసి పెంకులోబోసి వేయించవలయును.

వాము.

శుద్ధి.—సున్నపు తేటనీళ్లలో ఒకఝాము నానవేసి యెండించవలయును.

ముష్టివిత్తులు-

శుద్ధి.—తునకలుచేసి చిట్టివేళ్లరసముతో మూడు గడియలు వండవలయును.

లక్క.

శుద్ధి.—మంచినీళ్ళుపోసి పొయ్యిమీదపెట్టి మూమ్మూరు వండవలయును.

మాచికాయ.

శుద్ధి.— ఆవునేతిలో వేయించిన తరువాత కొట్టవలయును.

నూనె.

శుద్ధి.—మంచినీళ్ళలో విడిచి 4 ఝాములుంచి యెత్తవలెను.

శ్రీమత్పరదేవతాయైనమః

స్త్రీజనకల్పవల్లి.

అనుబంధము.

మూడవ ప్రకరణము.

పరిభాషా పదములు.

(అ) తులామానములు.

1. హిందూతులామానములు.

12 తెల్లఆవాలు	1 యవ.	10 మాషములు	1 కర్షము.
3 యవలు	1 గుంజ.	4 కర్షములు	1 పలము.
3 గుంజలు	1 వల్లము,	4 పలములు	1 కుడబము.
8 గుంజలు	1 మాషము.	4 కుడబములు	1 ప్రస్థము.
4 మాషములు	1 శాణము.	4 ప్రస్థములు	1 ఆఢకము
2 శాణములు	1 కోలము.	2 ఆఢకములు	1 ద్రోణము

ద్రవపదార్థముల గొలుచుపాత్ర.

పాలు లోనగు ద్రవపదార్థముల గొలవవలసిన యె
డల మన్ను, వెదురు, లోహము, లోనగువాటిచే చేయబ

డిన 4 అంగుళముల పొడవు 4 అంగుళముల వెడల్పుగల పాత్రతో కొలవవలయును. దీనినే కుడపమని పిల్తురు.

☞ పాయసము, పేలాలు, మూత్రం, నీళ్లు, కలి, పెరుగు మీది తేట యివి 96 తులములును, వేళ్ళు, బెరడు, కఱ్ఱలు, ఆకులు, పుష్పములు, ఫలములు, ఉప్పు, రాళ్లు, మన్ను, పెంకులు, గోమయం లోహములు, ఇవి 48 తులములును, నూనె, నెయ్యి, తేనె ఇవి 60 తులములును, పెరుగు 75 తులములును, బెల్లము 45 తులములును, ఒక ప్రస్థము అగును.

2. ఆంగ్లేయ వైద్యతూనికలు.

2 వడ్లగింజలు 1 గ్రైను	8 డ్రాములు 1 ఔన్సు
20 గ్రేయినులు 1 స్క్రూపిల్	12 ఔన్సులు 1 పౌను
3 స్క్రూపిల్సు 1 డ్రాము	

ఆంగ్లేయకొలతలు.

60 *చుక్కలు 1 డ్రాము	8 పైంటులు 1 గాలను
8 డ్రాములు 1 అవున్సు	60 చుక్కలు 1 టీగరిటెడు
20 అవున్సులు 1 పైంటు	120 చుక్కలు 1 $డెజ్జర్టగరిటెడు
24 అవున్సులు 1 క్వార్టు	240 చుక్కలు 1 టేబిలుగరిటె

* అనగా కొలతచుక్కలు (Minims)

$ Dessert spoonful.

(౫) ఔషధభేదములు:—

స్వరసము.— పచ్చిన వస్తువుల చిదుకగొట్టి గుడ్డలో వడియకట్టగా వచ్చెడి రసము స్వరసమనబడును. పచ్చివనస్పతులు దొరకనియెడల యెండిన వానిని దెచ్చి ఎనిమిదింతలు నీళ్ళుపోసి సగమగునంతుగా కాచి దించుకొని స్వరసమునకు బదులుగా వాడుకొనవచ్చును.

౨. కల్కము.— పచ్చిద్రవ్యములగాని, యెండుద్రవ్యములగాని, నూరి ముద్దచేసి యందుండి తీయబడిన రసము.

౩. కషాయము (క్వాథము) ద్రవ్యములన్నిటిని నలగగొట్టి కుండలోపోసి అందు 16 రెట్లు ఉదకముపోసి మందాగ్నిచే (8)వ వంతు మిగులునట్లు కాచి వడకట్టవలెను.

N. B- కషాయమును కుండయందే కాచవలయును. కాచునప్పుడు పైన మూత వేయకూడదు.

౪ హిమము (శీతకషాయము).— ఔషధ ద్రవ్యములను నలగగొట్టి వానికి 6 రెట్లు నీళ్ళయందు రాత్రియంతయు నాననిచ్చి ప్రొద్దున ఆనీటిని వడియగట్టవలయును.

౫. ఫాంటము.— ఒక పలము ఔషధద్రవ్యముల చూర్ణమును 1 కుడబము వేడినీటియందు నాననిచ్చి వడియగట్టవలయును.

N. B. ఇవి కషాయపంచకమనబడును. ఒకదానికన్న నొకటి క్రమముగ తక్కువ గుణముకల్గియుండును.

పుటపాకము.— వనస్పతులను దంచి ముద్దచేసి మఱ్ఱి, నేరేడు మొదలగు ఆకులనుచుట్టి 1, 2 అంగుళముల మ

న్నను బాని యెండబెట్టి యెఱ్ఱనగు పిడకనిప్పులోనుంచి తరువాత ఆకులను ఊడదీసి లోపలి ముద్దనుపిసికి పిండుకొనవలెను.

చూర్ణము.—వస్తువులను చక్కగ నెండించిన పిదప దంచి వస్త్రఘాళితమొనర్చిన నది చూర్ణమనబడును.

లేహ్యము.—కషాయాదులను శర్కరపాకువలె గట్టిగు నటుల మరల కాచుననదియే లేహము, అవలేహము, అనబడును.

వటకము.— గుటిక, వటి, మోదకము, వటిక, పిండి గుడము, వర్తియనునవి పర్యాయపదములు.

ఆసవము, అరిష్టము.—ఉదకము మొదలగు ద్రవపదార్థములం దౌషధ ద్రవ్యములను పాకము చేయకయే కలిపి ఒక భాండమునవైచి దానిపై మూతపెట్టి చీలమన్ను లేపనముజేసి, 1 మాసము లేక పక్షము వరకు నుంచిన ఆసవమనియు, కషాయము కాచి యందౌషధ ద్రవ్యము లనువేసి పైచెప్పినచొప్పున చీలమన్నువేసి ఉంచిన అరిష్టమనియు చెప్పబడును.

స్నేహము, అనగా ఘృతము, తైలము.—వస్తువులను నేతిలోవేసి వండిన ఘృతమనియు, నూనెలోవేసి వండిన తైలమనియు పిలువబడును.

☞ నూనెలోవేసిన వస్తువులు పైనమణగినచో ద్రవము ఇంకినదని యెంచి ఒక నూనెబొట్టునునిప్పుమీద వేసిన చిటపిటలాడక యుండినను, లేక ఒక వత్తినిఅనూనెలో తడిపి వెలిగించిన చిటచిటలేక వెలిగినను, తైలము పూర్తిఅయినదనియు యెఱుంగవలెను. తైలమున నురుగులు పుట్టును. ఘృతమున నవి అణగిపోవును.

అంజనము.—కండ్లకు కాటుకవలె మందును వేయుట.

నస్యము.—ఔషధమును ముక్కులలోపిండుట, లేక ముక్కులతో పీల్చుట.

☞ స్నాన భోజనానంతరము నస్యము నుపయోగింపరాదు నస్యము వేసిన తర్వాత స్నానము చేయరాదు.

(c) ఔషధసేవనాభేదములు:—

కవళము.—కల్కాదులను నోటినిండ బోసికొని నమిలి యుమియుట.

గండూషము.— కషాయాది ద్రవపదార్థములను నోటినిండ బోసికొని ధరించి ఉమియుట.

లేపనము.—మందులను నూరి నొప్పియున్నచోట పట్టువేయుట.

వస్తికర్మ.—పిచికారిచేయుట. ఘృతతైలాది స్నేహములను చిమ్మనగొట్టముతో చిమ్మిన అనువాసన వస్తికర్మయనియు కషాయములు పాలుతైలముల చిమ్మిన నిరూహ వస్తికర్మయని పిలుతురు.

కాపడము.—వేయించిన వస్తువులను మూటగట్టి దానిచే గాని, వేడినీళ్లతో నింపిన పాత్రచే గాని నొప్పియున్నచోట కాపుట.

చురకలు.—ఇనుపకాడను కాల్చి గాని నూనెవత్తులతో

గాని జీడిగింజపాలతోగాని సుప్పిగల చోట్లలో వైద్యులు చూపు స్థలములయందు వాతలు వేయుట.

ధావన.—ఏరనములో వస్తువుల వేయుచున్నారో ఆరసమునందు యింగురువరకు దానిని వాతవేయుట.

వర్ధమానము.—ఔషధ పరిమాణమును రోజుకన్న రోజు హెచ్చించుట.

విశేషాంశములను మాచేరచింపబడిన ధన్వంతరియందు చూచుకొనదగును.

(d) ద్రవ్య సంకేతనామములు.

ద్విలవణము.—సైంధవలవణము, సౌవర్చలవణము.

త్రిలవణము.—సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము.

చతుర్లవణము.—సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, సముద్రలవణము.

పంచలవణము.— సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, సముద్రలవణము కాచలవణము.

ధాన్యపంచకము.—మారేడు పిందెలు, వట్టివేరు, ధనియాలు, శొంఠి, తుంగముస్తెలు.

తిక్తపంచకగణము.— బిల్వము, చేదుపొట్లు, ములక, తిప్పతీగె, అడ్డసరము,

గరమాపంచకము.—రేలపండు, తుంగముస్తెలు, కరక్కాయ, కటుకరోహిణి, పిప్పలీమూలము.

త్రికటుకములు.— శొంఠి, పిప్పలి, మిరియాలు.

పంచకోలము.— శొంఠి, చవ్యము, మోడి, పిప్పళ్లు, చిత్రమూలము.

తృణపంచమూలము.—వరి. దర్భ, గనప దంటు, చెరుకు, కామంచిగడ్డి.

గురుపంచమూలము.—మారేడువేరు, దుండిలపువేరు, గుమ్ముడువేరు, కలిగొట్టువేరు, కూరనెల్లివేరు.

లఘుపంచమూలము.—చిన్నములక. పెద్దములక, కోలపొన్న, నేలపొన్న, పల్లేరువేళ్లు.

చతుర్జాతకం.— ఏలకులు, లవంగచెక్క, లవంగపత్రి, నాగకేసరము.

అష్టమూలము.— అడ్డసరము, గగ్గెర, తిప్పతీగె, తులసి పర్పాటకము, చేదుపొట్లు, విష్ణుక్రాంతం, చిట్టాముట్టి,

దశమూలము.— చిన్నములక, పెద్దములక, నక్కతోకపొన్న, ముయ్యాకుపొన్న, పల్లేరు మారేడు, కూరనెల్లి, గుమ్ముడు దుండిలము, కలిగొట్టు.

అష్టాదశమూలము.—అష్టమూలమున్ను, దశమూలమున్ను చేరిన అష్టాదశ మూల మందురు.

శుంఠీద్వయం.— శొంఠి, అగరుశొంఠి.

పిప్పలీద్వయం.— పిప్పలి, గజపిప్పలి.

మరీచికా ద్వయం.—మిరియాలు, తెల్లమిరియాలు.

క్షార ద్వయం.— సర్జక్షారము, యవక్షారము.

18618

త్రిక్షారము.— సర్జక్షారము, యవక్షారము, వెలిగారము.

అష్టకవర్గవులు.— కాకోలి, క్షీరకాకోలి, వృద్ధి, మహావృద్ధి, మేధ, మహామేధ, జీవకము, ఋషభకము.

షడూషణము.— పంచకోలముతో గూడ మిరియాలు చేర్చిన షడూషణ మనిపించుకొనును

న్యగ్రోధాదిగణము.— మర్రి, మామిడి, జువ్వి, రావి, మేడి

త్రిఫలం.— కరకకాయ, తాడికాయ, ఉసిరిక పప్పు.

త్రిపత్రి.— లవంగపత్రి, జాజిపత్రి, తాళిసపత్రి.

త్రిజాతకం.— ఏలకులు, లవంగచెక్క, లవంగపత్రి.

యవాద్వయం.— తెల్లఆవాలు, నల్లఆవాలు.

ఉగ్రగంధాద్వయం.— ఓమం నల్లఓమం.

నిర్గుండీద్వయం.— నల్లవావిలి, తెల్లవావిలి.

రోహిణీద్వయం.— కటుకరోహిణి, పీతరోహిణి.

జీరకద్వయం.— జీలకర్ర, నల్లజీలకర్ర.

పునర్నవాత్రయం.— గలిజేరు గుంటగలిజేరు, ఎఱ్ఱగలిజేరు.

చిత్రమూలత్రయం.— నల్లచిత్రమూలము, తెల్లచిత్రమూలము, ఎఱ్ఱచిత్రమూలము.

18618

END OF
TITLE